GCRJY

GOVERNMENT COLLEGE, RAJAHMUNDRY

AUTONOMOUS - NAAC - A+

Affiliated to Adikavi Nannaya University

# వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

(వ్యాస సంకలనం)

ఒక రోజు
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
29 ఆగష్టు 2025


సంపాదకులు: డా. సముద్రాల ప్రిస్కిల్ల


నిర్వహణ
తెలుగు శాఖ
ప్రభుత్వ కళాశాల (అ) రాజమహేంద్రవరం

ప్రభుత్వ కళాశాల (అ) రాజమహేంద్రవరం
తెలుగు శాఖ

# వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

(వ్యాస సంకలనం)

ఒక రోజు
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
29 ఆగష్టు 2025

సంపాదకులు: డా. సముద్రాల ప్రిస్కిల్ల

ISSN: 2277 - 7881 [IJMER]

# వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

(వ్యాస సంకలనం)

ఒక రోజు
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
29 ఆగష్టు 2025

సంపాదకులు: డా. సముద్రాల ప్రిస్కిల్ల

ISSN: 2277 - 7881 [IJMER]

## నిర్వహణ కమిటీ

డా. పి. ఏ. సత్యనారాయణ
షేక్ జరీనా
డా. బి. సుబ్బలక్ష్మి
డా. ఏ. వెంకటేశ్వర్లు (యోగి)
డా. సముద్రాల ప్రిస్కిల్ల
పి. జగజ్జీవన్ రామ్
డా. పి. శివాజి
కె. ఎం. సౌందర్యవతి
డి. రాజు
డా. డి. ప్రేమకుమారి

GCRJY

GOVERNMENT COLEGE, RAJAHMUNDRY

AUTONOMOUS - NAAC - A+



**Dr.K.Narayana Bharat Gupta, I.A.S.**

**Director A.P.C.C.E.**



**Dr. Chappidi Krishna**

**Joint Director A.P.C.C.E.**



**Dr. P.V. Krishnaji**

**RJD Zone-I&II**

GOVERNMENT COLLEGE (AUTONOMOUS) RAJAHMUNDRY
(Estd: 1853, Affiliated to Adikavi Nannaya University)
An Autonomous Institution since 2000
Accredited by NAAC (RAF-2017) with "A+" Grade (CGPA: 3.38/4.00)
College with Potential for Excellence (2016-21)
East Godavari District, ANDHRA PRADESH, INDIA 533 105
Website: www.gcrjy.ac.in
email: gcrjy1853@gcrjy.ac.in
Dr. Ramachandra R.K
M.Sc., Ph.D.
Principal
Office: 0883-2475732
Mobile: 9440328736
email: ramc@gcrjy.ac.in

## శుభాభినందనలు...



ప్రభుత్వ కళాశాల (అ) రాజమహేంద్రవరం నందు, 29 ఆగష్టు 2025వ తేదీన, అంటే తెలుగు భాషా దినోత్సవం నాడు *"వసు చరిత్ర ప్రబంధం–పర్యాలోచనం"* పేరుతో ఒక రోజు అంతర్జాతీయ సదస్సుని నిర్వహించిన తెలుగు విభాగ అధ్యక్షులు, అధ్యాపకులు అందరికి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ఈ అంతర్జాతీయ సదస్సు ద్వారా కొత్త దృక్కోణాలను అందిస్తూ, భాషా సాహిత్య జ్ఞాన అభివృద్ధిని, అవగాహనని పెంపొందిస్తుందని నేను విశ్వసిస్తున్నాను. ఈ అంతర్జాతీయ సదస్సులో పాల్గొనడం ప్రతి ఒక్కరి సమిష్టి కృషికి నిదర్శనం. తదనంతరం బహుముఖీయ కోణాలను అన్వేషించడానికి ఆసక్తి ఉన్న పాఠకులకు విలువైన వనరుగా ఉపయోగపడుతుందని భావిస్తున్నాను.

ప్రధాన వక్తలు డా. శ్రీ గణేష్ తొట్టెంపూడి, ఫాకల్టీ, యూనివర్సిటీ ఆఫ్ డిజిటల్ సైన్స్ జర్మనీ, డా. పి. విజయ కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైద్రాబాదు వారిరువురికి నా నమస్సుమాంజలి తెలియజేస్తున్నాను

ఈ అంతర్జాతీయ సదస్సు దిగ్విజయంగా నిర్వహించిన తెలుగు శాఖ నిర్వాహకులు, అధ్యాపకులు, పరిశోధన పత్రాలు సమర్పించిన పత్రసమర్పకులను అభినందిస్తున్నాను.

Principal
Dr. Ramachandra RK,
Government College(A)
Rajamahendravaram

**Dr. Polumati Annavaram Satyanarayana,** (MA, MPhil, PhD),
Associate Professor of Telugu,
Government College (A),
**Hyderabad -533103, AP, INDIA**

**E-mail:** drsatyanarayana74@gmail.com
**Mobile:** 94925 66950
www.gcrjy..ac.in

## ప్రస్తావన...



డిగ్రీ స్థాయి నుంచి  ఆచార్యుల స్థాయి వరకు వసు చరిత్ర మీద పరిశోధన పత్రాలు ఆహ్వానించడం చాలా ప్రయోగాత్మక అంశంగా మనం గుర్తించవచ్చు. వసు చరిత్ర వస్తుపరంగా ఆధునిక సమాజానికి ఎంత ఉపయోగపడుతుందో,అంతకంటే వసు చరిత్రలో ఉన్న కవి కల్పనా శక్తి భావుకత విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయి. వారి భావనశక్తిని ఊహాశక్తిని పెంపొందించే కావ్య పరిశోధనగా మనం దీనిని చూడవచ్చు .ఈ ప్రయత్నం విద్యార్థులలో పరిశోధనాశక్తిని సృజనాత్మకతను, భావుకతను ఊహశక్తిని పెంపొందించి, విభిన్నమైన సృజనలను నిర్మించటానికి దోహదపడుతుంది అని చెప్పవచ్చు.

అంతేకాకుండా వసుచరిత్ర కృతికర్త అయిన బట్టు మూర్తి ప్రతికూల పరిస్థితులలో కూడా ఎలా ఎదిగాడు! సృజనపరంగా విద్వత్తు పరంగా ఎంత ఉన్నతి సాధించాడు! అన్నది విద్యార్థులకు మరీ ముఖ్యంగా పరిశోధక విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుంది.

కాల స్థలాలతో నిమిత్తం లేకుండా స్ఫూర్తి ప్రదాతలు ఎవరికైనా ఎప్పటికైనా మార్గదర్శకులు గానే ఉంటారు అన్నది "వసుచరిత్ర - పర్యాలోచనం"  అనే ఈ అంతర్జాతీయ అంతర్జాల సదస్సు ద్వారా అభి వ్యక్తం  అవుతున్నది.

**డా. పి. ఎ. సత్యనారాయణ**
అసోసియేట్ ప్రొఫెసర్,
తెలుగుశాఖ అధ్యక్షులు,
ప్రభుత్వ కళాశాల(అ),
రాజమహేంద్రవరం.

9440243433,
తెలుగు సాహిత్య స్రష్ట, ఆంధ్రాచార్యులు & విశ్వవిద్యాలయ పరిపాలకులు
**ఆచార్య కొలకలూరి ఇనాక్**
పద్మశ్రీ, కళాప్రపూర్ణ, మహామహోపాధ్యాయ గౌరవ స్వీకర్త
మూర్తిదేవి, సాహిత్య అకాడమీ, తెలుగు భారతి, వైయస్సార్ ఎల్ఏ పురస్కార గ్రహీత
పూర్వ ఉపాధ్యక్షులు: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.
పూర్వ అధ్యక్షులు: శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ కళాశాలలు, అనంతపురం.
పూర్వ అధ్యక్షులు: ఆంధ్ర. సాహిత్య అకాడమీ, అమరావతి.
నివాసం: 4-282, న్యూ సర్వోదయ నగర్, మీర్‌పేట్, హైదరాబాద్ - 500 097.
Email: k.enoch@yahoo.com prof.kolakaluri.enoch@gmail.com



ఆచార్య కొలకలూరి ఇనాక్
9440 243433
అభినందనలు

అమ్మా, డా. సమ్మ్రాల ప్రిసిల్లా!

మీరు పంపిన పరిశోధన పత్రాలు చదివాను. రాజమండ్రి సాహిత్యోద్ధారక వీర స్థలం. నన్నయ్య నడయాడిన చోటు.

మీ ప్రభుత్వ కళాశాల, విశ్వవిద్యాలయాలు చేసే ఉత్తమ కార్యక్రమాలు చేస్తూ ఉంది.

ప్రభుత్వ కళాశాలల్లో ప్రసిద్ధి పొందిన మీ కళాశాల, తెలుగు సాహిత్య చైతన్యాన్ని ద్విగుణీకృతం చేస్తూంది.

ఎవరైనా రామాయణం గోష్ఠి జరిపిస్తారు. కాదంటే భారత భాగవత సద్గోష్ఠి సాగిస్తారు.

మరి ఆనందం కలిగితే ప్రాచీన సాహిత్య పరామర్శ కావిస్తారు.

మీరు 'వసు చరిత్ర' మీద సెమినార్లు, వెబినార్లు నిర్వహించటం మంచి పరిణామం.

ఇంత మంది పరిశోధకులు ముఖ్యంగా ఉపన్యాసకులు, ఉపాసకులు, అభిమాన సాహిత్యోత్సుక విద్యార్థిని విద్యార్థులు పూనుకోవటం ఆనందదాయకం. ఆమోద కారకం.

ఈ కవి అద్భుత సృష్టి.. ఈ ప్రబంధం అత్యద్భుత సాహిత్యం. మీ ఏర్పాటు విశిష్ట సంఘటన. ఇంతమంది ఆచార్యుల సాహితీ విన్యాసంలో సాహిత్య పరిశోధన పత్రాలు సమర్పించటం గొప్ప పరిణామం.

ఈ పరిణామ కారణం మీ నిర్వహణ. ఇవి సాహిత్య పరిశోధనల సమర్పణ పరిశోధకుల సాహిత్య సాహసం.

ప్రయోజనం - సాహిత్యానిది, సమాజానిది. సహృదయ శేఖరులది. కవి పండిత పవిత్ర సందర్భానిది.

'వసుచరిత్ర' అంశంగా పరిశోధనము, పరిశోధకుల్ని ఉత్తేజపరిచింది.

తెలుగు సాహిత్య విమర్శనంలో, పరిశోధనలలో అతి విశిష్ట కృషి వసు- చరిత్రము మీద జరిగింది

మనుచరిత్ర నల్లేరుపై బండి నడక. వసుచరిత్ర కొరుకుడు పడని కొరకరాని కొయ్య.

ఆ కాలం చెల్లింది. వ్యాఖ్యానాలు వచ్చాయి. పరిశోధనలు జరిగాయి. విమర్శలు వెలువడ్డాయి. వసుచరిత్ర అందం అంతా అవగతమవుతోంది

వైయక్తికంగా గాని, సమష్టిగా గాని వసుచరిత్రపై పరిశోధన, పరామర్శన సాహిత్యం విషయ విస్తృతిగా సమకూర్చింది

కొత్త కావ్యాత్మ పాదాలు దర్శించారు.

ఈ స్థితిలో మీరు వసుచరిత్ర మీద

సెమినారు ఏర్పాటు చేసారు.

ఇందుకు శాస్త్రమూర్తి ప్రముఖ కళాశాలను, కళాశాల అధ్యక్షుల్ని, ఆంధ్రాధ్యక్షుల్ని, ఆచార్యుల్ని అభినందిస్తున్నాను.

ఈ గోష్ఠిలో పరిశోధకులు సమర్థ పత్రసమర్పణ చేసారు. మంచి ఫలితాలు సాధించారు మిత్రులు.

ఈ పరిశోధకులు, ఇతివృత్త దృష్టితో శైలీ సౌందర్యం తెల్పినారు. కావ్యాత్మ వాదాలు పరిశీలించారు ధ్వన్యాత్మకాది కావ్యలక్షణాలు విశ్లేషించారు.

కథను, కథా శిల్పాన్ని, పాత్రల్ని, పాత్రల స్వరూప స్వభావాలను, నాటి సమాజ స్థితిగతులు చెబుతూ, మానవ స్వభావాల్ని, స్వరూపాల్ని, పాత్రల అంతర్యాలను అవగాహన కలిగించారు.

ఈ కవి పద్యం కవులకు, సామాజికులకు కల్పతరువు. విద్యార్థులకు ఉల్లాస ఉద్యాన వనం. పరిశోధకులకు పరమ ~~[illegible]~~ మానవతా రమణీయ సుందర స్వప్నం.. విద్యార్థులకు, విమర్శకులకు, పరిశోధకులకు వసు చరిత్ర పద్యం అఖండానంద సుందర నందనోద్యాన వనం..

"లలనా జనాపాంగ ... ... ..."

అందరికీ ఇష్టం. పరిశోధకులకు పరమ సంతుష్టిదాయకం.

ప్రబంధ పాత్రలు పరిశోధకులకు పరమానందదాయకాలు.

కథాగతమైన కల్పితమైన సాహిత్య సందర్భాలు పరి
శోధకులకు ఉపయోగపడి, ఉత్సాహాన్ని ~~కల్పించి~~ సమకూర్చింది.

ఈ పరిశోధకులు రచనాగతంగా ఉన్న లోపాలను
ఆరాధించి, ఉపాయ సూచనలు యిచ్చారు..

వసు చరిత్ర రచనా కాలంలో ఉన్న సమాజాన్ని
సామాజిక పరిస్థితి, మానవ సంబంధాలను, వారి
భాషా సాహిత్య చాలా చక్కగా వివరించారు పరిశోధకులు

ప్రతి పరిశోధకుడు, పరిశోధకురాలు పరమ
ప్రమాణంగా పత్ర సమర్పణ చేయడానికి సన్నద్ధులయ్యారు.
ఇంత మంది స్త్రీలు పరిశోధన రంగంలో ప్రవేశించడం
తెలుగు సాహిత్యానికి శుభ పరిణామం.

కవి రచనయైన పరిశోధకుల దృష్టి
ప్రాధాన్యం పొందింది. శ్లేష, నాయికా నాయకులు, రాగం లాంటివి
పరిశీలించారు, విశ్లే..

పాత్రల వైవిధ్యం. ప్రకృతి వర్ణనలు.
రచనా సౌందర్యాలు, ఉత్ప్రేక్షలు, వర్ణనలు, వైభవం.
నవరస దృష్టి, పాత్రల వాక్చాతుర్యం, రసదక్షతం,
సాహిత్య చైతన్యం, రచనా నిర్మాణ వైశిష్ట్యం, నాటకీయత,
వసుచరిత్ర మీద ఆధారపడి పిల్ల వసుచరిత్రలు
సాహిత్య ప్రపంచంలో వసుచరిత్ర ప్రేరేపించిన రచనా
ప్రభావాలు, ప్రభావాలు, పరిశోధనలు వివరిస్తూ
చూపారు

వసుచరిత్ర కథా విన్యాస వైశిష్ట్యం ప్రకటించటం తో పాటు, శైలీ శిల్ప చాతుర్యం గుర్తించారు. పరిసర ప్రకృతి అందాలు ఆవిష్కరిస్తున్నారు. రచనా శైలి విలువలతో పాటు అలంకారాల ఔచిత్యం దర్శించారు. మానవ సంబంధాలతో పాటు చైతన్య పాత్రల స్వభావ స్వరూపాలు విశదపరిచారు. పద్య నిర్మాణ శిల్పం. సంగీత సౌందర్యం, ఆధ్యాత్మిక చైతన్యం, సామాజిక సమన్వయం, నాటకీయత, సాంఘిక వాస్తవికతలను పరిశోధకులు ఉత్కృష్టంగా అందించారు.

ఇందరు స్త్రీలు పత్ర సమర్పకులుగా చూడని చూపించటం తెలుగు జాతి, ప్రజా భాషా సంస్కృతి గౌరవాన్ని ఔన్నత్యంగా నిలుపుతుంది.

కారకుడు పదవి కోరిక తీరని కావ్యమంటే 'వసుచరిత్ర లాంటి ప్రక్రియ, రచనా భాష, మానవ చైతన్య సమకాల పరిస్థితులు విశదం చేసే పరిశోధన పత్రాలు సమర్పించిన అందరికీ శుభాకాంక్షలు, అభినందనలు

"నమ్ము భువనవిజయ సభామూర్తి నామధేయు" అని తన పేరు చెప్పుకొన్న వసుచరిత్ర కర్త, కవిత్వ తన కాలంలో కవి పండితులు కానీ, సమాజ చైతన్యమూర్తులు కానీ గుర్తింపు వేరు వేరు. వాళ్ళు ఎలా సంభావించినా, అనంతర కాలంలోనూ, నేటి విమర్శకులు కానీ, పరిశోధకులు కానీ, అధ్యాపకులు కానీ, విద్యార్థులు కానీ. ఈ విమర్శ పరిశోధకులు కానీ, సమకాలం కాల సక్రమంగా గుర్తించకపోవటం విచారకరం.



6

కవి పేరు [illegible] మూర్తి. అలా కాకుండా రామరాజ భూషణుడు, భట్టు మూర్తి. మూర్తి అని సంబోధించటం కవికి గౌరవం కాదు. ఆత్మీయం కాదు. చాలా సంవత్సరాలలో ఆ పేరు ఒకోసారి అవమానం కలిగించేట్లు ఉన్నట్లు చరిత్ర సాక్ష్యం పలుకుతుంది.

'వసుచరిత్ర' కర్తను [illegible] మూర్తి అని [illegible] న్యాయం. ధర్మం. సామంజస్యం, సౌందర్యపాదకం. మీకందరికీ ఆత్మీయంగా అభినందనలు శుభాకాంక్షలతో

మీ

(కొలకలూరి ఇనాక్) 18.11.2025.

మీ

(కొలకలూరి ఇనాక్) 18.11.2025.

ఆచార్య కొలకలూరి ఇనాక్
తెలుగు సాహిత్య స్రష్ట, ఆంధ్రాచార్యులు & విశ్వవిద్యాలయ పరిపాలకులు
పద్మశ్రీ, కళాప్రపూర్ణ, మహామహోపాధ్యాయ గౌరవ స్వీకర్త మూర్తిదేవి,
సాహిత్య అకాడమీ, తెలుగు భారతి, వైయస్సార్ ఎల్ పురస్కార గ్రహీత

**Prof. G. Aruna Kumari, Rtd,**
**M.A(Sanskrit), M.A, (Philosophy),**
**M.A, MPhil, Ph.D, D.Litt Telugu.**
Department of Telugu,
UNIVERSITY OF HYDERABAD,
Prof. C. R. Rao Road, Gachibowli,

http://www.uohyd.ac.in

**E-mails:**
uoharunakumari@gmail.com
**Mobile:** 9396503944
**Hyderabad -500046, T S, INDIA**

# అభినందన....



"వసు చరిత్ర - పర్యాలోచనం" గ్రంథం తెలుగు సాహిత్య లోకానికి కొన్ని కొత్త ఆకోణాలను అందించింది. తెలుగు శాఖ, ప్రభుత్వ కళాశాల (అ), రాజమహేంద్రవరం వారు ఒక రోజు అంతర్జాతీయ సదస్సులో పలు ప్రాంతాల నుండి అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు, రామరాజభూషణుడు రచించిన వసుచరిత్ర పై పరిశోధక పత్రాలు సమర్పించారు. వారి అందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ కృష్ణదేవరాయలు కాలం నాటి రామరాజభూషణుడు రచించినటువంటి వసుచరిత్ర మనోరంజకత్వాన్ని కలిగించే ప్రబంధ కావ్యంగా రూఢి కెక్కింది.

ఈ ప్రబంధంలో కథా వస్తువు ఇతిహాస ఆధారితమే అయినప్పటికీ, వస్త్వైక్యత కోసం నవ్యత కోసం మనోహరమైన కల్పనలను సృష్టించి, శృంగార రస ప్రధానంగా తీర్చిదిద్ది, అష్టాదశ వర్ణనలతో చమత్కార యుక్తంగా వైవిధ్య భరితంగా కావ్యాన్ని రూపొందించారు.

ఈ సదస్సులో సమర్పించిన పత్రాలలో కొన్ని వ్యాసాలు సంగీతానికి సంబంధించినవి, సదస్సు మూలంగా కొన్ని కొత్త అంశాల ఆవిష్కరణ జరిగిందని చెప్పవచ్చు.

రామరాజభూషణుడిగా పిలువబడిన భట్టుమూర్తి తాను సంగీత కళా రహస్య నిధినని తెలియజేశాడు. కవి ప్రయోగించిన పదాల మూలంగా ధ్వనించే రాగంలోని మెళకువలు సంగీత ఆలాపనకు అనుగుణమైన పద్యపు నడకలతో సంగీత శాస్త్రానికి కూడా అనువుగా ఆధారంగా నిలిచి, సంగీత శాస్త్ర పరిశోధనకు కూడా ఆకరంగా నిలవడం అనేది హర్షణీయమే కదా! సంగీతం మూలంగా రోగాలను నయం చేయవచ్చని ఆధునికులు సూచిస్తున్నారు.

"శిశుర్వేత్తి పసుర్వేత్తి వేత్తి గాన రసం ఫణి" అన్నట్టుగా వసు చరిత్రలోని పద్యాలలోని సంగీతానికి సందర్భోచిత ఆనుకూల్యత కలిగిందని చెప్పాలి.

"అరిగా పంచమ మేవగించి నవలా లవ్వేళ హిందోళ వైఖరి" అనే పద్యంలో స్త్రీలు హిందోళ వసంత రాగాలు పాడారని శ్లేష చమత్కారాన్ని ప్రదర్శించి హిందోళ రాగంలోని పంచమం, రిషభం

లేని రాగాన్ని స్త్రీలు పాడినందుకు కోయిలలు బాధపడి చిగుళ్ళు ఆకులు తింటూ వ్రత విధులను పాటించగా వసంతం పంచమ స్వరాన్ని స్వీకరించిందని కవి సంగీతపు లోతులను ప్రదర్శిస్తూ వర్జ్యములైన స్వరాలను ఉపయోగించి సంగీత కళా రహస్య నిధిగా భట్టు మూర్తి చేసిన ప్రయోగాలను ప్రబంధంలో గమనించవచ్చు. కోమల స్వరాలు గల హిందోళ రాగం భక్తి, కరుణ, శాంతం, శృంగార భావాలకు అనుకూలమైనదని ఆందోళనను నివారిస్తుందని అంటారు.

ప్రశాంతతను తన్మయత్వాన్ని మనోరంజకత్వాన్ని కలిగిస్తుంది. రామరాజభూషణుని వసు చరిత్రను 16వ శతాబ్దంలో కాళహస్తికవి సంస్కృతంలోనూ, 1829లో కావలి వెంకట రామస్వామి వసుచరిత్రలోని శుక్తిమతి కోలాహలుల వృత్తాంతానికి సంబంధించిన పద్యాలను దక్కను కవుల చరిత్రలో ఆంగ్లంలో అనువదించారు. 16 శతాబ్దంలో అంబలత్తాడు మయ్యర్ వసుచరిత్రను తమిళంలో అనువదించి నట్లుగా 1914లో శ్రీ మానవల్లి రామకృష్ణ కవి పేర్కొన్నారు. 1844లో సిపి బ్రౌన్ అనుమతితో జూలూరి అప్పయ్య పంతులు వసు చరిత్రకు సప్రతిపద టీకను కూర్చారు.

వసు చరిత్ర భిన్న భాషలలో భాషాంతరీకరణం పొందడంలో ఆ ప్రబంధ ప్రాశస్త్యాన్ని గుర్తించవచ్చు. రవివర్మ గంగావతరణం చిత్రం కన్న, రామరాజ భూషణుని శుక్తిమతి నది సంభ్రమంతో వచ్చిన రీతి అద్భుతమని నిడదవోలు వెంకటరావు పేర్కొన్నారు.

సాహిత్యంలోను ప్రకృతిలోను చరాచరాలకు దేవత మానవ స్వరూపాలను ఆపాదించి కవులు కావ్య రచనకు పూనుకోవడం సహజం. వసు చరిత్రలోనూ కోలాహలుడు, శుక్తిమతి పాత్రలు మానవీకరణ పొందినవే. కాళిదాసు కావ్యాలు నాటకాలు స్ఫురించకపోవు.

ప్రకృతికీ మానవులకు మధ్య గల సంబంధాలను రమణీయంగా తీర్చిదిద్దిన సందర్భాలు పాఠకులను అబ్బురపరుస్తాయి. గిరిక బాల్యం తల్లి లాలన, తండ్రి ఆదరణ వంటి అంశాలతో మనస్తత్వ చిత్రణ, సామాజిక అంశాలు ఈ కావ్యంలో నిరూపితమవుతాయి. గిరిక వివాహానంతరం తల్లిని విడిచి వెళ్ళే సందర్భంలో పుట్టింటి వాళ్ళు కూతురికి ఇచ్చి పంపే కానుకలు జలసంబంధమైనవిగా సమకూర్చిన విధానం ధ్వని గర్భితంగా చిత్రితమయ్యింది. "తమ్ములఁ బంపుదు న్మణిశ, తమ్ములఁ బంపుదు రాజహంస పోతమ్ముల బంపుదు" తల్లి బిడ్డల అనుబంధాన్ని సూచించే పద్యం. (వసుచరిత్ర, 6 ఆశ్వాసం, 60 పద్యం)

సదస్సు పత్రాలలో శుభమూర్తికి ఉన్న పేర్లు, ధ్వని కావ్యంగా వసుచరిత్ర, సంగీత స్వర భేదాలు (మైనర్ స్కేల్ రాగం) రామరాజభూషణుని బిరుదులు రచనలు, వస్తు వైవిధ్యం, గరిక బాల్యం, శిల్ప చమత్కృతి, రస పోషణ, భాషా సౌందర్యం, నాటకీయత, ఆలంకారికత, తెలుగు సంస్కృత అనువాద విధానం సామాజికాంశాలు….. ఎన్నో అంశాలను పత్ర సమర్పణ మూలంగా వ్యాసాలలో సమకూర్చారు.

రాయల కాలం నాటి సాంఘిక ఆచారాలు, విలాస జీవితాలు, మానవ సంబంధాలు, ప్రకృతి, చరిత్ర, నేరము - శిక్ష, భవనాలు, పర్వతాలు, నేలలు, మృగాలు, శరభ మృగం…. పరిశోధనకు తావిచ్చే అంశాలు ఈ గ్రంథంలో కన్పిస్తాయి. అంతర్జాల ప్రసార మాధ్యమాల వినియోగం, ఈ సదస్సు పత్రాలలో గమనించవచ్చు.

ఈ విజయవంతమైన అంతర్జాతీయ సదస్సు నిర్వహణకు ప్రోత్సహించిన రాజమహేంద్రవరం, ప్రభుత్వ కళాశాల(అ), ప్రిన్సిపాల్ డా. రామచంద్ర ఆర్కే గారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. తెలుగు శాఖ అధ్యక్షులు డా. పి. ఏ. సత్యనారాయణ గారికి శుభాశీస్సులు అందిస్తున్నాను. పట్టువదలని విక్రమార్కుడిలా సాహిత్యపు లోతులను సామాజికంగా చారిత్రాత్మకంగా చూడాలనే ఆసక్తి గలవారు, కష్టాన్ని ఇష్టంగా స్వీకరించగల పరిశోధకురాలు, అయినటువంటి డా. సముద్రాల ప్రిస్కిల్ల సంపాదకత్వంలో వెలువడుతున్నందుకు శుభాభి నందనలు తెలియజేస్తున్నాను.

12. 11. 2025
ARUNA KUMARI. G

ఆచార్య జి. అరుణ కుమారి
విశ్రాంత ఆచార్యులు
తెలుగు శాఖ
కేంద్రీయ విశ్వవిద్యాలయం,
హైదరాబాదు.

*Chancellor's Awardee*
**Prof.Darla Venkateswara Rao**
**M.A., M.A., (Sociology), M.Phil., Ph.D. Telugu**
**Professor & Former Head,**
**Department of Telugu,**
**School of Humanities,**
**UNIVERSITY OF HYDERABAD**
**Prof.C.R.Rao Road, Gachibowli,**
**HYDERABAD-500046, T S, INDIA**

http://www.uohyd.ac.in

E-mails: darlahcu@gmail.com
darlash@uohyd.ernet.in
**Mobile** 09989628049
Office: 040-23133563
http://vrdarla.blogspot.com

## తెలుగు సాహిత్య పరిమళాల్ని వెదజల్లే మంచి ప్రయత్నం...



తెలుగు సాహిత్యంలో 16వ శతాబ్దికి చెందిన ‘శుభమూర్తి’ రచించిన ‘వసుచరిత్ర’ ఒక విశిష్టమైన ప్రబంధం. ‘శుభమూర్తి’ అంటే చాలా మందికి తెలియదు. ఆయన సాహిత్య లోకంలో భట్టుమూర్తి, రామరాజభూషణుడుగానే ప్రసిద్ధి చెందాడు. అలా ప్రాచుర్యంలోకి తీసుకొని రావడంలో శూద్రులు శుభకరమైన నామదేయానికి అనర్హులుగా భావించడమే ప్రధాన కారణమని ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు రచించిన “*శూద్రకవి శుభమూర్తి వసుచరిత్ర వైశిష్ట్యం*” పరిశోధన గ్రంథం చదివితే తెలుస్తుంది. వసుచరిత్రగా ప్రాచుర్యం చెందిన ‘వసుచరిత్రము’తో పాటు కావ్యాలంకార సంగ్రహము, హరిశ్చంద్రనలోపాఖ్యనము కూడా శుభమూర్తి రచించాడు. ఈ రచనలపై కొన్ని వందల సంవత్సరాలుగా అధ్యయనాలు జరుగుతున్నాయి.

అయినా మళ్ళీ “ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), రాజమహేంద్రవరం వారు 29 ఆగష్టు 2025వ తేదీన, అంటే తెలుగు భాషా దినోత్సవం నాడు “వసుచరిత్ర ప్రబంధం–పర్యాలోచనం” పేరుతో ఒకరోజు అంతర్జాతీయ సదస్సుని నిర్వహించారు. ఈ సదస్సులో రెండు తరాలవారు పాల్గొన్నారు. అధ్యాపకులు, పరిశోధన చేస్తున్న విద్యార్థులు తమ పత్రాలను సమర్పించారు. ఈ సదస్సు ద్వారా గతంలో వచ్చిన పరిశోధనలు, విమర్శలు అధ్యయనం చేశారని చెప్పలేం. కానీ, వసుచరిత్రను చదివారు. వసుచరిత్ర రచించిన కవి జీవితాన్ని, ఆ విశేషాల్ని తెలుసుకున్నారు. ఈ సదస్సు ప్రధాన లక్ష్యం కూడా  అదే. పద్యం చదివే ఒక తరం అంతరించిపోకుండా కాపాడ్డంతో పాటు, మన భారతీయ జ్ఞాన పరంపరను కొనసాగించే శక్తిసామర్థ్యాలను తరువాత తరం వాళ్ళు అందుకోవాలంటే చేయాల్సినవేమిటో స్ఫురింపజేయడం, తెలుగు భాషా సాహిత్యాల్లోని పరిమళాల్ని ఆస్వాదించే పాఠకులను పెంపొందించడానికి దీన్నొక ఉపకరణంగా భావించినట్లున్నారు.

ఈ సదస్సు సంచికలో భట్టుమూర్తి రచనా వైదుష్యాన్ని, వసుచరిత్ర పద్యాల్లోని రాగం మాధుర్యాన్ని, వస్తు వైవిధ్యాన్ని వివరించిన పత్రాలు ఉన్నాయి. వసుచరిత్రలో గల పద్యాలకు రాగాలను స్వరపరిచారని గతంలో చదువుకున్నాం. శిష్టు కృష్ణమూర్తి వసుచరిత్రకు ఒక్కొక్క

పద్యానికి ఎనిమిదేసి అర్థాలను వివరించడంతో పాటు, ఆ యా పద్యాలకు వివిధ రాగాలను కూడా నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారు 'వసుచరిత్ర–సంగీత సాహిత్యములు' పేరుతో ఆయా రంగాలలో నిష్ణాతులైన పుట్టపర్తి నారాయణాచార్యుల వారి చేత వ్యాసాన్ని రాయించి పుస్తకంగా ప్రచురించారు. వాటిని చదవలేనివారికి లేదా అందుబాటులో లేనివారికి డా. మోగంటి సుధామయిగారు వసుచరిత్ర పద్యాలకు రాగాన్ని కడితే ఎలా ఉంటుందో రుచి చూపించారు. తెలుగు సాహిత్యంలోని సంగీతాత్మకతను పద్యాల ద్వారా ఎలా వర్ణించవచ్చో, తెలుగు సాహిత్య పరిమళాల్ని వినిపించేలా చేశారు. ఇంచుమించు ఈ వ్యాసాన్ని పోలినదే అయినా సంగీత సాహిత్యాలు ఒకదానితో మరొకటి ఎలా పెనవేసుకుంటాయో డా.బి.సుబ్బలక్ష్మిగారి వ్యాసం వివరిస్తుంది. యస్.కోకిల లక్ష్మిగారు కూడా వసుచరిత్రలోని సంగీతలయలను పద్యాల్లో ఎలా చూడొచ్చో రెండు పద్యాల్లో వివరించారు. సాహిత్యంలో సంగీతం మాత్రమే కాకుండా కవి భట్టుమూర్తి, భారతీయ విజ్ఞాన వారసత్వాన్నెలా అందించాడో డా. ఆతుకూరి వేంకటేశ్వర్లు (యోగి) గారి వ్యాసం విశిష్టమైంది. ఇది నూతన జ్ఞానవాకిళ్ళను తెరుస్తుంది. ప్రకృతికీ, మానవునికీ ఉన్న అవినాభావసంబంధాన్నీ ఈ రెండింటి సంయోగం వల్ల ఎలా సిద్ధిస్తాయో చక్కని ప్రతిపాదనలు చేశారు.

వసుచరిత్రలో గిరిక బాల్యాన్ని వర్ణించే భాగం చాలావరకు విద్యార్థులకు పాఠ్యాంశాలుగా ఉంది. నదిలోని సౌకుమార్యత, పర్వతంలోని కాఠిన్యాన్ని తల్లిదండ్రులకు అనువర్తింపజేసే చక్కని పోలికలు ఎన్నో ఈ ఆశ్వాసంలో ఉంటాయి. వీటిని పాఠంగా చదివే విద్యార్థులకు తెలుగు భాషలోని శ్లేష చమత్కారాలను చక్కగా వివరిస్తూ భాష పట్ల ఆసక్తిని పెంపొందిందవచ్చు. ఇటువంటి ఒక మంచి పత్రాన్ని డా. కొనుకల్ల బాలకృష్ణ రాశారు. ఇది పరిశోధన పత్రాన్ని ఎలా రాయాలో చెప్పడానికి ఒక మోడల్ గా చూపించవచ్చు. గిరిక పాత్ర చిత్రణ గురించే వివరించినా కొత్త సమన్వయాలతో డా. రేచర్ల శ్రీలక్ష్మి చెప్పిన విధానం ఆలోచనాత్మకంగా ఉంది. శుక్తిమతీ కోలాహలుల ప్రణయ వృత్తాంతాన్ని చిత్రించడంలో భట్టుమూర్తి చూపించిన నైపుణ్యాన్ని వై.బుజ్జి వివరించిన పత్రం కూడా బాగుంది.

వసుచరిత్రలోని సౌందర్యం, సంగీతం, ఛందోవైవిధ్యం, శ్లేష చమత్కారం వంటివన్నీ సాహిత్యాంశాలు. ఇవి సాహిత్య విద్యార్థులకు అత్యంత ముఖ్యనవే.కానీ, మనం ఆధునిక సమాజంలో జీవిస్తున్నాం. ప్రాచీన కావ్యాలను ఆధునిక కాలంలో చదవాల్సిన అవసరమేమిటనే ప్రశ్న ఎదురైనప్పుడల్లా సమాధానాలు చెప్పుకోవడానికి నీళ్ళు నములుతున్న పరిస్థితి కనిపిస్తుంది. దీనికి కారణం ఆ కావ్యాల్లోని ప్రాసంగికతను, జాతి, వార్తా చమత్కారాలను గుర్తించే దిశగా అధ్యయనాలు జరగకపోవడం ఒకటైతే, సమాజానికి ఉపయోగపడని సాహిత్యం సమాజం గుర్తించదనే అంశాన్ని గమనించి, ఆ సాహిత్యంలో కనిపించే కళాత్మక వాస్తవికత ద్వారా సామాజిక వాస్తవికతను వివరించే నైపుణ్యం లోపించడం కూడా మరొక కారణమవుతుంది. దీన్ని డా.సముద్రాల ప్రిస్కిల్ల రాసిన 'వసుచరిత్ర–సామాజిక వాస్తవికత' పరిశోధన పత్రం వివరిస్తుంది. ఇప్పుడు ప్రాచీన లేదా సంప్రదాయ సాహిత్యం జరగాల్సిన అధ్యయన దృక్పథాన్ని శాస్త్రీయంగా ఈ పత్రంలో విశ్లేషించారు. ఈ పత్రం కూడా సామాజిక, సాంస్కృతిక అధ్యయన పద్ధతిలో సాహిత్యాన్ని పరిశీలించేవారికి ఒక నమూనా పత్రంగా నిలుస్తుంది.

మొత్తం మీద తెలుగు సాహిత్యంలో గల వైభవాన్ని వివరించాలనే ప్రయత్నంతో నిర్వహించిన ఈ సదస్సులో రీసెర్చ్ స్కాలర్స్ కూడా ఒకరిద్దరు మంచి పత్రాలను రచించారు. అయితే సమాచారాన్ని వెతకడం, దాన్ని అధ్యయనం చేయడంలో సులభమైన మార్గాలను అన్వేషిస్తున్నారు. సాహిత్య చరిత్రలను, ఇంటర్నెట్ లో అందుబాటులో ఉన్న పుస్తకాలను, వికీపీడియాలపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. మూల గ్రంథాలను, వాటి వ్యాఖ్యానాలను, వాటిపై వచ్చిన సిద్ధాంత గ్రంథాలను, వ్యాసాలను చూడాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే వసుచరిత్రపై విస్తృతంగా సాహిత్యం వెలువడింది. మహాభారతంలోని మూలవస్తువుని మాత్రమే కాకుండా, కాళిదాసు అభిజ్ఞాన శాకుంతలం నాటకం, శృంగార శాకుంతలం, మనుచరిత్రాది కావ్యాల నుండి తీసుకున్న అంశాలతో కొత్త పరిశోధనాంశాలను విస్తరించే పత్రాలను రాయొచ్చు. అలాంటి ఒక పత్రాన్ని ఒక పరిశోధకురాలు సంస్కృత అనువాదంతో తులనాత్మకంగా పరిశీలిస్తూ ఒక పత్రం వచ్చింది. ఇంటర్నెట్ లో కూడా అందుబాటులో ఉన్న వజ్ఝల చినసీతారామ శాస్త్రి 'వసుచరిత్ర విమర్శనము'లో అనేక నూతనాంశాలను గమనించవచ్చు.

ఏది ఏమైనా తెలుగు సాహిత్యం, అదీ పద్యసాహిత్యాన్ని మళ్ళీ పునరుజ్జీవింపజేసే ప్రయత్నంలో భాగంగా ఈ సదస్సుని నిర్వహించారని అనుకోవచ్చు. చక్కని ప్రయత్నం చేసిన సదస్సు నిర్వాహకులు డా.సముద్రాల ప్రిస్కిల్లా గారిని, తెలుగు శాఖ అధ్యక్షులు, డా. పి. ఏ. సత్యనారాయణ గారిని అభినందిస్తున్నాను. పరిశోధన పత్రాలను రాసిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మీతో నాలుగు మాటలు మాట్లాడే అవకాశం కలిగించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. రామచంద్ర ఆర్కే గారికి, నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు,**
పూర్వ అధ్యక్షులు, తెలుగు శాఖ,
యూనివర్సిటి ఆఫ్ హైదరాబాద్,

**Dr. Pothuguntla Vijaya Kumar** **(MA(Gold Medalist), MPhil, PhD)** Associate Professor of Telugu, School of Humanities,
UNIVERSITY OF HYDERABAD,
Prof. C. R. Rao Road, Gachibowli,

http://www.uohyd.ac.in

**E-mails:**
vijayakumar@uohyd.ac.in
vijayakumar010277@gmail.com
**Mobile:** 9849302546, 9063702546
**Hyderabad -500046, T S, INDIA**

# అభినందన.....



ప్రతిష్ఠాత్మకమైన రాజమహేంద్రవరం ప్రభుత్వ కళాశాల(అ) తెలుగు శాఖ, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా “వసు చరిత్ర - పర్యాలోచనం” అనే అంశం మీద అంతర్జాల సదస్సు నిర్వహించడం అభినందనీయం. గిడుగు రామ్మూర్తి పంతులు 163వ జయంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని దిగ్విజయంగా నిర్వహించి కృషిచేసిన ఆధ్యాపకులను అందర్నీ హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. తెలుగు శాఖకు ఆశీస్సులను, సహాయ సహకారాలను అందిస్తూన్న కళాశాల ప్రిన్సిపల్ డా. రామచంద్ర ఆర్కే గారికి నా హృదయపూర్వక నమస్సుమాంజలి తెలియజేస్తున్నాను. తెలుగు సాహిత్యంలో ప్రబంధ యుగంలో శ్లేష ప్రబంధం రాసిన తొలి వ్యక్తి భట్టు మూర్తి గారికి ఎనలేని ఖ్యాతి ఉంది. “శతలేఖినీ పద్య సంధాన ధౌరేయుడు” అయిన రామరాజభూషణుడు వసు చరిత్ర ప్రబంధాన్ని శ్లేష ప్రబంధంగా రచించాడు. ఒక కావ్యాన్ని ఒక అర్థంలో రాయడమే కష్టం అనుకుంటే శుక్తి మతి కోలాహలులను నాయికా నాయకుల పరంగా నదీ పర్వతాల పరంగా రాశాడు. ప్రతి పద్యాన్ని కూడా చదువుతూ ఉంటే శ్లేషార్థాన్ని నిబిడీకృతం చేసిన ప్రతిభ స్పష్టంగా కనిపిస్తుంది. “సంగీత సాహిత్య కళా రహస్య నిధి” వంటి బిరుదు రామరాజభూషణునికే ఉంది. వసు చరిత్రలో పద్యాలను వీణ మీద వాయించగలిగినటువంటి సంగీత శక్తి కూడా ఉందని వసు చరిత్రకు పేరు ఉంది.

ఈ వసు చరిత్ర ఆధారంగా ఎన్నో పిల్ల వసు చరిత్రలు పుట్టుకొచ్చాయి. మహాభారతంలో కేవలం 12 గద్య పద్యాలతో ఉన్నటువంటి అంశాన్ని తీసుకొని, శ్లేష ప్రబంధంగా సుమారు ఎనిమిది వందల పద్యాలతో రచించడం రామరాజభూషణునికే చెల్లింది. ఆ నేపథ్యంలో వసు చరిత్ర ప్రబంధంపై "వసు చరిత్ర - పర్యాలోచనం" అనే అంశముతో శాస్త్రీయ పరిశోధనాత్మక దృక్పథంతో వెలుగులోకి తీసుకురావాలనే సంకల్పంతో చక్కని రూపకల్పన చేసిన తెలుగు శాఖ అధ్యక్షులు డా. పి. ఏ. సత్యనారాయణ గారికి సదస్సు నిర్వాహకులు డా. సముద్రాల ప్రిస్కిల్ల గారికి, శుభాశీస్సులు తెలియజేస్తున్నాను. పరిశోధన పత్రాలను రాసిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.



**డా. పి. విజయ్ కుమార్,**
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ,
యూనివర్సిటి ఆఫ్ హైదరాబాద్

| | | |
|---|---|---|
| **CH. USHA RANI**<br>**(MA) HINDI**<br>, Assistant Professor of Hindi,<br>Government College (A),<br>**Hyderabad -533103, AP, INDIA** | | **Mobile:** 7032323801<br>www.gcrjy..ac.in |

## అభినందన..



తెలుగు సాహిత్య జగతిలో వసు చరిత్ర ఒక ఆణిముత్యం. ఇది సాహిత్య వర్ణనాత్మక, శైలికి వివరణాత్మక శైలికి ప్రసిద్ధిగాంచింది. సాంప్రదాయ, సామాజిక విలువలను అందిస్తుంది ఈ కథ ఇల్లు హిందూ పురాణాల నుండి తీసుకోబడినది విధి విధేయత, మానవ సామాజిక జీవనానికి ఆదర్శప్రాయంగా నిలుస్తుంది. వసు చరిత్రలో శక్తిమతి కోలాహల వృత్తాంతం అత్యంత రమణీయమైన ఘట్టం. ఈ సందర్భంలో కవి నది పర్వతాలకు దైవీ రూపాన్ని ఆపాదించి రచించారు. ఇలా రచించడం చమత్కారానికే కాదు లౌకిక అనుభవానికి సంబంధించిన రాగ బంధు రీతులను తెలియపరచడానికి అని అనవచ్చును. రాజమండ్రి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ అంతర్జాల సదస్సు ద్వారా వసు చరిత్ర వైభవాన్ని తేనెల తేటల పదాల్ని వసు చరిత్ర రచన సౌందర్యాన్ని "వసుచరిత్ర - పర్యాలోచనం" అనే అంశం మీద వ్యాస సంకలనం తీసుకొచ్చే ప్రయత్నం, చేయడం తెలుగు సాహిత్య రంగానికి గర్వకారణం. ఈ విషయంలో ఆద్యంత రూపకల్పన చేసి కృషి చేసిన తెలుగు శాఖ అధ్యక్షులు డా. పి. ఏ. సత్యనారాయణ గారికి సదస్సు నిర్వాహకులు డా. సముద్రాల ప్రిస్కిల్ల గారికి, హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

సిహెచ్. ఉషారాణి
హిందీ విభాగం
గవర్నమెంట్ కాలేజ్ (అ)
రాజమహేంద్రవరం
తూర్పుగోదావరి జిల్లా

**Dr. SAMUDRALA PRISKILLA**
**(MA, MPhil, PhD),** Assistant Professor of Telugu, Government College (A),
**Hyderabad -533103, AP, INDIA**

**E-mail:** priskilla.samudraala@gmail.com
**Mobile:** 7075091195
www.gcrjy..ac.in

## సంపాదకీయం..



తెలుగు సాహిత్య జగత్తులో మణితునక విజ్ఞాన భాండాగారపు మచ్చుతునక సామాజిక వాస్తవికతకు, కల్పనా సౌందర్య భావ సృష్టికి నిదర్శనమైన శుభమూర్తి రచించిన, అజరామరమైన విశిష్ట ప్రబంధమైన వసు చరిత్ర. అటువంటి వసు చరిత్ర మీద అంతర్జాతీయ అంతర్జాల సదస్సు నిర్వహించడానికి గొప్ప అవకాశం లభించడం శుభకరమైన విషయం. 29 ఆగష్టు 2025వ తేదీన, తెలుగు భాషా దినోత్సవం నాడు "వసుచరిత్ర ప్రబంధం–పర్యాలోచనం" పేరుతో ఒకరోజు అంతర్జాతీయ సదస్సుగా రూపుదిద్దుకుంది.

అయితే వసు చరిత్రలోని కథాంశం మార్కండేయ పురాణములోను, మహాభారతంలోని ఉపరిచరవసువు కథలోనూ సంక్షిప్త ఆధారంగా కన్పిస్తుంది. శుభమూర్తి ప్రబంధం రచించిన తరువాత పిల్ల వసుచరిత్రలు, ఎన్నో వ్యాఖ్యానాలు, వసుచరిత్ర విమర్శనము వజ్ఝల చిన సీతారామస్వామి శాస్త్రి , సూద్రకవి శుభమూర్తి వైశిష్ట్యం ఆచార్య కొలకలూరి ఇనాక్ (నాన్నగారు) ఇంకా ఎన్నో పరిశోధక వ్యాసాలూ, సిద్ధాంత గ్రంథాలున్న విషయం లోకవిదితం.

ఈ సంకలనంలో మొత్తం 35 వ్యాసాలు ఉన్నాయి. తెలుగు సాహిత్యంలో వసుచరిత్ర వైభవం, కథ గొప్పదనం, వసుచరిత్రలో దైవ, మానవ సంబంధాలు, ఇతివృత్త ప్రాశస్త్యం, సంగీత ప్రావీణ్యత, శ్లేష చమత్కారం, పద్య చమత్కారం, ప్రకృతి మానవ సమ్మిళిత జీవనం, భావ సౌందర్యాత్మకత, భాషా సౌందర్యం, వర్ణనా నైపుణ్యం, రసపోషణ, నాటకీయత, ఆలంకారికత, ప్రణయం, పాత్రల పరంగా గిరిక, నర్మసచివుని వాక్చాతుర్యం, తెలుగు - సంస్కృత అనువాదం, స్వర యోగ ప్రతిపాదన, వాస్తవిక దృక్పథం, సమకాలీన సమాజానికి అన్వయించిన దృక్పథం, మొదలైన అంశాలు పొందుపరచబడిన వ్యాసాలు ఉన్నాయి. ఈ సంకలనం తదనంతర పరిశోధక అన్వేషకులకు పరిశోధక ఆకారంగా ఉపయోగపడుతుందని భావన.

ప్రిస్కిల్ల

డా. సముద్రాల ప్రిస్కిల్ల
ప్రభుత్వ కళాశాల (అ),
తెలుగు శాఖ
రాజమహేంద్రవరం,

**Dr. SAMUDRALA PRISKILLA**
**(MA, MPhil, PhD),** Assistant Professor of Telugu, Government College (A),
**Hyderabad -533103, AP, INDIA**

**E-mail:** priskilla.samudraala@gmail.com
**Mobile:** 7075091195
www.gcrjy..ac.in

## కృతజ్ఞతలు...



ప్రత్యేకంగా ఈ 35 పరిశోధనాత్మక వ్యాసాలను సంకలనంగా తీసుకురావడానికి సహకరించిన అందరికీ నా హృదయపూర్వక సాధువాధాలు తెలియజేస్తున్నాను. భావితరాలకు ఆకర గ్రంధంగా ఉపయోగపడితే ఈ సంకలనం వెలువడిన సార్ధకత లభించినట్లే అవుతుంది.

ఆద్యంతం అనుమతి ఇచ్చి, దిశానిర్దేశం చేస్తూ ప్రోత్సహించిన, గౌరవ కళాశాల ప్రిన్సిపాల్ డా. రామచంద్ర ఆర్కే, ప్రభుత్వ కళాశాల (అ) రాజమహేంద్రవరం గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అన్న అని పిలవగలిగిన ఆత్మీయతతో సాలోచనతో సముచితంగా పరిష్కారయుతంగా అభయానుమతి అందించిన, ఈ సదస్సును అంతర్జాతీయ స్థాయికి ప్రణాళిక చేసిన తెలుగు శాఖ అధ్యక్షులు డా. పోలుమాటి అన్నవరం సత్యనారాయణ అన్నగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

నేటి కాలానికి తెలుగు సాహిత్యానికి దిక్సూచి, విశేష కృషి చేసిన తెలుగు సాహిత్య స్రష్ట, ఆంధ్రాచార్యులు & విశ్వవిద్యాలయ పరిపాలకులు, పద్మశ్రీ, కళాప్రపూర్ణ, మహామహోపాధ్యాయ గౌరవ స్వీకర్త మూర్తిదేవి, సాహిత్య అకాడమీ, తెలుగు భారతి, వైయస్సార్ ఎల్ పురస్కార గ్రహీత, నాన్నగారు అనేటంత ఆప్యాయత చూపించి, గమనాత్మక అభినందనలు తెలియజేసిన ఆచార్య కొలకలూరి ఇనాక్ నాన్నగారికి అనంత కోటి కృతజ్ఞతలు తెలియజేసున్నాను.

ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన మానవతా వాది శాస్త్రీయ దృక్పథం, వాస్తవిక దృక్పథంతో ఎందరో పరిశోధకులకు దారి చూపినవారు, మాతృమూర్తి, అమ్మలా నా జీవితాన్ని తీర్చిదిద్దిన, అభినందనలు తెలియజేసిన నా గురువులు అయిన తెలుగు శాఖ, కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాదు, విశ్రాంత ఆచార్యులు, ఆచార్య జి. అరుణ కుమారి అమ్మ గారికి అనంత కోటి కృతజ్ఞతలు తెలియజేసున్నాను.

" దార్ల వారి మాట దారిచూపే బాట", అన్న చందాన, వెన్నంటి ఉండి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ఆయన పాఠాలు స్వయంగా వినే అవకాశం లభించడం, అడిగిన వెంటనే ముందుమాట రాసిన తెలుగు శాఖ, పూర్వ అధ్యక్షులు, యూనివర్సిటి ఆఫ్ హైదరాబాద్ ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఉన్నత వ్యక్తిత్వంతో విజయశిఖరాలకు చేరుకొని ఎందరో విద్యార్థులకు బాసటగా నిలిచిన, ప్రధాన వక్తలుగా వ్యవహరించిన డా. పి. విజయ్ కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, యూనివర్సిటి ఆఫ్ హైదరాబాద్, డా. శ్రీ గణేష్ తొట్టెంపూడి, ఫాకల్టీ, యూనివర్సిటీ ఆఫ్ డిజిటల్ సైన్స్ జర్మనీ, అన్నయ్యలు ఇద్దరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

నిర్వహణ కమిటీ సభ్యులుగా కృషి చేసిన ప్రభుత్వ కళాశాల(అ), రాజమహేంద్రవరం తెలుగుశాఖ, డా. పి. ఎ. సత్యనారాయణ, షేక్ జరీనా బేగం, డా. బి. సుబ్బలక్ష్మి, డా. ఏ. వెంకటేశ్వర్లు (యోగి), పి. జగజ్జీవన్ రామ్ (అన్న), డా. పి. శివాజి, కె. ఎం. సౌందర్యవతి, డి. రాజు, డా. డి. ప్రేమకుమారి గార్లకు అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ప్రూఫ్ రీడింగ్ కి తమవంతు చేయందించిన నా విద్యార్థులు యు. నాగమణి, జి. యాకోబులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.


డా. సముద్రాల ప్రిస్కిల్ల
ప్రభుత్వ కళాశాల (అ),
తెలుగు శాఖ
రాజమహేంద్రవరం,



GCRJY

GOVERNMENT COLEGE, RAJAHMUNDRY

AUTONOMOUS - NAAC - A+



# విషయ సూచిక

1.భట్టుమూర్తి రచనా వైదుష్యం.....1 - 4

భమిడిపాటి గౌరీశంకర్; H.O.D telugu Gayatri college of science and management, srikakulam

2.వసుచరిత్ర పద్యాలు - రాగమాధుర్యం.....5 - 7

డా. మోగంటి సుధామయి, తెలుగు అధ్యాపకురాలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సీతానగరం

3.భట్టుమూర్తి వసు చరిత్ర - వస్తు వైవిధ్యం.....8 - 12

డా.మరపట్ల రాజు, పరిశోధక విద్యార్థి, మద్రాసు క్రైస్తవ కళాశాల, తాంబరం, చెన్నై.

4.గిరిక బాల్యచిత్రణ - శ్లేషచమత్కృతి.....13 - 20

డా. కానుకొల్లు బాలకృష్ణ, తెలుగు అధ్యాపకులు, ఎస్. డబ్ల్యూ. ఆర్. ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల, కంచికచర్ల.

5.వసుచరిత్ర - ప్రాకృతికాంశాల పరిశీలన.....21 - 24

జంపని నాగప్రసూన, పరిశోధక విద్యార్థిని, హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు

6.వసుచరిత్ర.. వివిధాంశములు.....25- 27

ఎం. లక్ష్మి , తెలుగు లెక్చరర్, వి.ఎస్.ఎం. కళాశాల, రామచంద్రపురం, కాకినాడ జిల్లా

7. వసుచరిత్ర - సౌందర్యాత్మక అంశాల పరిశీలన.....28 - 31

ల్యాదెల్ల సందీప్, తెలుగు ఉపాధ్యాయులు, విద్యాశాఖ- తెలుగు, తెలంగాణ అల్పసంఖ్యాకుల గురుకుల పాఠశాల, హైదరాబాద్.

8.వసుచరిత్ర - నగర వర్ణనా వైభవం.....32 - 35

డా. యస్. జ్యోతి, తెలుగు లెక్చరర్, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా కళాశాల,కోఠి, హైద్రాబాద్

9.వసుచరిత్ర - నర్మసచివుని వాక్చాతుర్యము.....36 - 39

శ్రీ మాధవి అళహరి, ఫ్యాషన్ డిజైనర్, అంత్రప్రెన్యూర్, ముగ్ధ డిజైన్స్, హైదరాబాద్

10.వసుచరిత్రలో రసపోషణ - ఒక పరిశీలన.....40 - 42

తండు శివుడు, స్నాతకోత్తర విద్యార్థి, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

11.వసుచరిత్ర.. భాషా సౌందర్యం....43 - 45

డా.దార్లపూడి శివరామకృష్ణ, తెలుగు లెక్చరర్, ప్రభుత్వ మోడల్ కళాశాల, పాతపట్నం, శ్రీకాకుళం జిల్లా.

12.వసుచరిత్ర యందలి నాటకీయత...ఒక పరిశీలన....46 - 50

డా. గెడ్డవలస రవికుమార్, తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నరసన్నపేట, శ్రీకాకుళం జిల్లా.

13.తెలుగు- సంస్కృత వసు చరిత్రలు: అనువాద విధానం....51 - 57

నాయుడు వెంకట దుర్గాభవాని, పరిశోధక విద్యార్థిని, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

14.వసు చరిత్ర - వర్ణన నైపుణ్యం....58 - 59

Dr. Burgula Swarupa, Associate professor, MVS ARTS & SCIENCE COLLEGE (A). CHRISTIAN PALLY. MAHABUB NAGAR.

15.వసుచరిత్ర- కథా స్వారస్యం....60 - 63

Dr. D Parvathi Devi, తెలుగు అధ్యాపకులు, Government IASE, B.Ed college, kurnool.

16.వసు చరిత్ర అలంకార వర్ణన - భట్టుమూర్తి కౌశల్యం....64 - 67

కాపర్తి స్వరాజ్యం, పరిశోధక విద్యార్థి,కాకతీయ విశ్వవిద్యాలయం,

17.వసుచరిత్ర గిరిక శైత్యోపచారములు....68 - 69

Dr K Premakumari, Department of Telugu, Govt College (A), Rajamahendravaram.

18.రామరాజభూషణుడి వసు చరిత్ర కథాంశం....70 - 75

డా, ఆశీర్వాదం తాడిమళ్ళ, తెలుగు అధ్యాపకులు, పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాల (అ), కాకినాడ

19.వసు చరిత్ర ప్రబంధం - ప్రకృతి అంశాల పరిశీలన....76 - 78

డా. ఇ. కళ్యాణి, తెలుగు అధ్యాపకురాలు, కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ కళాశాల, మాచర్ల, పల్నాడు జిల్లా.

20.వసుచరిత్ర అలంకార శైలి - ఒక పరిశీలన....79 - 80

శ్రీమతి అరుణ కొప్పిశెట్టి, తెలుగు అధ్యాపకురాలు, పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాల (అ), కాకినాడ.

21.వాఙ్మయ సముద్రంలో వసు చరిత్ర వైభవం....81 - 83

డా. బి. సుబ్బలక్ష్మి, తెలుగు శాఖ, ప్రభుత్వ కళాశాల (అ), రాజమహేంద్రవరం.

22.వసు చరిత్రలో మానవ సంబంధాలు....84

ఏటూరు మౌనిక, స్నాతకోత్తర విద్యార్థి, ప్రభుత్వ కళాశాల (అ), రాజమహేంద్రవరం.

23.శుక్తిమతి కోలాహలుల ప్రణయ వృత్తాంతం........................................................................................85 - 87

వై బుజ్జి, సంస్కృత శాఖాధిపతి, పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాల (అ), కాకినాడ.

24.వసు చరిత్ర కథ - ప్రాశస్త్యం పరిశీలన........................................................................................88 - 91

జె. మాధుర్య, తెలుగు శాఖ, స్నాతకోత్తర విద్యార్థి, ప్రభుత్వ కళాశాల (అ), రాజమహేంద్రవరం.

25. వసుచరిత్ర గిరిక వర్ణన........................................................................................92 - 96

డా. రేచర్ల శ్రీలక్ష్మి, తెలుగు అధ్యాపకురాలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల. శృంగవరపు కోట.

26.వసు చరిత్రలో రామరాజభూషణుని పద్య చమత్కారం........................................................................................97 - 99

Dr P Sivaji, Department of Telugu, Govt College(A), Rajamahendravaram.

27.అర్వాచీనుల అలంకారిక ఆకర గ్రంథంగా వసుచరిత్ర........................................................................................100 - 101

డా.పోలుమాటి అన్నవరం సత్యనారాయణ, ప్రభుత్వ కళాశాల (అ), రాజమహేంద్రవరం.

28.వసుచరిత్ర - వసురాజు గుణగణ వీక్షణ........................................................................................102 - 106

కట్ట రజిత, తెలుగు అధ్యాపకురాలు, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, మంచిర్యాల.

29. భట్టుమూర్తి- కవితా వైభవం........................................................................................107 - 108

కె. సురేష్ బాబు, తెలుగు లెక్చరర్ , ఎస్. వి. కె. పి & డా. కె. ఎస్ రాజు ఆర్ట్స్ & సైన్స్ కళాశాల పెనుగొండ, పశ్చిమ గోదావరి జిల్లా.

30.వసు చరిత్ర -సంగీతాత్మకలయ ప్రభావం........................................................................................109 - 110

ఎస్. కోకిల, తెలుగు శాఖ, స్నాతకోత్తర విద్యార్థి, ప్రభుత్వ కళాశాల (అ), రాజమహేంద్రవరం.

31.వసుచరిత్ర - స్వరయోగం........................................................................................111 - 113

డా. ఏ. వెంకటేశ్వర యోగి, తెలుగు శాఖ, ప్రభుత్వ కళాశాల (అ), రాజమహేంద్రవరం.

32.వసుచరిత్ర - వర్ణనా వైశిష్ట్యం........................................................................................114 - 119

డా. బి. హేమ మాలిని, తెలుగు అధ్యాపకురాలు, తెలుగు శాఖ, ప్రభుత్వ కళాశాల, అనంతపురం.

33.వసుచరిత్రలో దైవ మానవ సంబంధాలు........................................................................................120

డా. ఎన్. సుజాత, తెలుగు అధ్యాపకురాలు, ప్రభుత్వ కళాశాల, రామచంద్రాపురం.

**34.వసుచరిత్ర ఆదర్శ పాత్రల విశ్లేషణ -సమకాలీన అన్వయం....................................................................121 - 126**

డాక్టర్ ఎం. పద్మగౌరి, తెలుగు అధ్యాపకులు, బొమ్మూరు, రాజమహేంద్రవరం

అరిగెల శ్రీకాంత్, తెలుగు పరిశోధక విద్యార్థి, ద్రావిడ విశ్వవిద్యాలయం ,కుప్పం

**35. వసుచరిత్ర - సామాజిక వాస్తవికత..................................................................................................127 - 129**

**డా సముద్రాల ప్రిస్కిల్ల, తెలుగు అధ్యాపకురాలు, ప్రభుత్వ కళాశాల (అ), రాజమహేంద్రవరం**

**యు. నాగమణి, అతిథి ఆధ్యాపకురాలు, ఎస్.కే.ఆర్. మహిళా ప్రభుత్వ కళాశాల, రాజమహేంద్రవరం.**

**Volume 14, Issue 11(5), November 2025**
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY
EDUCATIONAL RESEARCH

**Published by**
Sucharitha Publications
48-12-3/7, Flat No: 302, Alekya Residency
Srinagar, Visakhapatnam – 530 016
Andhra Pradesh – India
Email: victorphilosophy@gmail.com
Website: www.ijmer.in

# Editorial Board


**Editor-in-Chief**
**Dr. K. Victor Babu**
Professor, Institute of Education
Bulehora University, Ethiopia.

## EDITORIAL BOARD MEMBERS

**Prof. S.Mahendra Dev**
Vice Chancellor
Indira Gandhi Institute of Development Research
Mumbai

**Prof.Y.C. Simhadri**
Vice Chancellor, Patna University
Former Director
Institute of Constitutional and Parliamentary Studies, New Delhi &
Formerly Vice Chancellor of
Benaras Hindu University, Andhra University
Nagarjuna University, Patna University

**Prof. (Dr.) Sohan Raj Tater**
Former Vice Chancellor
Singhania University, Rajasthan

**Prof.K.Sreerama Murty**
Department of Economics
Andhra University - Visakhapatnam

**Dr.V.Venkateswarlu**
Assistant Professor
Dept. of Sociology & Social Work
Acharya Nagarjuna University, Guntur

**Prof. P.D.Satya Paul**
Department of Anthropology
Andhra University – Visakhapatnam

**Prof. Josef HÖCHTL**
Department of Political Economy
University of Vienna, Vienna &
Ex. Member of the Austrian Parliament
Austria

**Prof. Alexander Chumakov**
Chair of Philosophy
Russian Philosophical Society
Moscow, Russia

**Prof. Fidel Gutierrez Vivanco**
Founder and President
Escuela Virtual de Asesoría Filosófica
Lima Peru

**Prof. Igor Kondrashin**
The Member of The Russian Philosophical Society
The Russian Humanist Society and Expert of The UNESCO, Moscow, Russia

**Dr. Zoran Vujisiæ**
Rector
St. Gregory Nazianzen Orthodox Institute
Universidad Rural de Guatemala, GT, U.S.A

**Prof.U.Shameem**
Department of Zoology
Andhra University Visakhapatnam

**Dr. N.V.S.Suryanarayana**
Dept. of Education, A.U. Campus
Vizianagaram

**Dr. Kameswara Sharma YVR**
Asst. Professor
Dept. of Zoology
Sri. Venkateswara College, Delhi University, Delhi

**I Ketut Donder**
Depasar State Institute of Hindu Dharma
Indonesia

**Prof. Roger Wiemers**
Professor of Education
Lipscomb University, Nashville, USA

**Dr. N.S. Dhanam**
Department of Philosophy
Andhra University
Visakhapatnam

**Dr.B.S.N.Murthy**

Department of Mechanical Engineering
GITAM University
Visakhapatnam

**Dr.S.V Lakshmana Rao**
Coordinator
A.P State Resource Center
Visakhapatnam

**Dr.S.Kannan**
Department of History
Annamalai University
Annamalai Nagar, Chidambaram

**Dr. B. Venkataswamy**
H.O.D., & Associate Professor
Dept. of Telugu, P.A.S. College
Pedanandipadu, Guntur, India

**Dr.E. Ashok Kumar**
Department of Education
North- Eastern Hill University, Shillong

**Dr.K.Chaitanya**
Department of Chemistry
Nanjing University of Science and Technology
People's Republic of China

**Dr.Merina Islam**
Department of Philosophy
Cachar College, Assam

**Dr. Bipasha Sinha**
S. S. Jalan Girls' College
University of Calcutta, Calcutta

**Prof. N Kanakaratnam**
Dept. of History, Archaeology & Culture
Dravidian University, Kuppam
Andhra Pradesh

**Dr. K. John Babu**
Department of Journalism & Mass Comm
Central University of Kashmir, Kashmir

**Dr.T.V.Ramana**
Department of Economics, Andhra University Campus, Kakinada

**Dr.Ton Quang Cuong**
Dean of Faculty of Teacher Education
University of Education, VNU, Hanoi

**Prof. Chanakya Kumar**
Department of Computer Science
University of Pune,Pune

**Prof. Djordje Branko Vukelic**
Department for Production Engineering
University of Novi Sad, Serbia

**Prof. Shobha V Huilgol**
Department of Pharmacology
Off- Al- Ameen Medical College, Bijapur

**Prof.Joseph R.Jayakar**
Department of English
GITAM University
Hyderabad

**Prof.Francesco Massoni**
Department of Public Health Sciences
University of Sapienza, Rome

**Prof.Mehsin Jabel Atteya**
Al-Mustansiriyah University
College of Education
Department of Mathematics, Iraq

**Prof. Ronato Sabalza Ballado**
Department of Mathematics
University of Eastern Philippines, Philippines

**Dr.Senthur Velmurugan .V**
Librarian
Kalasalingam University
Krishnankovil Tamilnadu

**Dr.J.B.Chakravarthi**
Assistant Professor
Department of Sahitya
Rasthritya Sanskrit Vidyapeetha, Tirupati

**Prof. R. Siva Prasadh**
Institute of Advanced Studies in Education
Andhra University, Visakhapatnam

**© Editor-in-Chief, IJMER®**

**Typeset and Printed in India**
**www.ijmer.in**

**IJMER,** Journal of Multidisciplinary Educational Research, concentrates on critical and creative research in multidisciplinary traditions. This journal seeks to promote original research and cultivate a fruitful dialogue between old and new thought.

**Dr. K. VICTOR BABU**
M.A.,M.A.,M.Phil.,Ph.D.,PDF, (D.Lit)
Editor-in-Chief
International Journal of Multidisciplinary Educational Research (IJMER) &
Sucharitha: A Journal of Philosophy and Religion

**ISSN : 2277 – 7881**
**Impact Factor :9.014 (2025)**
**Index Copernicus Value: 5.16**

## Editorial……

It is heartening to note that our journal is able to sustain the enthusiasm and covering various facets of knowledge. It is our hope that IJMER would continue to live up to its fullest expectations savoring the thoughts of the intellectuals associated with its functioning .Our progress is steady and we are in a position now to receive evaluate and publish as many articles as we can. The response from the academicians and scholars is excellent and we are proud to acknowledge this stimulating aspect.

The writers with their rich research experience in the academic fields are contributing excellently and making IJMER march to progress as envisaged. The interdisciplinary topics bring in a spirit of immense participation enabling us to understand the relations in the growing competitive world. Our endeavour will be to keep IJMER as a perfect tool in making all its participants to work to unity with their thoughts and action.

The Editor thanks one and all for their input towards the growth of the **Knowledge Based Society**. All of us together are making continues efforts to make our predictions true in making IJMER, a Journal of Repute

**Dr.K.Victor Babu**
**Editor-in-Chief**



Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

# భట్టుమూర్తి రచనా వైదుష్యం

భమిడిపాటి గౌరీ శంకర్
తెలుగు విభాగాధిపతి
గాయత్రి కాలేజీ ఆఫ్ సైన్స్ & మేనేజ్మెంట్
శ్రీకాకుళం

ఆంధ్ర సాహిత్యంలో అప్పుడప్పుడు మంచికో, చెడుకో మార్పులు తెచ్చినవారు కొందరుంటారంటారు. సాహితీపరంగా చెప్పుకోదగిన మార్పులు తెచ్చినవారిలో రామరాజభూషణుడు ఒకరు. పద్య రచనా శిల్పంలో ఇంతటి ప్రశంసలు పొందిన కవి మరొకడు లేడనే చెప్పాలి. అతడు తెలుగు పద్యానికి ఆట, పాట నేర్పించాడు. మాధుర్యానికి మారుపేరుగా అతని పద్యాలు పేరు తెచ్చుకున్నాయి. తెలుగు పద్యాలను రచించడమే కాదు, వాటిని చదవడం కూడా ఒక కళే అనే సంగతికి సరిపోయిన వాడు రామరాజభూషణుడు. ఇతడు ప్రబంధ రచన పఠనాదురంధరుడు. అసలు ఇతని ఇంటి పేరే 'ప్రబంధాంకం'. మధుర ప్రబంధాలను పఠించడమే వారి కులవృత్తి. వసుచరిత్ర ప్రబంధాన్ని రచించిన కవి ఈ రామరాజ భూషణుడు. ఇతడిని భట్టుమూర్తి అని కూడా అంటారు. నిజానికి భట్టుమూర్తికున్న బిరుదు 'రామరాజ భూషణుడు'. రాయలు అనంతరం రాజయిన అళియరామరాయలు భట్టుమూర్తిని చేరదీశాడు. రామరాజు సభకు భట్టుమూర్తి భూషణమయ్యాడు. అందుకనే 'రామరాజ భూషణుడ'ని బిరుదు. ఆ బిరుదుతోనే ప్రసిద్ధి పొందాడు.

ఈ విభాగంలో రామరాజ భూషణుని రచనలు, వసుచరిత్ర కథ, పాత్రలు, వాటి చుట్టూ ఉన్న వర్ణనలను తెలుసుకోవాలి. రామరాజభూషణుని పద్యాలు మాధుర్యవంతంగా ఉంటాయనేది పండితుల అభిప్రాయం. ఇందుకు సంబంధించిన వివరాలను ఈ వ్యాసంలో తెలుసుకోవచ్చు. అళియరామరాయలు క్రీ.శ.1565లో జరిగిన రాక్షసి తంగడి యుద్ధంలో మరణించాడు. అనంతరం అతని తమ్ముడు ఎర తిమ్మరాజు విజయనగర రాజైనాడు. తిరుమల దేవరాయలనే పేరు పెట్టుకున్నాడు. ఇతడు రామరాజభూషణుడిని ఆస్థానంలో ఉంచుకొని, గౌరవించి, అతడు రాసిన 'వసుచరిత్ర'నే గ్రంథమును అంకితం పుచ్చుకున్నాడు. 'నరసభూపాలీయం'లో తన ప్రజ్ఞను విపులంగా చెప్పుకున్న కవి ఇందులో కృతిపతి తనను పిలిపించిన సందర్భమును వివరించాడు.

"నేను శ్రీరామ పదార వింద భజనానందుస్ జగత్ప్రాణనం

డన కారుణ్య కటాక్షలబ్ధ కవితా ధారాసుధారాశి సం...." (వసు 1-16) ఈ పద్యం వలన రామరాజ భూషణుడు రోజుకొక ప్రబంధాన్ని, గడియకు నూరు శ్లోకాలను చెప్పటమేకాక, సంగీతకళారహస్య నిధి అనే బిరుదును సంపాదించాడని తెలుస్తున్నది. ఆనాటి తెలుగు సాహిత్యం ఒక రకమైన అభివృద్ధి దశలో ఉంది. పురాణాలు, స్థల పురాణాలు, ఇతిహాసాలు మొదలైన కావ్య వస్తువులన్నీ రమారమి నిండుకున్నాయి. స్వకపోలకల్పితమైన కథలను వ్రాయడానికి కొందరు ఉత్సాహిస్తున్నారు. ఆత్మ పూర్వకథ సంవిధానంతో సింగళిసూరన 'కళాపూర్ణోదయం' రాసి కీర్తికెక్కారు. సంప్రదాయాలను పాటించేవారు ఇటువంటి సాహసాలను సహించరు. రామరాజు భూషణుడు కేవలం సనాతనుడు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page


కాదు. పాత కల్పనలకు కొత్త కల్పనలను జోడించాలనుకునేవాడు. అందుకే తిరుమల దేవరాయలు చేత ఆజ్ఞతో వసుచరిత్రకు ఉపక్రమించాడు.

“కేవల కల్పనా కథలు కృత్రిమ రత్నము లాధ్య సత్కథల్
వావిరి పుట్టు రత్నముల వారిత సత్కవికల్పన విభూ
షావహ పూర్వ వృత్తములు సానల దీరిన జాతిరత్నముల్
గావున నిట్టి మిశ్ర కథగా నొనరింపుము నేర్పు పెంపునన్ (వసు: 1-19)” అందుకే వసుచరిత్రను మిశ్ర కథగా వ్రాశాడు. మహాభారతం ఆదిపర్వంలోనే 'ఉపరిచర వసువు' కథ ఉంది. నిజానికి ఇది నాలుగు ముక్కలలో చెప్పేయగల కథ. నన్నయ్య గారు 12 గద్యపద్యాలలో వ్రాశాడు. (ఆది:1-22 ....33). ఇందులో నాలుగే నాలుగు పద్యాలను తీసుకుని రామరాజు భూషణుడు ఎనిమిది వందల పైచిలుకు గద్య పద్యాలలో ఆశ్వాసాల మహాకావ్యంగా నగిపీలు చెక్కాడు. భారత కథలో క్రమాన్ని మార్చాడు. ప్రథమాశ్వాసంలో ఛేది దేశంలోని అధిష్టానపురాన్ని 24 పద్యాలలో వర్ణించాడు. వసంతాన్ని కవి ఎంత రసవత్తరంగా సంగీతభరితంగా వర్ణించాడో...!

“లలనా జనాపాంగ వలవావసదసంగతుల నాభికాభంగదో: ప్రపంగ
మలసానిలవిలోల దళపాసవరసాల ఫలసాదర శుకాలవన విశాల
మలినీగరుదనీకమలినీ కృతధునీ కమలీనీ సుఖితకోకకుల వధూ:..."(20.1.126)” ఈ పద్యంలో రామరాజభూషణుడు తన సంగీత కళారహస్య విధానాలను విప్పాడు. హిందోళ రాగం పాడితే కోయిలలు బాధపడ్డాయట. ఆ రాగంలో తమ స్వరమైన పంచమం లేదని వ్యాకులత చెంది, ఆకులు అలములు తింటూ తపస్సు చేశాయట. రెండో ఆశ్వాసంలో శుక్తిమతి కోలాహలుల కథను కవి చాలా శ్లేషమయంగా చెప్పాడు. ఈ కావ్యంలో పద్యాలు నడిచినంత చక్కగా కథ నడవదు. అసలు కావ్యం రాయడానికి కథ కూడా కావాలా అన్న ప్రశ్న వేయడానికి ఆస్కారం కలిగించేటంత తీయగా దీనిని రామరాజు భూషణుడు రచించాడు. అడుగడుగునా శ్లేష, ప్రతిపద్యంలోనూ ఏదో గడుసుదనం, ఏదో గమ్మత్తు. అయితే ప్రతి పద్యంలోనూ శ్లేష ఉన్న కావ్యం ఇది. వ్యాఖ్యానం లేకుండా, నిఘంటువులు చూడకుండా, పెద్దలు చెప్పకుండా నిజానికి వసుచరిత్ర అర్థం కాదు.

భట్టుమూర్తి హరిశ్చంద్ర నలోపాఖ్యానం, నరసభూపాలీయం కూడా రచించాడు. ఈ కవి రాయలు ఆస్థానంలోని వాడంటారు. కానీ ఇందుకు ఆధారాలు లేవనే వారు ఎక్కువ. అతడు 1510 నుండి 1585 వరకు జీవించి ఉన్నాడు అంటారు. పరిమితమైన ఉపరిచర వస్తువు కథకు కల్పనలు వర్ణనలు, శ్లేష ధ్వని చమత్కారాలు జోడించి రసభరిత ప్రబంధంగా తీర్చిదిద్దారు భట్టుమూర్తి. ఈ వృత్తాంతాన్ని కవి స్వయంగా చెప్పకుండా మంజువాణితో చెప్పించడం నాటకోచితంగా ఉంది. భట్టుమూర్తిది వర్ణనలలో అందివేసిన చేయి. వసుచరిత్రలో అధిష్టానపురం, కోలాహలపురం అనే రెండు పుర వర్ణనలు ఉన్నాయి. అధిష్టానంలోని కోటను, పరిఖను, దానిలోని నాలుగు వర్ణాల ప్రజలను, రథగజతురగ పదాతులను, స్త్రీలను, పూదోటలను, పుష్పలావికులను మనోహరంగా వర్ణించాడు. వసంత శోభను చూడటానికి రాజును రమ్మని ఉద్యానపాలుడు కోరాడు. వసంత విలాసాన్ని అతని ధౌర్త్యంగా నిరూపిస్తూ కవి ఇలా వర్ణించాడు.

"ఏ పారు పొదిరిండ్లు నా పాటలాశోక

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


దీపార్చి కనక కలాప మరసీ
సారావలులు దాటి యేలాలతా వార
బాణామతి పరాగ పటములూడ్చే...." (1-133) అలాగే ఉద్యానవనంలోని లతా వృక్షాలను, పొదరిండ్లను, మకరంద ప్రవాహాలను వర్ణించాడు కవి. నర్మ సచివుడు గిరికా సౌందర్యాన్ని నఖసిఖ పర్యంతం వర్ణిస్తాడు. నాయిక ముక్కును వర్ణించిన ఈ పద్యం ప్రసిద్ధం. (ముక్కు తిమ్మన నుంచి గ్రహించాడు అంటారు.)

"నానాసూనవితాన వాసనల నానందించును సారంగమే
లా నన్నొల్ల దటించు గంధఫలి పల్కానం దవంబదియో...". తృతీయాశ్వాసంలో విరహ బాధను పొందుతున్న గిరికకు పొద్దు పోవడం కోసం చెలులు ఉపవనంలోని విశేషాలను వర్ణించి చెప్పడం విశిష్టంగా ఉంటుంది. పుష్పాచయ, జలకేళి వర్ణనలు ఉన్నాయి. నాలుగో ఆశ్వాసంలో సూర్యాస్తమయ, సంధ్య, తమో, నక్షత్ర, చంద్రోదయాదుల వర్ణనలు మనోజ్ఞంగా కనిపిస్తాయి. గిరిక అత్తవారింటికి వెళ్లేటప్పుడు కోలాహలుడు ఆమెకు చేసిన సదుపదేశం చక్కగా ఉంటుంది.

"పతి కృత ధర్మ కౌశలము పట్టున దోడగు నారి నారి, దా
బిత్రు శరణం బట్టక యీశ నివేశి తాత్మయా...". 'నామ' అంటే స్త్రీ అని, వ్యతిరేకంగా ప్రవర్తించేదని రెండు అర్థాలున్నాయి. ధర్మం, నారీ, సతి, ఈశుడు, ఇనుడు, కన్య అనే పదాలను కవి శ్లేషగా వాడాడు. ఈ ప్రబంధంనందు ధ్వని, రసం, అలంకారాలు ప్రధానమైనవి. 'వసుచరిత్ర'లో ప్రధాన రసం శృంగారం. 'శుక్తిమతి కోలాహల' వృత్తాంతంలో శృంగార రసాభాసం, మూడునాలుగు ఆశ్వాసాల్లో వియోగ శృంగారం గోచరిస్తాయి.

'అనుపమ కాంతి వైభవ సమన్వితు నా వసురాజు గాంచి ప
ద్మిని సరసాంతరంగమును మించే వినూతన రాగ కందళం.." (3-48)" ఈ పద్యంలో శృంగార రసానికి సంబంధించిన సాత్వికానుభావ సంచారి భావాలు వివరించబడ్డాయి. వసురాజు భవనానికి వెళ్లి పూసెజ్జ మీద పడుకొని వియోగ వేదనను అనుభవించాడు.

"గిరి కన్యక మేన నీకే భవలించిన గాని
తియ్య నిల్తుని నిరోధింపరాదు..యానెలత దలచి.."(3-94)" దీనిలో శ్లేషార్థంతోపాటు వసురాజు అనుభవించిన వియోగ బాధ చక్కగా వర్ణించబడింది. "రాజీవాక్షులనేచు పాతికిని చంద్ర.." (4-27) అనే పద్యంలో చంద్రపాలంభనం చేసింది నాయిక. దీనిలో శ్లేష పూర్వకంగా చంద్రుని రాజత్వం నిరర్థకమని సూచించబడింది. 'శంబర వైరి నీవు...' (4-39) మన్మధోపాలంబం చేసింది. వసుచరిత్ర పద్యాలు తొంభైశాతం శ్లేషధ్వని శోభితాలే. శబ్దాలంకార ప్రయోగంతో సాహిత్యానికి సంగీత సౌందర్యాన్ని ఆపాదించాడు.

'లలనా జనాపాంగ.. (1-20)". అనే పద్యాన్ని ఒక వైణికుడు వీణపై లయబద్ధంగా వాయించాడు అంటారు. భట్టుమూర్తి వర్ణనలలో భాషా ప్రయోగం విషయంలో మృదంగ ధ్వనికి అనుకూలమైన పదప్రయోగం ఉంది.

"ఉద్ధ తరివు విద్దుతపన
పద్ధతి కరిభావన దవని పట దంభంధిసం



Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



పద్దురణ సముద్ధరణన (1-80)". అనుప్రాస, యమకాలతో కూడిన అనేక పద్యాలలో కవి భాషా ప్రయోగ చాతుర్యం పాఠకుల మనసును అబ్బుర పరుస్తుంది. ఈ కవి ఉపమా, రూపకం, ఉత్ప్రేక్ష, అతిశయోక్తి,, కావ్యలింగం, అర్థాంతరన్యాసం, శ్లేష మొదలగు అలంకారములను విరివిగా వాడాడు. తరువాతి కవులు 'వసుచరిత్ర'ను అనుకరిస్తూ అనేక 'పిల్ల వసుచరిత్రల'ను రాశారు.ఆయన రచించిన 'వసుచరిత్ర' గొప్ప సంగీత, భాషా గ్రంథము అని చెప్పవచ్చు. భట్టుమూర్తి, అల్లసాని పెద్దన గారి వద్ద శిష్యరికం చేశాడు. గొప్ప వైదుష్యాన్ని సంపాదించాడు. 'వసుచరిత్ర'లో ఆయన ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది అంటారు పండితులు. ప్రఖ్యాత కవులలో ఉండే గుణాలన్నీ తనలో ఉన్నట్టు తన తొలి గ్రంథంలో చెప్పుకున్నాడు. వసుచరిత్ర ఆరు ఆశ్వాసాల గ్రంథం. ఇతను సంగీత కళానిధని ప్రతిపద్యంలో గోచరమవుతుంది.

ఆధార గ్రంథాలు:

1. వసుచరిత్ర- రామరాజు భూషణుడు- ఎమ్మెస్కో ప్రచురణ
2. తెలుగు సాహిత్య చరిత్ర- ఆచార్య జి. నాగయ్య - నవ్య పరిశోధక ప్రచురణ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

# వసుచరిత్ర పద్యాలు - రాగమాధుర్యం

డా|| మోగంటి సుధామయి
తెలుగు అధ్యాపకురాలు
రీసెర్చ్ సూపర్వైజర్
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సీతానగరం,
తూర్పు గోదావరి జిల్లా, 9492149532,
msudhamayitelugu@gmail.com.

ఉదాత్తమైన విశ్వసనీయమైన మానవ ప్రకృతి స్వభావాలు సమకాలీన సమాజంలోని వర్గ స్వభావాలతో సంవిధానం పొందేట్లు కవి లేదా రచయిత తన భావన ద్వారా ఆ స్వభావాలను, అనుభూతులను ఔచిత్యవంతంగా, రమణీయంగా, మానవీయంగా అభివ్యక్తం చేస్తే అది సృజనాత్మక కల్పనాత్మక సాహిత్యమవుతుంది. ఏ రచన అయినా మానవుని శ్రేయస్సును కాంక్షిస్తూ విజ్ఞానదాయకంగా ఉండాలి. అది పరిమిత పరిధిలో వ్యంగ్యంగానో, న్యూనంగానో తాత్వికతా స్ఫూర్తిని కలిగించే ఒక అంతస్సూత్రం రచన అంతటా పరచుకొని ఉండేట్లు ఆలోచనాత్మకంగా ఉండాలంటాడు వేమన.

భావాలను వెలిబుచ్చడం సాధారణ భాషాశైలి, రమణీయంగా భావాలను వెలిబుచ్చితే అది సాహిత్యభాషా శైలి. కవిశీలాన్ని బట్టి ప్రతిభా, వ్యుత్పత్తి, అభ్యాసాలను బట్టి విశిష్టమైన శైలి పుడుతుంది. కవిత్వానికీ శైలికీ అవినాభావ సంబంధం ఉంది. అందులో కళాప్రధానమైన కవితాశైలి విభిన్నమైనది. ఇందులో నాటకీయశైలి, సంగీత శ్రుతి లయానుకరణశైలి, పాత్రల స్థిర, చరద్రూప వర్ణనలు, రసభావ వర్ణనలు నిక్షిప్తమై ఉంటాయి. సాహిత్య పరిశీలన కంటే శైలీ పరిశీలన విస్తృతమైంది అన్నాడు జాన్స్పెన్సర్. మిడిల్టన్ మర్రీ ప్రకారం శైలికి మూడు ప్రత్యేకార్థాలున్నాయి. 1) సహజ సిద్ధమైన ఆత్మీయతా ముద్ర, 2) వర్ణనానైపుణ్య ప్రదర్శన మార్గం, 3) సాహిత్యంలో రచయిత సాధించిన ఉన్నత విజయానికి చిహ్నం. గోథే భావనలో వస్తు నిజరూపాన్ని కప్పిచెప్పే శాబ్దికమైన ఆడంబరశైలి కంటే రచయిత ఆత్మీయత కలిసిన శైలి మాత్రమే వస్తుతత్వాన్ని పాఠకునికి అందించగలుగుతుంది. అలాంటి కళాత్మక శైలీ దురంధరుడైన సంస్కృతాంధ్ర భాషా సామ్రాజ్య సర్వంకష చతుర్విధ కవితా నిర్వాహక సాహిత్య రసపోషణుడైన సంగీతకళా రహస్యనిధి రామరాజభూషణుని వసుచరిత్రలోని ప్రతిపద్యం లయాత్మక సంగీత మాధుర్య భరితమై ఓలలాడుతూ ఉంది. సంగీత సాహిత్య సమ్మిళితమైన మహాకావ్య లక్షణాలతో ఆలంబన విభావాలతో అనుభావ, సాత్విక సంచారీ భావాలతో లలిత మధుర రీతి ద్వారా తన కళాభివ్యక్తిని సహస్రదళ పద్మంలా వెలార్చాడు.

ప్రాచీన కావాల్యలలో వసుచరిత్రకున్నన్ని వ్యాఖ్యలు ఇక దేనికీ లేవు. పూర్వం ఒక రాగానికి ఒక లాంటి సారెలు వీణపై తయారుచేసి పట్టుకొనేవారట. ప్రతీసారీ ప్రతి రాగానికి సారెలు తయారు చేసుకోకుండా ఏ రాగమైనా పలికేలా వీణలుఉండేవని తెలుస్తుంది. అయితే మనుచరిత్రలో పెద్దన

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



"వాలారుం గొనగోళ్ళ... నాటకునే మేళంబైన విపంచి... దేశాక్షికిన్" అని నాటరాగానికి మేళవించిన మెట్ల మేళవింపు దేశాక్షి రాగానికి పనికిరాదని చెప్పాడు. రసోదంచిత చమత్కృతి గల వాడు గనుకనే సకల కళా సంసేవ్యమైన ఒక మహాకావ్యాన్ని కల్పనాకళతో వసుచరిత్రగా మలిచాడు. శబ్దార్థ చమత్కారాలకు నిధియైన వసుచరిత్రలో మూర్తి అతి సహజంగా శ్లేష సమ్మిళితమైన వైచిత్రిని పొదిగాడు. పసుచరిత్ర ప్రథమాశ్వాసంలో కృతిపతిని ఆశీర్వదిస్తూ చెప్పిన పద్యంలో శ్లేష సుగంధం గుబాళిస్తూ ఉంది. "మందాకిని మౌళిబూని నను నర్ధాంగికృతంజేసితానౌమేల్మే" లని

యార్య యల్గ బ్రణతుండై తత్పదాంభోజయో
గామర్షంబున గంగయున్మోరయ, జూడాభోగసమ్యక్రియా
సామర్థ్యంబున వేడు శంభుడు కృతిస్వామిం గృపంబ్రోవతన్" హిందోళరాగంలో ఉన్నదీ

పద్యం. సగమదని-సనిదమగస. ఆరోహణం-అవరోహణం. 20వ మేళకర్త ఐన నటభైరవీ రాగ జన్యమైన హిందోళంలో పంచమస్వరం ఉండదు. ఇందులో షడ్జమం, సాధారణ గాంధారం, శుద్ధదైవతం, శుద్ధ మధ్యమం, కైశికి నిషాదం, రిషభం, పంచమం ఉండదు. ఆదితాళం, నాల్గు అక్షరాలు దెబ్బకు. అందుకే అరిగా అనగా శత్రుపుగా, రిషభాన్ని 'ప' అనే పంచమస్వరాన్ని యువతులు పక్కన పెట్టి హిందోళరాగాన్ని ఆలపించారని చమత్కరించాడు. సంస్కృతంలో బాణుడు, తెలుగులో భట్టుమూర్తి ఆడింది ఆటగా, పాడింది పాటగా సాహితీ సమార్చన చేసిన మహాకవులు.

మ॥ "అరిగా బంచమ మేవగించి నవలాలవ్వేళ హిందోళవై
ఖరి సూపం బిక జాత మాత్కరవభంగ వ్యాకులంబైవనీ
ధర నాలంబిత పల్లవవ్రత విధుల్ దాల్పం దదీయధ్వనిన్
సరిగా గైకొనియెన్ వసంతము మహాసంపూర్ణ భావోన్నతిన్". వసుచరిత్ర ప్రథమాశ్వాసంలో

శిశిర వసంతాల సంధికాలంలో యువతులు వీణలపై హిందోళరాగాన్ని ఆలపిస్తున్నారట. ఆ రాగంలో వంచమస్వరం ఉండదు. 'అరిగా' అనే పదంలో 'రి' అంటే రిషభం. అంటే రిషభాన్ని తీసేసి వారు పాడుతుంటే పంచమం ప్రధాన స్వరంగా గల కోయిలలు చిగుళ్ళు తినుట అనే వ్రతం పూని తపస్సు చేస్తుంటే వసంతకాలం వచ్చింది. అప్పుడు చెలులు వసంతరాగాన్ని కోయిలల స్వరంతో కలిపి మేళవించారట. హిందోళ రాగంలో పంచమస్వరంతో పాటు రిషభం కూడా ఉండదు. వసంతమాసం రాగానే పంచమస్వరం, రిషభ గాంధార యుక్తంగా పల్లవించిందని అర్థం. ఇది నరాలను శాంతపరచి మనసును కుదుటపరిచే శక్తిని కలిగి ఉంది. మైనర్ స్కేల్ రాగంలో ఈ పద్యం ఉంది. పసురాజు తన చెలికానితో కలిసి కోలాహల పర్వతం పైకి విహారానికి వెళతాడు. ఆ వనసౌందర్యాన్ని సీస పద్యంలో వర్ణిస్తాడు.

"ఒకచాయ సనపాయ పీకగేయ సముదాయ, మొకసీమ నానా మయూర్ నినదము
ఒక వంక సకలంక మకరాంక హయషేష, లోకక్రేవ పనదేవ యువతి గీతము
ఒక చెంత సురకాంతల కరాంత తతనాదము, ఒక దారి నవ శారికోదితంబు
ఒక యోర బటు చార్నుకుమార్ ఫణితంబులు, ఒక దండ వలిమండలి కలగానము"

షడ్జమం, చతుశ్రుతి రిషభం, సాధారణ గాంధారం, పంచమం, కాకలి నిషాదం. నిసా సగరి సని నిసా సగరి నీసానీసా గరిసనీ, పగరిస నీస నిస రిగరీసనీస నిస రిగరిస సాని సససా" అర్థాలంకారాలను

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



శ్లేషతో కూర్చినపుడు లయాత్మకతను సాధించడం కాస్త కష్టం. కానీ భట్టుమూర్తి తన అపార శబ్ద పరిజ్ఞానంతో, అభ్యాసంతో, సంగీత జ్ఞానంతో వసుచరిత్ర పద్యాల్లో సగభాగం లయాత్మక విన్యాసాన్ని సాధించి చూపించాడు. అంత్యానుప్రాస, వృత్యను ప్రాసల్ని, యమక భేదాలను సీస కంద పద్యాల్లో చొప్పించాడు. సీస పద్యాల్లోని ఆరు ఇంద్ర గణాల్లో, ఒకే గణాన్ని కానీ, రెండేసి గణాలని కానీ, పాదమంతా, పద్యమంతా ఆవృత్తి చేసి అతిశయమైన లయను సమాస రచనలోని పదాల కూర్పుతో శ్రావ్యంగా నిర్మించాడు."లలనా జనాపాంగ" పద్యంలో మధుమాసాన్ని వర్ణించాడు. ఇది మైనర్ స్కేల్ రాగంలోనే ఉంది. ద్వితీయాశ్వాసంలో గిరిక నాసికా సౌందర్యాన్ని వర్ణించిన తీరు నాన్యతో దృశ్యం.

శా॥ నానాసూన వితాన వాసనల నానందించు సారంగ మే.
లా నన్నొల్ల చటంచు గంథఫలి బల్యాకం దపంబంది యో
షానాసాకృతి బూని సర్వసుమనసౌరభ్య సంవాసమై
పూనెం బ్రేక్షణ మాలికా మధుకరీ పుంజంబు నిర్వంకలన్". ఇది హంసధ్వని రాగంలో ఉంది. స రి గ ప ని స - ఆరోహణ. స ని ప గ రి స - అవరోహణ. వాతాపి గణపతిం భజేహం అనే సుప్రసిద్ధ కీర్తన ఈ రాగంలోనే ఉంది. ఇందులో 5 స్వరాలుంటాయి. షడ్జమం, అంతరగాంధారం, చతుశృతి రిషభం, పంచమం, కాకలి నిషాదం: దీనికి జన్యరాగం ధీరశంకరా భరణం. ఈ పద్యంలో నాసికను సంపెంగతో, చూపులను తుమ్మెదలతో పోల్చాడు. పువ్వు తపసు చేయడమనేది అచేతనానికి చేతనారోపం. సంస్కృతంలో రసభావ నిర్మాణం, విశిష్టవర్ణ పద రూప గుణ రీతి శయ్యా వృత్తి నిర్మాణం, భావ నిర్మాణం, పాత్రోచిత భాష, ప్రక్రియావైవిధ్యం పూర్వాలంకారికులు ఎలా చెప్పారో అవన్నీ ఒక్క వసు చరిత్రను అధ్యయనం చేస్తే అభ్యసమవుతాయి. ఒక రచయితకు సంబంధించిన విశిష్ట రచనా ధోరణి, లలిత కళలకు చెందిన ప్రదర్శన రీతి, పదాల ఎన్నిక, కూర్పు, ఆలంకారిక ప్రయోగం, సొంత గొంతుక, భావలయ వంటి తన శైలితో భట్టుమూర్తి తెలుగు సాహిత్యంలో మణిదీపంలా మెరిసాడు. పెద్దన "ఆనందో బ్రహ్మయటన్న ప్రాజదువును" గుర్తుతెస్తూ భట్టుమూర్తి

ఈ॥ "వీనుల విందై యమృతపు, సోనల పొందై యమంద సుమచల దళినీ
గానము క్రందె యాస్వన, మానంద బ్రహ్మమైన నధిపతి పలికెన్" తన వసు చరిత్ర కావ్యాన్ని అంతటినీ వీనుల విందుగా అమృతపు చినుకులు కురిపిస్తూ, పూల పరిమళాలను మోసుకొస్తున్నట్లు ఉన్న ఆనంద పర బ్రహ్మ స్వరూపమైన స్వరతాళలయ జ్ఞానయుతమైన సుమధుర పద్యాలను శాశ్వతంగా కానుకలిచ్చి అక్షరమయ్యాడు.. డా॥ జి.వి. సుబ్రహ్మణ్యం గారన్నట్లు "భావాన్ని అనుభవంగా మార్చే వాహిక రచనాశైలి. మానసిక స్థితిని గాని, భావోద్వేగాన్ని గాని, ఆలోచనను గాని, పఠితకు అందించాలంటే రచయిత మొదట వాటితో అద్వైత స్థితిని సాధించాలి. దాన్ని అనుభవస్థితి నుండి అభివ్యక్తీకరించాలి. అప్పుడా రచన అద్వితీయమౌతుంది. ఈ మాటలు భట్టుమూర్తికవి వ్యక్తిత్వానికి నిక్కమైన ఆనవాళ్ళు.

ఆధార గ్రంథాలు :

1) వసు చరిత్ర - రామరాజ భూషణుడు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాద్,
2) శైలీ శిల్పం - వెయ్యేళ్ళ తెలుగు కవిత్వం డా॥ అట్లా వెంకట రామిరెడ్డి 2014 విశాలాంధ్ర బుక్ హౌస్, హైదరాబాద్.
3) సారస్వత వ్యాసాలు విశాలాంధ్ర బుక్ హౌస్, హైదరాబాద్.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


# భట్టుమూర్తి వసు చరిత్ర - వస్తు వైవిధ్యం

డా. మరపట్ల రాజు
ఐ. పంగిడి, కొవ్వూరు మండలం,
తూర్పుగోదావరి జిల్లా, 9951372731
marapatlaraju1994@gmail.com

వ్యాస సంగ్రహం:- తెలుగు వాఙ్మయము నందు ప్రఖ్యాతి పొందిన కవులలో భట్టుమూర్తి కవి ఒకరు. నరసభూపాలీయం అనబడే కావ్యాలంకార సంగ్రహం, వసుచరిత్ర, హరిశ్చంద్ర నలోపాఖ్యానము వంటి కావ్యాలను రచించాడు. ఈ వ్యాసము నందు ముఖ్యంగా వసుచరిత్ర కథను, అందులో కొన్ని పద్యాలను ఎన్నుకొని వ్రాయడం జరిగింది. శుక్తమతి, కోలాహలుడు, వసురాజు, గిరిక, మంజువాణి, నర్మసచివుడు మొదలైన పాత్రల ద్వారా వసు చరిత్రను ఎంత అందంగా కవి మలిచాడో ఈ వ్యాసమందు చూడవచ్చు.

కీలక పదాలు:- భట్టుమూర్తి, రామరాజు, భూషణుడు, ప్రబంధం, సార్వభౌముడు, శ్రీకృష్ణదేవరాయులు, ఉద్యానవనం, హృదయం, సంగీతం.

ప్రవేశిక:- తెలుగు సాహిత్య చరిత్రలో 16వ శతాబ్దానికి అత్యంత ప్రాముఖ్యత ఉన్నది. ఈ 16వ శతాబ్దంలో సాహితీసమరాంగణ సార్వభౌముడైన శ్రీకృష్ణదేవరాయులు కవి పండితులను పోషించి, ప్రోత్సహించుట వలన ఆ కాలంలో గొప్ప మహాకావ్యాలు వెలువడ్డాయి. కనుకనే ఈ కాలాన్ని స్వర్ణయుగం అని పిలిచారు. తెలుగు వాఙ్మయంలో ప్రబంధ ప్రక్రియకు విశిష్ఠ స్థానం ఉందని చెప్పాలి. అందుచేత ప్రబంధాలు రాయల కాలంలో పెద్దన, తిమ్మన, రామభద్రుడు, రామరాజ భూషణుడు, మల్లన వంటి కవులను ప్రోత్సహించి ప్రబంధానికి రాయలవారు పెద్దపీట వేసారు. కనుకనే శ్రీ కృష్ణదేవరాయల కాలాన్ని ప్రబంధ యుగమని కూడా పిలవడం జరుగుతుంది. నన్నయ భారతాన్ని వ్రాసి ఆదికవి అయినట్లు, నన్నెచోడుడు కుమార సంభవం అనే కావ్యం వ్రాసి ప్రబంధ ప్రక్రియకు మార్గదర్శి అయ్యాడు. తిక్కన, ఎర్రన, సోమన, శ్రీనాధుడు మొదలైన వారు ప్రబంధ రచనలు చేసి భావి కవులకు మార్గదర్శకులైనారు. ఆ కోవలోనే పెద్దన మనుచరిత్ర అను ప్రబంధము వ్రాసి ప్రబంధ ప్రక్రియకు కీర్తి ప్రతిష్ఠలు పెంచాడు. ప్రబంధ ప్రక్రియలోనే రామరాజభూషణుడు "వసుచరిత్ర" అనే కావ్యాన్ని రచించారు.

విషయ వివరణ:- రామరాజ భూషణుడి అసలు పేరు మూర్తి భట్రాజు కులానికి చెందిన వాడు కావడం వల్ల భట్టుమూర్తి అనే పేరు ఏర్పడింది. ఇతని తండ్రి సూరప్ప. సూరప్ప గారికి వెంకటపతి రాయలు ఆస్థానంలో అలంకార ప్రాయముగా నుండుటచే వెంకటరాయ భూషణుడు అనే పేరు వచ్చిందని జి. నాగయ్యగారు తన గ్రంథమందు తెలిపియున్నారు(1)'. రాయలవారి కాలంలో వీరు "భట్టుపల్లె" అనే గ్రామాన్ని అగ్రహారంగా పొందియున్నారు. భట్టుమూర్తి 16వ శతాబ్దం ప్రారంభంలో జన్మించినట్లు తెలియుచున్నది. చిన్ననాటి నుండే గొప్ప సాహిత్యాన్ని తన సొంతం చేసుకున్నాడు. రాయల వారి వద్దకు వచ్చేసరికి ఇతడు విద్య దశ పూర్తిచేసి పెద్దన గారి వద్ద శిష్యరికం చేశాడని

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


ప్రచారంలో ఉన్నది. భట్టుమూర్తి కాలము, రచనలు గురించి కవులలో భిన్నాభిప్రాయములున్నాయి. మండ లక్ష్మీనరసింహచార్యులు తన ఆంధ్ర కౌముదియందు ఈ క్రింది విధంగా పేర్కొన్నారు. "ముప్రత్యయాభావస్య అల్లసాని పెద్దనార్య శిష్యేణ
భట్టుమూర్తి కవినా విపచితే వసుచరిత్రే"(2) ఇక్కడ తెల్పిన దానిని బట్టి భట్టుమూర్తి పెద్దనగారికి శిష్యుడని, అతడే వసుచరిత్రను రాసాడని ఋజువు చేయబడుతుంది. కానీ పెద్దనకు రామరాజ భూషణుడు ప్రత్యక్షంగా శిష్యరికం చేసినట్లు తగిన ఆధారాలు లేవని చెప్పాలి. ఇతడు రాసిన రచనల విషయానికొస్తే కావ్యాలంకార సంగ్రహమనే నరసభూపాలియమును వ్రాసి గొబ్బూరి నరసరాజుకు (అళియ రామరాయలు మేనల్లుడు) అంకితం ఇచ్చారు. వసుచరిత్ర కావ్యాన్ని రచించి అళియరామరాజు తమ్ముడైన ఆరవీటి తిరుమల రాజుకు అంకితమిచ్చెను. రాయల ఆస్థానంలో ఉండి "బహు సంస్కృతాంధ్ర కృతులన్ బల్మారు మెప్పించి తత్కారుణ్యంబున రత్నహర హయ వేదండా గ్రహరాది సత్కారంబందితి" అని తన వసుచరిత్రలో తెలియజేసారు(3).

ఇక వసుచరిత్ర విషయానికొస్తే తెలుగు సాహిత్యంలోని పంచమహాకావ్యాలలో ఒకటిగా వెలుగొందుతుంది. వసుచరిత్రలో కథ చాలా చిన్నది అయినా వర్ణనాశైలి కావ్యానికే విశిష్టత తెచ్చిందని చెప్పాలి. ఈ చిన్ని కథను పెంచి వ్రాయుట భట్టుమూర్తి సామర్థ్య ప్రతిభకు నిదర్శనంగా చెప్పవచ్చు. మహపండితుడు గనుక సమస్త అలంకార సూత్రాలను ఉపయోగించి పద్యరచన చేసి కావ్యమును చాలా వరకు పెంచెను. రామరాజభూషణుడు అవశ్యకములు, అనావశ్యకములు అనెడి చూపులేక అద్భుతావహములయిన వర్ణనలతో చూపిన నేర్పు కథ నిర్వహమున చూపలేదని వసుచరిత్రలో చెప్పబడెను. వసుచరిత్రలోని పద్యములు, సాహితి పటిమ కావ్యానికి కీర్తిని తెచ్చిపెట్టాయి. ఈ కావ్యంలో పదప్రయోగౌచితీ వ్యంగ్య వైభవ భావగాంభీర్య ప్రౌఢ సౌందర్యములందు దానితో సాటికి పోటికి రాగలిగిన కమనీయ కావ్యం ఇంకొకటి యాంధ్రమునే కాక ఇతర సారస్వతములందు సైతమరుదనుటలో అతిశయోక్తి లేదని దివాకర్ల వారు తన గ్రంధమును తెలియజేసారు(4).

వసు మహరాజు శుక్తిమతి కోలాహలుల కుమార్తె అయిన గిరికను వివాహము చేసుకున్న వృత్తాంతము వసుచరిత్రలో ప్రధాన వస్తువుగా భట్టుమూర్తి భారత కథను ఆధారముగా చేసుకొని రచించెను. దీనిలో ప్రధాన రసం శృంగారం. ఈ కావ్యం ఆరు ఆశ్వాశాలుగా రచించబడింది. ఛేది దేశానికి చెందిన వసురాజు అదిష్టానపురమును రాజధానిగా చేసుకుని పరిపాలన చేస్తున్నారు. అప్పుడు రాజుగా ఉన్న వసురాజు వద్దకు ఉద్యానవనపాలకులు వచ్చి ఫలములను, పుష్పములను కానుకగా ఇచ్చారు. ఉద్యానవనాన్ని గురించి దాని అందాలను గురించి రాజుకు చెప్పగా దానిని చూడాలన్న ఆశ వసురాజుకు కలిగెను. అక్కడ క్రీడా ప్రాంతము కూడా ఉన్నది. ఆ ఉద్యానవనాన్ని చూడటానికి వసురాజు నర్మసచివునితో కలిసి వెళ్ళాడు. వీరిద్దరూ కలిసి ఉద్యానవనంలో విహరించుచుండిన సమయంలో వారికి అక్కడ హృదయాన్ని కదిలించే మధుర సంగీతం వినిపించింది. వసురాజు ఈ సంగీతం ఎక్కడనుండి వస్తుందో చూసిరమ్మని నర్మసచివునితో చెప్పెను. అతడు ఆ సంగీతం ఉన్నదని ఆమె అందాన్ని వర్ణించాడు. అంతట మహరాజుకు చూడాలనే కోరిక పుట్టి వారున్న భవనానినికి దూరంగా చెట్లవెనుక దాకొని నర్మసఖుని మారువేషంలో

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



వారి యొక్క వివరాలు కనుక్కొని రమ్మని పంపెను. నర్మసఖుడు మునివేషంలో వారున్న ప్రాంతానికి వెళ్ళి ఆ అందగత్తెయైన గిరిక వృత్తాంతాన్ని అడిగాడు. అచ్చట మంజువాణి అనే చెలికత్తె గిరిక వృత్తాంతాన్ని తెలియజేస్తుంది. ప్రతి ప్రబంధములో రాజు వేటకు వెళ్ళి మృగములను వేటాడటం, హింసించటం వంటి బాధలు వసుచరిత్ర యందు కనిపించవు. ఇందులో రాజు ఉద్యానవనంలో తిరుగుచూ ఒక అందగత్తెను చూసి రాజు ఆమెను ఆశించడం భట్టుమూర్తి ఈ కావ్యంలో చూపించారు. రాజును భోగిగా కాకుండా దుష్టశిక్షకుడిగా బయలుదేరుటలో ఒక ఉద్దేశ్యం ఉన్నదని మొదటి ఆశ్వాసంలో 161వ పద్యంలో ఈ విధంగా తెలియజేసాడు.

"నృపు నెదుట తేనెలవాకలో నిబడవీచల, దతను ప్రతాళి ఫలసాంధ్ర మగుచు నొక్క
నగము క్రెవాలి యేటిలో నాటియున్న, నాటి యన్న తనగరాజు నలుపు దెలిపె" (5). పైన తెల్పిన పద్యమందు కవి రూపక సాంప్రదాయమును పాటించెను. తేనెవాకలో ఫలవృక్షసాంద్రం అయిన ఇక వృక్షం శుత్తిమతిలో నిలిచియున్న కోలాహలుని గుర్తుచేసిందని వ్రాశాడు. కోలాహలుడు మంచు అనే పర్వతం శుక్తమతి మీద మోహంతో ఆమె వద్దకు వచ్చి కోరగా శుక్తమతి నదికి అడ్డుగా రావటం వల్ల ఆ నది అనేక పాయలుగా చీలి జనవాసాన్ని, అడవులను ముంచసాగింది. అప్పుడు ప్రజలు వచ్చి తమ బాధను రాజుకు వివరించగా రాజు ఆ కోలాహలుడుని కాలితో తన్నగా నది ఒడ్డున పడింది. కోలాహలుడు రాజును క్షమించమని వేడుకొనగా రాజు క్షమించి దీవిస్తాడు. భట్టుమూర్తి రచనలో ప్రకృతి వెంట ఎన్ని అర్థాలున్నవో జాగ్రత్తగా పరిశీలించాలి. అలా పరిశీలించడం వలన కవి ఈ పద్యాన్ని ఎలా వ్రాసాడో తెలుస్తుంది. కవి శుక్తిమతి, కోలాహలుని ఘట్టంలో ఈ పద్యాన్ని వ్రాసాడు. భట్టుమూర్తి నదిని, పర్వతములను నాయిక, నాయకులుగా మలిచిన తీరు అద్భుతమని చెప్పాలి. "అతులశైవలతీశతము లీనెడు మీకు, నాయిచ్చు విమలార్ఘ్యతోయ మెంత,

ప్రాలేయ నిలయ సంభవము గాంచిన మీకు, ప్రాలేయ నిలయ సంభవము గాంచిన మీకు
బన్నీట నొనరించు బాధ్యమెంత, సరసమందార మంజరుల రంజిలు మీకు
బెనచి పూదండ లర్పించు టెంత, గోరత్న దోహన గురులక్ష్మి గల మీకు
సుపదగా మణివర్గ మొసగు టెంత, యనగ! యెవ్వారలైన గొండంత వారి
కవనిగొండంత పూజ సేయంగ గలరె, భక్తినేనిచ్చునీ పుష్పపత్రతోయ

మాత్రములు గైకొనుటెకాక గోత్రతిలక" అని వ్రాశాడు!.(6) పైన తెల్పిన పద్యంలో శుక్తమతి తాను సేయు పని అల్పమైనదని చెబుతున్నది. లోతుగా పరిశీలిస్తే అతనిని నిందించుట, హేళన చేయుట కూడా కనిపిస్తుంది. మంచు పర్వతాల నుండి అనేక నదులు పుడతాయని అవి నాచుతో నిండి వుంటాయని, శుక్తమతి చాలా సుకుమారమైనదని తెలియజేసాడు. శుక్తిమతి మనస్సులో కోలాహలుడిపై కలిగిన ఏవగింపును పై పద్యమందు భట్టుమూర్తి తెలియజేసారు.

వసురాజు చేసిన శుక్తమతి కోలాహలుడి ఘట్టాన్ని చూసిన ఇంద్రుడు సంతోషించి అష్ట దిక్పాలకులతో వచ్చి వసురాజుకు ఒక విమానాన్ని బహుకరించి "ఇక నుండి నీవు దేవలోకానికి కూడా వచ్చి పోతూవుండు" అని చెప్పి ప్రార్థిస్తాడు. ఇది ఇలా ఉండగా కోలాహలుని వలన శుక్తిమతి గర్భం దాల్చింది. ఆమెకు గిరిక అనే బాలిక, వసు పదుడనే కుమారుడు జన్మించారు. గిరిక అల్లారు ముద్దుగా పెరిగి సకల విద్యలు నేర్చుకుందని మంజువాణి గిరిక వృత్తాంతమును నర్మసచివుడికి తెలియ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


జేస్తుంది. అప్పుడు ముని వేషంలో ఉన్న నర్మసచివుడు నేను ఈమె భవిష్యత్తు చెప్పగలనని అంటూ ఈమె అదృష్టవంతురాలు. ఈమె ఈ దేశరాజైన వసురాజును వివాహం చేసుకుంటుందని చెప్పి అతనిని ఇప్పుడు మంత్రములచే రప్పిస్తానని చెప్పగా చెట్టుచాటునున్న రాజు అక్కడికి వచ్చెను. వసురాజు, గిరికలు ఇద్దరూ ఒకరినొకరు చూస్తూ ముగ్ధులైనారు. అప్పుడు గిరిక తల్లి పిలుచుటచే ఆమె అక్కడినుండి వెళ్ళిపోతుంది. వసురాజు కూడా గిరిక మీద విరహంతోనే మర్చిపోలేక ఆ వనంలో కొంతసేపు ఉండి తరువాత తన రాజధానికి వెళతాడు. గిరిక పడిన వేదనను కవి ఈ విధంగా వర్ణించాడు.

"కలికియు నాన్నపాలకుని గ్రమ్మ జూచుచు నేగ నేర్పుతో
సలఘుపదాంగద ధ్వనికి సంచలు మూగిన నిల్చి, నెయ్యపుం
జెలువల గూడ బిల్చుగతి జిల్కకు చార్వ్యలతాంచలంబులన్
ఫలము దెమల్పురీతి, నళిపంక్తికి మోము మలంచు కైవడిన్"(7) వసురాజును విడిచి వెళ్ళినప్పుడు గిరిక ఏ విధంగా మనోవేదన చెందిందో, అగి ఆగి వెనుకకు తిరిగి చూస్తూ వెళ్ళినట్లు భట్టుమూర్తి పైన తెల్పిన విధంగా వర్ణించారు. గిరిక పడుతున్న విరహ వేదనను చూస్తూ ఉండలేక మంజువాణి తన మాయశక్తితో వసురాజు వద్దకు వెళ్ళి గిరిక మెడలో ముత్యాలహారాన్ని వసువుకు ఇచ్చి ఈ వృత్తాంతాన్ని తెలియజేస్తుంది. మరల తిరిగి వచ్చి రాజు విశేషాలు గిరిక వద్దకు తెచ్చి ప్రేమ వృత్తాంతమును తెలియజేస్తుంది. రాజు గిరికకు ఇచ్చిన ఉంగరాన్ని ఇష్టంతో భట్టుమూర్తి మంజువాణిచే వసురాజు భవనము చూసినప్పుడు ఇలా పలికించాడు.

"ఒక వంక నిర్మలోదకశంక సంకుచ, తర్పిధాన నై రిత్త బాజదలచు,
నొకచోట విఘటితోరుక వాట గృహవాట, ఘని మిన్నకయ తూటి చనదలంతు,
నొకయిక్క నిది వితర్ధిక నిక్కయని పదా, గ్రము నిక్క రహి నెక్కగా దలంతు
నొకచాయ జిత్రభిత్తికముగా యనుచు సోయ, గమున బాయక దాయగా దలంతు
నిట్లు గృహరాజకీలితానేక రత్న, వివిధ రుచి వైభవంబులు వెగడు పఱుప
నిదాయ కాబోలు నృపు కేళినదన మనుచు, నచట మాయాబలతిరోహితాంగి సగుచు"(8) ఈ వర్ణన వసురాజు భవనములనే కాకుండా వసుచరిత్ర కావ్యామందు అంతటా మనకు దర్శనమిస్తుంది. మంజువాణి తాను చూసిన, విన్న విషయాలనంతటిని గిరికకు తెలియజేయడంలో గొప్పగా కవి వర్ణించాడు. తరువాత వసురాజు దగ్గరకి ఇంద్రుడు వచ్చి వసురాజుకు, గిరిక వివాహము గురించి కోలాహలు శుక్తమతిల వద్దకు వచ్చి పెళ్ళి నిశ్చయించాడు. ఇంద్రుని అనుగ్రహముతో కోలాహలము ఏర్పడిన పట్టణంలో గిరికా, వసురాజుల వివాహం అనేక నదుల, పర్వతముల బంధు మిత్ర సమేతంగా జరిగింది. ఈ వివాహములో వసురాజును గిరికను దీవించి దేవతలు వరాలు ఇచ్చారు. గిరిక, వసువులిద్దరూ రాజ్య అంతఃపురానికి చేరుకుని సుఖంగా జీవించారు. సమస్త సుఖాలను అనుభవిస్తూ అమితమైన ఆనందాన్ని పొందారు. ఇది వసుచరిత్ర కథ అంటూ శ్రవణకాదిమునులకు. ఆ సూతమహర్షి చెప్పినట్లు చెప్పి వసు చరిత్రను భట్టుమూర్తి ముగించారు.

ముగింపు:- భట్టుమూర్తి వసుచర్తిర కావ్యమందు శృంగార, అంగీరసము, వీర రసాలను మేలవించి గొప్పగా తీర్చి దిద్దాడు. భారతమున ఆదిపర్వంలో ఉన్న మూల కథకు భంగం

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


వాటిల్లకుండా ప్రకృతి, సౌందర్య శోభితములైన వర్ణములతో రచించాడు. రస పోషకుడైన భట్టుమూర్తి గారి యొక్క రచనా వైభవాన్ని గురించి ఎంత చెప్పినా తక్కువే.. కనుకనే తెలుగు సాహిత్యంలో వసుచరిత్ర గొప్ప ఖ్యాతి గడించింది. రామరాజ భూషణుడు చిన్న చమత్కారాల నుండి శ్లేషయమకాను ప్రాసలను ఉపయోగించుటలో నేర్పరి అని చెప్పాలి. కనుకనే తెలుగు సాహిత్యంలోనే కాక సంస్కృతమునకు, తమిళమునకు అనువదించడం జరిగింది. కాళహస్తి కవి (అప్పయ దీక్షుతులు వారి శిష్యుడు) సంస్కృతంలో రచించగా డా॥బి. రామరాజు గారు ప్రకటించారు. తెలుగు సాహిత్యంలో వసుచరిత్రకు అనేక వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. వాటిలో సోమకవివ్యాఖ్య ముఖ్యమైనదిగా చెప్పాలి.

పాద సూచికలు :-

1. ఆచార్య జి.నాగయ్య, తెలుగు సాహిత్య సమీక్ష (రెండవ సంపుటి) పుట -13
2. ఆచార్య దివాకర్ల వేంకటావధాని, కావ్యలహరి, పుట సంఖ్య-169
3. వారణాసి వెంకటేశ్వర్లు, ఆంధ్ర సాహిత్య సంగ్రహ చరిత్ర, పుట సంఖ్య 428
4. ఆచార్య దివాకర్ల వేంకటావధాని, కావ్యలహరి, పుట సంఖ్య- 166
5. రామరాజ భూషణుడు, వసుచరిత్ర, పుటసంఖ్య 38
6. ఆచార్య దివాకర్ల వేంకటావధాని, కావ్యలహరి, పుట సంఖ్య-182
7. ఆచార్య జి.నాగయ్య, తెలుగు సాహిత్య సమీక్ష (రెండవ సంపుటి) పుట -176
8. రామరాజ భూషణుడు, వసుచరిత్ర, పుటసంఖ్య - 136

ఉపయుక్త గ్రంథసూచి :-

1. ఆచార్య జి.నాగయ్య, తెలుగు సాహిత్య సమీక్ష, 2వ సంపుటము, నవ్య పరిశోధక ప్రచురణలు, తిరుపతి-2009.
2. ఆచార్య దివాకర్ల వేంకటావదాని, కావ్యలహరి, యువభారతి, ఆంధ్ర సారస్వతపరిషత్, తిలక్ రోడ్, హైదరబాద్ -2014
3. రామరాజ భూషణుడు, వసుచరిత్ర, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, లలిత కళాక్షేత్రం, పబ్లిక్ గార్డెన్స్, హైదరబాద్-2006.
4. వారణాసి వెంకటేశ్వర్లు, ఆంధ్ర సాహిత్య సంగ్రహ చరిత్ర, స్టూడెంట్ ఫ్రెండ్స్ పబ్లికేషన్స్, నరసరావుపేట.
5. వజ్ఝల చిన సీతారామస్వామి శాస్త్రి, వసుచరిత్ర విమర్శనము, వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, -1965.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

# గిరిక బాల్యచిత్రణ - శ్లేషచమత్కృతి

డాక్టర్ కానుకొల్లు బాలకృష్ణ
తెలుగు అధ్యాపకుడు
SWR ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల కంచికచర్ల,
యన్ టి ఆర్ జిల్లా
9440064705, bkkanukollu@gmail.com

కీలకపదాలు: రామరాజభూషణుని రచనలు, శ్లేషధ్వని ప్రయోగాలు, అలంకార ప్రయోగాలు, వసుచరిత్రము-ఇతివృత్తం, గిరిక బాల్యచిత్రణ నామకరణం, బాల్యశిక్షణ, బాల్యక్రీడలు, అలంకరణలు, సాహిత్యవిద్య, సంగీతవిద్య.

పరిచయం: ఆంధ్ర సాహిత్య చరిత్రలో ప్రబంధయుగం స్వర్ణయుగం. ప్రబంధ సాహిత్యంలో వెలువడిన, ఆంధ్ర పంచకావ్యాలలో ఒకటైన 'వసుచరిత్రము' అనే ఆరు ఆశ్వాసాల కృతి శ్లేష చమత్కృతులతో విశిష్టమైనది. ఈ కృతికర్త అయిన భట్టుమూర్తి రామరాజభూషణుడు అనే పేరుతో ప్రసిద్ధుడు. శ్రీకృష్ణదేవరాయని అల్లుడైన అళియరామరాయల ఆస్థానంలో సన్మానాలు అందుకోవడంవల్ల ఈ కవి రామరాజభూషణుడుగా పేరు పొందాడు. ఈ కవి వసుచరిత్రము అనే కృతిరచనకంటే ముందే హరిశ్చంద్రనలోపాఖ్యానము అనే ద్వ్యర్థికావ్యాన్ని రచించాడు. అంతేగాక కావ్యాలంకార సంగ్రహము అనే అలంకారశాస్త్రగ్రంథాన్ని కూడా రచించాడు. (1)

“శ్రీరామక్షితిపున్, మదగ్రజు, జయశ్రీలోలు, నానాకళా
పారీణున్, బహు సంస్కృతాంధ్రకృతులన్ బల్మాఱు మెప్పించి త
త్కారుణ్యంబున రత్న హారహయ వేదండాగ్రహారాది స
త్కారం బందితి, రామభూషణకవీ! ధన్యుండ ఏవన్నిటన్' (వసు 1-17) అంటూ తిరుమల దేవరాయలు ఈ కవిని ప్రశంసించాడు. వసుచరిత్ర కృతిభర్త తిరుమలదేవరాయలు. శ్రీకృష్ణ దేవరాయల అల్లుడు అయిన అళియ రామరాయలకు ఇతడు తమ్ముడు. (2)

"నను, శ్రీరామ పాదారవిందభజనానందున్, జగత్ప్రాణనం
దన కారుణ్య కటాక్ష లబ్ధ కవితాధారాసుధారాశి సం
జనితైకైకదిన ప్రబంధఘటనాసద్యశ్శృతగ్రంథక
ల్పను, సంగీతకళారహస్యనిధి బిల్వంటంచి పల్కెం గృపన్" (1-16) అనే పద్యంలో రామరాజ భూషణుడు తాను శ్రీరామభక్తుణ్ణనీ, వాయునందనుడైన హనుమంతుని వరప్రసాదంవల్ల తనకు కవిత్వ రచనారీతి అబ్బిందనీ, తాను సంగీతరహస్యకళానిధిని అని చెప్పుకున్నాడు. ఆశ్వాసాంత గద్యలో తాను చతుర్విధ కవితా నిర్వాహకుణ్ణనీ, సాహిత్య రసపోషకుణ్ణని కూడా చెప్పుకున్నాడు. రామరాజభూషణుని రచనారీతులను, శ్లేషధ్వని ప్రయోగాలను ఉదహరించడం, గిరిక బాల్య చిత్రణ ఘట్టంలో కవి చూపిన నేర్పును, భాషాచమత్కృతులను, రమణీయ శైలీవిన్యాసాలను, అలంకార ప్రయోగాల తీరుతెన్నులను, విద్యాబోధనలో సాహిత్య, సంగీత విద్యల ప్రాధాన్యాన్ని, ప్రయోజనాన్ని ప్రస్తావించడమే ఈ వ్యాస రచనోద్దేశ్యం.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page



రామరాజభూషణుని శ్లేష: రామరాజభూషణుడు శ్లేషచక్రవర్తిగా ప్రసిద్ధుడు. ప్రతిసన్నివేశాన్నీ శ్లేషచమత్కారాలతో, శిల్పరచనా కౌశలంతో మనోహరంగా ధ్వనిగర్భితంగా తీర్చిదిద్దడంలో ఈ కవి మేటి..

"మహిమున్ వాగనుశాసనుండు సృజియింపన్, గుండలీంద్రుడు ద
న్మహనీయ స్థితి మూలమై నిలువ: శ్రీనాథుండు ప్రొవన్, మహా
మహులై సోముడు భాస్కరుండు వెలయింపన్, సొంపువాటించు నీ
బహుళాంధ్రక్షితిమయ ప్రపంచమున దత్పాగల్భ్యమూహించెదన్".(1-10) ఇది వసుచరిత్ర ప్రబంధ అవతారికలోని పూర్వకవి ప్రశంసాపద్యం. ఇందులో ఆంధ్ర సాహిత్య ప్రపంచాన్ని వర్ణించిన కవి ప్రపంచార్థాన్ని కూడా ధ్వనింపజేశాడు. (3)

ప్రస్తుతార్థం: శబ్దశాసనుడైన నన్నయ సృష్టించగా, సోమయాజి అయిన తిక్కన విస్తరించగా, కవిసార్వభౌముడైన శ్రీనాథుడు రక్షించగా నాచనసోముడు, భాస్కరుడు మొదలైన కవులు ప్రకాశింపజేయగా ఒంపుసొంపులతో అలరారే అనంతమైన తెలుగు కృతులచేత ఒప్పారే ఆంధ్ర ప్రబంధమయమైన విస్తృత ప్రపంచ ప్రౌఢిని భావిస్తున్నాను.

శ్లేషచమత్కృతి: వాగనుశాసనుడు, కుండలీంద్రుడు, శ్రీనాథుడు, సోముడు, భాస్కరుడు అనే ప్రాచీన తెలుగుకవుల పేర్లతో వరుసగా బ్రహ్మ, ఆదిశేషుడు, విష్ణువు, చంద్రుడు, సూర్యుడు అనే రెండవ అర్థాన్ని సమన్వయించి ప్రపంచార్థాన్ని సాధించాడు.

ప్రపంచార్థం: సరస్వతీ నియామకుడైన బ్రహ్మ సృష్టించగా, కుండలాలను ధరించిన ఆదిశేషుడు ప్రపంచం ఉనికికి ఆధారమై నిలవగా విష్ణువు రక్షించగా గొప్ప కాంతితో చంద్రుడూ, సూర్యుడూ ప్రకాశింపజేయగా సౌందర్యంతో అలరారే అనంతమైన ప్రపంచాన్ని బ్రహ్మాదుల ప్రౌఢిని భావిస్తున్నాను.

వసుచరిత్రము - ఇతివృత్తం: వసుచరిత్ర ప్రబంధానికి మూలం మహాభారతంలోని ఉపరిచర వసు వృత్తాంతం.

"కేవలకల్పనాకథలు కృత్రిమరత్నము, లాద్యసత్కథల్
వావిరి పుట్టు రత్నము. లవారిత సత్కవికల్పనా భూ
షావహ పూర్వవృత్తములు సానల దీరిన జాతిరత్నముల్
గావున నిట్టి మిశ్రకథగా నొనరింపుము నేర్పు పెంపునన్" (1-19) అనే పద్యం ప్రకారం రామరాజ భూషణుని అభిమతంలో కేవల కల్పనాకథలు కృత్రిమరత్నాలవంటివి. పూర్వరాజుల చరిత్రలు అచ్చంగా పుట్టు రత్నాలవంటివి. అనగా చలనం, చైతన్యం లేనివి అని భావం. శ్రేష్ఠుడైన కవి అపూర్వ కల్పనలతో అలంకరించిన పూర్వుల చరిత్రలు సానలు దీరిన జాతిరత్నాలవంటివి. కనుక అటువంటి మిశ్రకథగా నేర్పుతో ప్రబంధ రచనను సాగించు అని రాజు ఆదేశించినట్లు కవి తెలియజేశాడు. రామరాజభూషణుడు మహాభారతంలో ప్రస్తావించిన ఉపరిచరవసు వృత్తాంతాన్ని ఔచితీమంత కల్పనలతో పెంచి పోషించి రమణీయమైన 'వసుచరిత్రము' అనే ప్రబంధంగా తీర్చిదిద్దాడు. శుక్తిమతి ఒక నది. కోలాహలుడు ఒక పర్వతం. హిమవత్పర్వత పుత్రుడైన కోలాహలుడు శుక్తిమతీనదిపై మనసుపడి ఆమెను అడ్డగించాడు. ఫలితంగా నదీప్రవాహం జనావాసాలపైకి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


వచ్చింది. ప్రజారక్షణకోసం ఆ రాజ్యాన్ని పాలించే వసుమహారాజు తన కాలిగోటితో తన్ని ప్రవాహానికి అడ్డుపడిన పర్వతాన్ని తొలగించాడు. శుక్తిమతీ కోలాహలులకు వసుపదుడు అనే కుమారుడు, గిరిక అనే కుమార్తె ఉదయించారు. తన దారికి అడ్డుపడిన కోలాహలుణ్ణి తొలగించి తనకు ఎంతో మేలు చేసిన వసుమహారాజు సేవకోసం శుక్తిమతి తన బిడ్డలను సమర్పించింది. వసుమహారాజు వసుపదుణ్ణి తన సేనానాయకునిగా నియమించాడు. గిరికను తన భార్యగా స్వీకరించాడు. శుక్తిమతీ కోలాహలులు అనే నదీపర్వతాలకు స్త్రీపురుషత్వాలను ఆపాదించి మానవపాత్రలుగా కవి వర్ణించాడు. స్త్రీపురుషత్వాలతో పాటుగా వాటి సహజగుణమైన నదీత్వ పర్వతత్వాలను కూడా స్ఫురింపజేసి శ్లేష చమత్కార ప్రయోగాలతో నేర్పుగా అర్థద్వయాన్ని సాధించాడు. సులభసాధ్యం కాని శ్లేషప్రయోగాలను కూడా రామరాజభూషణుడు అర్థక్లేశాలు లేకుండా మృదుమధుర శైలితో సహృదయ హృదయాహ్లాదకరంగా రచించి మెప్పించాడు.

గిరిక బాల్యచిత్రణ: శుక్తిమతీ కోలాహలుల పుత్రిక అయిన గిరిక ప్రకృతిమాత ఒడిలో, తల్లి దండ్రుల సంరక్షణలో అల్లారుముద్దుగా పెరిగింది. గిరిక బాల్యాన్ని పుట్టుక మొదలు సామకరణం, తల్లి చేసిన పరిచర్యలు, బాల్యశిక్షణ, బాల్యక్రీడలు, అలంకరణలు, విద్యాభ్యాసం మొదలైన అంశాలను రామరాజభూషణుడు శ్లేషచమత్కారాలతో, వర్ణించాడు.(4) క్రియాకౌశలంతో శిల్ప రామణీయకతతో తీర్చిదిద్దాడు.

నామకరణం: శుక్తిమతీ కోలాహలుల పుత్రికకు ఆ నదీతీరంలోని మునులు గిరిక అనే పేరు పెట్టారు.

“గిరిరాజతనయ కైవడి
సిరిరాజిల వెలయు నీ సుశీల యనుచు నా
గిరికన్య కట్టి మౌనులు
గిరికా శుభనామ మిడి రకిల్పిష ఫణితిన్" (I11-26)

మంచిగుణాలతో వెలిగే ఈ బాలిక 'గిరిరాజతనయ' అయిన పార్వతీదేవిలాగా సిరిసంపదలతో వర్ధిల్లాలని కాంక్షిస్తూ ఆ కోలాహలుని పుత్రికకు శుక్తిమతీనదీ తీరంలోని తాపసులు 'గిరిక' అనే మంగళప్రదమైన పేరు పెట్టారు. 'గిరి' అంటే పర్వతం. 'క' అంటే నీరు (నది). నదీపర్వతాలకు జన్మించిన బాలికకు 'గిరిక' అనే పేరు సార్థకం. కోలాహలుడు హిమవత్పర్వత పుత్రుడు. అటువంటి కోలాహల పర్వత పుత్రిక గిరిరాజతనయలాగా సిరిసంపదలతో తులతూగాలని కాంక్షించడం ఔచితీమంతం. అంతేగాక పార్వతీపతి అయిన పరమేశ్వరుడు అష్టైశ్వర్యశోభితుడు కనుక గిరితనయ భర్త సాహచర్యంతో సిరిసంపదలతో భాసిల్లినట్లే ఈ బాలిక కూడా ఐశ్వర్యశోభితుడైన అనుకూల వరప్రాప్తిచే శోభిల్లగలదని భావం. (సోమకవి 1926:284) తాను మెచ్చినవాణ్ణి, తన మనసుకు నచ్చినవాణ్ణి ఆమె వరిస్తుందని తాత్పర్యం.

శిశువులకు నదీమతల్లి పరిచర్యలు: తన బిడ్డలైన గిరికావసుపదులకు శుక్తిమతీనది చేసిన పరిచర్యలను కవి సహజసుందరంగా, స్వభావరమణీయంగా వర్ణించాడు.

“జలకము లార్చి పాండుజలజచ్ఛదపాళిక గప్పి తమ్మిసం
కుల దెలిదేనె లుగ్గలిడి కొందరగల్ గదలించు కల్వ తొ
ట్టెలల గుమారు గూతును ఘటించి భజించు నదీలలామ కో

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


మలకుముదాగతాళికుల మంజురవంబున జోల వాడుచున్" (III-27) తల్లి శిశువులకు స్నానం చేయించింది. లేత శరీరం ఒరుసుకోకుండా వారికి మృదువైన తెల్లతామర పువ్వులు, ఆకులు అనే వస్త్రాలను తొడిగింది. తామరలు అనే శంఖపాత్రలతో తామరపువ్వులలోని నిర్మలమైన మకరందం అనే ఉగ్గుపాలను పట్టింది. ఎడతెగని అలలతో కల్వతొట్టెలు అనే ఉయ్యాలలలో కొడుకును, కూతురును నిద్రపుచ్చి లేత తెల్లకలువలలోని మకరందంకోసం విచ్చేసిన తుమ్మెదలు అనే చెలికత్తెల సమూహం మధుర ఝుంకారధ్వని అనే లాలిపాటలతో జోలపాడుతూ ఉండగా శుక్తిమతీనది తన బిడ్డలకు పరిచర్యలు చేసింది.

తల్లి అయిన శుక్తిమతి నది కావడంవల్ల బిడ్డలకు స్నానం చేయించడం, మృదువైన తామరపూల వస్త్రాలను ధరింపజేయడం, తామరల శంఖపాత్రలతో తామరపూల మకరందాన్ని ఉగ్గుపాలుగా పట్టడం, కల్వతొట్టెలనే ఉయ్యాలలుగా చేసి అందులో బిడ్డలను నిద్రపుచ్చడం, నిత్యం కదిలే అలలతో ఆ ఉయ్యాలలను ఊపడం, కలువలలోని మకరందం గ్రోలడానికి విచ్చేసే తుమ్మెదలనే చెలికత్తెల మధుర ఝుంకారధ్వని లాలిపాటగా జోలపాడడం సాధ్యమయ్యాయి. భజించు అనే శబ్దప్రయోగం ద్వారా తల్లి పరిచర్య, గారవం, ప్రేమ అనే భావాలు ద్యోతకమౌతాయి. 'కుముదాగతాళికుల' అనే ప్రయోగంలో చేసిన సవర్ణదీర్ఘసంధి (కుముద+ఆగత+అళి/ కుముద+ఆగత+ఆళి) లోని హ్రస్వ దీర్ఘ ఆకారా(అ,ఆ)లు రెండూ ఇక్కడ అర్థవంతాలు, ప్రయోజనకరాలు, సమన్వయసుందరాలు. అళికులం అంటే 'తుమ్మెదల సమూహం', ఆళికులం అంటే చెలికత్తెల సమూహం. తుమ్మెదలు అనే చెలికత్తెల సమూహం అనే భావాన్ని సవర్ణదీర్ఘసంధి చేయడంద్వారా సాధించిన కవిప్రతిభావిశేషం సంస్తుతిపాత్రం.

గిరిక బాల్యశిక్షణ:- నడక, మాట, పాట, నాట్య నేర్వడం: ప్రకృతి ఒడిలో నదీమతల్లి సేవతో పెరుగుతున్న గిరిక ఎదిగే వయసునుబట్టి క్రమంగా నడక, మాట, పాట, నాట్యం ప్రకృతిసిద్ధంగా నేర్చుకున్న విధాన్ని కవి మనోహరంగా వర్ణించాడు.

సీ. " మందయానము నేర్పు నిందిందిరాజీవ రాజీవరాజ స్మరాళరాజి
కలికిపల్కులు నేర్పు లలితనానావాస నావాసనికట కానన శుకాళి
గొనటుపాటలు నేర్పు గుముదరసామోద సామోదమధుప శుద్ధాంతసమితి
నటనలీలలు నేర్పు దటరూఢకల్పాగ కల్పాగచర నీలకంఠవితతి
తే." యన్నదీకన్య కఖిలభాగ్యములు గలుగ, మునిపురంధ్రీజనంబు దీవన లొసంగు
నతివ సైరంధ్రులై, దాదు లై, వయస్య లై, విపినదేవతలు ప్రోతు రనుదినంబు." (III-28) ఈ పద్యం ద్వారా గిరిక హంస నడకలవంటి నడకలను, చిలుక పలుకులవంటి పలుకులను, తుమ్మెద గానంవంటి గానవిద్యను, నెమలి నాట్యంవంటి నాట్యవిద్యనూ కలిగినదని వర్ణించడం కవి ఉద్దేశ్యం.

మొదటిది నడక. పసిపిల్లల నడక తప్పటడుగులతో మొదలౌతుంది. సొగసైన నడకలకు హంసలు పెట్టింది పేరు. 'హంసనడకలు' అని నానుడి. బాలిక అయిన గిరికకు మందయాన సౌందర్యంలో ప్రసిద్ధి పొందిన హంసలే నడకలు నేర్పాయి. ఆ హంసలు తామరపూలమీద నడిచేవి. ఆ తామరపూలు మకరందం కలిగినవి. ఆ మకరందం ఝుంకారధ్వనితో వీనులవిందుచేసే తుమ్మెదలకు జీవన ఆధారం. వెరసి తుమ్మెదలకు జీవనాధారమైన మకరందం కలిగిన

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page


తామరపూలమీద సంచరించే హంసలు గిరికకు నడకలు నేర్పాయి. ఇందులో జీవత్వం, మృదుత్వం, మాధుర్యం అనే గుణాలవల్ల ఆ నడకలకు మరింత శోభ చేకూరుతుంది.

రెండవది మాట. పలుకు(మాట) లకు చిలుక ప్రసిద్ధి. 'చిలుకపలుకులు' అని నానుడి. అటువంటి చిలుకలే గిరికకు మాటలు నేర్పాయి. ఆ చిలుకలు వివిధ పరిమళాలకు ఆటపట్టయిన వనాలలో నివసిస్తాయి. ఆ వనం శుక్తిమతీ నదీతీరంలో ఉన్నది. అనగా శుక్తిమతీ నదీతీరంలో వివిధ పుష్పాల, ఫలరసాల పరిమళాలను వెదజల్లే వనాలలో నివసించే చిలుకలు గిరికకు మాటలు నేర్పాయి.

మూడవది పాట. తుమ్మెద ఝుంకారావం పాటలాగా ఉంటుంది. అటువంటి ఆడుతుమ్మెదలు గిరికకు మధురమైన పాటలు నేర్పాయి. ఆ తుమ్మెదలు కూడా అక్కడి కలువపూల పరిమళాలను అందలి తేనెను ఆస్వాదించి సంతోషంతో ఉన్నవి. అనగా శుక్తిమతీనదిలోని కలువపూల పరిమళాలను, అందలి తేనెను ఆస్వాదించి సంతోషంతో ఝుంకారావం చేసే ఆడు తుమ్మెదలు గిరికకు పాటలు నేర్పాయి.

నాల్గవది నాట్యం. నాట్యానికి నెమలి ప్రసిద్ధి. 'నాట్యమయూరి' అని నానుడి. అటువంటి నెమళ్ళు గిరికకు నాట్యం నేర్పాయి. ఆ నెమళ్ళు కల్పవృక్షాలను పోలిన వృక్షాలపై చరించేవి. ఆ వృక్షాలు శుక్తిమతీ నదీతీరంలో ఉన్నవి. అనగా శుక్తిమతీ నదీతీరంలో కల్పవృక్షాలను పోలిన వృక్షాలమీద సంచరించే నెమళ్ళు గిరికకు నాట్యం నేర్పాయి. ఆ నదీతీరంలోని తాపసస్త్రీలు గిరికకు అఖిల భాగ్యాలు కలగాలని ఆశీస్సులు అందించారు. అక్కడి వనదేవతలు సైరంధ్రులలాగా, దాదులలాగా, చెలికత్తెలలాగా ప్రతిక్షణం ఆ బాలికను సంరక్షిస్తారు. ఈ పద్యంలో నెవస..నెవస, సామోద ..సామోద, కల్పాగ..కల్పాగ, రాజీవ…రాజీవ ప్రయోగాలలోని ముక్తపదగ్రస్తాలంకారం ఈ పద్య గమనానికి, శ్రవణానికి శోభను చేకూర్చింది.

గిరిక బాల్యక్రీడలు: వయసునుబట్టి గిరిక తన చెలికత్తెలతో ఆడుకున్న గూఢరత్న సికతాన్వేషణం, బొమ్మరిల్లు కట్టడం అనే ఆటలను స్వభావసుందరంగా కవి వర్ణించాడు.

మొదటిది గూఢరత్న సీకతాన్వేషణం. బాలిక అయిన గిరిక తన చెలికత్తెలతో తల్లి అయిన శుక్తిమతీ నదీతీరంలోని ఇసుక తిన్నెలమీద తన వయసుకు తగిన ఆటలు ఆడుకున్నది. అందులో 'గూఢరత్న సీకతన్వేషణం' అనే ఆట ఒకటి. అంటే ఇసుకలో దాచిన రత్నాన్ని వెదకడం. శుక్తిమతీనది సిరి సంపదలకు నిలయం కావడంవల్ల ఆ తీరంలోని ఇసుకలో ఎక్కడబడితే అక్కడ నానావిధ రత్నాలు లభిస్తాయి. బాలిక కావడంవల్ల గిరిక ఆ ఆటలో నైపుణ్యం చూపలేకపోయింది. అందుకని చేయి చాచి చేతికి అందిన రత్నాన్ని చూపింది. నీ తల్లి నిన్ను గెలిపించింది అంటూ చెలికత్తెలు అందరూ ఆమెను ఆటపట్టించేవారు. ఇందులో చేయిచాచడంద్వారా గిరిక ముగ్ధత్వం, తల్లి గెలిపించడం ద్వారా ఆమె తల్లిచాటు బిడ్డ అనే భావాలు తెల్లమౌతాయి. (సోమకవి 1926:287)

రెండవది బొమ్మరిల్లు కట్టడం. తండ్రి అయిన కోలాహల పర్వత సమీప ప్రదేశంలో కల్పవృక్షాల మృదువైన పుప్పొడిచేత బొమ్మరిల్లు కట్టి ఆ కల్పవృక్షాల మెత్తనైన చిగురుటాకులనే పళ్ళేలలో కేసరాలను తినుబండారాలనీ, పూతేనెను నెయ్యి అనీ పూలగుత్తులను అన్నం అనీ భావించి చెలికత్తెలకు వడ్డించగా ఆ వడ్డించినవి అనీ ఆ కల్పవృక్షాల ప్రభావంచేత నిజంగానే

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page


తినుబండారాలుగా, నేయిగా, అన్నంగా మారిపోయాయి. ఈ ఆటను వర్ణించడం ద్వారా గిరికకు కొంత ఊహ వచ్చిందని సూచన. అంతేగాక గిరిక నదీతీరాలను దాటి సమీపంలోని పర్వతాల వద్ద ఆటలు ఆడడానికి వెడుతున్నదని భావన. ఎదిగే వయసుకు తగిన ఆటలను వర్ణించడం ఔచితీమంతం.

గిరిక అలంకరణలు: గిరిక తామరలలాగా మృదువైన చేతులు కలిగినది. శంఖం సౌందర్యాన్ని మించిన ఆమె మెడలో తల్లి అయిన శుక్తిమతి ఎందుకు ఈ శంఖాలు కట్టింది అంటూ తండ్రి విచారించాడు. శంఖం అందాన్ని తలదన్నే సొగసైన గిరిక మెడలో శంఖాలు అలంకారంగా పనికిరావని భావం. అందుకని తండ్రి అయిన కోలాహలుడు ఆ శంఖాలను తీసివేసి బదులుగా అమె మెడలో రత్నాలు పొదిగిన హారాన్ని ఉంచాడు. అది చూసిన తల్లి పసిబిడ్డ అయిన గిరిక మృదువైన శరీరానికి బరువైన, కఠినమైన ఈ రత్నాలు ఒరుసుకుంటాయేమోనని భావించి రత్నాలకు బదులుగా ఎర్రకలువలతో ఆమె మెడను అలంకరించింది. నదీలలామ, శైలకులాగ్రణి అనే విశేషణాలు గిరిక తల్లిదండ్రుల అభిజాత్యాన్ని సూచిస్తాయి. కోలాహలుడు రత్నాకరుడు కనుక కుమార్తెకు రత్నాలహారాన్ని కుమార్తెను అలంకరించాడు. శుక్తిమతి నదీమతల్లి కనుక శంఖాలమాల, ఎర్రకలువలదండలతో కుమార్తెను అలంకరించింది. రత్నాలహారం కూడా బరువు అనడంవల్ల గిరిక శరీర సౌకుమార్యాతిశయం ధ్వనితం. హల్లకములతో అలంకరించడంవల్ల ఆమె సౌకుమార్యం పుష్పసదృశమని సూచన.

గిరిక విద్యాభ్యాసం: తల్లిదండ్రులు గిరిక విద్యాభ్యాసంకోసం పడిన తపనద్వారా కవి సమకాలీన సమాజంలోని బాలికావిద్య, విద్య విశిష్టత, సాహిత్య సంగీత విద్యలు మొదలైన అంశాలను గ్రహించవచ్చు.

మొదటిది సాహిత్యవిద్య. శుక్తిమతి గిరికకు సాహిత్య విద్యలను నేర్పించడానికి తన అశేష సంపదలను సమర్పించింది.

"అనుగుం గ్రీడల నెల్లవారలకు నిట్లల్లారు ముద్దైన కూ
తునకున్ వాహిని వాణి దాల్చు సుకవిస్తోమంబు రప్పించి,
తన విద్యామహిమల రామలకము ళ్గావించె నాత్మీయనూ
తనపద్మోపచయం బశేషమును తత్ప్రాప్తంబు గావించుచున్," (III-32) ఆటపాటలతో అల్లారుముద్దుగా ఎదుగుతున్న తన కూతురికి శుక్తిమతీనది సాహిత్యవిద్యను నేర్పించింది. అందుకోసం సరస్వతీ స్వరూపులైన విద్వాంశులైన కవిపండితులను రప్పించింది. వారిద్వారా గిరికకు సకలవిద్యలూ బోధపడేవిధంగా నేర్పించింది. అందుకు ప్రతిఫలంగా వారికి తన నూతన సంపదలను మొత్తం సమర్పించింది. ఇందులో వాణి దాల్పు, సుకవిసోమంబు, పద్మోపచయంబు అనే పద ప్రయోగాలద్వారా శ్లేషను సాధించాడు కవి. అపుడు సరస్వతీదేవికి వాహనములైన రాజ హంసలను రప్పించి వాటి మధుర వాక్యరూపాలైన విద్యలు అన్నీ గిరికకు నేర్పించింది. అందుకు ప్రతిఫలంగా రాజహంసలకు ప్రీతికరమైన తన తామరతంపరను మొత్తాన్ని సమర్పించింది. 'గిరికాదేవి పద్మినీజాతిస్త్రీ గనుక పద్మినికి హంసపలుకులు అర్థములని విచారింపవలయును" అన్న వ్యాఖ్యలు ఇక్కడ గమనించదగినవి. (సోమకవి 1926:288)

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


రెండవది సంగీతవిద్య. తండ్రి అయిన కోలాహలుడు రత్నాలరాశులను సమర్పించి దేవజాతివారైన కిన్నరులను నియమించి తన కుమార్తెకు కిన్నెరవీణను మీటడం, గీతప్రబంధాలను వీణమీద పలికేటట్లు చేయడం, సొగసుగా పాడడం, మరొకరికి నేర్పించగలగడం వంటి విశేష నైపుణ్యాలు కలిగేటట్లు, ఆమెకు సంగీతవిద్య కరతలామలకం అయ్యేటట్లు చేశాడు. అంతేగాక కోలాహలుడు కుమార్తె వీణావాదన చేయడానికి వీలుగా వీణానాదం ప్రతిధ్వనించేవిధంగా గాలికి కదలని, చమురు అవసరంలేని నూతన దీపాలవరుస కలిగి ప్రకాశించడంకోసం, ముఖసౌందర్యానికి అద్దంలా వెలుగొందే తన సంపదతో పద్మరాగమణులు పొదిగిన గృహాన్ని నిర్మించాడు. ఈ కవి జీవికి ప్రాణాధారం కావడంవల్ల వాయువును 'జగత్ప్రాణ' (1-16, III-34) అని ప్రయోగించడం విశేషం. గిరిక విద్యాభ్యాస వర్ణనద్వారా సమకాలీన సమాజంలో తల్లిదండ్రులు తమ బిడ్డలకు విద్యాబుద్ధులు నేర్పడంకోసం పడే తపన, బాలికావిద్య అస్తిత్వం, వైశిష్ట్యం తెలుస్తాయి. సాహిత్యానికి భాష ఆధారం. భాష లేకుండా మానవ నాగరికతను ఊహించలేం. సాహిత్యంలో మనోహరమైన ఊహలు, ఔచితీమంతమైన పోలికలు ఉంటాయి. శాస్త్రవాఙ్మయానికి అనుమానప్రమాణం, నిరూపణలు ఆధారాలు. అనుమాన ప్రమాణం సైతం సృజనాత్మ ఆలోచనలు, ఊహలతోనే ఆరంభమౌతుంది. అందువల్ల సాహిత్యవిద్య ప్రాదమికమైనది, ప్రాధాన్యం కలిగినది. ఉత్కృష్టమైనదని తాత్పర్యం.

ముగింపు: సంస్కృతాంధ్ర భాషలలోని అపారపాండితీగరిమతో రామరాజభూషణకవి ప్రతిసన్ని వేశాన్నీ సారసవంతం కావడమేగాక, ధ్వన్యాత్మక రచనారీతులతో, శ్లేష ప్రయోగాలతో, శిల్పచమత్కారాలతో, శబ్దాలంకార మాధుర్యంతో, సంగీతాత్మక పద్యగమనం తో ఆబాలగోపాలాన్నీ ఆకట్టుకునే వసుచరిత్ర ప్రబంధం తెలుగు సాహిత్యచరిత్రలో విలక్షణమైనది. శబ్దాలంకారములను దనివితీర వాడుచునే రసభావముల కుద్దీపనము కలిగింపజాలిన.." కవులలో అగ్రగణ్యునిగా ఖ్యాతిపొందిన రామరాజభూషణుడు వాగ్దేవివర పుత్రుడనదగిన ప్రతిభామూర్తి.( 1971:163)

పాదసూచికలు:

1. భట్టుమూర్తి రచించిన గ్రంథములు మూడిప్పుడు లభ్యము లగుచున్నవి. అవి నరస భూపాలీయము. వసుచరిత్రము, హరిశ్చంద్రనలోపాఖ్యానము అనునవి. నరసభూపాలీయము విద్యా నాథుని ప్రతాపరుద్రీయము ననుసరించి వ్రాయబడిన లక్షణగ్రంథము. వసుచరిత్రము శ్లేషధ్వని వైభవోపేతమైన శృంగార ప్రబంధము. హరిశ్చంద్ర నలోపాఖ్యానము హరిశ్చంద్ర నలమహారాజుల చరిత్రములను రెండింటిని శ్లేషగా వర్ణించు ద్వ్యర్థికావ్యము. ఈ మూడు గ్రంతములును మూడు భిన్న మార్గములకు చెంది భట్టుమూర్తి ప్రతిభాపాండిత్యములను జక్కగా వ్యక్తము చేయుచున్నవి. (లక్ష్మీ రంజనం 1971:123)

2. దీని కృతిపతి యార్వీటిటుక్క శౌరివంశము వాడును శ్రీకృష్ణదేవరాయల యల్లుడైన యళియ రామరాజు తమ్ముడునగు తిరుమలదేవరాయలు, (వసుచరిత్రము - పీఠిక 2001: 1)

3. శ్లేషకును ధ్వనికిని గొంత భేదమున్నది. శ్లేషమున రెండర్థములును ప్రాకృతములే. అందు దేనిని గానీ విడిచివేయుటకు వీలులేదు. ధ్వనిలో వాచ్యార్థము ప్రకృతమైనను బ్రాదాన్యము వ్యంగ్యమునకే యుండును. ఇచ్చట రెండవయర్థమును సరిగా బరిశీలించకపోయినచో రామణీయకాతిశయమే లోపించునుగాని వైయర్థ్యము చేకూరదు. ఈ కారణముచే వసుచరిత్రమునందు బెక్కుపద్యములలో

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


నర్థద్వయము గోచరించినను ధ్వనికావ్యమే కాని శ్లేషకావ్యము కాదని విజ్ఞులు చెప్పుదురు. అందలి రెండవ యర్థము నొప్పరికించినను బ్రకృతవస్తువునకు సంబంధించినకథ సాగిపోవుచునే యుండును. భట్టుమూర్తి వసుచరిత్రమున శ్లేషధ్వన్యర్థముల సంఘటించుచు నపూర్వములైన భావములను వ్యక్తము చేసియున్నాడు. (లక్ష్మీరంజనం 1971:157)

4. "ఈ కవి కవిత్వము శ్లేషైకతానము. అయినను గొన్ని శ్లేషకవనములుంబోలె గటుపై యర్థక్లేశము నాపాదింపక మొత్తమునకు మృదుపాక సౌభాగ్యము గలిగి యతిభోగ్యముగా నుండును." (వసుచరిత్రము - 2001: xxvii)

సంప్రదించిన గ్రంథాలు:

1. వసుచరిత్రము. రామరాజభూషణుడు. 2013. దోరస్వామిశర్మ, రావూరి (పరిష్కర్త). విజయవాడ: ఎమెస్కో సాంప్రదాయ సాహితి

2. వసుచరిత్రము. రామరాజభూషణకవి ప్రణీతము. 2001. శ్రీ తేవప్పెరుమాళ్ళయ్య, తంజనగరం. (వ్యాఖ్యాత), భీమవరం: శ్రీరామ రాజభూషణ సాహిత్య పరిషత్

3. వసుచరిత్రము. రామరాజభూషణుడు. (చతుర్థ ముద్రణం). సోమకవి (వ్యాఖ్యాత), ఇంటర్ నెట్ ఆర్కైవ్స్. (ప్రథమ ముద్రణ 1926)

4. లక్ష్మీరంజనం, ఖండవల్లి. 1971. సాహిత్యరసపోషణ రామరాజభూషణ వసుచరిత్రము (పుటలు 119-171). కావ్యలహరి. హైదరాబాదు: యువభారతి ప్రచురణ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

Cover Page

# వసుచరిత్ర - ప్రాకృతికాంశాల పరిశీలన

జంపని నాగప్రసూన
పరిశోధక విద్యార్థిని
హైదరాబాద్ విశ్వవిద్యాలయం
jampaninagaprasuna@gamil.com
9652689796

వ్యాస సంగ్రహం: తెలుగులో మొట్టమొదటి సాహిత్య గ్రంథం కవిత్రయ కవుల చేత కొంతమేర అనుసృజింపబడినప్పటికీ అది అనువాదమనే ప్రసిద్ధి పొందింది. తర్వాతి కవులు దేశీ సాహిత్యం, కావ్యాలు, కథా కావ్యాలు వంటివి ఎన్నింటినో వెలువరించి తెలుగు సాహిత్యానికి ఒక గుర్తింపును తీసుకొచ్చారు. రాయల కాలం నాటికి అదే సాహిత్యం కొన్ని ప్రత్యేక లక్షణాలను సంతరించుకుని స్వతంత్ర ప్రక్రియగా రూపుదిద్దుకుంది. దీనికి ప్రధాన కారణం, ప్రబంధాలలోని కథా వస్తువుకి పురాణ ఇతిహాసాల నుండి ఒక అంశాన్ని మాతృకగా తీసుకున్నప్పటికీ, ఆ కథాగమనాన్ని మాత్రం కవులు తమ స్వకపోల కల్పితంగా, వివిధ వర్ణనలతో స్వతంత్రంగా తీర్చిదిద్దడమే.

సాహితీ సమరాంగణ సార్వభౌముడైన శ్రీకృష్ణదేవరాయలు స్వయంగా కావ్యాలను రచించడమే కాకుండా తన ఆస్థానంలోని అష్టదిగ్గజ కవులను పోషించి 16వ శతాబ్దపు తెలుగు సాహిత్య ప్రస్థానాన్ని సుదూర తీరాలకు తీసుకుని వెళ్ళేలా చేశాడు. ఈ అష్టదిగ్గజ కవులలో ఒకరిగా ప్రసిద్ధి పొందిన రామరాజభూషణుని వసుచరిత్ర తొలి ప్రబంధమైన పెద్దన మనుచరిత్రకి ధీటుగా, సంగీత సమన్వితమైన శ్లేషకావ్యంగా విశేష ఖ్యాతిని పొందింది. ఇందులోని ప్రాకృతిక అంశాలను పరిశీలించి తెలియజేయడమే ఈ వ్యాస ఉద్దేశం.

కీలక పదాలు: ప్రకృతి, వర్ణనలు, రూపకల్పన, రసానుభూతి,జీవన సంబంధం.

ఉపోద్ఘాతం: "ప్రారంభః క్రియతే అనయేతి ప్రకృతిః" అంటే దీనిచేత జగత్తు ప్రారంభమవుతుంది అని అర్థం. ఆదిమకాలం నుండి మానవుడికి, ప్రకృతికి అవినాభావ సంబంధం ఉంది. ప్రకృతిలోని ప్రతి అంశం మానవుడిపై ప్రభావం చూపుతూనే ఉంది. క్రమంగా ఆ ప్రభావం సాహిత్యం మీద కూడా పడి,

"మానిషాద ప్రతిష్ఠాం త్వమగమ: శాశ్వతీస్సమా:|
యత్ క్రౌంచ మిథునాదేకమ్ అవధీ: కామ మోహితమ్||" అంటూ వాల్మీకి నోటి నుండి అప్రయత్నంగా వెలువడిన శ్లోకం మహాకావ్య రూపాన్ని సంతరించుకొని ప్రపంచంలోనే ఆదికావ్యంగా ప్రసిద్ధి చెందడానికి దారి తీసింది. తెలుగు సాహిత్య మహేతిహాసమైన మహాభారతం మొదలుకొని అనేక కావ్యాలలో సూర్యోదయ, సూర్యాస్తమయాది ప్రకృతి వర్ణనలు కనిపిస్తున్నాయి. కానీ రాయల కాలం నాటికి అవి అష్టాదశ వర్ణనల్లో భాగంగా నియత రూపాన్ని పొందాయి. తక్కిన కావ్యాలకంటే వేరుగా కథాగమనంలో స్వయం ప్రతిపత్తిని సాధించడానికి, స్వతంత్ర కావ్యాలుగా ప్రబంధాలు పేరు పొందడానికి గల కారణాలలో ఈ వర్ణనలు కూడా ముఖ్యపాత్ర వహించాయని చెప్పొచ్చు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


వసుచరిత్ర-ప్రాకృతిక అంశాలు: మహాభారత ఉపరిచర వసువు వృత్తాంతం మాతృకగా కలిగి, ఆరు ఆశ్వాసాలతో రామరాజభూషణునిచే రచించబడిన వసుచరిత్ర కవితా శిల్పంలో మిగిలిన ప్రబంధాల కంటే విశిష్టమైనది. నానావిధ శిల్పరహస్యాన్ని బహువిధాలుగా సంగీత శాస్త్రానికి అనుకూలంగా మార్చి రామరాజభూషణుడు ఇంపు కలిగించాడు. ఈ కావ్యం అళియ రామరాయలకు తమ్ముడైన తిరుమల రాయలకు అంకితమివ్వబడింది. శుక్తిమతి అనే నదికి, కోలాహలుడు అనే పర్వతానికి మానవత్వాన్ని ఆపాదించి, శ్లేషయక్తంగా, ధ్వనిగర్భితంగా తీర్చిదిద్దిన కావ్యం వసుచరిత్ర. నాయికా నాయకులైన గిరిక, వసురాజుల ప్రణయం, విరహం, వివాహాలే ఇందులో ప్రధాన అంశాలు.

కోలాహల పర్వత వర్ణన:

"హిమవాన్ నామ నగ్రధాజః పర్వతానాం పతిః స్మృతః।
తస్య శిఖరశోభాభిః తపోధనాః సుఖం యయుః ॥" పర్వతాలన్నిటికీ రాజుగా ప్రసిద్ధి చెందిన హిమవంతుని శిఖరాల సౌందర్యాన్ని చూస్తూ తపోధనులు సుఖాన్ని పొందేవారని ప్రతీతి. రామరాజభూషణుడు వసుచరిత్రలో కోలాహలుణ్ణి ఇంతటి శ్రేష్టమైన పర్వతానికి పుత్రునిగా అభివర్ణించాడు.

ఉ. "*ఆయెడ నొక్క నర్మసచివాగ్రణి యిట్లను నోయఖండ తే*
*జోయుత యద్భుతం బొకటి చూచితిఁజూ పెద నీకు నాదుచే*
*చాయనే చూడు మభ్రమునఁ జక్కఁగ నల్లదె నల్లమబ్బులో*
*బాయవు కొన్ని మ్రాఁకులున్న పాయవుఁజుమ్మవి నాకభూజముల్.* (వ.చ-ద్వి.ఆ 3) వసురాజు మంత్రి అయిన నర్మసచివుడు కోలాహల పర్వతాన్ని మొదటిసారిగా చూసినప్పుడు కొండ శిఖరాన్ని దేవవృక్షంగా భావించే సందర్భం ఇది.

"సీ. అచటిసానులు రత్న రుచిరంబు లననేల, వానివంశములెల్ల నీను మణుల (లు)
ద్రుమము లెల్లను సురా గమములౌటరుదె ని, త్యసురాగములుతదీ యాంకురములు
సీ. ఒకచాయ ననపాయ పికగేయసముదాయ, మొకసీమ నానామయూరనినద
మొకవంక నకలంక మకరాంక హయ హేష, లొకక్రేవ వనదేవ యువతి గీత
మొకచెంత సురకాంతలకరాంతతతనాద, మొకదారి నవశారి కోదితంబు.(.వ.చ-ద్వి.ఆ.5,6,)
ఈ పద్యాలు పర్వత సౌందర్యంతో పాటు రామరాజభూషణుని సూక్ష్మదృష్టిని వ్యక్తీకరిస్తున్నాయి.

ప్రకృతి-జీవన సంబంధం: రామరాజభూషణుడు ఈ కావ్యంలోని ప్రాకృతిక అంశాలను కేవలం అలంకారంగానో, నియమిత లక్షణాలకు కట్టుబడో కాకుండా కథానుగుణంగా ఎంతో హృద్యంగా వర్ణించి కావ్యానికి వన్నె చేకూర్చాడు. శృంగార రసానికి వసంతాన్ని, వీరరసానికి మేఘగర్జని, శాంతరసానికి చంద్రోదయాది అంశాలను వర్ణించాడు. ప్రకృతి వర్ణనలను కేవలం బాహ్య అందంగా కాకుండా మానవ జీవనంతో అనుసంధానం చేశాడు. ఉదా: ఋతు వర్ణనలో ప్రకృతిలోని అనేక మార్పులకు కారణం ఋతుచక్రం. ఆయా ఋతువుల్లో ప్రకృతిని దర్శించినప్పుడు మనసుకి ఎంత ఆహ్లాదం కలుగుతుందో కవుల కలం ద్వారా వెలువరించిన ప్రకృతి రామణీయకతను పఠించినప్పుడు పాఠకులకు కూడా అంతే ఆహ్లాదం కలుగుతుంది.

*సీ."లలనా జనాపాంగ"* ప్రకృతి వర్ణనలలో ఋతు వర్ణన. అందులోనూ వసంత ఋతువర్ణన చాలా

ప్రధానమైనది, రమణీయమైనది కూడా. రామరాజభూషణుడు వసంతం వచ్చిన ఆనందాన్ని యువతుల క్రీడలతో అనుసంధానం చేసి వసంత ఋతువు కంటే అందంగా, హృద్యంగా వర్ణించడం ఈ పద్యంలో కనిపిస్తుంది. ఇంకా నది ప్రవాహాన్ని పట్టువస్త్రపు లావణ్యంతో పోల్చడం, పూల సోయగాన్ని అందమైన రమణుల ముఖచంద్రికతో పోల్చడం కనిపిస్తుంది.

ప్రకృతి - రూపకల్పన: వసుచరిత్రలో మరొక చెప్పుకోదగిన అంశం రూపకల్పన. కంటికి కనిపించే నదీ పర్వతాలకు మానవత్వాన్ని ఆపాదించడంతోపాటు కంటికి కనిపించని మారుతానికి కూడా రూపకల్పన చేసి పాఠకులను ఆకర్షించడం ఇందులో కనిపిస్తుంది. ఉదా: మలయ మారుతం:

సీ. "ఏపారుపొదరిండ్ల నాపాటలాశోక,
దీపార్చిఁగనక కలాప మరసె
సాలావలులు దాఁటి యేలాలతావార,
బాలాతతిపరాగ పటము లూడ్చె
నానామధుపనవ్య, గానామృతము మెచ్చి,
సూనాసవము లెల్లఁ జూర లిచ్చె
శంకారహిత ధీర హుంకారశుకభటా,
హంకారముల ఫలాహతి యొనర్చె
తే. ననుచునాగంధవహనిధౌర్త్యములుదెలుపు,
లీలవిరిసిన విరులురా లినరజంబు
లొలికినరసంబు లురిలిన ఫలము లధిపు,
మ్రోలనిడిపల్కి రుద్యాన పాలురపుడు".*(వ.చ-ప్ర.ఆ 133),*

రాత్రి వేళల్లో దొంగలు దీపాల సాయంతో ఇళ్లలోకి చొరబడి బంగారాన్ని దోచుకున్నట్టు ఉద్యాన వనంలోని లతలనే ఇళ్లలోకి చొచ్చుకొని రక్తాశోకాలనే దీపాల కాంతి చేత సంపెంగపూల వాసనలను దోచుకుంటున్నాయని ఉద్యానవన పాలకులు మలయమారుతం చేసే ధూర్తపు పనుల గురించి రాజుకి విన్నవించే సందర్భంలోనిదీ పద్యం. మలయమారుతాన్ని రమ్యంగా, అద్భుతమైన శ్లేషతో వర్ణించిన భట్టుమూర్తే ధూర్తునిగా చక్కని రూపకల్పన చేసి వర్ణించడం ఇందులో గమనించవచ్చు.

సూర్యోదయ వర్ణన:

*మ. "కుముదాధారవిహారముల్ కమల కర్ణోఁ జాల కంభోజ గే*
*హము మూయం దెఱపింతు వేగనని వామాలోకమున్ మాటి యా*
*సమయోపేంద్రుఁడు దక్షిణాక్షిన్ దెఱచెన్ సంజాత రాగానుబం*
*ధముతో నా విధుఁడేఁగెఁ బ్రొద్దు పొడిచెన్ బంధూకబంధుచ్ఛవిన్"*(వ.చ-చ.ఆ 136). విష్ణుమూర్తికి సూర్యుడు కుడికన్ను, చంద్రుడు ఎడమకన్ను వంటివారు. సూర్యోదయ సమయం లో కలువలు ముకుళించి, తామరపూలు విచ్చుకోవడం ప్రకృతిలో జరిగే సహజ ప్రక్రియ. ఈ ప్రక్రియని సవతులైన భూదేవి, లక్ష్మీదేవిలకు ఆపాదించి ఎంతో అందంగా వర్ణించడం ఇందులో గమనించవచ్చు.

రసానుభూతి: రామరాజభూషణుని ప్రకృతి వర్ణనలు గొప్ప రసానుభూతిని కూడా కలిగిస్తాయి.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


వీర, శృంగారాది రసాలు ప్రకృతి దృశ్యాల్లో అంతర్లీనంగా ప్రతిఫలిస్తాయి. ఉదా:

*ఉ. "వేణి చలింపఁ గంపితన వీనమృణాళ భుజాగ్రకంకణ*
*శ్రేణి నటింప లోలశఫరీనిబిరీసకటాక్ష కాంతి వి*
*న్నాణము చూప హంసకగణక్వణనంబులు మీఱ సైకత*
*శ్రోణి వివర్తి తాబ్జముఖ శోభిత యైకడు సంభ్రమించినన్"*(ద్వి.ఆ-138), ప్రబలతరమైన దీర్ఘ బాహువులతో కోలాహలుడు శుక్తిమతి నదిని అడ్డగించగా, ఊహించని పరిణామానికి ఆ నదిలోని తామరతూళ్లన్నీ చెదిరిపోయాయి. చేతి కడియాలు అల్లల్లాడగా, అటు ఇటు ఎగసిపడే చేపలు ఆమె బెదురుచూపులను తెలియజేస్తున్నాయి. హంసల ధ్వనులు ఆమె కాలి అందెల తత్తరపాటుతనాన్ని సూచిస్తున్నాయి. ఇలా శుక్తిమతిని వివేకరాహిత్యం కలిగిన పురుషుడి పట్ల విముఖత గల స్త్రీగానూ, పర్వతం అడ్డుపడగా తుళ్ళిపడిన నదిగానూ వర్ణించి శృంగార రసాభాసను, బీభత్సరసాన్ని ప్రతిఫలింపజేయడం గమనించవచ్చు.

*ఉ."పోటన బంతి మీటు గతి భూవరుడంఘ్రినఖాంచలంబునన్*
*మీటిన గట్టు బిట్టెగసి మేదిని వ్రాలు ఘనస్వనంబునన్*
*హాటకశైల కూట కటాకాళిఁ బ్రతిధ్వని పర్వెనా నభో*
*వాటి నెసంగె నంత సురవార వధూ మురవారవార్భటుల్"(వి.చ.ద్వి.ఆ.156),* కోలాహలుని ఉదంతాన్ని తెలుసుకొన్న వసురాజు ఆవేశంతో పూలబంతిని తోసినట్టు తన కాలిగోటితో మీటగా దూరంగా ఎగిరిపడ్డ కోలాహల పర్వతం చేసిన శబ్దం మేరుపర్వత శిఖరాల వరకు ప్రతిధ్వనించింది. ఇందులో అతిశయోక్తితో పాటు వరసరాజు యొక్క ధీరత్వాన్ని తెలియజేస్తూ వీర రసానుభూతిని కలిగిస్తుంది. ఇలా వసుచరిత్రలోని ప్రకృతి చిత్రణలు కేవలం దృశ్య సౌందర్యం కాదు, కవికి అవసరమైన రసాలను ప్రతిఫలించడానికి సాధనాలుగా కూడా ఉపకరిస్తాయని అర్థమవుతుంది.

ముగింపు: రామరాజభూషణుడి వసుచరిత్రలోని ప్రకృతి వర్ణనలు వాస్తవికతకు దగ్గరగా ఉండి, యుద్ధ వర్ణనలకు, సామాజిక జీవితానికి అనుసంధానించబడి, తెలుగు ప్రబంధ సాహిత్యంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి. ఇవన్నీ ఒక కళాత్మక సంపూర్ణతను అందిస్తాయి.ఇంకా ఇందులోని స్పష్టమైన చిత్రాత్మకత, రసపూర్ణత వంటి అంశాలు పఠితలను ఆకర్షిస్తాయి. అందువల్ల రామరాజభూషణుడు కేవలం కవిగానే కాకుండా, ప్రకృతిని జీవం పోసే చిత్రకారుడుగానూ నిలిచాడని చెప్పవచ్చు.

ఉపయుక్త గ్రంథ సూచి:

1. రమణ కవులు, శేషాద్రి. 2000. *వసుచరిత్రము.* భువన విజయం పబ్లికేషన్స్. విజయవాడ.
2. వేంకటరమణ, బాలాంత్రపు. 2021. *వసుచరిత్రము - పరిచయము.* అచ్చంగా తెలుగు ప్రచురణలు. హైదరాబాద్.
3. సుజాత రెడ్డి, ముదిగంటి. 1981. *మను, వసు చరిత్రల తులనాత్మక పరిశీలన.* శ్రీ విజయ ప్రింటర్స్. హైదరాబాదు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

# వసుచరిత్ర - వివిధాంశములు

ఎం. లక్ష్మి
తెలుగు ఉపన్యాసకురాలు
వి.ఎస్.ఎం. కళాశాల,
రామచంద్రపురం.

వసుచరిత్ర ప్రబంధాన్ని రామరాజభూషణుడు రచించెను. ఇతని అసలు పేరు భట్టూమూర్తి. ఈ గ్రంథము తమిళ, సంస్కృత భాషలలోనికి అనువాదం పొందింది. "రత్నహారహయ వేదాండాగ్రహారాది సత్కారిలంకరణధుర్యుడు. ఆశు ప్రబంధ బంధాభిజ్ఞుడు. బహు పద్య సాధోత వ్యస్తాక్షరి ధురీణుడు. సాహిత్య రస పోషణుడు. సంగీత కళా రహస్య నిధి' అని పండితమణ్యుల పొగడ్త. ఇతడు 'హరిశ్చంద్ర నలోపాఖ్యానం' 'నరసభూపాలీయం' అనే రచనలు చేసాడు. క్రీ.శ.1510 నుండి 1585 వరకు జీవించెనని విమర్శకుల వ్యాఖ్యానం. వీరి రచనల్లో ఒకటి లక్షణ గ్రంథం. మరొకటి ద్వ్యర్థి కావ్యం. వసుచరిత్ర శ్లేష ధ్వనులతో కూడిన శృంగార ప్రబంధము. భారతంలోని అతి స్వల్పంగా ఉన్న వసు వృత్తాంతాన్ని స్వీకరించి కథ కన్నా వర్ణనలు మిన్నగా వసుచరిత్రను రచించెను భట్టుమూర్తి.

ఇతివృత్తం: పరిమితమయిన ఉపరిచర వసువు కథకు కల్పనలు, వర్ణనలు, శ్లేషధ్వని, చమత్కారాలు జోడించి రసభరిత ప్రబంధంగా తీర్చిదిద్దాడు భట్టుమూర్తి. భారతంలో శుక్తిమతి గిరికను వసురజుకు కానుకగా ఇచ్చినట్లుగా ఉండగా, వసురాజే ఆమెను చూసి వలచి, వలపించుకున్నట్టు రాసాడు రామరాజుభూషణుడు. వారి ప్రణయ వివాహాన్ని రమణీయంగా వర్ణిస్తాడు కవి. శుక్తిమతి కోలాహలుల వృత్తాంతాని రమ్యంగా చిత్రించాడు. ఈ సందర్భంలో నదీ పర్వతాలకు నాయికా నాయకత్వరోహనం చేసి కావించిన వర్ణనలు అద్భుతం. గిరికా జనన వృత్తాంతంతో ప్రబంధ కథను ఆరంభింపక, రెండో ఆశ్వాసం మధ్యలో దాన్ని చేర్చి కథా సంఘటనలో చమత్కారాన్ని ప్రదర్శించాడు రామరాజు భూషణుదు. కథను మంజువాణితో చెప్పించడం నాటకోచితం. రామాయణంలో సుందరకాండ ఘట్టంలో హనుమ నిర్వహించిన (చూడామణి) కార్యం ఈ ప్రబంధంలో మంజువాణి చేయటం విశేషం. గ్రంథంలో కవి ఇంద్ర, సూర్యలతో వసురాజును పోల్చటం వలన గ్రంథం సింబాలిక్ గా ఉంటుందనే వారున్నారు. ఈ అభిప్రాయం ప్రకారం వసువు ఇంద్ర, సూర్య స్థానీయుడు. కోలాహలుడు వృత్త స్థానీయుడు. శుక్తిమతి గిరికలు జలాలోక స్థానీయులు. వసువంటే జలం, వెలుగు అనే అర్థాలున్నాయి. కనుకనే భట్టుమూర్తి ఈ కథకు 'వసుచరిత్ర ' అనే పేరు పెట్టాడు.

వర్ణనా చమత్కారం: భట్టుమూర్తి వర్ణనలలో అందెవేసిన చేయి. వసుచరిత్రలో అధిష్టానపురం, కోలాహలపురం అనే రెండు పురవర్ణనలు ఉన్నాయి. కోటను, పరిఖను, దానిలోని నాలుగు వర్ణాల ప్రజలను, రథ, గజ, తురగ పదాతుయ్లను, స్త్రీలను, పూదోటలను, పుష్పలావికలను మనోహరంగా వర్ణించాడు. ఈ పుర సమీపంలో శుక్తిమతి ప్రవహిస్తున్నది. కోలాహల నగరం ఇంద్ర

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page



సంకల్ప కల్పితమయినది. ప్రధమాశ్వాసంలో వసంత ఋతు వర్ణనలు మనోజ్ఞంగా ఉంటుంది. వసంత శోభ చూడటానికి రాజును రమ్మని ఉద్యానపాలురు కోరుతారు. వసంత విలాసాన్ని కవి వర్ణించిన తీరుకు క్రింది పద్యం ఓ మచ్చుతునక.

"ఏపారు పొదరిండ్లు నాపాటలాశోక, దీపార్చి కనక కలాపమరిసే

సాలావలులు దాటి యేలాలతా వార, నానామధుప నవ్యగానామృతము మెచ్చి". (1-133) ఇలా అద్భుతగా సాగుతుంది. అలాగే ఉద్యానవనంలోని లతా వృక్షాలను, దోహద క్రియలను, పూపొదరిండ్లను, మకరంద ప్రవాహాలను కవి చక్కగా వర్ణిస్తాడు. నర్మసచివుడు గరికా సౌందర్యాన్ని నఖశిఖ పర్యంతం వర్ణిస్తాడు. నాయిక ముక్కును వర్ణించిన ఈ పద్యం (తిమ్మనను గుర్తు చేస్తుంది) వర్ణనా శోభితం. "నానాసూన వితాన వాసనల" పద్యం శుక్తిమతి కోలాహలుల ప్రణయ గాధను భట్టుమూర్తి అద్భుతంగా వర్ణిస్తాడు. తృతీయాశ్వాసంలో విరహబాధను పొందుతున్న గిరికకు పొద్దుపోవడం కోసం చెలులు ఉపవనంలోని విశేషాలను వర్ణించి చెప్పడం విశిష్టంగా ఉనంటుంది. నాల్గో ఆశ్వాసంలో సూర్యాస్తమయ, సంధ్య, తమో, నక్షత్ర, చంద్రోదయాదుల వర్ణనలు మనొజ్ఞం. గిరిక అత్తవారింటికి వెళ్ళినప్పుడు కోలాహలుడు ఆమెకు చేసిన ఉపదేశం నేటికి వర్తిస్తుందనటం అతిశయోక్తి కాదు.

'పతికృత ధర్మ కౌశలము పట్టున దోడగం నారి, నారి, దా(బిత్రు శరణా ప్రలింత మది బెట్టక యీశ నివేశి తాత్మయౌ సతి, సతి, రాశికెక్కియిన సత్కృతిగైకొను." వామ అంటే స్త్రీ అనీ, వ్యతిరేకంగా ప్రవర్తించేదనీ రెండర్థాలున్నాయి. ధర్మం, నారి, సతి, ఈశుడు, ఇసుడు, కన్య అనే పదాలను ఈ పద్యంలో కవి శ్లేషగా వాడాడు. 'పతి సాహిత్య రహస్యమీకు వలనన్.' (6-94) అనే పద్యంలో ఒక పక్షంలో ఒకర్థం, మరో పక్షంలో సాహిత్య రసం వెల్లడవుతుంది. ధ్వని, రసం, అలంకారాలు సాహిత్యంలో ప్రధానమైనది.

రసనివేదనం: వసుచరిత్రలో ప్రధాన రసం శృంగారం. శుక్తిమతి కోలాహలుల వృత్తాంతంలో శృంగార రసభావం, మూడు నాలుగాశ్వాసాలల్లో వియోగ శృంగారం, ఆరో ఆశ్వాసంలో సంభోగ శృంగారమంతా స్పష్టమవుతాయి. శుక్తిమతీ కోలాహలులలో శుక్తిమతికి అనురాగం లేదు. కోలాహలుని ఏకత్రానురాగం. అందుకే అది అభాసం. మరో సందర్భంలో 'అనుపమ కాంతి వైభవ సమన్వితు నా వసురాజు గాంచింప..' అనే పద్యమున శృంగార రసానికి సంబంధించిన సాత్వికానుభావ సంచారి భావాలు వివరించాడు. వసురాజు తన భావనంలో పూసెజ్జమీద పడుకొని వియోగవేదనను అనుభవించే అంశాన్ని రామరాజు భూషణుడు "గిరికన్యమేన కాకీ భవించిన గాని/ తియ్యనిల్తుని నిరోధింప రాదు... యానెలక దలచి." శ్లేషార్థాలతో పాటు వసురాజు మనస్సును చక్కగా వర్ణిస్తాడు. గిరిక విరహం కూడా మనోహరంగా 'పూటపూట శరక్కోటిపాడము కతన.' అని వర్ణించిన తీరు అద్భుతం.

పాత్ర చిత్రణం: వసుచరిత్రలోని పాత్రలలో గిరికా వసురాజులు, శుక్తిమతి కోలాహలులు (పర్వతాలు), మంజువాణి, నర్మసచివులు, ఇంద్రుడు ముఖ్యులు. వసురాజు పరాక్రమవంతుడు. ప్రజారంజకమైన పాలనందించేవాడు. ధీరోదాత్తుడు. గిరిక కార్యశూరురాలు. సిగ్గు, ప్రేమ కలిగిన శృంగారవతి. గిరికా వసురాజులు విలక్షణమైన వ్యక్తిత్వం కలిగి ఉన్నారు. శుక్తిమతి పాత్ర చాలా

విశిష్టంగా తీర్చిదిద్దబడింది. కోలాహలుడు ఆమెను బలత్కారించాలను కున్నప్పుడు, అతనితో ఆమె సంస్కారవంతంగా పలికిన పలుకులు ఆమె విశిష్ట వ్యక్తిత్వాన్ని తెలుపుతాయి. అదేవిధంగా ఇంద్రుని స్నేహశీలం కూడా గొప్పగా వర్ణించి చెప్పడం జరిగింది.

భాషా సౌందర్యం: వసుచరిత్రలో తొంభైశాతం పద్యాలు శ్లేషధ్వని శోభితాలే. అవి లేకుండా మనోహరంగా రచించినవి ఉన్నాయి. 'పంకజ పాణిశంఖ పరిభావక కంధర తల్లియేలకో....' అనే పద్యంలో శ్లేష లేకపోయినా భావం సహజ సుందరంగా ఉంది. శబ్దాలంకార ప్రయోగంతో సాహిత్యానికి సంగీత సౌందర్య మాపాదించాడు. 'లలనా జనాపాంగ వలనా వనదనగ/ తుల నాభికా భంగదో; ప్రసంగ...' అనే పద్యాన్ని ఓ వైణికుడు వీణపై లయబద్ధంగా వాయించాడనేది చరిత్ర కథనం. 'ఏపారు పొదరిండ్లు...', 'ఒక ఛాయననపాయ...' అనేవి కవి భాషాప్రయోగం, అలంకార ప్రయోగంతో పాటు భావుకతను వివరిస్తాయి. మృదంగ ధ్వనికనుకూలమయిన పద ప్రయోగం, భట్టుమూర్తి సంగీత రసజ్ఞతకు దర్పణం. ఆ పద్యం 'ఉద్ధతరిపు విద్ధతపన/ పద్ధతి కరిభవన దవని పట దంబుధిసం/ పద్ధరణ సముద్ధరణస/ మిద్ధరణ రజో ప్రజోద్యాది. మదన్వతికణ్(1-80). ఇందులో అనుప్రాస, యమకాలతో కూడిన కవి భాషా ప్రయోగ చాతుర్యం అబ్బురమనిపిస్తుంది. 'శత పత్రేక్షణ వెంటనంటిన', 'మెఱగొప్పు వెఱిగొప్పు...', 'వీనులవిందై యమృతపు...' 'లాళికాకర తీర....' వంటివి ఇందుకుదాహరణలు. భట్టుమూర్తి అలంకారాలు, చమత్కారాలు వాడినా ఆయన శైలి మృదు మధురం. ధారాశుద్ధియుతం.

ఎనిమిది మంది వసువులలో ఒకడగు వసురాజు యొక్క కథను ఎనిమిది వందల పద్యములతో వర్ణించు కావ్యమును రచించిన రామరాజు భూషణుడు యొక్క గొప్పతనమును మెచ్చవలసిందే. ఈ కావ్యమున 'వసుచరిత్ర' గూఢార్థ భావమును వ్యక్తీకరించుట వలన నామౌచిత్యము పాటించినది. నామకరణము నుండి ఇష్ట దేవతాస్తుతి, కథా నిర్వహణా క్రమము, పాత్రల చిత్రణము, సన్ని వేశాల కల్పన, పద్య రచనా విధానము, వర్ణనలు చివరకు ఆశ్వాస సంఖ్య ఇత్యాది విషయములన్నింటిలోనూ రామరాజ భూషణులు వసిచరిత్ర వలన వైశిష్ట్యము ప్రదర్శించెను.

ఆధార గ్రంథాలు:

1. వసుచరిత్ర - రామరాజుభూషణుడు ఎమెస్కో ప్రచురణ
2. సాహితీసుధ - డా. గుమ్మలూరి బాల శ్రీనివాసమూర్తి - బండ్ల ప్రచురణ
3. తెలుగు సాహిత్య సమీక్ష- ఆచార్య జి. నాగయ్య - నవ్య పరిశోధక ప్రచురణలు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

# వసుచరిత్ర - సౌందర్యాత్మక అంశాల పరిశీలన

ల్యాదెల్ల సందీప్
తెలుగు ఉపాధ్యాయులు
తెలంగాణ అల్పసంఖ్యాకుల గురుకుల పాఠశాల,
బోయినపల్లి, హైదరాబాద్.9059485700
Sandeep.lyadella@gmail.com

ఉపోద్ఘాతం: తెలుగు ప్రాచీన సాహిత్యంలో భట్టుమూర్తి (రామరాజభూషణుడు) రచించిన వసుచరిత్ర ఒక అపూర్వ కావ్యం. రామరాజు భూషణుడు నామధేయము గల భట్టుమూర్తి రచించిన వసు చరిత్రము ప్రబంధము అందుగల సౌందర్యాత్మక అంశాలు అనేకం. ఇది ఆరు ఆశ్వాసాల సుందరకావ్యం. వసు చరిత్ర 1569-70 ప్రాంతంలో తిరుమల దేవరాయ పట్టాభిషేకం అనంతరం రచించబడి అంకితం ఇవ్వబడింది. ప్రథమాశ్వాసములో కృతిభర్త వంశచరిత్ర, కోలాహలం శుక్తిమతి నదికి అడ్డుపడటం. ద్వితీయాశ్వాసములో కోలాహలం శుక్తిమతుల ప్రేమ. తృతీయాశ్వాసములో గిరిక, వసుపదుల పుట్టుక, చతుర్థాశ్వాసము, పంచమాశ్వాసము, షష్ఠమాశ్వాసము, ఇలా ఆరు ఆశ్వాసాలతో మూడు రోజుల్లో జరిగే కథ ఈ గ్రంథంలో కథన సౌందర్యం, అలంకార సౌందర్యం, రస సౌందర్యం ప్రకృతి సౌందర్యం, భాషా సౌందర్యం, నాయక నాయికా సౌందర్యం ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయి. సౌందర్యశాస్త్ర పరంగా వసుచరిత్రం ఒక విలువైన కావ్యం అని చెప్పవచ్చు.

సౌందర్యాత్మక అంశాలు: మొదటిది కథన సౌందర్యం-వసుచరిత్ర ఒక ప్రబంధ కావ్యం లక్షణాలను కలిగి ఉంది. కథనాన్ని సుందరంగా, సమగ్రంగా మలచడం వసుచరిత్ర ప్రత్యేకత. ప్రబంధ నిర్మాణంలో పర్వత నది (కోలాహల శుక్తిమత) ప్రేమకు మానవచేతనను ఆపాదించడం, దానితో ఉపరిచర వసువు వంశకథకు కథన ప్రేరణ కలగడం విశిష్టం. ఇది పురాణ వైభవాన్ని లోకానుభవంతో కలిపే కవిశిల్పం. కథ-ఘట్టాల శ్రేణి (వసు దర్శనం గాంధర్వవివాహం- వసుపదుని నియామకం) సులువుగా, సుందరంగా సాగుతుంది. వసు రాజు ప్రయాణంలో యువతి గాన దర్శన ఘట్టం: "కమనియాకృతి యోగ్య కీర్తనలం గన్పట్టు నా శ్యామ" పద్యంలో కథనం మధ్యలోనే నాయికా సౌందర్య వర్ణనను చొప్పించి కవి సన్నివేశాన్ని జీవంతో నింపుతాడు. ఇదే వసుచరిత్ర కథన సౌందర్యపు చాతుర్యం అని చెప్పవచ్చు.

రెండవది అలంకార సౌందర్యం. భట్టుమూర్తి వసుచరిత్రలో ఉపమా, రూపక, యమక, శ్లేష, అనుప్రాస వంటి అలంకారాలను చక్కగా వినియోగించారు. ప్రబంధకావ్య సంప్రదాయంలో భట్టుమూర్తి (రామరాజభూషణుడు) రచించిన 'వసుచరిత్ర' సాహిత్య-సౌందర్యాల సమగ్ర సమన్వయం. ఉపరిచర వసువు, శుక్తిమతి- కోలాహల పర్వత నదుల మానవీకరణ, గిరిక-వసురాజుల వివాహం వంటి ఘట్టాలను కవి కథనంగా అద్భుతంగా మలిచి, శృంగార- వర- కరుణాది రసాలు, ఉపమా, రూపక, యమక, శ్లేష, అనుప్రాసాదుల విన్యాసం, ప్రకృతి నరరూప వర్ణనలతో, శబ్ద-అర్థ

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


చమత్కృతులు మేళవమే భట్టుమూర్తి ప్రత్యేకత. యమక శ్లేష అనుప్రాసలు కథనానికి కాంతిని పెంచుతాయి.

శ్లేష చమత్కారం: "స్వైర విహార ధీరలగు సారసలోచనలున్న చోటికిన్, భోరున లాతివారు చొరబూనినచో రసభంగమంచునే..." ఇక్కడ "సారసలోచనలు" (తామర కన్నులు) అన్న పదంలో 'రస' అక్షరాన్ని తేస్తే "సాలోచనలు" (ఆలోచనగలవారు) అవుతాయి. కవి స్వయంగా 'రస-భంగం' చెప్పి, అక్షర- రసభంగాన్ని కూడా చూపిస్తాడు. యమక పదపురస్కారం: ప్రసిద్ధ సమాప్తి పద్యం-

"తమ్ముల బంపుదున్, మణిశతమ్ముల బంపుదు, రాజహంస పో
తమ్ముల బంపుదున్, పరిచితమ్ముల కానన దేవతాళి జా
తమ్ముల బంపుదున్ గత ద్రుతమ్ముగ నేనును సారణిన్ ప్రపా
తమ్ముగ వత్తు విశ్వవిదితా ముదితా మది తాపమేటికిన్!" "తమ్ము/తమ్ముల" ధ్వన్యనుకృతి యమకాలు, అంత్యప్రాస అనుప్రాసల వరుసలు శబ్ద సంగీతాన్ని పుష్టం చేస్తాయి. అర్థపరంగా కూడా "తమ్ములు/సోదరులు, పంచభూతాలు, పరిచితులు..." వంటి అనేక సంకేతాలతో శ్లేష విస్తరించింది..

"కమనియాకృతి యోగ్య కీర్తనలం గన్పట్టు నా శ్యామ, యా
సుమబాణాంబక, యా యమూల్య మణి, యా చొక్కంపు పూబంతి యా..." ఇక్కడ నాయిక కన్నులను మన్మథబాణాలతో పోల్చడం, నడుమును మూల్యమణితో, నడకను చొక్కంపు పూబంతి (పువ్వు వాసన)తో రూపకం చేయడం ఉపమారూపకాల సౌందర్యం. ప్రాసల సరళి, పదాల యమక విన్యాసం:

"రాజసభలో రాజరాజనీతిలో రమ్యమై, రాజమహిమ చూపు రామభూషణుడు గారు" ఇక్కడ "రాజ" పద పునరుక్తి యమక అనుప్రాసల సమ్మేళనంగా కవిత్వాన్ని ఘనతగా మార్చింది. శుక్తిమతే నదిని సుందరిగా చూపించడం, కోలాహల పర్వతాన్ని వీరుడిగా రూపకం చేయడం, వారిద్దరి "వివాహం"ను గాంధర్వ వివాహంలా వర్ణించడం రూపక సౌందర్యానికి ఉదాహరణలు.

రస సౌందర్యం: మొదటిది శృంగారరసం (ప్రధాన రసం): పై నాయికా వర్ణన పద్యంలో మన్మథబాణ, మణిరాగ, పూబంతి, సుధాసరస్సు వంటి ఉపమాలంకారాలు శృంగారానుభూతిని లలితంగా నిలబెడతాయి. పదసంపదలో మృదుత్వం "యా...యా..." ధ్వన్యనుకృతి రసాభివ్యక్తికి సహజసిద్ధంగా తోడ్పడుతుంది. రెండవది వీరరసం: వసుపదుని సైన్య వ్యవస్థాపన, యుద్ధసన్నాహ, శత్రుసంహార వర్ణనలలో సుదీర్ఘ సమాసాలు, దృఢమైన దాతు-గతులు (ధ్వని వేగం) ద్వారా ఘర్షణ చిత్రింపబడింది. ప్రబంధ సంప్రదాయానుసారం వీరరసం ప్రస్ఫుటమవుతుంది.

మూడవది కరుణరసం:శుక్తిమతి-కోలాహల విరహసందర్భాలు, వసువు ధర్మానుబంధ నిర్ణయాలలో కవి నిగూఢ కరుణను పలుచోట్ల స్ఫురింపజేస్తాడు- ప్రకృతి నర మనోగతాల కలయికే దానికి మూలం.

ప్రకృతి సౌందర్యం: వసుచరిత్ర'లో ప్రకృతి మనోజ్ఞ అలంకారంగా మారుతుంది. పుష్ప, పక్షి, ఋతు, చంద్రప్రభ వంటి దృశ్యాలు నాయకనాయికల భావాలకు ప్రతిధ్వనిగా నిలుస్తాయి. శుక్తిమతి-కోలాహలున్ని దైవరూపంలో చూపించిన ఘట్టం ఈ నైపుణ్యానికి ప్రతీక.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


భాషా సౌందర్యం: భట్టుమూర్తి బాష శైలి శుభ్రతకు ప్రసిద్ధి అని చెప్పవచ్చు. పదమాధుర్యం, అనుప్రాస: "యా... యా..." వంటి ధ్వనివిన్యాసాలు, అంత్యప్రాస- యతులు గానయోగ్యత్వాన్ని పెంచుతాయి. యమక పదపల్లవం: "తమ్మి/తమ్మిల" వరుసల సంగీతత (యమకులం) శబ్ద చమత్కారాన్ని ప్రతిభావంతంగా చూపుతుంది. యుద్ధ-వర్ణనలలో ఖండసమాసాల వేగం భావ ధారణను పెంచుతుంది ఇది ప్రబంధ శైలి లక్షణం.

నాయక-నాయికా సౌందర్యం: నాయికల రూప-మనోభావ వర్ణనలు శృంగార లాలిత్యాలను సమన్వయం చేస్తాయి; నాయకుని ధర్మనిబద్ధత, వీరత్వం ప్రతిబింపజేసి, ఆదర్శ పౌరుషాన్ని కవి ప్రేక్షకుడికి అందిస్తాడు.

నాయికా రూపవర్ణన: "కమనియాకృతి... సుమబాణాంబక... సుధాసరసి..." పద్యం సుగుణసౌష్టవాల సమాహారం.

నైతిక-లౌకిక సున్నితత్వం: "స్వైరవిహారధీరలగు సారసలోచనలున్న చోటికిన్..." నాయికల గోప్యతకు గౌరవం చూపే నీలిమ. భట్టుమూర్తి నాయికల వర్ణనలో అంగాంగ సౌష్టవం, ప్రకృతి ప్రతిమలు కలిపాడు.

"కమనియాకృతి" పద్యం ఇక్కడ కళ్ళను మన్మథబాణాలతో, నడుమును మణితో, నడకను పువ్వు వాసనతో పోల్చి కవితా మాధుర్యాన్ని పెంచాడు. ఇది నాయికా రూపసౌందర్యానికి ముద్రిక.

నాయకుని ధర్మసౌందర్యం: వసుధత్తుడు (ఉపరిచర వసు) ధర్మనిబద్ధుడు, కర్తవ్యనిష్ఠుడు. అతని ఆత్మగౌరవం, రాజధర్మం కవికి ముఖ్యాంశం.

"ధర్మమునందు దృఢుడై, కర్తవ్యమునందు కట్టుబడి

సార్వభౌముడై నిలిచెను వసు రాజు విరమూర్తిగా..." ఇక్కడ కవి ఆదర్శ రాజుని రూపం ఎలాగో చూపించాడు. శాసన కఠినత, హృదయ సామ్యత రెండూ సమన్వయం చేశాడు. నాయకనాయికల అనురాగ లాలిత్యంగిరిక వసు సంభాషణల్లో సహజ ప్రేమ, పరస్పర గౌరవం కనిపిస్తుంది.

"ముదిత మదన వాంఛ ముక్కముల గల ముక్కములతోనూరి,

సుకుమార శరీర సౌష్టవము గలది వసుని వీర పత్నియై నిలిచి..." ఇక్కడ గిరిక సౌందర్యం, వసురాజు వీరత్వం కలసి ఆదర్శ దాంపత్యరూపం పాఠకుని ముందుంచాయి. వివాహ సందర్భాల్లో నాయికల మానభంగిమ, సిగ్గు, సంకోచం కూడా కవి ఆభరణాలుగా చూపించాడు. "కౌగిలింతలో కొసరు చెంపలు కాంతులొలికించెను", ఇక్కడ అనురాగభరిత కౌగిలింతలో నాయికా సిగ్గు, కాంతి, శృంగార లాలిత్యం ఒకేసారి ఆవిష్కృతమవుతున్నాయి. నాయకుని వీరపౌరుషం యుద్ధవర్ణనలో నాయకుని ధైర్యం, సాహసం, శౌర్యం ప్రతిబింబించింది. "కఠిన శరవర్షంబున్ గూర్చుచు శత్రువుల రణభూమిలో సింహమువంటి వసు రారాజు బలవంతుడై నిలిచెను. ఇక్కడ వసువుని సింహంతో రూపకం చేసి వీరసౌందర్యాన్నితెలిపే పదప్రయోగం వెలుగులోనికి తెచ్చాడు. నాయికా సౌందర్యం రూప- మనోభావ వర్ణనలలో, నాయక సౌందర్యం ధర్మవీ రత్వ వర్ణనలలో, నిరూపించాడు. నాయికా సౌందర్యం రూప మనోభావ వర్ణనలలో, నాయక సౌందర్యం ధర్మ- వీరత్వ వర్ణనలలో, ఇద్దరి అనురాగం శ్రద్ధ-లాలిత్యాల వర్ణనలలో ఆవిష్కృతమయ్యాయి.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


'వసుచరిత్ర'లో కథన వేగం (సన్నివేశాల మార్పు), శబ్ద సంగీతం (అనుప్రాస, యమక), రూపకాల ఘనత (ప్రకృతితో మమేకం), రస సమన్వయం (శృంగార ప్రధానంగా, వీర- కరుణ ఉపరసాలు) పరస్పరం మద్దతు ఇస్తూ మొత్తం నాట్య సంగీత- కావ్య అనుభూతిని కలిగిస్తాయి. కవి సంగీతజ్ఞుడని సంప్రదాయ విశేషాలు సూచించడం, గానయోగ్య పద్యాల విస్తృతి ద్వారా కూడా పరోక్షంగా అనుభూతిని కలిగిస్తాయి.

ముగింపు: భట్టుమూర్తి 'వసుచరిత్ర' ప్రబంధకావ్య సౌందర్యానికి ఆదర్శం. కథనశిల్పం నుంచి అలంకార-రసాల దాకా, ప్రకృతి, నాయక, నాయికా వర్ణనల నుంచి భాషా స్వరసౌందర్యాల దాకా ప్రతి అంశంలోనూ కవి చాతుర్యం దృఢంగా వ్యక్తమవుతుంది. వ్యాసంలో ఉదహరించిన పద్యాలు చూపినట్లు, శబ్దసౌందర్యం (యమక, అనుప్రాస), అర్థసౌందర్యం, భావసౌందర్యం (శృంగార, వీర, కరుణ) కలిసి 'వసుచరిత్ర'ను నిత్యనూతనంగా నిలబెడతాయి.

పాదసూచికలు:

1.వసుచరిత్ర, ద్వితీయాశ్వాసం, 52 పద్యం, పుట 190.
2.వసుచరిత్ర, ద్వితీయాశ్వాసం, 55 పద్యం. పుట 191.
3.వసుచరిత్ర, షష్ఠాశ్వాసం, 60 పద్యం, పుట 627.

ఉపయుక్త గ్రంథ సూచి:

1. భట్టుమూర్తి, (1954). వసుచరిత్రము, వావిళ్ళ ప్రెస్, చెన్నపురి..
2. వసుచరిత్రము — వృత్తాంతం (సంక్షిప్త పరిచయం), వికీపీడియా (తెలుగు).
3. పద్య ఉదాహరణలు (నాయికా వర్ణన: సారసలోచనలు)- పలుకు తేనియలు బ్లాగ్ లోని "వసుచరిత్రలో ఒక పద్యము" పోస్ట్..
4. యమక శ్లేష నమూనా (తమ్ముల బంపుదున్) కంది శంకరయ్య బ్లాగ్ వ్యాఖ్యలలో ఉదహరించిన వసుచరిత్ర సమాప్తి పద్యం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

# వసుచరిత్ర-నగర వర్ణనా వైభవం

డా. సిద్దుల జ్యోతి,
తెలుగు లెక్చరర్,
వీరనారి చాకలి ఐలమ్మ మహిళా కళాశాల,
కోఠి, హైద్రాబాద్

"కేవల కల్పనా కథలు కృత్రిమరత్నము లాద్య సత్కథల్
వావిరిఁ బుట్టురత్నము లవారిత సత్కవికల్పనా విభూ
షావహ పూర్వ వృత్తములు సానలఁ దీరిన జాతిరత్నముల్
గావున నిట్టి మిశ్రకథగా నొనరింపుము నేర్పుపెంపునన్" అనే పద్యంలో వస్తువును మూడు రకాలను భట్టుమూర్తిగారు ప్రస్తావిస్తూ కవి యొక్క నైపుణ్యాన్ని పెంచుకోవాలి అంటే కల్పితము (ఉత్పాద్యం) కాకుండా, ఉన్నది ఉన్నట్లు(ప్రఖ్యాతం)కాక పూర్వమున్న చరిత్రను కవి యొక్క వర్ణనా కౌశలముతో పెంచి పోషించి, తీర్చిదిద్దితే అటువంటి కావ్యాలు మేలు రత్నాలుగా కీర్తించబడతాయని ప్రస్తావించాడు. ఈ మాటలని సత్యం చేస్తూ మహాభారతంలో ఉన్న ఉపరిచర వసు కథను తీసుకుని తన కల్పనా చాతుర్యంతో శ్లేష చమత్కృతులను పట్టించి పంచ మహా కావ్యాలలో ఒకటిగా వసుచరిత్రను నిలబెట్టి, ఆంధ్రకవితా పితామహుడికి సాటిగా నిలబడిన కవిగా ప్రఖ్యాతిగాంచాడు. బహుముఖ ప్రజ్ఞావంతుడు, సంగీత కళా రహస్యనిధి బిరుదాంకితుడు, శ్లేష చక్రవర్తి అయిన భట్టుమూర్తి శ్రీకృష్ణ దేవరాయల వారి అల్లుడైన అళియ రామరాజు కొలువులో ఒక భూషణముగా ప్రసిద్ధి చెందాడు కనుకనే రామరాజు భూషణుడయ్యాడు.

ప్రబంధాలలో అష్టాదశ వర్ణనలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. కావ్యాలలో కూడా వర్ణనలుంటాయి. అవి కథకు ఒదిగి తత్పోషకంగానే ఉంటాయి. కాని ప్రబంధాలలో కథకెంత ప్రాధాన్యముంటుందో వర్ణనలకు కూడా అంతే ప్రాముఖ్యతను సంతరించుకుంది. కవి యొక్క వ్యుత్పత్తిని, లోకజ్ఞతను, భావుకత్వాన్ని ప్రదర్శించు కోవటానికి వర్ణనలు శక్తివంతమైన వాహికలుగా ప్రబంధాలలో కనిపిస్తాయి. అటువంటి వర్ణనలు ప్రధానంగా పుర, సముద్ర, శైల, ఋతు, సూర్యోదయం, వేట, నాయిక, నాయక వర్ణనలు మొదలగు అష్టాదశ వర్ణనలు కనిపిస్తుంటాయి. గృహానికి ప్రధాన ద్వారం ఎంత ముఖ్యమో అలా ప్రబంధంలోను నగర వర్ణనికి అంత ప్రాధాన్యముంది. ఆ నగరాన్ని బట్టే ఆ ప్రబంధ నాయకుడి వైభోగము, గుణగణాలు, ప్రబంధము కవి హృదయం మనకు అవగతం అవుతాయి.

మొదటి ప్రబంధమైన మనుచరిత్ర అరుణాస్పదపుర పట్టణ వర్ణనతో ప్రారంభం అవగా, ఆముక్తమాల్యద గ్రంథంలో విల్లిపుత్తూరు వర్ణనతో మొదలవుతుంది. వసుచరిత్ర కూడా అధిష్టానపుర వర్ణనతో ప్రారంభమై శుక్తిమతి కోలాహలుల కథతోపాటు గిరిక వసురాజుల వివాహ వృత్తాంతం ఇందులో వర్ణించబడింది. అష్టాదశ వర్ణనలు, వస్త్వైక్యత, శృంగారరస ప్రధానం, నాటకీయత, ఏక నాయకాశ్రయం, జాతివార్తా చమత్కారాలు, అలంకారిక శైలి వంటి లక్షణాలను పూర్తి స్థాయిలో కలిగిన రసవంతమైన ప్రబంధం. నైమిశారణ్యంలో శౌనకాది మహామునులు సూతునితో భూమండలాన్ని ఏ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



రాజు దివ్య చిహ్నాలు ధరించి పరిపాలించాడో ఆ రాజు చరిత్రను తెలుపమని అడుగగా, సూతుడు 'ఛేధి' దేశాన్ని వసుమహారాజు దేవేంద్రుని వల్ల దివ్య విమానాలను పొంది, మనుష్యాతీత శక్తులతో విమానం మీద లోకాలన్నీ తిరుగుతూ భూమండలాన్ని పరిపాలించాడు. ఆయన గురించి చెబుతాను వినండి అంటూ... కథను ప్రారంభించాడు.

ఇక్కడి నుండి రామరాజు కవితా నైపుణ్యం కనిపిస్తుంది. వసురాజు అధిష్ఠానపురాన్ని రాజధానిగా చేసుకొని ఏలుతున్న నగరంలోని కోటలు, ప్రజలు, నదీజలాలు, సైన్యం, చాతుర్వర్ణ వ్యవస్థ, వసంత ఋతు వర్ణన మొదలైన అంశాలను అలంకార, శ్లేష వైచిత్రితో మత్తును గొలుపుతాడు భూషణుడు. దివ్యపురుషుడైన వసురాజు నివసించే పరిసరాలు ఎలా ఉండాలి అని అద్వితీయమైన భావనా కౌశలంతో వసురాజుకు ధీటుగా నిలబెట్టాడు. మొదటి ఆశ్వాసంలోని ప్రతి పద్యం శ్లేష చమత్కారంతో నిండిన ఆణిముత్యమే.

'వరసుమనోభవ తరులకావల మత్యలఘు కలాపాలి కాలరు భరణి' అనే పద్యంలో ఆ పట్టణంలో గొప్పవారు, విద్యావంతులు, స్వచ్ఛమైన ముత్యాలహారాలకు, భూషణాలకు నెలవని, ధనాగారాలు, జంబూద్వీపం వంటియు, అందమైన స్త్రీలకు నిలయమని, శృంగార రసజ్ఞులకు ఆలవాలమని, విష్ణుమూర్తి వక్షస్థలమే నివాసముగాగల లక్ష్మీదేవికి ఆటపట్టు అయినటువంటిది ఈ అధిష్ఠానపురము అని అంటాడు. మరొక అర్థంలో శ్రేష్టమయిన పూలతో, వృక్షాలతో, ధాన్యరాశులకు నిలయమును, పక్షిసమూహాలకు పట్టుగొమ్మని, చక్కటి సరస్సులకు నెలవైనదని ఎంతో ప్రకాశవంతంగా వెలిగే సౌభాగ్యాలు కలిగినదిగా చిత్రించాడు. కవి ఆ పుర వైభోగాన్ని చెబుతూ కోటల రత్నకాంతుల ప్రకాశం పైకి పోగా సూర్యుడు ఆ కాంతిపుంజం నుంచి పోలేక కోట కొమ్మల సందుల నుంచి పోవడానికి ఏకచక్ర రథాన్ని ఏర్పాటు చేసుకున్నాడని చమత్కరించాడు. అలాగే ఆ నగరపు అగడ్త చాలా లోతుగా పాతాళం దాకా విస్తరించి ఉండటం వల్ల దానిలోని నీరు పాతాళ లోకం చేరటం వల్ల పాములు నడవలేక పోగా, బ్రహ్మ వారిని ఆదరించి ఉరగాలుగా చేశాడు. అంటే ఉదరముతో పాకునవి పాములుగా మారిపోయాయి అని అంటాడు.

చాతుర్వర్ణ వ్యవస్థలో మొదట బ్రాహ్మణుల గురించి చెబుతాడు. వీరిని "చతురాస్యుల్" అని సంబోధించడంలో అస్యము అంటే ముఖమునందు పుట్టినది. అస్యము అంటే వాక్యము. చతురములైన మాటలు కలిగినవారని, గొప్ప వాక్చాతుర్యము కలవారని, అలాగే మరొక అర్థంలో చాతురాస్యుడు అంటే నాలుగు ముఖములు కలవాడు బ్రహ్మ అని, అంటే ఆ ఊళ్లో ఉన్న బ్రాహ్మణులు సాక్షాత్తు బ్రహ్మలు అని పోల్చాడు. "పురుషోత్తముల్"అని అంటాడు. పురుషోత్తముడు అనగా విష్ణుమూర్తి అని బుధగురుల్ అంటాడు. పండితులైన వారికే బోధించే గురువులు అని, ఇక సర్వజ్ఞుల్ అని అన్నాడు. అంటే సర్వము తెలిసిన వారని, సర్వజ్ఞుడు అంటే శివుడనే అర్థం కూడా వస్తుంది. ఇలా త్రిమూర్తులతోను... ఇంకా ఇంద్ర` వరుణ `వాయు, అగ్ని అని, కుబేరులు, సూర్యచంద్రులు అంటూ...విశ్వంలో ఎప్పటికీ నిలిచిపోయే వాటితో పోల్చడం బహు గొప్పగా తోస్తుంది. ఒకే పద్యంలో ఇన్ని అర్థాలు స్ఫురించేలా లిఖించాడు. 'పగలైన దెల్వ గోల్పడని రాజులు శరంబులు నున్న వెలువు బోని ఘనులు' అనే పద్యంలో రాజుల యొక్క పరాక్రమాలను అద్భుతంగా వర్ణించాడు. ఇక్కడ రాజు అనగా ప్రభువు, చంద్రుడు అనే రెండర్థాలను తీసుకుని ఈ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



ఊరును రాజులు ఎలాంటి భయంకర వీరోచితంతో యుద్ధాలు చేస్తున్నా ముఖంలోని కాంతిని కోల్పోరు. అంటే చంద్రుడు రాత్రి మాత్రమే ప్రకాశిస్తు, పగలు మాత్రం తన శాంతిని కోల్పోతాడు అంటాడు. చంద్రుడుకన్నా గొప్పగా రాజుల పరాక్రమాలు నిత్యం ప్రకాశిస్తున్నాయి అంటాడు. ఇలా ప్రతి పాదంలో రాజుల శౌర్య ప్రతాపాలను రెండర్థాలలో పోల్చి చెప్పాడు. ఆ ఊరిలోని వైశ్యుల విషయానికి వస్తే 'చెలిపులిగూడును మానుపని శ్రీదునిగా దని మిత్రు..' లో శ్రీదుడు అంటే కుబేరుడు. ఇతని సఖుడు శివుడు. కుబేరుడు శివుడి యొక్క స్నేహితుడైనప్పటికి తన భిక్షను అడుక్కోవాడాన్ని ఆపలేకపోయాడు. కాని అధిష్ఠానపురంలోని వైశ్యులు మత్రం స్నేహితులను వదిలి వేయరు. ఈ పద్యంలోని 'మిత్ర వసు' అనే పద ప్రయోగం కలదు. మిత్ర అంటే సూర్యడుకి సహాయం చేస్తాడు. వీరు పోగుచేసిన ధనరాశుల కాంతులచే మేఘాలు అడ్డుగా వచ్చి సూర్యుడు కాంతి పోగొట్టుకున్నప్పుడు ఈ కాంతి ప్రకాశిస్తుందని చెప్పాడు. వీరి అత్యధిక ధనం కుబేరుడిని సైతం తిరస్కరించే విధంగా ఉందని భావింపజేసాడు.

'బలి చూడామణులందు విష్ణపదజుల్ పాటించు ధాన్యపురి' అనే పద్యంలో నాల్గవ వర్గం వారు విష్ణువు పాదాల నుండి పుట్టారు కనుక విష్ణు పదాంబుజ అనే ఒక చక్కటి పదాన్ని వాడారు. వీరు బలవంతులు. వ్యవసాయం చేసేవారని, వారు వ్యవసాయం చేసి ధాన్యాన్ని కుప్పలుగా, రాశులుగా పోయగా అవి చంద్రమండల వరకు వ్యాపించాయి. అంటే అంతటి ధాన్యాన్ని పండిరచారు అని అర్థం. ఇందులో మరో గొప్ప చమత్కారం ఉంది. వీరు పండించిన ధాన్యపు కుప్పలు చంద్రమండలం వరకు పెరగగా, అమృతానికి నెలవు చంద్రుడు కాబట్టి ఆ అమృతపు ధార ధాన్యపు కుప్పలపై పడి మొలకలెత్తిందట. ఆ చంద్రుడిలోని నెలవంక ఆ మొలకలు తినడానికి రాగా శూద్రుల తోబుట్టువైన ఆకాశగంగలోని పద్మాలపై వాలి తుమ్మెదలు తమ నాదముతో ఆ జింకను వారిస్తాయని చమత్కరిస్తాడు.

అశ్వ, గజ, రథ బలాలను వర్ణించే సందర్భంలో  ఏనుగుల గూర్చి ప్రస్తావిస్తూ అవి మేఘ మండలమంత ఎత్తుగా ఉన్నాయని, శత్రువులను పారద్రోలే బలం కలిగినవని,  అవి వాటి పెద్ద చెవులను ఆడించినపుడు ఆ గాలి మేఘాలను పారద్రోలుతుంటే మేఘాలు వచ్చి ఏనుగుల పాదాలను శరణు వేడాయని అంటాడు. ఇది ఒక అర్థం అయితే, ఏనుగుకు 8 రకాల మదాలుంటాయి. అందులో పాదం నుండి పుట్టే మదం పేరు మేఘం అని చమత్కరించారు.  ఇక ఆ నగర సౌభాగ్యానికి కారణమైన శుక్తిమతిని వర్ణిస్తూ "అమరు తత్పురిచెంత గాంతకనకాబ్జలాంబ కోలంబశుక్తిమతీవాహిని... విడిరబించున్" ఆ నది విస్తారంబుగా జీవనదిలా పారడం వల్ల అక్కడ పంటలు పండటంతో, అలా యజ్ఞయాగాదులు తెరపి లేకుండా జరిగేవి. ఆ యజ్ఞ హవిర్భాగాలను స్వీకరించడానికి నిత్యము ఆ దేవతలు ఆ పట్టణమందే తిరిగేవారు. అలా రాను రాను వారు స్థిరంగా నివాసం ఏర్పరచుకోవటం వల్ల శుక్తిమతి వారి నివాసానికి  కారణమయ్యింది కనుక శుక్తిమతి నదిని 'సురాలయా' అని కీర్తించాడు.

వసురాజు వర్ణన: నగరంలో ఎన్ని వైభోగాలు చెప్పబడ్డాయో ఆ భోగాలకు కారకుడు వసురాజు. ఆయా పరాక్రమాలు ఎలా ఉన్నాయి? "ఆ రాజధాని కధిపతి...భారాహత రాజహంస పద్మోదముద్రై" పద్యంలో మేఘాలనుండి ధారగా కురిసే వర్షపు ధారలంటే రాజ హంసలకు, కలువలకు ఇష్టం ఉండదు. ఆ ధార వీటి అభ్యుదయాన్ని పొగడుతుంది కనుక. అలాగే వసురాజు ఖడ్గ ధారలచే

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page



శత్రువుల సంపదల అభ్యుదయాన్ని వర్ణిస్తాడు. అంతటి యుద్ధ ప్రావీణ్యం కలవాడని, ఎప్పుడూ శత్రువులకు అపజయమే తప్ప జయాన్ని వరించనివ్వని సామర్థ్యం కలవాడంటాడు. తన కీర్తి శౌర్య ప్రతాపాలచే అపర సూర్యుడిగా ప్రకాశిస్తూ రాజ్యమేలుతున్నాడు. కోలాహలుడనే పర్వతం శుక్తిమతి అనే నదికి అడ్డుగా రాగా, కాలి బొటన వ్రేలుతో ఒక గవ్వను మీటినట్టుగా మీటి ఆ పర్వతాన్ని ఒక క్రీడా పర్వతంగా చేసుకున్నాడని, ఇటువంటి సామర్థ్యానికి స్వయంగా దేవేంద్రుడే వచ్చి విమానాన్ని బహుమతిగా ఇచ్చి స్నేహం చేశాడని ఎంతో అర్థయుక్తంగా వివరించాడు. ఇటువంటి రాజుకు వనపాలురు వచ్చి వసంత ఋతువు ఆగమనాన్ని తెలియజేసే సందర్భంలో వచ్చిన పద్యాలు మరింత రసస్ఫోరకంగా కనిపిస్తాయి. వసుచరిత్ర గ్రంథానికే తలమానికమైన పద్యం ఇటు సాహిత్యం, అటు సంగీతానికి రత్నం వంటిది. “లలనా జనాపాంగా” పద్యంలో ప్రాస, యతి, యమకాలంకారంతో ఒక మెరుపు మెరిపించాడు. వసంత శోభకు పులకరించిపోయి వెలయించినది ఈ పద్యం. వసంత ఋతువులో వికసించిన పుష్పాలు, పండ్లు అవి చూసి ఉప్పొంగిన, కోయిలలు, చిలుకలు, చక్రవాకాలు, వాటి కోలాహలం ఒకవైపు, మరొకవైపు పచ్చని శోభకు మన్మథుడు విజృంభిస్తాడని, కాముకులు ఏవిధంగా సుఖిస్తారో ఈ పద్యంలో వర్ణించాడు. మన్మథుడి విజృంభణ తరువాత కవి గంధవహుడి ఆగడాలను గూర్చి వర్ణించాడు. ఇలా ఎనిమిది పద్యాలలో, వసంతశోభను, వర్ణించాడు.

“తనపాళీ ఘనకాళీ!, వనపాళీ దర్శనోత్సవం బిగిరించెన్” అలా వన సౌందర్యం చూడాలనే కోరికతో పరమ శ్రేష్ఠమైన గుఱ్ఱాలను తెప్పించి, పద్మరాగమణులు పొదిగిన చక్రాలు కలిగి, మణులచే పొదిగిన చక్రాల చుట్టను కలిగి, పుష్పరాగముతో చేసిన గొడుగు, పగడపు స్తంభాలు, వైఢూర్యములు కలిగిన చిరుగంటలు, గోమేధికముతో మెరిసిపోయే కలశం, జెండాపైన రాజుగారి జయ, బిరుద చిహ్నాలు మొదలైన నవరత్నాలతో పొదగబడిన అత్యంత ప్రకాశవంతంగా కుబేరుని పుష్పక విమానంలా కనిపించగా అటువంటి రథాన్ని వసురాజు వైభోగంగా అధిరోహించగా..శంఖధ్వనులు, వంది మాగధులు స్తోత్రాలు చేస్తూ, సాహో నినాదాములు పలుకుతూ అలా సాగిపోతుండగా ఆయనని చూడటానికి వివిధ కళింగ, వంగ, శక, అంగ దేశాధీశులందరూ ఒకరినొకరు తోసుకుంటూ వచ్చి చూస్తుండగా వారి ఆభరణాలు రాసుకుపోయి ఆ నగలలోని ముత్యాలు ఆ రాజ్యమంతా పరచుకుని పుష్పాలు చల్లినట్లుగా కవితా వనాన్ని అలంకరించాడు.

వర్ణనా వైవిధ్యంతో నగరాన్ని ఆకాశానికి తీసికెళ్ళి, అలంకార వైచిత్రితో మత్తును చల్లి, సంగీత సాహిత్యాలను మేళవించి, ధ్వని ప్రయోగం చేసి, అధిష్ఠానపుర వైభోగాన్ని మిన్నంటించాడు. ప్రారంభమే ఇలా ఉంటే, ముందు ఆశ్వాసాలలో నాటకీయత, శృంగార వర్ణనలతో గ్రంథానికి పరిపూర్ణతను చేకూర్చాడు. ‘కావ్యాలంకార సంగ్రహం’లో కృతిపతి భట్టుమూర్తి కవితారీతిని ప్రస్తుతించిన విధానం అక్షర సత్యాలు. “బాణు వేగంబును, భవభూతి సుకుమా, మూర్తి కవి చంద్ర ! విఖ్యాత కీర్తి సాంద్ర!” అనగా బాణుని కథా వేగం, భవభూతి సుకుమారత, మాఘుని కైత్యము, దండి యొక్క సమతాగుణం, మయూరుడు, మురారి మొదలైన సంస్కృత కవులే కాకుండా, ఆంధ్రకవులైన నాచన సోముని ప్రసాద గుణం, తిక్కన యొక్క తెలుగు నుడికారం, శ్రీనాథుని పద ప్రసిద్ధ ధారావాహి మొదలైన కవితా గుణాలన్నీ భట్టుమూర్తికి కవిత్వంలో ఉంటాయని ఆయన పాండిత్యాన్ని ప్రశంసించాడు. ఈ గుణాలకి తార్కాణమే “వసుచరిత్ర” ప్రబంధం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

## వసుచరిత్ర -నర్మసచివుని వాక్చాతుర్యము మాధవి అళహరి

(ముగ్ధ మాధవి)
అంత్రప్రెన్యూర్, ప్రొప్రైటర్,
ముగ్ధ డిజైన్స్, హైదరాబాద్.
9440711122, mugdhamadhavi8@gmail.com

పరిచయం: "వసుచరిత్రము" రామరాజభూషణుడిచే రచింపబడిన ఒక ప్రబంధ కావ్యం. ఇందులోని పద్యాలు, వాటిలోని పదజాలం, అలంకారాలు సంక్లిష్టంగా ఉంటాయి. నెల్లూరు ప్రాంతమునకు చెందిన "భట్టుమూర్తి" 16వ శతాబ్దమునకు చెందిన తెలుగు కవి. ఈయన రచించిన కావ్యములన్నింటిలో వసుచరిత్ర చాలా ప్రసిద్ధమైనది. ఇందులోని శ్లేష ప్రయోగము ప్రశంసనీయం. ఇది భారతములోని "ఉపరిచర వసువు" కథ.

వ్యాస సంగ్రహము: వసుచరిత్రలోని రెండవ ఆశ్వాసంలో శుక్తిమతీనది, కోలాహలపర్వతాల సంబంధాన్ని, సంగమాన్ని శ్లేషమూలకంగా అత్యద్భుతంగా వర్ణించడంలో రామరాజభూషణుఁడు చూపిన అనన్యసామాన్యమైన వైదుష్యం, కౌశల్యం, సాహిత్య విమర్శకులు తరచుగా విశ్లేషించునవే. శుక్తిమతీకోలాహలుల పుత్రికయైన గిరిక చెలికత్తె మంజువాణి గిరికాదేవి జన్మవృత్తాంతాన్నివసురాజు సఖుడు నర్మసచివునికి వివరించే సందర్భంలో ఈ వర్ణన చేయబడింది. కాని ఈ వర్ణనకు ముందుగా నర్మసచివుడు కృతకయతి రూపం ధరించి మంజువాణితో తనను గుఱించి తెలిపే పద్యాలు కూడ శ్లేషమూలక ప్రకృతాప్రకృతార్థ రమ్యములై చాలా రసవత్తరంగా, భావపూరితంగా ఉంటాయి. వసురాజు తన సఖుడు నర్మసచివునితో విహారార్థం తన క్రీడాశైలమైన కోలాహలపర్వతానికి వస్తాడు. రామరాజభూషణుఁ డీనర్మసచివుని పాత్రను సంస్కృత నాటకాల్లో సామాన్యంగా కన్పించే విదూషక పాత్రవలె చిత్రించినట్లుగా కన్పడుతుంది. నాయికను సంధానింపఁ జేయుటలో సహాయకుఁడు, బ్రాహ్మణుఁడు, వేషభాషాదులచే హాస్యకారి, మాటకారి యగువాఁడు విదూషకుఁడుగా సంస్కృత నాటకములలోఁ గన్పడుచున్నాడు. వసురాజు నర్మసచివుఁ డొకసందర్భములో తాను 'పరమహాస ప్రతిభానుభావుఁడ' నని చెప్పుకున్నాడు. కాని అతఁడు గౌతమగోత్రజుఁడైన బ్రాహ్మణుఁడుగాను, సమయజ్ఞుఁడుగాను, వాక్చతురుఁడుగాను, ప్రణయ సంధానకర్తగాను, కన్పడుచున్నాడు. గిరికా వసురాజుల పరస్పర ప్రథమదర్శనకారకునిగా ఒక పొదరింటిలో వసురాజు గౌతమునితోఁగూడ కోలాహలపర్వతము నందు విశ్రమించుచుండఁగా వారికొక శ్రావ్యమైన వీణానాదం విన్పడుతుంది. దాని మూలమేదో కనుగొని రమ్మని వసురాజు గౌతముని బంపుతాడు. గౌతముఁడంతా తిరిగి చూచి తరువులచే నావృతమైన కోనలో స్వర్ణ, రజత వికారములైన గోడలు గల్గిన ఒక దివ్యమైన మణి మందిరంలో నొక లోకోత్తరసుందరి చెలికత్తెల మధ్యన అమృతస్యందియైన వీణానాదం చేస్తున్నట్లు, తాము విన్ననాద మదియే యైనట్లు కనుగొంటాడు. ఇందాక మనం చెప్పినట్లుగా నతఁడు సమయజ్ఞుఁడు గావున హఠాత్తుగా తాను వారి మధ్యలో కనపడి, వారి ఏకాంతం భంగం చేయక, అతఁడా భవనం చుట్టున్న చెట్లసందులనుండే ఆదృశ్యాన్ని చూచి వచ్చి, ఆమె సౌందర్యాన్ని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


వర్ణించి, రాజున కామెయందు అనురక్తిని కల్గించి, ఆవర్ణనను అత్యంతసుందరమైన ఈ క్రింది పద్యం ద్వారా ముగిస్తాడు. "స్వైరవిహారధీరలగు సారసలోచన లున్న చోటికిన్,

భోరున లాతివారు చొరఁబూనినచో రసభంగమంచు నేఁ

జేరక పువ్వుఁదీవియల చెంతనె నిల్చి లతాంగిరూపు క,

న్నారఁగఁ జూచి వచ్చితి నవాంబురుహాంబక నీకుఁ దెల్పఁగన్.( 2-55) ఓ రాజా! స్వచ్ఛందంగా వర్తించే ఆసుందరులున్నచోటికి హఠాత్తుగా అన్యులు చొరబడితే రసభంగమౌతుందని నేనట్లు సేయక పూవుం దీవెల చాటునుండే ఆలతాంగిని చక్కగా చూచి నీకుఁ దెల్పఁగా వచ్చినాను అనేది ఈపద్యతాత్పర్యం. కాని లోతుగా పరిశీలిస్తే, ఈపద్యంలో ఎన్నో విశేషాలున్నాయి. ఆస్త్రీలు సారస (పద్మ) లోచనలు. హఠాత్తుగా అపరిచితు లక్కడ ప్రవేశిస్తే రసభంగమౌతుంది. ఎట్లాగంటే సారసంలోని ర-సవర్ణాలు భంగమై, సారసలోచనలు కాస్త సాలోచనలు -చింతాక్రాంతులు- ఔతారు. ఇట్లద్భుతమైన శబ్దచిత్ర మిందులోఁ జొప్పించినాఁడు రామరాజభూషణుఁడు.

అది విని, ఆమెయందట్లనురక్తుఁడైన రాజున కానాయికయొక్క ప్రత్యక్ష దర్శనోత్సుకమైన భావముదయించి నంత నతడు నర్మసచివునివెంట నాయికను చూచుటకు బయలుదేఱినాడు. నాయికను జూడవలెనను తహతహ ఎంతగా నున్నను ఆ రాజు దేశకాలోచితజ్ఞుఁడు. అందుచేత తానా స్త్రీల మందిరాంతికమున నున్న తీవెలచాటునుండే విషయమును పరికించుచు, ఆ నాయికా జన్మక్రమము నెఱిగి, యుక్తసమయములో తన్నటకు రావింపుమని నర్మసచివుని బంపినాడు. నర్మసచివుడును సమయజ్ఞుఁడే కావున నొక కృత్రిమయతివేషమును ధరించి అట కేఁగినాడు. అట్లాతడా భవనాంతికమునకు రాగా అతని కచ్చట నాయికాగీతమును ప్రశంసిస్తూ ఆమె చెలికత్తె పలుకు ఈక్రింది పద్యం వినిపిస్తుంది.

"గంధగజయాన గీతప్రబంధకలన,

నలరి యతి లియ్యమై వచ్చు నరిది మగువ లార

కనుఁగొంటిరే యను నాళివాక్య,

మొకటి విననైన నిదె వేళ యొదవె ననుచు".(2-80) ఈ పద్యంలో యతి అనే పదానికి మౌని యనీ, సంగీతశాస్త్రనియతమైన యతి అనీ అర్థద్వయాన్ని గ్రహించవలసి ఉంటుంది. గౌతముఁ డక్కడికి వస్తున్న సమయంలో నొక చెలికత్తె 'ఈమె గీత రచనయందు యతి చక్కగా కూడిరావడం ఆశ్చర్యకరంగా ఉంది' అని నాయిక గీతములో అలవోకగా వచ్చే సంగీత శాస్త్రనియతమైన యతిని కొనియాడుతుంటే, దాన్ని 'ఈమె గీతరచన సంతోషించి యతీశ్వరుఁ డొకఁడు కూడి రావడం ఆశ్చర్యకరంగా ఉంది' అంటున్నట్లుగా యతిశబ్దానికి గల శ్లేషచే అర్థం చేసికొని నర్మసచివుడదే వారి సమక్షంలో కన్పడుటకు తగిన సమయమని భావించి,

"మేలు లతాంగి నీపలుకు మెచ్చితినే....దీవెన లొసంగక పోవరు సుమ్ము నావుడున్." (2-81) పద్యంలో 'బాగుబాగు లతాంగీ! యతి వచ్చు జాడ నీ కెట్లు తెలిసెనమ్మా, ఔనులే బహు సంగీత వైదగ్ధ్యము గల ఈమె వీణారవామృతమును చవిచూచిన వారెవ్వరూ, ఇట్టి విదుషీమణిని చూచి దీవింపక పోవరుగదా' అని సమయస్ఫూర్తితో తన హఠాత్రవేశాన్ని సమర్థించుకొనుచూ పక్కా నాటకీయఫణితిలో నర్మసచివుఁడక్కడికి ప్రవేశిస్తాడు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



Cover Page

ఇట్లు ప్రవేశించిన గౌతముని ఆస్త్రీలు సంభ్రమాశ్చర్యములతోఁ జూచి, తమ ఆసనములు నుండి దిగి అతనికి నమస్కరిస్తారు. అట్లు తనను సేవించు గిరికను మాయామౌని 'ఓ అనన్యకన్యా సామాన్యలావణ్యప్రభా! వసువల్లభుం బెండ్లియాడుము' అని వసురాజును బెండ్లియాడుమని చెప్పుట అతని ఉద్దేశ్యమైనను, సాధారణమైన దీవెనగా ఆస్త్రీలకు దోఁచునట్లు కూర్చుట ఒక విశేషం. 'ఈ స్త్రీలలామ యొక్క వీణానాదమును మెచ్చి వరాకలనోద్దేశ్యముతో నరుదెంచిన నాదప్రియుఁడవైన నారదుఁడవో నీవు మహాత్మా?' అని అతని నడుగుతుంది. ఆమె అభ్యర్థనకు బదులుగా గౌతముఁ డనేక పద్యాలలో తన వృత్తాంతాన్ని తెల్పుతాడు. ఈపద్యము లాసన్నివేశమునకు వర్తించునట్లు తన యతిత్వమహిమా ప్రతిపాదకముగ నొక విధముగను, యథార్థస్థితిలో నర్మసచివుఁడైన తనకును, తనస్వామియైన వసురాజునకు వర్తించునట్లు మఱొకవిధముగను శ్లేషమూలక ప్రకృతాప్రకృతార్థ ఘటితములై యుండును.

"ఓవలమానమీనమిథునోపమ లోలవిలోచనాంత కాం,
తా! వసునాథు నున్నతనగాహితపాద సనాథు, నాత్మసం
సేవకశేవధిం దగ భజించి తదీయరహస్యమంత్ర సం,
భావనచే ననాదిమునిమార్గముఁ గాంచితి నద్భుతంబుగాన్".(91) ఈపద్యంలోని పదశ్లేషవల్ల నర్మసచివుడు సూర్యోపాసన చేసి తన్మంత్రప్రభావనచే ననాదిమునిమార్గమును గాంచిన గొప్ప యతీంద్రుఁ డను ప్రకృతార్థముతోబాటు అతఁడు వసుమహారాజును గొల్చి అతనికి సన్నిహితుఁడైన సేవకుఁడైనాడను అప్రకృతార్థము గూడ సిద్ధించు చున్నది. తన కాలిగోటితో కోలాహలపర్వతమును చిమ్మివేసిన, అందుచే ఆపర్వతమున కహితుఁడైన, వసుమహారాజుయొక్క సేవకుఁడనై, అతని రహస్యకార్యనిర్వహణకై కృత్రిమమైన మునిరూపమును వహించితి నను నది శ్లేషమూలకమైన అప్రకృతార్థము.

"నాఁతి వినుమేను బిన్నటనాఁటనుండి,
యును దదంఘ్రిసేవావృత్తి నున్న కతన నిచ్చె
నాకుఁ బ్రసన్నుఁడై యినుఁడతండు,
సకలపదముల నాత్మానుసరణమహిమ". (2-92) ఈ పద్యాన్ని గూడ అర్థద్వయము కల్గునట్లు చెప్పినాఁడు. ముందుగా యతిపరమైన అర్థము, అతఁడు సూర్యప్రసాదమువల్ల తత్తుల్యవేగముతో సూర్యమ హిమను గాంచిన మహాత్ముఁడని ఆస్త్రీలకు విశ్వాసము గల్పించుట. ఇక నర్మసచివుని పరమైన అర్థము. చిన్ననాటినుండి, ఆ వసురాజు చరణములను గొల్చు సేవావృత్తి గలవాఁడనని చెప్పుట "సరసదరీఝరీ వికచసారససౌరభసారపూరితాం,
బరమగు నిమ్మహానగము పట్టనె యానవపద్మినీమనో
హరుఁడు వెలుంగ నాయన కుపాయన మిచ్చుటఁ గూర్చువాఁడనై,
యరయుదుఁ బద్మినీసముదయం బని వచ్చితినమ్మ నెచ్చెలీ"!(2-94) ఈ పద్యంలో, నభోగమనముచే సూర్యుఁడును, విహారాసక్తిచే వసు రాజును కోలాహలపర్వతప్రాంతమున నుండఁగా, తాను వారికి సేవావృత్తి వహించువాఁడు గావున, వారికి కానుక నిచ్చుటకై పద్మినులను (సూర్యునికై తామరతీఁగలను, రాజునకై పద్మినీజాతి స్త్రీలను) వెదకుటకై వచ్చితినని నిపుణముగా

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


ప్రకృతాప్రకృతార్థ ద్వయముతోఁ దనరాకకు కారణముగాఁ బల్కుచున్నాఁడు. ఇంకను గిరిక నుద్దేశించి మంజువాణితో నిట్లనుచున్నాఁడు.

"అనుపమభాగ్యలక్షణసమన్విత మానసవీథిఁ దలంప సిం
ధునం యీరమణీలలామ యీ, మనసిజరాజరాజ్యరమ
దన యచలేంద్రనందన యనం గననయ్యెడు నీలతాంగి పా,
వనకులగోత్రభూతి చెలువా! చెలువారఁగఁ దెల్పవే యనన్.( 2-96) ఈ పద్యములోఁ గల సింధునందన, అచలేంద్రనందన, పావనకులగోత్రభూతి యను. పదములందలి శ్లేషవల్ల శ్లేషమూలక ధ్వన్యర్థము ప్రకరణోచితముగా నాస్త్రీలకిట్లు దోఁచుచున్నది. 'సింధుస్సముద్రే నద్యాంచ' అని విశ్వకోశము. కావున సింధునందన యనఁగా సముద్రకన్యకయైన లక్ష్మియును, శుక్తిమతీనదీపుత్రికయైన గిరికయును. ఆ స్త్రీల కీశబ్దము చేత గిరిక యనియే అర్థమైనది. 'అచలేంద్రనందన' యనఁగా పార్వతియే కాక, శైలేంద్రుడైన కోలాహలుని పుత్రిక గిరిక గూడ. అందుచేత మాయామౌని 'సింధునందన', 'అచలేంద్రనందన' యని పల్కఁగా సమక్షములో నున్న శుక్తిమతీకోలాహలులకు జన్మించిన గిరిక యనియే ఆ స్త్రీలకు దోఁచినది. అంతేకాక పావన మనఁగా పవిత్రమైనది, జలము అనియు, గోత్ర మనఁగా వంశము, శైలము అనియు, భూతి యనఁగా సంపద. పుట్టుక యనియు అర్థములు తెలియుచున్నవి

"అనుపమభాగ్యలక్షణసమన్విత యీరమణీలలామ యీ,
మనసిజరాజరాజ్యరమ మానసవీథిఁ దలంప సింధునం
దన యచలేంద్రనందన యనం గననయ్యెడు నంచు నిట్లు పే,
ర్కొనియును గ్రమ్మఱం దెలియఁగోరుట కూరిమి పెంపునం గదా"! (2-99) ఈ పద్యము భావమిది: నిరుపమ భాగ్యలక్షణసమన్వితయ, మన్మథరాజరాజ్యలక్ష్మియునైన ఈ రమణీలలామ (గిరికాదేవి) నదీ కులపర్వతముల పుత్రిక కాబోలునని యోగదృష్టిచే గల్గిని పల్కియు, మఱల నామె నదీకులశైలములవలననైన జన్మమును దెల్పుమనుట మీకు మాపైనిఁగల అధికమైన అనుగ్రహము చేతనే కదా! అందుచేత ఈ పద్మముఖి పావన జననక్రమమును మీదయావిశేషముచేత విన్నవించెదను, విందురుగాక!' అని పల్కి, మంజువాణి ఆవిషయమును వివరించినది.

ముగింపు: నర్మసచివుఁడు యథార్థముగా బల్కిన స్వవిషయమును, శ్లేష ద్వారా ఆ స్త్రీలయొక్క వర్తమాన స్థితికి అన్వయించునట్లు గూర్చుట ఈ రచనలోని గొప్పవిశేషము. దీనికి అతని యతివేషము తోడ్పడినది.

సూచన:

1. వికీపీడియా - వసుచరిత్రము, wikipedia.org.
2. Full text of "వసు చరిత్రము సవ్యాఖ్యానమ్".
3. వసుచరిత్రలో నర్మసచివుని వాక్చాతుర్యము - https.emaata.com
4. "వసుచరిత్రము : రామరాజభూషణుడు :
Internet Archive"https://archive.org/details/in.ernet.dli.2015.330543/page/483/mode/1up

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page



# వసుచరిత్రలో రసపోషణ – ఒక పరిశీలన

తండు. శివుడు
MCA, LLB, PGDCA స్నాతకోత్తర విద్యార్థి,
తెలుగు శాఖ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
సార్వత్రిక విశ్వవిద్యాలయం హైదరాబాద్,
అంబర్పేట్, హైదరాబాద్, తెలంగాణ

వసుచరిత్ర అనేది 16వ శతాబ్దానికి చెందిన ప్రముఖ తెలుగు కవి రామరాజ భూషణుడు రచించిన ఒక ప్రముఖ తెలుగు కావ్యం. ఉపరిచర వసువు అధిష్ఠానపురం రాజధానిగా చేసుకుని పరిపాలిస్తాడు. కోలాహలుడు అనే పర్వతము, శుక్తిమతి అనే నది ప్రేమలో పడతారు. కోలాహలునికి, శుక్తిమతికి ఒక కూతురు, ఒక కొడుకు పుడతారు. కూతురి పేరు గిరిక, కొడుకు వసుపదుడు. గిరికను వసు మహారాజు చూసి గాంధర్వ వివాహం చేసుకుంటాడు. వసుపదుని సేనాధిపతిగా నియమిస్తాడు. ఇది మూడు రోజుల్లో జరిగే కథ. రామరాజభూషణుడి వర్ణన, కవిత్వ పటిమ ఇందులో స్పష్టంగా కనిపిస్తుంది. తెలుగు భాష ఉనికి ప్రమాదంలో ఉన్న నేటి కాలంలో తెలుగు భాషను పునరుజ్జీవనం చేయడానికి ఉపయోగపడే అనేక ప్రక్రియల్లో ప్రబంధం ముందు వరుసలో ఉంటుంది. వసుచరిత్ర మనుచరిత్రకు మించిన కవిత్వం కలిగిన కావ్యమనే పేరు సంపాదించింది. అద్భుతమైన వర్ణనలతో కూడిన వసుచరిత్ర ప్రబంధంలో ఉన్న రసపోషణను పరిశీలించడం ఈ వ్యాసం ముఖ్య ఉద్దేశం.

కీలక పదాలు: వసుచరిత్ర, వసురాజు, గిరిక, రసం, రసపోషణ, ప్రబంధం, వర్ణన.

రామరాజభూషణుడుగా పేరుగాంచిన భట్టుమూర్తి, శ్రీకృష్ణదేవరాయల ఆస్థానములోని అష్ట దిగ్గజకవులలో ఒకడు. గొప్ప ఆంధ్రకవి.భట్టుమూర్తి వసుచరిత్రము, హరిశ్చంద్ర, నలోపాఖ్యనము, నరసభూపాలీయము అని కావ్యములను రచించాడు. వీటన్నిటిలో వసుచరిత్ర చాలా ప్రసిద్ధమైనది. ఇందులోని శ్లేష ప్రయోగము ప్రశంసనీయము. ఆ తరువాత కాలములో వచ్చిన చేమకూరి వెంకటకవి భట్టుమూర్తి శైలిని అనుకరించాడు. ఇతనిని గూర్చి పింగళి లక్ష్మీకాంతం ఇలా వ్రాసాడు "ఈ కవి గాయకుడు. సంగీత కళానిధి. సంగీతమునకు, కవిత్వమునకు గల పొత్తును ఇతనివలె మరియే కవియు గ్రహించలేదు. ఇతని పద్యములన్నియు లయ గమకములు గలవి, కీర్తనలవలె పాడదగినవి. అంతే గాక ఈ కవి గొప్ప విద్వాంసుడు. నానాశాస్త్ర నిష్ణాతుడైన బుద్ధిశాలి, పద్య రామణీయకత, ప్రౌఢ సాహిత్యము, విజ్ఞాన పటిమ ఇతని రచనలలో గోచరించును. ఇతనికి శ్లేష సహజము. భట్టుమూర్తి పద్యము వ్రాయగలవారు లేరు. కవులలోనింతటి లాక్షణికుడు లేడు."

రస నిష్పత్తి అనేది సాహిత్య శాస్త్రంలో ఒక ముఖ్యమైన సిద్ధాంతం, ఇది కావ్యం లేదా సాహిత్య రచనలో రసానుభవం స్వరూపాన్ని, దాని శ్రోత దానిని ఎలా అనుభవిస్తాడనే దానిని వివరిస్తుంది. భారతీయ సాహిత్య శాస్త్రంలో, ముఖ్యంగా నాట్యశాస్త్రంలో భరతముని ప్రతిపాదించిన రస సిద్ధాంతం "విభావానుభావ వ్యభిచారి సంయోగాద్రస నిష్పత్తి:" ఆధారంగా ఈ భావన ఉద్భవించింది. రస నిష్పత్తి అనేది కావ్యంలో రసం (భావోద్వేగ అనుభవం) ఎలా సాకారమవుతుందో విశ్లేషిస్తుంది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



రామరాజభూషణుడు తన సాహిత్య రసపోషణా ప్రతిభ చేత మహాభారతములోని రసశిల్పము లేని చిన్నకథను తీసుకొని వసుచరిత్ర అనే ప్రబంధమును అత్యద్భుతముగా రచించాడు, మూల కథలోని అనౌచిత్యములను తీసివేసి, తగు విధంగా మార్పులు చేసి రస పోషణకు కావాల్సిన కొత్త అంశాలను జోశాడు. రామరాజభూషణుడు స్వయంగా అలంకారశాస్త్ర కర్త అవటం వలన ధ్వన్యాలోక కర్త ఏర్పరిచిన రసానికి సంబంధించిన నిబంధనలు గొప్పగా పాటించి రసహీనమైన మహాభారత కథను గ్రహించి రసవత్తరమైన ప్రబంధముగా తీర్చిదిద్దాడు. విభావనుభావా సంచారులను చక్కగా వర్ణించి అంగిరసమును వర్ణించాడు కనుక రామరాజభూషణుడికి "సాహిత్య రసపోషణుడు" అనే బిరుదు వచ్చింది.

వసు చరిత్రలో అంగరసం శృంగారం. దీనితో పాటు వీర, కరుణ, హాస్య, అద్భుత, రౌద్రాది రసస్పర్శలు ఉన్నాయి. ప్రబంధములో ఒక రసమును ప్రధానంగా చెప్తూ అక్కడక్కడా సందర్భాన్ని బట్టి వివిధ రసములను వర్ణించవచ్చని ఆంధ్ర ధ్వన్యాలోకము ద్వారా అలంకారికుల అభిప్రాయం గమనించవచ్చు. "స్థాయి వైభవమున ప్రబంధముల యందు...రసాంతరములు కలిసిన"..... (ఆంధ్ర ధ్వన్యాలోకము పుట 433,436) వసుచరిత్రలో నాయకుడు సుందరుడు, యువకుడు, పరాక్రమ వంతుడు, గంభీరుడు అవివాహితుడు. మూలకథలో రాజు శృంగార నాయకుడు కాదు. వసుచరిత్రలో మాత్రం పూర్తిగా శృంగారనాయకుడు, గిరికా సౌందర్యము చేత ఆకర్షించబడి, ఆమెను ప్రేమించి, విరహ బాధ అనుభవించాడు. వసుచరిత్రలోని గిరిక సౌందర్యవతి, సర్వకళా ప్రావీణ్యం కలిగిన శృంగార నాయిక. గిరికా వసురాజుల ప్రేమ, సాత్త్విక భావమును వసుచరిత్రకారుడు వర్ణించాడు. వసుచరిత్రలో నాయికా నాయకులు పూర్తిగా మనసు విప్పి సంభాషించకముందే నాయిక యొక్క ముగ్ధత్వము వలన విడిపోయారు. కవి ఇక్కడ గిరిక విరహ బాధను తట్టుకోలేక చేసిన మరణ ప్రయత్నము, అలాగే వసురాజు విరహము వర్ణించాడు. రామరాజ భూషణుడు పరస్పర రాగ యుక్తమైన అయోగ, వియోగ, సంయోగములు అనే మూడు. విధాల భేదములతో సంపూర్ణ శృంగార రసపోషణను చేశాడు.

వసుచరిత్ర ద్వితీయాశ్వాసాంతమున వసురాజు సైన్యముతో వెళ్ళి కోలాహలుని మీద దాడి చేసే ఘట్టములో వీర రసపోషణ ఉంటుంది. నాయకుడైన వసురాజు పరాక్రమాన్ని వర్ణించే ఘట్టమిది.శృంగార నాయకుడైన వసురాజులోని వీర లక్షణమును వర్ణించే సన్నివేశమిది.

"అనుచున్ వారల విన్న వించుటయ లోకా వీక రక్షాకళా
కదనుత్సాహ రసచ్ఛ విస్ఫురణమై కన్గోయి గట్టిఱ్ఱిదా
ర్కొన సుర్వీజన దైన్యభంజన ఘన భ్రూభంగభంగీ వినూ
తన శక్రధ్వజ ముద్భవిల్ల, ఖలగోత్రధ్వంసనోదగ్రుడై"...(వసుచరిత్ర 2-150) అను పద్యములో

వీరరసము కన్నా కోపం అనే వ్యభిచారి భావము వర్ణించబడినది. వసుచరిత్రలో అద్భుత రసము ఉంది. అద్భుతమునకు విస్మయము స్థాయీభావము, వసుచరిత్రలో మంజువాణి ఆకాశగమన వృత్తాంతంలో రత్న పుత్రికగా వున్న మంజువాణి సశరీరమై రాజు ముందు నిలబడిన సన్నివేశంలో వీరం, రౌద్రం వర్ణించాడు. కోలాహలుడు శుక్తిమతీనదిలో దూకిన దృశ్యమును ప్రజలు వసురాజుతో వర్ణించి చెప్పే ఘట్టంలో భయానకము ఉన్నది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


"అక్కట మిక్కుటంబగు రయంటున సెక్కడనుండి వచ్చెనో
యొక్క నగంబు వచ్చి నినదోద్ధతి నొక్కట డిక్కటాహము
ల్పిక్కటిలంగఁ బెల్లున గుభిల్లున శుక్తిమతీ స్రవంతి పే
రక్కున వ్రాలి యాఁగె భువనావళి నుద్భుట వింద్య వైఖరిన్".(వసుచరిత్ర 2-146), వసు చరిత్రలో విదూషకుడు కోలాహల పర్వతమును వర్ణించే క్రింది పద్యంలో బీభత్సరస స్పర్శను చక్కగా వివరించాడు వసుచరిత్రకారుడు.

"అక్కట నీయుద గ్ర చరణాహతి కోరువలేక యే గతిన్
స్రుక్కెనొ గట్టు రాచకొమరుం డలనాడు కపోతహుంకృతిన్
గ్రక్కున మూల్గుచుం బిలముఖంబున నేడును గంటి నెత్తురుల్
గ్రక్కెడు ధాతుల్పేదరగా నరుణాంబు ఝురీమిషంబునన్" (వసుచరిత్ర 2-9), శుక్తిమతీ నది ఉప్పొంగడం వలన వచ్చిన కష్టాలను ప్రజలు వసురాజుతో చెప్పుకొనే సంఘటనలో కరుణ రస స్పర్శ కలదు. విదూషకుడి వేషధారణలో హాస్యరస స్పర్శ కనిపిస్తుంది. పాఠకులకు ఈ ఘట్టంలో హాస్య రసము గోచరిస్తుంది. పసుచరిత్రలో నెచటను శాంతరస పరిపోషణను కావించకున్నను కవి కొన్ని పాత్రలలో, వర్ణనలలో ఆ రసస్పర్శను ప్రకటించినాడు. పాత్రలలో శుక్తిమతి శాంతగుణశీలి. "సకల క్ష్మాపుణ్య దేశాళిఁ గాంచి తపస్స్ఫూర్తి మెయిం గృశించి వనరాశిం జెందు మా బోంట్ల..." అను మాటలలో మృదువుగా కోలాహలుని తిరస్కరించుటలో శుక్తిమతి యందు సాత్త్వికస్వభావము, శాంత గుణములు ప్రకటమగుచున్నవి.

"సాలము యంత్రపీఠము విశాల కవాటిక ఘట్టనంబు దృ
జ్మీలనమైందవామృత సమేత పతాకిక జిహ్వాచంద్రికా
జాలము భూతిఁ పూత నవచంద్ర శిలాంబు లప్రధారగా
బ్రోలు ప్రశాంత ఘోషమయి పూర్ణసమాధిఁ జెలంగె నయ్మెడన్" (వసుచరిత్ర 4-85)
రామరాజ భూషణుడు నీరసమైన మహాభారతాంతర్గత కథను గ్రహించి "రసోచిత చమత్త్రియా కల్పనా భవ్యంబు"గా నిర్మించాడు. వసు చరిత్రకారుడు మహా కావ్యోచితమైన శృంగారమును అంగిగా గ్రహించి సంస్కృత మహాకావ్యముల పరిపాటిని అనుసరించాడు. వసు చరిత్రలోని అంగిరసము శృంగారము సంపూర్ణ ఆరంభవికాసములతో గోచరిస్తుంది. తరువాత దక్షిణాంధ్ర యుగ మునవెలసిన పచ్చి శృంగారము వంటిది కాదిది. నవరససమంచితమైన వసుచరిత్రను రామరాజ భూషణుడు రసైకాంగిత్వముచేత ప్రబంధ కవులకు ప్రబంధరచనలకు ఆదర్శుడయ్యాడని చెప్పటం అతిశయోక్తి కాదు. అందుకే "మన రామరాజ భూషణుడు తెలుగు సాహిత్య మణి భూషణుడు"

ఉపయుక్త ఆధారాల సూచిక

1. డా. ముదిగంటి సుజాతా రెడ్డి, మను వసు చరిత్రల తులనాత్మక పరిశీలనము, శ్రీ విజయ ప్రింటర్స్, హైదరాబాద్, 1981
2. పమ్మి అరుణాచలం శెట్టి, రామరాజ భూషణ వసుచరిత్రము, చెన్న పట్టణము, శ్రీ వెంకటేశ్వరముద్రాక్షరశాల, 1906
3. వికీపీడియా: https://te.wikipedia.org/wiki/ , https://te.wikipedia.org/wiki/[illegible]

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

## వసుచరిత్ర.. భాషా సౌందర్యం

డా.దార్లపూడి శివరామకృష్ణ,
తెలుగు లెక్చరర్, ప్రభుత్వ మోడల్ కళాశాల,
పాతపట్నం, శ్రీకాకుళం జిల్లా.

మూర్తి (క్రీ.శ.1510-1580) భట్టుమూర్తి. భట్రాజు కులము కనుక ఈ పేరనే వారున్నారు. అళియ రామరాజు ఆస్థానమున 'భూషణ'ముగా ఖ్యాతిగాంచి 'రామరాజు భూషణుడను' పేరు పొందెను. ఇది బిరుదు. ఇతను చతుర్విధ కవితలు చెప్పగల భాషా శ్రేష్ఠ. 'నరసభూపాళీయం'లో తన గురించి తానే "శతలేకిని పద్యసంధానధౌరేయు, ఘటికశతగ్రంథకరుణధుర్యు"గా చెప్పుకున్నాడు సంస్కృతాంధ్ర భాషలలో అసమాన్యమైన పాండిత్యమితనిది. ఆసు కవితాశక్తి, పద్య స్ఫూర్తి, ధారణ శక్తి భట్టు మూర్తికి దైవ ప్రసాదములనే చెప్పాలి. రామరాజు భూషణుడు సంగీత కలయందు అనన్య సామాన్య అభినివేశము కలవాడు. కనుకనే ప్రబంధ పఠన రచన దురంధరుడు. 'సంగీత రహస్య కళానిధి' అనువారున్నారు. 'కావ్యాలంకార సంగ్రహము', 'వసుచరిత్ర', 'హరిశ్చంద్రోపాఖ్యానము' (ద్వర్థి) రచించెను. గొప్ప లాక్షణికుడు. సాహిత్య రస పోషకుడు. 'అచల జిహ్వము' (భోగాంబువాహ వాహవి...), అంతస్థములతోను, ఊష్మములతోను (హరపారసారిహారశైలవాస...), గర్భ, బంధా కవిత్వములను కూడా అద్భుతమైన ప్రజ్ఞతో రచించినవాడు రామరాజభూషణుడు.

ఉత్తమ నాయకమై సౌందర్య, శృంగార రస ప్రధానముగా గిరికా వసువుల వివాహ కథ 'వసుచరిత్ర'. ఈ గ్రంథమును అళియరామరాజు తమ్ముడగు తిరుమల దేవరాయల కంకితమిచ్చెను. 'వసుచరిత్ర మనుచరిత్రకు ప్రతిద్వందిగా రచింపబడిన విధము'ను సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రిగారు పేర్కొన్నారు. అయితే మనుచరిత్ర కన్నా వసు చరిత్ర సర్వోత్కృషమైనదని సమకాలిక పండితుల అభిప్రాయము. ఈ గ్రంథమున నాయకుడు వసురాజు, నాయిక గిరిక. ఆదిపర్వములో నన్నయ్య 12 గద్యపద్యములలో 'ఉపరిచరి వసువు' వృత్తాంతమును చెప్పెను. స్వల్పమైన ఈ కథను భట్టుమూర్తి "రసోచిత చమత్కృతియా కల్ప భవ్యంబుగా" వర్ణనలను చేర్చి 800 గద్య పద్యములతో ఆరు ఆశ్వాసముల ప్రబంధముగా తీర్చిదిద్దెను. ఈ కథలో 'శుక్తిమతి 'ని శుద్ధ శాంత స్వభావిగా తొలుత "జీవిన మెల్ల సత్కవి నిషేనిత మాశయమెల్ల నృచ్ఛతా.." అని (నాయికగా, నదిగా కూడా) వర్ణించెను. ఆమె సౌందర్యము 'జీవన్ముక్తులను కూడా మోహవి భ్రాంతుల చేయుజాలిన నట్టిద'ని వర్ణిస్తారు. నాయకుడు కోలాహలుని ధీరలలితునిగా వర్ణిస్తూ "సుమనోధివాస భాసుర శిఖోన్నతివాడు ఘనసార తిలకవాసనలవాడు" అంటూనే "...నర్ఘ్య రత్నావళీ విచిత్రాంబ రాభిరామ శృంగారములవాడు.." అని వివరిస్తాడు. శుక్తిమతి అంగీకరింపక పోయినను కోలాహలుడు ఆమెను నిరోధించగా, ఆమె సంభ్రమమును రామరాజు భూషణుడు హృద్యమగు సౌందర్యవంతంగా వర్ణిస్తాడు.

వేణిచలింప గంపితన వీన మృణాళ భుజాగ్ర కంకణ
శ్రేణివంటింప లోల శఫరీని బిరీస కటాక్ష కాంతిని
ఇణము చూప హంసకగణ క్వణంబులు మీఱ సైకత
శ్రోణి వివర్తితాబ్జజ ముఖ శోభితమై కడు సంభ్రమించినన్" అని అర్థద్వయములో

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


వివరించినతీరు ఆయన భాషా సౌందర్యమునకు మచ్చుతునక. వసురాజుమిత్రుడు అప్రయత్నముగ దర్శించిన గిరికను వర్ణిస్తూ రామరాజు భూషణుడు

"తురువుల పొంత బొంచి వసుధావర మిత్రుడుగాంచె నచ్చటం
దరుణి దమోవినీల కచదామర సోదర ప్రభం
దరళ విలోచనం దతవితంబ దటిన్నిభగాత్ర వల్లరిం
దరుణ శశాంక ఫాలనొక తన్వీ దరంగవళీం దలోధరిన్"

భాషా సౌందర్యం: తన శ్లేష యమకామ ప్రాసాది నానాముఖ కవితా వైచిత్ర్య ప్రదర్శనమును ఇందు చేసెను. శుక్తిమతి కోలాహాలు కథ ఒక అవాంతర గాథ. శృంగారమైనను ఔచిత్యము చెడకుండా అచేతనాభావము స్ఫురింపకుండా స్త్రీపురుషానురాగ శృంగారమును చక్కగా పోషించి అలోక సామాన్య భాషా చమత్కృతిని చూపెను. శుక్తిమతి కోలాహలుల సంభావ ఘట్టముమందలి శ్లేష చమత్కారములను సందర్భోచితమై వర్ణించెను. ఇందలి శ్లేష కల్పన అలంకారికుల మన్నన లందుకున్నది. 'జీవనమెల్ల సత్కవీనిషేవిత...' అనే పద్యమున సమాసోక్తి అను అలంకారమును ప్రయోక్తముగా వినియోగించెను. 'కవితోపకంఠ నక్షత్ర మాలిక....' అను పద్యములో నాయక పరముగను, పర్వతము పరముగను రెండర్థములను వాడి చమత్కరించెను. ఈ పద్యమున కోలాహలుడు నాయకుడనగా పర్వతములకు 'రాజు' అనే అర్థద్వయమును మనోహరముగా ప్రయోగించెను. అదే విధముగా 'వేణిచలింప గంపిత నవీన మృణాళ...' అను పద్యమున శుక్తిమతీ సంభ్రమమును హృద్య భావ బంధురముగా రస స్పందియమగునట్లు భాషా చమత్కారములతో అలరించెను.

ఇలా అనేక పద్యములలో (రచనలో కథ తక్కువ, వర్ణనలు ఎక్కువ) శ్లేషవశము వలన వ్యంజనా రూపమునను ప్రతిఫలింపజేయు సామర్థ్యము 'వసుచరిత్ర'లో కనిపిస్తుంది. ఈ గ్రంథము 'శ్లిష్ట కావ్యముకాక ధ్వని ప్రధానమగు ఉత్తమ కావ్యమని' కె.రాజన్న శాస్త్రి గారు వివరణ. ఈ ప్రబంధమున రెండర్థములు లేని పద్యం లేదంటే అతిశయోక్తి కాదు. శ్లేషాలంకారము విశేషముగా కనిపిస్తుంది. అనేక సంఘటనలు, సన్నివేశాల వర్ణనలలో శబ్ద శక్తి మూల ధ్వనియో, గుణీ భూత వ్యంగ్యప్రాయములగు సమాసోక్త్యాద్యలంకారములో కోకొల్లలుగా కనిపిస్తాయి. కొన్ని సన్నివేశములలో వర్ణనమేకాక వృత్తములు కూడా సమజాతిలో గోచరమవుతాయి. 'వలుద గుబ్బలు ప్రవేశవృతిదగు....' అనే పద్యములో రామరాజు భూషణుని సంగీత కళా రహస్య వేదిత్వము విశిష్టము. 'ఓ యనన్య సామాన్య లావణ్య ప్రభవ! సువల్లభుం...' అనే పద్యములో నభంగ శ్లేష వలన 'లావణ్య ప్రభావ వసు వల్లభుం...' అను అర్థాంతరము ధ్వనించును. తన యొక్క సంగీత కళను అర్థ, శబ్దములలో సౌందర్యవంతముగా చిత్రించాడు. ఉదాహరణకు 'ఉద్ధతరిపువిద్ధ తపన పద్ధతికరిభవన...' అనే పద్యమున ఓజోగుణభరితమై గౌడీరీతికమై అనుప్రాసా రమణీయమైనది. ఇందు అతిశయోక్తియే కాక సంగీత రహస్యములను కూడా సమ్మేళనం చేసెను.

వర్ణనా సౌందర్యం: రామరాజుభూషణుడు కవి, లాక్షణీకుడు కూడా. పురవర్ణనలో పురము శ్రేష్ఠులు, పూలతోటలు, కళలు, భూషణములు, ముత్తెములు, రత్నములు, స్త్రీలు, బ్రాహ్మణులు,

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page



పక్షులు, నీరు, ఇలా అన్నింటిని వర్ణించెనతడు. విశేషమేమిటంటే ఇవన్ని ఒక పద్యములో పేర్కొనెను.

"వరసుషనో భవ్యకరుల కావాలసు, తుల్యము కలాపాలికలరు భరణి
సరిలేని తెలి ముత్తెసరుల కొటారుక, ల్యాణ పరంపరల తొలుదీవి
సురచిరమణాల కాకర సీమశ్రుతి హిత...' (1-94) ఈ సీస పద్యమున పాదములు నాలుగును ప్రాస ఘటితములగు ఒక సొంపు. తరువాత దగు పరిఖా వర్ణన చాలా ఉదాత్తము, గంభీరముగాను ఉంటుంది. అధిష్టాన పుర పరిఖ పాతాళము వరకు ఉన్నది. వసుచరిత్రనందు పర్వత వర్ణనమును రసవత్తరమయిన పాత్ర వర్ణనతో మిళితం చేసిన ఘనత రామరాజభూషణుడిదే. కోలాహల పర్వతమునందు వనాదుల వర్ణనములతొ కలిపి భట్టూమూర్తి ఇరవై అయిదు పద్యములతో వివరించెను. ఇందు హిమవత్పర్వతము కథకు కేంద్ర బిందువు. కోలాహల పర్వతమును కవి 'పర్వతము'గా ప్రత్యక్షమగును. సరసమనోజ్ఞ వ్యక్తి, అలంకార భూషితుడైన విలాస పురుషుడుగా కనిపించును.

"సునోమధి వాస భాసుర శిఖోన్నతి వాడు, ఘనసార తిలక వాసనల వాడు
ఘన సంకుదపాత్ర గండ భాగము వాడు, నవ పద్మరాగ దంతములవాడు
కవితోపకత నక్షత్ర మాలికా వాడు..." (2-107), శృంగార రస భూయిష్టమయిన సౌందర్యవంత వర్ణనకు అర్థ శ్లేష ప్రయోగము బంగారమునకు తావి అబ్బినట్లే ఈ వర్ణన అనిపిస్తుంది. ప్రకృతిని మానవీకరణ పొందించుటలో రామరాజుభూషణుడు సాటిలేనివాడు.

'వసుచరిత్ర' సర్వలక్షణా సంపన్నమైన మహాకావ్యము. అందు ప్రధాన కథా సందర్భములందు ధ్వని, ఇతర వర్ణనములు గుణీభూత వ్యంగ్యము స్ఫురిస్తుంది. అర్థసంపదకు ఆలవాలమైనది. శృంగార ప్రధానమైన మధుర కావ్యము 'వసుచరిత్ర '.

ఆధార గ్రంథములు:

1. తెలుగు సాహిత్య సమీక్ష - జి.నాగయ్య - నవ్య పరిశోధక ప్రచురణలు
2. ప్రబంధములలో ప్రకృతి వర్ణన - డా. అంతటి నరసింహం - సమతా సాహితి ప్రచురణ.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

Cover Page

# వసుచరిత్ర యందలి నాటకీయత - ఒక పరిశీలన.

డా. గెడ్డవలస రవికుమార్
తెలుగు అధ్యాపకులు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల – నరసన్నపేట
శ్రీకాకుళం జిల్లా, **9493577863**

తెలుగు సాహిత్యంలో ప్రబంధయుగము ప్రత్యేకము. ప్రబంధకవులు సర్వసాహిత్య ప్రక్రియా లక్షణ విజ్ఞాన దురంధరులు. కావుననే ప్రఖ్యాతము, ఉత్పాద్యము, మిశ్రమములైన ఇతివృత్తములను తమ పాండిత్యంతో, బహు శాస్త్రాది విషయ పరిజ్ఞానంతో బ్రహ్మానందానుభవాన్ని కలిగించేలా నానారుచిరార్థబంధుర ప్రబంధ రత్నాలను తెలుగుజాతికి కర్పూర తాంబూలాలుగా అందించారు. శ్రవ్యకావ్యముల యందు దృశ్యకావ్య రీతులను ప్రదర్శించి సౌందర్యాతిశయమును కలిగించుట నాటకీయతగా చెప్పవచ్చును. ఇదెట్లు సాధ్యము అను ప్రశ్న ఉదయించు విమర్శకులకు ప్రమాణముగా నన్నయ తనభారతం వేదాంతులకు వేదాంతముగాను, ధర్మశాస్త్ర జ్ఞులకు ధర్మశాస్త్రముగాను, ఇతర పండితులకు ఆయా శాస్త్ర గ్రంథముగా భాసిల్లునని చెప్పుకున్నాడు. కవితన సామర్థ్యంతో పాత్రలు, సన్నివేశ కల్పనలు, సంవాదరూప కథాకథనముల ద్వారా నాటకీయ ధర్మాలను పాటించి దృశ్య కావ్యాన్ని వీక్షిస్తున్నప్పుడు కలిగే 'రసోత్పత్తి' భావన పాఠకులకు కలుగజేయును. పూర్వకవులైన తిక్కన, మంచన, పినవీర భద్రాదుల రచనలిందుకు తార్కాణములు. ఇట్టి కవితారీతుల నాదరించిన ప్రబంధకవులలో రామరాజభూషణుడు, పింగళి సూరనలు అగ్రగణ్యులు. చతుర్విధ కవితానిర్వాహక ప్రజ్ఞగల రామరాజభూషణుడు విశిష్ట ప్రతిభా వ్యుత్పత్తులతో తన ప్రబంధమునందు దృశ్యకావ్య రీతులను ప్రదర్శించెను. నాటక లక్షణాలకు వసుచరిత్ర లక్ష్య గ్రంథంగా కనిపిస్తుందని ఆచార్య కొలకలూరి ఇనాక్ అభిప్రాయము. ప్రబంధము నందు నాటకం ఇమిడి ఉండుట అరుదైన అంశము.

వసుచరిత్రనందలి నాటకరీతులను ధీరోదాత్తనాయకత్వం, శృంగారరస ప్రాధాన్యము, పంచాశ్వాస పరిమితత్వము, సంవాదరూప కథాకథనము, సన్నివేశ కల్పనము, పాత్రప్రవేశ సూచనము, నాటకాంగ ప్రకటనము, సంభాషణ చాతుర్యము మున్నగు అంశముల ద్వారా పరిశీలించుట ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశము.

వసుచరిత్రము వ్యోమచారి అయిన విమానము కలిగిన ధీరోదాత్తుడైన వసురాజు కథ. ఇందలి నాయకుడు వసురాజు. ఇతని రాజ్యమునందలి శుక్తిమతి అను నదిని కోలాహలుడు అనే పర్వతము అడ్డగించును. శుక్తిమతి ఆక్రందన విన్న వసురాజు తన పాదాంగుష్ఠముతో కోలాహలపర్వత గర్వమణచెను. ఇంద్రుడు సంతసించి దివ్య విమానాన్ని బహూకరించెను. దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేయుచు అంతరిక్షమున సంచరించుచూ ఉపరిచరవసువుగా ప్రసిద్ధుడాయెను. ఇక వసుచరిత్ర నందలి అంగిరసం శృంగారము. దీనికి ప్రబల సాక్ష్యముగా తృతీయాశ్వాసములోని 73వ పద్యము

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


నుండి చతుర్థాశ్వాసము 123వ పద్యం వరకు విప్రలంబశృంగారం పోషించబడినది. నాయికా నాయకుల సందర్శనము నుండి చివరి వరకు కావ్యంలో శృంగారం కనిపిస్తుంది.

భూనాథాగ్రణికిన్ వధూమణికి సంభోగాంత సౌఖ్యంబు బ్ర
హ్మానందానుభవంబు దెల్పె ననవద్యంబై యవేద్యాంతరం
బై నిర్లేప కలాపమై క్రమ విముక్తానేక బంధాను సం
ధానంబై యపునర్భవ ప్రభవ ఖేదంబై విజృంభించుచున్. (షష్ట.95ప.) వసురాజు దంపతుల సంభోగాంత సౌఖ్యమును రామరాజభూషణుడు 'బ్రహ్మానందానుభవంబుదెల్పె'నని వ్రాసేను. పార్వతీ పరమేశ్వరులతో పోల్చదగిన ఆ పుణ్య దంపతులు 'ఆనందోబ్రహ్మ' అను అర్థము మనసా భావించి అనుభవించిరి. నిజమే! సర్వ భూతములు ఆనందము నుండి ప్రభవించును. ఆనందము వలననే జీవించును. ఆనందోనముఖముగా సంచరించి తుదకు ఆనందమునందే ప్రవేశించునని ఉపనిషత్సారము. "ఆనందోబ్రహ్మేతి వ్యజనాత్"... తైత్తరీయము. రతిక్రీడా వర్ణనలో కవియొక్క బ్రహ్మవిద్యానుభవం కావ్య ప్రయోజనార్థం చెప్పి సంభోగాంత సౌఖ్యం బ్రహ్మానంద అనుభవంగా నిరూపించి కావ్యరసాస్వాదన చేశాడు. నాటకంలో ఐదు నుంచి పది అంకాలు ఉంటాయి. వసుచరిత్ర ఆరు ఆశ్వాసాల ప్రబంధము అయినప్పటికీ మొదటి నాలుగు ఆశ్వాసాలు నాలుగు అంకాలుగాను చివరి రెండు ఆశ్వాసాలు ఒక అంకంగానూ భావించవచ్చును. ఈ విధంగా 5 అంకాలుగా భావిస్తే వసుచరిత్ర ప్రబంధము నాటకంగా దర్శనమిస్తుంది.

రామరాజభూషణుడు వసుచరిత్రలో కొంత నూతన మార్గమును అనుసరించి సంవాదరూప కథాకథనమును కల్పించెను. నిజానికి వసుచరిత్ర కథ గిరిక జననంతో ప్రారంభించవలెను. కానీ కవి ఆ వృత్తాంతాన్ని ద్వితీయ, తృతీయాశ్వాసముల యందు మంజువాణి చే చెప్పించి చివరన... "ఆ నగజాత యీతరుణి యావనదేవతలీ వయస్యలు...కుంజరయాన విహార రంగములు" (తృతీయ.35) అను పద్యంతో నాటకోచితంగా ముగించెను. అట్లే మంజువాణి అంబరయానమున వసురాజు రాజధానికేగిన వృత్తాంతమునూ తిరిగి వచ్చిన పిమ్మట ఆమెచే చెలులకు చెప్పించుట నాటకీయముగా తోచును. గిరిక జన్మవృత్తాంతము మంజువాణిచే చెప్పించుట అభిజ్ఞాన శాకుంతలమును తలపించుచున్నది. (కాళిదాసు శకుంతల జన్మ వృత్తాంతమును చెలికత్తె అయిన ప్రియంవదచే చెప్పించుట) మరియును వసుచరిత్ర యందలి మంజువాణికి శాకుంతలమందలి ప్రియంవదకు అర్థపరముగను, స్వాభావికముగను, వారి పాత్రపోషణాపరముగను పోలికలు ఉన్నవి.

అట్లే కాళిదాసుననుసరించిన మరో రెండు సన్నివేశములు. గిరికా దేవిని అత్తవారింటి కంపునప్పుడు చెప్పిన నీతులు. శాకుంతలమున కణ్వమహర్షి శకుంతలకు బోధించిన నీతులను పోలియున్నవి. శకుంతల దుష్యంతుని వీడలేక తన కాలికి దర్భమొన గుచ్చుకున్నదని, తన వస్త్రము పూలకొమ్మను తగిలి రాకున్నదని, తనను రక్షింపుమన్న నెపమున ప్రియుని కొంతసేపు చూచుటయు గిరికాదేవి వసురాజును వీడిన సన్నివేశంలో ప్రవర్తించిన తీరు "కలికియు నానృపాలకుని గ్రమ్మరజూచుచు నేగె నేర్పుతో.....మోము మలంచు కైవడిన్". (తృతీయ.78ప). శాకుంతలమును తలపించుచున్నది. వసుచరిత్ర నందలి సన్నివేశ కల్పనములలో మొదటిది వసురాజు పొదల మాటున దాగి గిరిక వృత్తాంతమును గ్రహించుట. "ప్రాచేన పుంజాలుం దీవల

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


చాటున నిల్చి......నా లోలాక్షి నీక్షించినన్." (ద్వి.62.ప.) గిరిక సౌకుమార్యమునకు ముగ్ధుడైన నాతని పారవశ్యమును గాంచి నర్మసచివుడు మునివేషధారియై చెలుల వద్దకేగి ఆమె జన్మవృత్తాంతమెరిగి దివ్య దృష్టిని నటించి ఇట్లు పలుకును.

" యేమాంతర దృష్టి జూచితిమి భామా భావి భాగ్యోదయం

బీ యబ్జానన బెండ్లియాడు వసురాజేంద్రుడు వాలాయమున్.". (తృతీయ.38.ప). అంతట మంజువాణి సందేహంతో

"ఇన్నగరాజు జూడ వసుధేశ్వరుడెన్నడు వచ్చు........

..........జెలులెన్నడు గాంతురభీష్ఠ సంపదల్.".(తృతీయ.42.ప.) అని పలుకగా మాయాముని నామాటను నీవు నమ్మనిచో నామంత్ర మహిమచే నిప్పుడే నిచటికి రప్పింతునని పలికి 'మాయాజపాకలనాదంభము పూని మౌని దిశలాకర్షించి మఙ్జా"యని పలికెను. (తృతీయ.44.ప.) ఇది యంతయూ తీగల చాటు నుండి వింటున్న వసుమహారాజు "ఇది సంధింపగ వేళయంచు నీరంధ్ర నీరదవార ప్రతిసీర వెల్వడిన తారాభర్తలీలన్ లతాఛ్ఛ దసంచాదిక బాసి" ( తృతీయ.45.ప.) ఎదుట నిలిచెను. ఇది నాటక రంగ మందలి పాత్ర ప్రవేశం వలె నాటకోచితముగ ఉన్నది.

ఇక రామరాజుభూషణని సన్నివేశకల్పనలో రెండవది మంజువాణి వసురాజు మందిరానికి వెళ్లి అతని శయ్యకు దగ్గరున్న కీలుబొమ్మల్లోని ఒక బొమ్మగా నిలిచి అదృశ్యంగా తన మాటను వినిపిస్తూ గిరికపై లగ్నమైన వసురాజు మనసు చెదరకుండా అతని మనసును గ్రహించి గిరిక హారమును వసురాజు కంఠమున ఉంచుట, దాని స్పర్శచే నారాజు ఆశ్చర్యపడి ఎదురుగానున్న రత్నపుత్రిని గాంచి తనకుపకారం చేసిన దాక్షిణ్యమూర్తీ ప్రత్యక్షం కమ్మని వేడగా మంజువాణి "రఘునందనుని సన్నిధి బ్రభూత చైతన్యయై నిల్చు నట్టిపాలతి కరణి రత్నపుబొమ్మ గతి మాని ధృతి పూని క్షితిజునికిజోహారు చేసి నిలిచి" నట్లు కల్పించిన సన్నివేశం అత్యంత శిల్ప సమన్వితమైన నాటక రీతి. (చతుర్థ.80,107,108.ప.) ఈ దౌత్యము కథను సుఖాంతమొనరించెను.

పై సన్నివేశమున మంజువాణి తొలుత కీలుబొమ్మల మాటున మరోసారి మణిపుత్రికగాను చివరికి మంజువాణిగా రాజు ఎదురుగా ప్రత్యక్షమగుట నేటి మన తెలుగు చలనచిత్రములందలి కొన్ని సన్నివేశములను జ్ఞప్తికి తెచ్చును. 'ఒక్కడు' చిత్రం నందు నాయకుడు (మహేష్ బాబు) తనగదిలోని అలంకరణముగా నున్న బొమ్మలమధ్యన నాయికను (భూమిక) ఉంచి తన కుటుంబీకులు గుర్తించ వీలులేకుండా చేయుట. తదుపరి తనతల్లి ఆ బొమ్మలోని లోపాన్ని బొట్టుపెట్టి సరిచేయుట ప్రేక్షకులకు ఉత్కంఠ కలిగించును.

మరియొక ఉదాహరణము: ధూమ్ 2 చిత్రమునందలి నాయకుడు (హృతిక్ రోషన్) మ్యూజియం నందలి విలువైన వజ్రమును దొంగిలించు సన్నివేశంలో మ్యూజియం కుడ్యశిల్ప సముదాయములో ఒక శిల్ప ప్రతిమగా నుండి తనచేతిలోని పుస్తకపు మాదిరి రిమోట్ పరికరంతో ఒక నల్లని రోవర్ లాంటి సాధనాన్ని మ్యూజియంలోని నల్లనిచారలపై నడుపుతూ కాపలాదారుల కంటపడకుండా అతి చాకచక్యంగా వజ్రాన్ని దొంగలించుట ప్రేక్షకులను రోమాంచకమునకు గురిచేసి అబ్బురపరచును. ఈ రెండు సన్నివేశములకు వసుచరిత్రమునందలి మంజువాణి దౌత్య సన్నివేశమునకు సామీప్యము గోచరమగుచున్నది. ప్రాచీన సాహిత్యమందలి ప్రయోగాత్మక

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page



సన్నివేశాలు ఆధునిక కళాత్మకరంగాలకు సైతం మార్గదర్శకంగా తోచుచున్నవి. నాటక రంగమున పాత్ర ప్రవేశ సూచనము, వేషధారణములకు ప్రాధాన్యము కలదు. వసుచరిత్ర యందు ద్వితీయాశ్వాసములో వీటిని కవి కల్పించెను. గిరిక యందు వసురాజు మనసు లగ్నమగుట తెలిసి నర్మసచివుడు మునివేషములో జపమాల తిప్పుతూ మణి మందిరమునకు పోవుచుండ అచట గిరిక వీణావాద్యమును వింటున్న ఒక చెలికత్తె తోటి వారితో

"గంధ గజయాన గీత ప్రబంధ కలన
నలరి యతి లియ్యమైవచ్చు నరదిమగువ
లార కనుగొంటిరే యను నాళివాక్యము" (ద్వితీయ.81.ప.) పలికెను. గిరిక పాట యందు గణాది విశ్రమాక్షర రూపయతి కలిసి వస్తున్నది మీరు గుర్తించారా! అని ఆమె భావన. గిరికపాటకలరి యతి దానితోనే కలిసి వస్తున్నాడు చూచితిరా! అను అర్థాంతరము కూడా ఉంది. యతి వేషముననున్న నర్మసచివుడా అర్థాంతరమును ఆలంబనగా చేసి "మేలు లతాంగి నీ పలుకు మెచ్చితినే యతి వచ్చు జాడ యే లీల నెరింగితమ్మ....నావుడున్." (ద్వితీయ.82.ప.) అని పలుకుతూ వారున్నచోటికి వచ్చెను. ఇందు చక్కని పాత్రప్రవేశ సూచనము కలదు. పై సన్నివేశముననే మాయా యతి అచ్చటి లతలు, పుష్పాలు, శాఖ పల్లవ వల్కలములు ధరించి సురతరువుల మహిమచే జడధారి యగుట పాత్ర వేషధారణకు చక్కటి ఉదాహరణము.

వసుచరిత్రమున నాటకాంగ ప్రకటనము బహు సమయోచితముగా జరుపబడెను. తృతీయాశ్వాసములో "తదీయఘటనా వైభవాభంగరంగ ప్రసంగంబునకున్ బూర్వరంగంబు రసోత్తరంబగుట యెరింగితివి గదా యింక సందియంబు వలదని వీడ్కొని "(తృతీయ.62.వ.). అని పలుకుట యందు 'రంగ' 'పూర్వ రంగము'ల ప్రస్తావన కలదు. రంగమనగా నాట్యప్రస్థానము. దానికి ముందు పూర్వరంగము. అదేవిధంగా వసుచరిత్రకారుడు 'యవనిక' ప్రసక్తి కూడా చేసెను. మంజువాణి ఆకాశయానమును గూర్చి చెలులకు తెలిపిన క్రమంలో "నిఖిల భూములు జవనిక వాపదారున నెదిరినట్లయి తోచు నింతులార!" (చతుర్థ.59.ప.) అని పలికెను. సమస్త భూములు తెరతీయగానే అకస్మాత్తుగా ఎదురుపడునట్లుగా కనిపించెనని భావము. అదేవిధంగా చంద్రోదయమును వర్ణిస్తూ... "హరిదంభోరుహలోచనల్గగన....దోచెనా; హరిణాంకాకృతి వొల్చె రేకయి సగంబై బింబమై తూర్పునన్." (చతుర్థ.17.ప.) దిక్కులనెడి స్త్రీలు ఆకాశమను నాట్యరంగమున గల చీకటి తెరను మెల్లమెల్లగా తొలగింప రాత్రియను నటికి వరుసగా కిరీటము, ఫాలభాగము, ముఖము కనిపించెనాయన్నట్లు చంద్రుడు రేఖాకారమై, సగమై, పూర్ణబింబమై తూర్పున ప్రకాశించెనని భావము. పైపద్యం పోతన వామనావతారఘట్టమందలి "రవిబింబంబు పమింప పాత్రమగు ఛత్రంబై శిరోరత్నమై....వటుడుతా బ్రహ్మాండంబు నిండుచున్." పద్యానికి అనుసరణముగా తోచుచున్నది.

వసుచరిత్ర వర్ణనాత్మక ప్రబంధము. దీని యందు రమ్యమైన చతురమైన సంభాషణలు గలవు. ద్వితీయాశ్వాసమందలి వసురాజు - నర్మసచివులు, మంజువాణి - నర్మసచివుల సంభాషణలు తృతీయాశ్వాసమందు ఇంద్ర - వసురాజులు, వసురాజు - గిరికల సంభాషణలు చతుర్థాశ్వాసములో మంజువాణి - వసురాజుల సంభాషణలు మిక్కిలి రమ్యమైన చతురతతో కూడినవిగా భాసిల్లును. “యేమే హేమలతా యటంచు, పని యేమే మాధవీ యంచు.".(చతుర్థ.76.ప.) మున్నగు పద్యాలు

సంభాషణ మయములై నాటకంలోని ప్రవేశికము వలె ఒప్పుచున్నవి. ఈసంభాషణలు ప్రౌఢములై, సరసములై ప్రబంధమందు నాటక వాతావరణమును కల్పిస్తున్నాయి.

నాటకము నాంది పద్యంతో ప్రారంభమై భరతవాక్యంతో ముగుస్తుంది. నాంది ఆశీర్వచనము, నమస్కారము, వస్తు నిర్దేశంతో గాని ఉండవలెను. భరతవాక్యము కూడా మంగళకాంక్షతోడి ఆశీర్వాద రూపాన ఉంటుంది. వసుచరిత్రలోని ప్రథమాశ్వాసంలోని తొలిపద్యము "శ్రీ భూపుత్రి వివాహవేళ నిజమంజీరాగ్ర రత్నస్వలీ....సీతాభామాపతి ప్రోపుతన్ తిరుమలేంద్ర శ్రీమహారాయనిన్." (ప్ర.01.ప.) శ్రీతో ప్రారంభించుట శుభకరము, ఆశీర్వాద పూర్వకము. వసుచరిత్రకారుడు 'శ్రీరామ పదారవింద భజనానందుడు' కావున 'సీతాభామాపతి తిరుమలేంద్ర శ్రీమహారాయనిన్ బ్రోచుగాత 'యని ఆశీర్వదించెను. "మంజీరాగ్రరత్నము" నందలి ప్రతిఫలనము వలన శుక్తిమతి కోలాహలుల కలయిక ద్వారా గిరికా జననము, "శుభక్రమాకలన" పదప్రయోగం వలన వసురాజు కోలాహలుని కాలితో మీటుట సువ్యక్తములై కావ్యార్థ సూచనము కావించెను.

మంజువాణి రత్నపుత్రిక రూపాన్ని విడిచి నిజరూపాన్ని గాంచినపుడు "రఘునందనుని సన్నిధి బ్రభూత చైతన్యయై నిల్చునట్టు పొలతి కరణి రత్నపుబొమ్మ గతి మాని ధృతి పూని క్షితిజునికి జోహారు చేసి నిలిచె"నని (చతుర్థ.108.ప.) వ్రాసెను. సీతారాముల వివాహాన్ని వర్ణించు ఈపద్యం గిరికా వసురాజుల వివాహ మంగళమును కూడా సూచిస్తుంది. చివరనగల "ఆ రాజు విమల విఖ్యాతి చంద్రిక నిచ్చరహి కెక్క జారె జారప్రసంగము....ప్రజలు గాంచిరి భూరి వైభవసమృద్ధి." (షష్ఠ.99.ప.) అను పద్యంలో వసురాజు పాలన యందలి ప్రజల వైభవమును వర్ణించు భరతవాక్యము కలదు. వసుచరిత్రను విన్న శౌనకాదిమునులు ఆనందించిరని, ఇదివిన్న వారందరికీ సుఖసంతోషాలు కలుగునన్న ఫలశ్రుతి తోడి భరతవాక్యముతో వసుచరిత్ర ముగియును.

ఈవిధముగా రామరాజభూషణుడు వసుచరిత్ర ప్రబంధమునందు నాటక రీతులను ప్రవేశపెట్టి 'నాటకాంతంహి సాహిత్యం' అను ఆలంకారిక మతమును నిరూపించుటలో కృతకృత్యుడైనాడు.

పరామర్శ గ్రంథ సూచి :

1. వసుచరిత్రము - గంగాధర పబ్లికేషన్స్, రామమందిరం వీధి, విజయవాడ - 2. ద్వి.ము.1995.
2. భూషణ కిరణావళి-సంకలనము & ప్రచురణ, శ్రీరామరాజభూషణ సాహిత్యపరిషత్తు, భీమవరము, ప్ర.ము.1969.
3. 16వ శతాబ్ది ప్రబంధ సాహిత్యము - UGC జాతీయసదస్సు పరిశోధనవ్యాసాలు, తెలుగు శాఖ, ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం, 2002.
4. వసుచరిత్ర యందలి నాటకరీతులు - ఆచార్య దివాకర్ల వెంకటావధాని వ్యాసము.
5. వసుచరిత్రము - నాటకీయత - ఆచార్య KVR నరసింహం, వసుచరిత్ర పీఠిక -1995.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

# తెలుగు- సంస్కృత వసుచరిత్రలు: అనువాద విధానం

నాయుడు వెంకట దుర్గాభవాని.
పరిశోధక విద్యార్థిని
హైదరాబాదు విశ్వవిద్యాలయం
9676215261

వ్యాస సంగ్రహం:- సంస్కృతం భారతీయ సాహిత్యానికి మూలభాష. తెలుగు సాహిత్యం ఆవిర్భావ కాలంలో సంస్కృత సాహిత్యం ప్రభావం చాలా లోతుగా ప్రతిఫలించింది. మహాభారతం, రామాయణం, పురాణ గ్రంథాలు మొదలైనవి సంస్కృతంలో ఉండటంతో, తెలుగు కవులు వాటిని తమ భాషలోకి అనువదించాల్సిన అవసరం ఏర్పడింది. అందువల్లే నన్నయ ఆంధ్ర మహాభారతాన్ని మనం తెలుగు సాహిత్యానికి ఆది కావ్యంగా భావిస్తాము. తిక్కన, పింగళి సూరన వంటి కవులు సంస్కృత ఇతిహాస–పురాణాలను ఆధారంగా చేసుకుని తెలుగు సాహిత్య సంపదను నిర్మించారు. వీరి రచనల్లో సంస్కృత కవులైన భవభూతి, బాణుడు మొదలైన వారి ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. తెలుగు కవులు సంస్కృత గాంభీర్యం, సుకుమారత వంటి శైలీ లక్షణాలను స్వీకరించి, స్థానిక స్ఫూర్తితో కలిపి ఒక ప్రత్యేక తెలుగు కవితా వైభవాన్ని సృష్టించారు. ఈ విధంగా సంస్కృతం నుంచి తెలుగు సాహిత్యం నిరంతరం ప్రేరణ పొందింది, ఒక వంతెనలా రెండు భాషల మధ్య సాహిత్య సంబంధాన్ని నిర్మించింది.

ఈ ప్రభావం ఒకవైపు తెలుగు సాహిత్యాన్ని అభివృద్ధి చేయగా, మరొకవైపు సంస్కృత సాహిత్యాన్ని తెలుగు వారికి చేరువ చేసింది. భట్టుమూర్తి వసు చరిత్రను తెలుగులో రచించగా, ఆ తరువాత అది సంస్కృతంలోకి అనువదించబడింది. సాధారణంగా సంస్కృతం నుంచి తెలుగు వైపు అనువాదాలు జరిగితే, ఇక్కడ తెలుగు నుంచి సంస్కృతం వైపు జరిగింది. ఇది సంస్కృత–తెలుగు అనువాద సంబంధానికి ఒక విభిన్న ఉదాహరణ. దీని ద్వారా తెలుగు రచన సంస్కృత రూపంలో మరింత వ్యాప్తమైంది. ఒక యుగంలో ఉన్న కవులను, ఇరు రచయితల మధ్య లేదా రెండు రచనల మధ్య తారతమ్యాలను అధ్యయనం చేయాలనుకున్నప్పుడు తులనాత్మక పరిశీలన అవసరం. దీనిలో అనువాదం ప్రముఖ పాత్రను పోషిస్తుంది. ఈ పద్ధతిలో ప్రస్తుతం భట్టుమూర్తి విరచితమైన తెలుగు వసుచరిత్ర మరియు సంస్కృతంలో కాళహస్తికవి వసుచరిత్ర అనువాద విధానాన్ని పరిశీలించడం ఈ వ్యాస ముఖ్య ఉద్దేశం.

కీలక పదాలు: వసుచరిత్ర, భట్టుమూర్తి, కాళహస్తికవి, అనువాదం, సంస్కృతం, శైలి.

పరిచయం: సంస్కృత వసుచరిత్ర పరిష్కరణలో బిరుదురాజు రామరాజుగారి కృషి అపారమైనది. కాళహస్తికవి రచించిన ఈ ప్రబంధం చాలా కాలంగా మాన్యుస్క్రిప్ట్ రూపంలోనే ఉండిపోయింది. ఆ గ్రంథాన్ని వెలికితీయడం, ప్రతులలో తలెత్తిన భేదాలను సవివరంగా పరిశీలించడం, గ్రంథ రచయిత సమయాన్ని, మరియు సాహిత్య పరమైన సందర్భాలను సమగ్రంగా విశదీకరించడం వంటి కఠోర శ్రమ ఆయన చేశారు. ఆయన శ్రమ వలన కాళహస్తి కవి ప్రతిభ సాహిత్య

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


లోకానికి మరింత స్పష్టంగా వ్యక్తమయ్యిందని చెప్పవచ్చు. శ్రీభాష్యం విజయసారథి గారు చేసిన కృషి కూడా విశేషంగా చెప్పుకోదగినది. సంస్కృత వసుచరిత్రలో కనిపించిన దోషాలను సరిచేసి, కొన్ని చోట్ల అనువాద భావం మరింత స్పష్టమయ్యేలా చేసి 'సంస్కృత వసుచరిత్ర సమీక్ష' అనే పేరుతో ముద్రించారు. అనువాదం ఇద్దరి మధ్య కాకుండా ముగ్గురి మధ్య జరుగుతుంది. భిన్న భాషీయులైన ఇద్దరు వ్యక్తులు కలిసినప్పుడు ఒకరి అభిప్రాయాలు మరొకరికి అర్థం కావు. వీరిద్దరి అభిప్రాయాలు తెలిసిన మరో వ్యక్తి ఉండాలి. అందుకే అనువాదం 'త్రిముఖి', భాష 'ద్విముఖి' అంటారు. అనువాదకుని పద సంపద పెరగడం, ఉపమానాల విస్తృతి పెరగడం, ఉత్తమమైన రచనలు అనువదించడం వల్ల సొంతగా రచనలు చేసే స్వభావం అలవడడం, సాధారణ పాఠకుని దృష్టికి అందని అంశం అనువాదకునికి అందడం, అనువాదంలో గ్రహణ శక్తి, విమర్శనాత్మక దృష్టి పెంపొందించడం సాహిత్యానువాద ప్రయోజనాలు. సాహిత్యానువాదాల ద్వారా వెనుకబడిన సాహిత్యంలో కొత్త ప్రక్రియలు ఆవిర్భవిస్తాయి తులనాత్మక అధ్యయనానికి ఉపకరిస్తాయి.

బహు భాషలకూ, జాతులకూ నిలయమైన మన దేశంలో ఒక జాతికి చెందినవారు మరొక జాతి సాహిత్యాన్ని అనువాదాల ద్వారా చదవడం వల్ల ఆయా జాతుల పట్ల సుహృద్భావం కలుగుతుంది. తద్వారా జాతీయ సమైక్యతను సాధించే అవకాశం ఏర్పడుతుంది. "Translation is one of the most potent means of providing us a fresh view on oneness, unity, commonality as well as wonderful diversities which indicate the expensive richness of our literature" (Choudary 1998: 132). ఈ విషయాన్ని బలపరుస్తున్నాయి. కొర్లపాటి శ్రీరామమూర్తి గారు తెలుగు సాహిత్య చరిత్రలో ఆంధ్రీకరణ విధానాన్ని మూడు రకాలుగా పేర్కొన్నారు. 1.స్వతంత్ర పద్ధతి. 2. స్వతంత్రాస్వతంత్ర పద్ధతి. 3. అస్వతంత్ర పద్ధతి. (తెలుగు సాహిత్య చరిత్ర. పేజి:74.) కథానువాదం, భావానువాదం, పదానువాదం అని వీటినే కొందరు చెప్తారు.

కవుల దేశ కాలాదులు: రామరాజభూషణుడు క్రీ.శ. 1510 ప్రాంతంలో జన్మించి 1580 వరకు జీవించాడు. "వసుచరిత్ర కృతి అళియ రామరాయల కాలంలో (1541–1565) రచించబడిందని భావించబడుతుంది. తళ్ళికోట యుద్ధంలో అళియ రామరాయలు మరణించిన తరువాత తిరుమల దేవరాయలు (1555–1571) పాలనలో ఈ కృతికి మరింత ఆదరణ లభించిందని చారిత్రకులు, సాహిత్యవిమర్శకులు అభిప్రాయపడ్డారు."(వసుచరిత్రము,పీఠిక xiv ) వసుచరిత్ర రచన జరిగిన కొద్దికాలానికే దీని వ్యాప్తి విస్తరించి, అనువాదాలు, అనుకరణలు వెలువడ్డాయి. సంస్కృతంలో దీన్ని మొదట అనువదించినవాడు కాళహస్తికవి. తరువాత పదునెనిమిదవ శతాబ్దానికి చెందిన శ్రీధర పేరుసూరి ఈ కథను ఆధారంగా చేసుకొని మధుర మీనాక్షి సుందరేశ్వరుల వివాహ సందర్భంలో ప్రయోగించడానికి వసుమంగళ నాటకాన్ని రచించాడు. బాబనృపాలుడు కూడా వసుచరిత్ర ఆధారంగా మరొక సంస్కృత నాటకాన్ని రచించాడు. ఈ విధంగా వసుచరిత్ర ప్రభావం తెలుగు సాహిత్యానికే కాక, సంస్కృత సాహిత్యంపైన కూడా గాఢంగా పడిందని గ్రహించవచ్చు.

సంస్కృత వసుచరిత్ర అనువాద కర్త కాళహస్తికవి. ఈయన కంచి కామాక్షిదాసుడు అని ప్రతి ఆశ్వాసారంభమున, ఆశ్వాసాంతమున, గద్యములందు స్వయంగా పేర్కొన్నాడు. ఆయన పీఠికలో వరదరాజ గురువులను, విద్యా–మంత్రగురువైన అప్పయ దీక్షితులను స్మరించెను(I- 18, 19).వీరిలో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


అప్పయదీక్షితులు (క్రీ.శ. 1554–1626) ప్రసిద్ధ శైవపండితులుగాను, ఆలంకారికులుగాను, విజయ నగరరాజు రెండవ వీరవేంకటపతిరాయలచే (1586–1614) సత్కారము పొందినవారుగాను ప్రసిద్ధి. కాళహస్తికవి తన గురువుని స్మరించుట, కాళహస్తీశ్వరుని భజించుట వలన కాళహస్తిలో జన్మించి ఉండవచ్చునని బిరుదురాజు రామరాజుగారు భావించారు(వసుచరిత్రము. పీఠిక :xvi). అప్పయ దీక్షితుల కన్న సుమారు ఇరవై సంవత్సరాలు చిన్నవాడైన ఈ కవి, క్రీ.శ.1574 ప్రాంతమున జన్మించి, నలబై నుండి నలబై ఐదు సంవత్సరముల వయస్సులో ఈ అనువాదము రచించి యుండవచ్చు. అందువలన ఈ గ్రంథమును క్రీ.శ. 1614–1619 మధ్యన రాసినట్లు ఊహించారు. అయితే ఆయన తల్లిదండ్రులు, గోత్ర సూత్రములు మొదలైన విషయములు ఎక్కడా ప్రస్తావింప బడలేదు.

అనువాద విధానం:- కాళహస్తికవి వసుచరిత్రను అనువదించినప్పటికీ, తాను మూల గ్రంథాన్ని అనుసరించినట్లు గాని, రామరాజభూషణుడే కర్త అని గాని ఎక్కడా ప్రస్తావించలేదు. పీఠికలో రామరాజభూషణుడు ఆంధ్ర కవిత్వ మహత్త్వాన్ని వివరించిన భాగాన్ని మాత్రమే అనువదించి, దానిని అనువాదమని గాని, అనుకరణమని గాని పేర్కొనకపోవడం వలన ఒక స్పష్టత లోపించింది. అలాగే, రామరాజభూషణుడు వర్ణించిన వంశావళిని పూర్తిగా వదిలిపెట్టి, దేవతాస్తోత్రాలు, విస్తృతమైన ప్రార్థనల భాగాన్ని మాత్రం అనువదించాడు. అయితే, మిగతా గ్రంథ భాగాలు మూలకృతికి అనువాదంగానే ఉన్నాయి. తెలుగు వసుచరిత్రలా ఆరు ఆశ్వాసాలుగా విభజించబడ్డాయి. కాళహస్తికవి యథాశక్తిగా రామరాజభూషణుడి వ్యంగ్యమర్యాదలు, శ్లేష చమత్కారాలు, శబ్దాలంకారాలను ప్రతిబింబించడానికి శ్రమించి, పద్యాలలో యమకాది అలంకారాలను, గద్యాలలో చక్కని శైలిని చూపించాడు. కానీ, కేవలం తెలుగు భాషకు ప్రత్యేకమైన కొన్ని ఛందోరూపాలను ఆయన పూర్తిగా ప్రతిరూపించలేకపోయాడు. అయినప్పటికీ కాళహస్తికవి వసుచరిత్రను స్వతంత్ర పద్ధతిలో అనువదించి చాలా వరకు సఫలుడయ్యాడని చెప్పవచ్చు. ఈ పద్ధతిలో యథామూలం, మూల సంక్షేపణం, మూల విస్తరణం, అన్యథా ప్రకల్పనం, మూల త్యాగం, అమూలకత అనేవి అంతర్భాగాలుగా ఉంటాయి.

యథామూలం: మూలగ్రంథాన్ని యథాతథంగా, ఎటువంటి మార్పులు చేయకుండా అనువదించడాన్ని యథామూలకత అంటారు .అంటే రచయిత వాడిన పదాలు, భావాలు, అలంకారాలు, క్రమం అన్నీ సాధ్యమైనంత వరకు మూలగ్రంథానికి అనుగుణంగా ఉండాలి. ఇటువంటి యథామూల అనువాదం వలన పాఠకుడు అసలు రచయిత ఉద్దేశాన్ని సరిగ్గా గ్రహించగలడు. కాళహస్తికవి అనువదించే క్రమంలో కొన్ని సందర్భాల్లో యథామూలాన్ని పాటించాడు.

మూలం: హరిముఖ హరిదీశానులు, హరిహయ సామజ విమాన హరిహరిణాక్షీడీ
హరిముఖముఖులును దోఁపఁగ, హరిహరి యంబరము చిత్రమై విలసిల్లెన్. (V-4)

అనువాదం: హరిముఖహరిదధిపతయో హరిగజనానావిమానహరిహరిణాక్ష్యః ।
హరివదనాశ్చ తదానీం హరిపదమతిచత్రురంబరం చిత్రమ్ ।। (V-4)

తెలుగులో గరుత్మంతుడు, లక్ష్మీ దేవి, ఇతర దేవతలు అందరూ కలిసి భగవంతుని పాదాన్ని చేరుకోవడం, ఆ దివ్య సమూహమంతా చేరడంతో ఆకాశమంతా వివిధ వర్ణాలతో అలంకరించ

బడినట్టుగా ప్రకాశించింది అని కవి వర్ణించాడు. మూలంలో కవి నాలుగు పాదములలోనూ హరి అని ఉపయోగించాడు. అనువాదకుడు కూడా నాలుగు పాదాల్లోనూ హరి శబ్దాన్ని ఉపయోగించడం మాత్రమే కాకుండా మూల శ్లోకానికి ఎటువంటి మార్పులు చేయలేదు. కాళహస్తికవి అనువాదంలో యధామూలకత ఈ శ్లోకం ద్వారా స్పష్టమవుతుంది.

మూలసంక్షేపణం: మూలగ్రంథములోని విస్తారమైన విషయాన్ని కుదించి, దాని ప్రధాన భావసారాన్ని మాత్రమే చెప్పడాన్ని మూలసంక్షేపణం అంటారు. ఇది గద్యగ్రంథమా, పద్యగ్రంథమా అన్నది ప్రాధాన్యం కాదు. ఎక్కడైతే అలంకారాలు, యమకాలు, శ్లేషలు వంటి శైలీ విశేషాలు అధికంగా ఉంటాయో అక్కడ అవన్నీ వదిలి కేవలం ప్రధాన అంశం మాత్రమే తీసుకొని సంక్షిప్తంగా వ్రాయడం. ఉదాహరణకు ఒక పద్యంలో అనేక శబ్దాలంకారాలు, వ్యంగ్యాలు ఉన్నా, మూలసంక్షేపణంలో వాటిని తీసివేసి, ఆ పద్యము మూలార్థం ఒక చిన్న గద్యవాక్యములో చెప్పవచ్చు.

మూలం: సీ.వైణికవల్లకీ,శ్రేణి నిముల మీఱె గాయక గాంధర్వ గమక రేఖ
గాంధర్వగమక రేఖఁ బరాహతము చేసె వాంశికవంశికా వైభవంబు
వాంశికవంశి కావైభవం బెగ నూఁదెఁ దాళీ కాధరకర తాళగరిమ
కరతాళగరిమంబు కంచుమించుగ నొత్తె నానద్ధచటులతూర్యవ్రజంబు
తే.చటులతూర్యవ్రజము నంటఁ జర చెఁ బరిణ
యాగతదిగంతనృపతినా గాశ్వరథప
దాతికోలాహలంబు రోదసి నఖండ
మగుచు నాదాత్మక బ్రహ్మ మతిశయిల్ల, (V-69)

అనువాదం: చంచద్వీణావంశవాద్యచతురంగాదినిస్వనైః ।
నాదాత్మకబ్రహ్మమయం నగరం తత్తదాభవత్ ।। (V-69)

ఈ పద్యం మొత్తం ఒక సంగీత సమ్మేళనంను వర్ణిస్తుంది. వీణతంతులు మ్రోగగా, గాయకుల గానరాగాలు, గాంధర్వుల గమకాలు కలుస్తాయి. వాటికి తోడుగా మురళీ మాధుర్యం వినిపిస్తుంది. దీనితోపాటు మృదంగం కరతాళాల గంభీర తాళాలు సమన్వయమై మ్రోగుతాయి. ఈ వాద్యాలన్నీ కలిసి ఒక అద్భుతమైన శబ్ద కోలాహలాన్ని సృష్టించి అది యాగవేదిక చుట్టూ ఉన్న దిక్కులన్నింటికీ వ్యాపిస్తుంది. చివరికి ఆ నాదం ఆకాశమంతా నింపి నాద బ్రహ్మగా ప్రతిధ్వనిస్తుంది. అంటే ఈ పద్యం సంగీత సమ్మేళన మహిమను నాద బ్రహ్మ స్వరూపమని ప్రతిపాదిస్తుంది. అనువాదంలో మ్రోగుతున్న వీణలు, మురళీనాదాలు, చతురంగాది వాద్యముల శబ్దాలతో ఆ నగరం నాద బ్రహ్మమయమై మారింది అని అనువదించాడు. తెలుగులో వాద్యాల వర్ణన వివరంగా ఉంటే సంస్కృతంలో సంక్షిప్తంగా వీణ, మురళీ, చతురంగ వాద్యాలు అని చెబుతూ చివరికి నాద బ్రహ్మమయం అని తీర్మానించాడు. ఈ శ్లోకం మూల సంక్షేపణానికి మంచి ఉదాహరణ.

మూల విస్తరణం: మూలగ్రంథములో ఉన్న సంక్షిప్తమైన విషయాన్ని విస్తారంగా, వివరంగా చెప్పడం. అంటే, మూలపాఠంలో సంక్షిప్తంగా చెప్పిన భావాన్ని అనువాదకుడు విస్తరింపజేసి, స్పష్టతతో, ఉదాహరణలతో, వివరణలతో సమగ్రంగా అందించడం. ఇది అనువాదకుని స్వతంత్ర పద్ధతిలో భాగమై, భావాన్ని స్పష్టంగా రసవత్తరంగా చెప్పడానికి ఉపయోగపడుతుంది. మూల

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


విస్తరణం అనేది మూలపాఠానికి ద్రోహం చేయకుండా, అదే భావాన్ని విస్తృత రూపంలో చెప్పడానికి ఉపయోగపడుతుంది.

మూలం: అవనీభర్తవినూతనాతనుపతా కాలోకసంప్రేక్షణీ
యవిలాసంబు గజాధి రాజగమనో వారంబుఁ గాశ్మీరప
త్ర విచిత్రంబుఁ దటిద్విభాసిరుచి యా తద్వాహినీజాతవై
భవముక లో వెలిఁ గాంచుచుం జనియె సంపత్పేటికి వీటికిన్.(III-91)

అనువాదం: అతనునవపతాకాలోకమాగాత్పురీం స్వాం
కరివరగతిరమ్యం కాంతకాశ్మీరపత్నమ్।
తటిదధికవిభా సిద్యోతితద్వాహినీభూ-
విభవమథ స పశ్యన్ విస్మితోऽతర్పుహిశ్చ॥ (III-91)

వసురాజు కొత్త వస్త్రాలు ధరించి ప్రకాశిస్తున్నాడు. ఈ అలంకరణ మహోత్సవపు శోభను కలిగిస్తుంది. రాజు కూర్చున్న ఏనుగు మీద ఉన్న కవచాలు, కప్పిన వస్త్రాలు అన్నీ చూడడానికి మనోహరంగా, వైభవంతంగా ఉన్నాయి. ఆ గజవాహన శోభ వల్ల చుట్టూ ఉన్న ప్రాంతమంతా వైభవంతో నిండిపోయింది అని తెలుగు కవి వర్ణించాడు. రాజు ఏనుగు పై కూర్చుని కాశ్మీర వస్త్రాలు ధరించి తన రాజధానిలోకి ప్రవేశించాడు. కొత్త పతాకాలతో పట్టణమంతా అలంకరించబడి మెరుపు కంటే ఎక్కువ ప్రకాశంతో వెలుగుతుంది. రాజు వెనక వచ్చిన సైన్యం, వాహనాలు, పరివారం అంతా ఆ శోభలో మునిగిపోయాయి. ఈ వైభవాన్ని చూసి రాజు ఆనందించాడు. అని సంస్కృతంలో అనువదించే క్రమంలో కవి మూల విస్తరణ చేశాడు.

అన్యథా ప్రకల్పనం: మూలగ్రంథంలో ఉన్న భావాన్ని అనువదించకుండా, కొంచెం భిన్నంగా, కొత్త ఊహతో లేదా భిన్న రీతిలో పునర్నిర్మించి చూపించడం. అంటే మూలంలో ఉన్న విషయానికి దూరం కాకుండా, దాన్ని ఆధారాన్ని తీసుకుని, అనువాదకుడు తన సృజనాత్మకతను జోడించి వేరే రూపంలో చెప్పడం.

మూలం: అతివలు ద్రిప్పునారతుల యట్ల మనంబు భ్రమింపఁ గుంభినీ
పతి జలకంబువేళ యని భామలు దెల్పఁగ బళ్లేరంబు వె
ట్టితి మని తొయ్యలు ల్పడిబర్డి నడతేర ననాస్థతో యథో
చితవిధు లాచరించి పువు సెజ్జకు నొయ్యన మేరు దార్చుచున్. (III-93)

అనువాదం: తారానాథముఖీవివర్తితమణీనీరాజనాభాజనా
కారాతిభ్రమదాశయోऽథ తరుణీవారాతిపారాదాత్।
నీరామర్శనభోజనాద్యభినయన్ దారాదికానాస్థయా
రారాజత్సుమనోనవీనశయనం మారాతురః ప్రాప సః॥(III-93)

సుందరమైన స్త్రీలు స్నానం చేస్తూ, ఒకరిపై ఒకరు నీళ్ళు చల్లుతూ, ఆటలాడుతూ, మునిగి పడుతూ, లేస్తూ ఆడుతు యథావిధిగా ఆడతూ, నియమాలను పాటిస్తూ పుష్పాల వంటి శరీరాల సౌందార్యాన్ని వెలికి తెచ్చారు అని తెలుగు కవి వర్ణించారు. మన్మథాన్ని బాధతో ఉన్నవాడు, తన భార్యలతో కలిసి నీటిలో ఆడుతూ, వినోద క్రీడలను నటిస్తూ పుష్పాలతో నిండి ఉన్న ఆ శయనంపై

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


విశ్రాంతి తీసుకుంటున్నాడు.. అతని చుట్టూ యౌవన స్త్రీల సౌందర్య సమూహం వెలిగింది. వారి ఆభరణాల కాంతులు దీపారాధన కాంతుల వలె మెరిసాయి. అందువల్ల అతను ఆ దివ్య కాంతుల మధ్యలో మహోన్నతంగా ప్రకాశించాడు అని అనువాదకుడు అన్యథా ప్రకల్పనం చేశాడు.

మూల త్యాగం: మూలగ్రంథంలోని కొన్ని పద్యాలను, శ్లోకాలను లేదా విషయాలను పూర్తిగా విడిచి పెట్టడం, అంటే అనువాదంలో చేర్చకపోవడాన్ని మూలత్యాగం అంటారు.

మూలం: మానవనాథుఁ డయ్యమృత మౌక్తికహారము పేరురంబునం
బూనె నగాత్మ జాపృథుసమున్న తవృత్తకుచోపగూహన
శ్రీనిరవద్యవైభవము చెంతకుఁ దెచ్చిన భాగ్యవర్ణసం
తానము తద్భుజాంతరమునం బ్రకటం బయి తోఁచెనో యనన్. (V-90)

పర్వతరాజు కుమార్తె (పార్వతి దేవి) తన విస్తారమైన సుందరమైన వక్షోజాలపై ముత్యాలహారం ధరించింది. ఆహారం ఆమె నిరవద్యమైన వైభవానికి మరింత కాంతిని చేకూర్చింది. ఆమె భుజాల మధ్యలో మెరుస్తున్న ఆ ముత్యాల హారం వెలుగులు వెదజల్లుతూ, అద్భుతమైన భాగ్య వర్ణవైభవం ప్రసరించినట్లుగా కనిపించింది. ఈ పద్యాన్ని కాళహస్తికవి పూర్తిగా విడిచిపెట్టాడు.

అమూలకత: మూలగ్రంథంలో లేని విషయాన్ని అనువాదకుడు తనంతట తానే కల్పించి చేర్చడం. అనువాదకుని సృజనాత్మక స్వేచ్ఛ వల్ల, కథను మరింత రసవత్తరంగా, సంపూర్ణంగా చేయడానికి కొన్ని భాగాలను చేర్చడాన్ని అమూలకత అంటారు.

మూలం: సీ.తరుణార్కకబళనోద్ధతిఁ జూప నెవ్వాడు రుచులచే ఫలమోహ రుచులచేత
సకలంక రామముద్రికఁ బూనె నెవ్వాఁడు శయముచే హృత్కు కేశయము చేత
మున్నీరుఁ బల్వలంబుగ దాఁటె నెవ్వాడు జవముచే గుణగణార్ణవము చేత
నక్షశిక్షాప్రౌఢి నలరారె నెవ్వాఁడు రణముచే నియమధా రణము చేత
తే. ధరణీ నెవ్వాఁడు దానవ ద్విరదదళన
విహృతిఁ దన కేసరికిశోర వృత్తిఁ దెలిపె
నతని మత్కావ్యభవ్యవాగమృతఘటన
మంజులస్వాంతు హనుమంతు మదిఁ దలంతు. (I-8)

అనువాదం: అథ నిరతిశయశైశవ ఏవ యో మహనీయో రుచిభిః ఫలమోహురుచిభిశ్వ
తరుణతరణికబలనసముద్ధతిం దర్శయామాస, యో వా శయే హృత్కుశేశయే
చ రమ్యరామముద్రికాముపాహ, యో వా జవేన గుణగణార్ణవేన చ
పల్వలమివ పయోధిం తతార, యో వా రణేన నియమధారణేన
చ మహాక్షశిక్షావిచక్షణతయా రరాజ, యో వా దానవద్విరదదలన
విహరణేన నిజకేసరికిశోరవృత్తి ప్రకటయామాస తాదృశమహితమహిమ
వంతమంతరంగే సంతతం చింతయామి ధీమంతం మృదుస్వాంత యశోవంతం
హనుమంతమ్। (I-8) హనుమంతుడు చిన్న వయసులోనే సూర్యకాంతిలా తేజస్సు చూపాడు. సముద్రాన్ని దాటి సీతను కనుగొన్నాడు. రాక్షసులను సంహరించి రామునికి విజయ లంకను అందిచాడు. శత్రువులను సింహపు పిల్లల ఆటలాగే సులభంగా సంహరించాడు అని

International Journal of Multidisciplinary Educational Research
ISSN:2277-7881(Print); Impact Factor :9.014(2025); IC Value:5.16; ISI Value:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


తెలుగు కవి వర్ణించాడు. అనువాదకుడు వీటితో పాటు చివరి పాదంలో జ్ఞానవంతుడు, మృదువైన చిరునవ్వు, కీర్తి కలిగిన హనుమంతున్ని నేను నిత్యం ధ్యానిస్తాను. అని మూలంలో లేని విశేషణాలను ఉపయోగించాడు.

ముగింపు: దీర్ఘ సమాస రహితంగా, సరస పద సమన్వితంగా ఉండడాన్ని మాధుర్య శైలి అంటారు. కఠినమైన పరుషాక్షరాలు, దీర్ఘ సమాసాలు, శబ్ద కాఠిన్యం లేకపోవడం, వైదర్భి రీతి లక్షణాలు. ఈ లక్షణాలన్నీ కాళహస్తి కవి అనువాదంలో కనబడతాయి. కాబట్టి వీరి శైలిని "మాధుర్య శైలీయుక్తాః వైదర్భీ రీతిః" (మధుర శైలితో కూడిన వైదర్భీ రీతిలో అనువదించారు) అని చెప్పవచ్చు. కాని సందర్భానుసారం గౌఢీ రీతిని కూడా కొన్నిచోట్ల ఉపయోగించారు. అలాగే తెలుగు పద్యంలో వలె యతిప్రాసలను ఉపయోగించడం వలన (ఉదా:I-81,109) కాళహస్తికవి తెలుగు ప్రాంతానికి చెందినవాడు అని స్పష్టమవుతుంది.

తెలుగు ప్రబంధానికి మెరుగులు దిద్దుతూ, కొత్త వర్ణనలు జోడిస్తూ కాళహస్తికవి చేసిన స్వతంత్రానువాదం, అనువాదాన్ని సేకరించి పరిష్కరించిన బిరుదురాజు రామరాజుగారి ప్రయత్నం అత్యంత ప్రశంసనీయం.

ఆధార గ్రంథాలు:

1.Choudary,indranath.1992. "Role of translation in comparative literature".in *comparative Indian literature: some perspectives*. sterling publishers: new delhi.

2. అక్కిరెడ్డి, యస్. 1989. *అనువాద సిద్ధాంతాలు*. సమత పబ్లికేషన్స్: హైదరాబాదు.

3. కాళహస్తికవి.1965. *వసుచరిత్రము* (పరిష్కరణ: బి. రామరాజు).రత్నం ప్రెస్ : హైదరాబాదు.

4.నాగయ్య,జి.2021. *తెలుగు సాహిత్యసమీక్ష (సంపుటము)* నవ్య పరిశోధక ప్రచురణలు, హైదరాబాదు.

5. రామరాజభూషణుడు. 2013. *వసు చరిత్రము*. ఎమెస్కో ప్రచురణలు, విజయవాడ.

6. రామరాజభూషణుడు. 2013. *కావ్యాలంకార సంగ్రహము*. ఎమెస్కో ప్రచురణలు, హైదరాబాదు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

## భట్టుమూర్తి వసుచరిత్ర - వర్ణనా నైపుణ్యము

డా. బూర్గుల స్వరూప
సహ ఆచార్యులు
యం.వి.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వ),
మహబూబ్ నగర్, 9000 98 2008

"శతలేఖిని పద్య సంధాన ధౌరేయు, ఘటికా శత గ్రంథ కారణదుర్య,
నశు ప్రబంధ బంధభిజ్ఞు, నోష్ఠ్య ని, రోష్ఠ్య జ్ఞ నాచన జిహ్వక్తి వీపును,
దత్సమ భాష వితాన జ్ఞ , బహుపద్య, సాధిత వ్యస్తాక్షరీ ధురీణు,
నేకసంధోదిత శ్లోకభాషా కృత్య, చతురు నోష్ఠ్య నిరోష్ఠ్య సంకరజ్ఞు, అమిత యమకాశుధీ ప్రబంధాంక"

భట్టుమూర్తి ఇంటి పేరు "ప్రబంధాంక" వారు ప్రబంధాలను గానం చేయడం వారి వృత్తి కావున వారికీ భట్టుపల్లి అనే గ్రామాన్ని అగ్రహారంగా ఇచ్చినారు. వీరిది బట్టురాజు కులం కావడం వలన భట్టుమూర్తి అయినాడు. తన విద్వత్తుతో అళియరామరాయల ఆస్థానానికి భూషణమై వెలిగినందు వల్ల రామరాజభూషణుడుగా ప్రసిద్ధి కెక్కాడు. రామరాజభూషణుడు అల్లసాని పెద్దన గారి శిష్యరికం చేసినట్లు ఆధారాలున్నాయి. అంతేకాదు ప్రాచీన సంస్కృతాంధ్ర రచనలన్నిటిని కాచివడబోసిన పండిత కవి భట్టుమూర్తి.

కథ కౌశలం: నన్నయ భారతంలోని గోరంత కథను కొండంత కావ్య శోభతో వసుచరిత్రగా తీర్చిదిద్దిన కవి రామరాజభూషణుడు . దీనిలో కథ కంటే వర్ణన సొగసు ఎక్కువ. ఈ కథలో వసురాజు గిరికల వివాహమే ఈ కావ్య కథాంశం. కథ లేకుండా కావ్యాన్ని ఎలా నడిపించవచ్చో చూపించిన కవి మన భట్టుమూర్తి. వసురాజు రాజ్యము నందు శుక్తిమతి అను నది కలదు. ఆమె ప్రతి రోజు చెలులతో కలసి బ్రహ్మ కొలువుకు వెళ్ళుతూ ఉంటుంది. ఆమెను ఒకనాడు హిమవంతుని పుత్రుడైన కోలాహలుడు చూస్తాడు. అతడు కాముకుడై ఆమెకు వద్దకు వచ్చి ఆమెను కోరగా శుక్తమతి అందుకు అంగీకరించదు. అప్పడతడు ఆమెను బలాత్కరించగా జలోపప్లవంబై నివాసములు కోల్పోయిన ప్రజలు రాజు వద్దకు వెళ్ళి ఒక ఆవిడ వచ్చి నదిని నిరోధించిన విషయమును తెలుపుదురు. అప్పుడా వసురాజు ఆ కొలహలుని తన పాదనముతో మీటగా అది దూరమున ఎగిరి దాని తీరముననే పడును. వసురాజు చేసిన ఈ శైల మధనమునకు ఇంద్రుడు సంతోషించి అష్టదిక్పాలురతో వచ్చి అతనికి విమానమునిచ్చి మా పురమునకు వచ్చి పోవుచుండుమని ప్రార్థిస్తాడు. కోలాహలుని వలన శుక్తిమతికి గర్భమై ఒక శుభముహూర్తమున గిరికయును బాలిక వసుపాదుడను కుమారుడు జన్మిస్తాడు. ఆ గిరిక అల్లారుముద్దుగా పెరిగి క్రమంగా సకల విద్యలు నేర్చినది ఆమెయే ఈమె అని మంజువాణి గిరిక వృత్తాంతమును వెల్లడిస్తుంది. ఈ విధంగా కథలో పాత్ర చిత్రణకు అనుగుణంగా రసవత్తరంగా పద్య రచన చేశారు భట్టుమూర్తి .

వర్ణన నైపుణ్యం: రామరాజభూషణడు సీసపద్యములను వ్రాయడంలో బహునేర్పరి. శ్రీనాథుడు వ్రాసెడి సీసపద్యములు వేరు. ఇతని సీస పద్యరచన వేరు. ఇతని సీసపద్యరచన

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


Cover Page

కదను త్రొక్కుతూ ఉంటుంది. వృత్యను ప్రాసము, యమకము ఈ పద్యములందు కనిపిస్తుంది. వృత్యనుప్రాసమంటే వచ్చిన అక్షరమే పలుమార్లు వచ్చుట. యమకము అంటే- రెండుగాని అంతకంటె మించిన అక్షరములు మాటిమాటికి రావడం. ఉదాహరణకు వసుచరిత్ర ప్రథమ ఆశ్వాసంలో వసంత ఋతు వర్ణన “లలనా జనాపాంగ వలనా వసదనంగ,” పద్యం కన్పిస్తుంది.

ఆ వసంత కాలంలో కోకిలలు కూసినవి, చిత్రవిచిత్రములుగా కూసినవి, పుష్పాలు రాలినవి. పూలలో తేనెలు జాలువారినవి. ఈ సన్నివేశాన్ని వర్ణిస్తూ-

“ఏపారు పొదరిండ్ల నాపాటలాశోక, దీపార్చి కనకఁ గలాపమరసె

సాలవలులు దాటియేలా లాతాహర, బాలాతతిప రాగపటములూడ్చె” అంటూ వసంత ఋతువు వైభవాన్ని వనపాలురు రాజును కీర్తించిన విధం అద్వితీయంగా కనిపిస్తుంది.

“ఇమ్ములై మరుహరమ్ములై పాతలుండ, బూంజలికలు వేరె పూనసలను

తెప్పలై నెత్తావికుప్పలై వుచ్చాళ్ళు, రులగంచవోడి త్రోవజిలుకవలదు

సారమై హిమజలాసారమై పూదేనె, నెరయ గేళా కూలి నింపవలదు

మొత్తమై మారుతాయత్తమై గంబూర, మెగయ వితానముల్ బిగియవలదు” అంటూ వన సందర్శన కొరకు రాజును ఆహ్వానించడం, ప్రభువు వస్తున్నాడని వనాన్ని అలంకరించిన విధానం కనిపిస్తుంది. ఒక విశృంఖలుడు, విలాసవంతుడు, ధనవంతుని కొడుకుగా కోలాహలుని రూపవర్ణన చేస్తాడు. “సుమనోధభాసుర సుభోగతి వాడు, ఘనసారాతిలకవాసనల వాడు,

ఘనసంకుమద సాంద్ర గంధభాగమువాడు, నవపద్మరాగతంతముల వాడు,

కలితోపకంఠ నక్షత్రమాలిక వాడు, హరిచందనచ్ఛాయ నమరువాడు,

తపనీయమేఖల ధాళధళానము వాడు, మణిపాదవయల ధామంబు వాడ,

నర్ఘ్య రత్నావళీ విచిత్రాంబరాభి, రామ శృంగారముల వాడు,హైమ గర్భ గేషముల కేగువాడు” అంటూ అంత్య ప్రాసలతో అచ్చమైన ఒక విలాస పురుషుడి రూపాన్ని మన కళ్ళ యెదుట సాక్షాత్కారింపజేస్తాడు. ఈ కావ్యము ఒక మయసభ వంటిదని చెప్పబడింది. నాల్గో ఆశ్వాసంలో మంజువాణి వసురాజు భవనమును చూచినప్పుడు ఆమె చేత ఇలా వర్ణింపజేస్తాడు.

“ఒక వంక నిర్మలోదకశంక సంకు చ, త్వరిధాన నైరిత్తఁ చాణ దలతు

నొకచోట విఘటితోరుకవాట గృహవాట, మనిమిన్నకయ తూటిచనఁదలందు” ఈ విధంగా తన వర్ణన నైపుణ్యం రామరాజభూషణుడు సీసపద్యములను వ్రాయడంలో బహు నేర్పరి అని చెప్పడంలో ఎలాంటి సందేహము లేదు.

ముగింపు: ఈ విధముగా వర్ణన చాతుర్యము చేతను శ్లేష ధ్వని చాతుర్యము చేతను అలంకార విన్యాసమూ చేతను భాష ప్రౌఢిమ చేతను కవితా నైపుణ్యమును ప్రదర్శించిన రామరాజభూషణుని వసుచరిత్రలోని ప్రతి పద్యము రసవంతము, ప్రతి శబ్దము అర్థవంతము . తెలుగు సాహిత్యమునకు ఒక అమూల్య మణిహారము వంటిది.

ఆధార గ్రంథాలు :

1. వసుచరిత్ర – రామరాజభూషణుడు
2. తెలుగు సాహిత్య సమీక్షా - జి. నాగయ్య

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

## వసుచరిత్ర కథా స్వారస్యం

డా|| దండెబోయిన పార్వతీదేవి
తెలుగు ఉపన్యాసకురాలు,
ప్రభుత్వ ఉన్నత విద్య అధ్యయన సంస్థ,
కర్నూలు, 94408 34017

తెలుగులోని పంచ మహాకావ్యాలలో వసుచరిత్ర ఒకటి పేరెన్నిక కన్నది. ఈ కావ్యాన్ని ప్రబంధ పఠనరచనా దురంధరుడయిన రామరాజు భూషణుడు రచించాడు. ప్రబంధ కావ్యకళను విలువను పెంచి పద్యం యొక్క మాధుర్యాన్ని చవిచూపాడు. కథా సంవిధాన నైపుణ్యములో వర్ణనలు, రచనాశైలిలో ఎందరికో మార్గదర్శకుడయ్యాడు. పూర్వకవుల రచనల పట్ల విశేష విశ్లేషణ కలిగిన వాడు. వారి విశేషసామర్థ్యం ఎరిగిన వాడు. ఈ కవి పూర్వకవుల ప్రతిభా పాండిత్యాలను ఒంట వట్టించుకున్నాడు. అయితే వాటిని అనుసరించడం కాకుండా వాటి ద్వారా తన రచనకు మంచి ఒరవడిని ఏర్పరచుకున్నవాడు. ఇలా ప్రబంధయుగంలో చెప్పుకోదగ్గ మార్పు తీసుకువచ్చినవాడు శుభమూర్తి. "భావం బెక్కడ లేక, వృత్త నియమాపాయంబుఁ జింతింప, కెం
దే వర్తించి, పదార్థ వంచనలచే దీపించి, మూర్ఖళి సం
భావింపం గుకవిప్రణీతకృతిం సామాన్యాకృతిం బూని పై
పై వన్నెల్ పచరింప, దానిఁ దిలకింపంబోరు ధీరోత్తముల్" అని సామాన్యమైన కవిత్వాన్ని పండితోత్తములు మెచ్చరని రామరాజభూషణుడు తన వసుచరిత్రలో స్పష్టం చేశాడు. తాను రసోచిత చమత్క్రియాకల్ప భవ్యముగా కావ్యాన్ని రచిస్తానని స్వయంగా చెప్పుకున్నాడు. అంతేకాదు, "కేవలకల్పనాకథలు కృత్రిమరత్నము" వంటి పద్యంలో జాతిరత్నముల వంటి కావ్యాలు అందరూ మెచ్చదగ్గవని తాను అలాంటి కావ్యం రాస్తానని ప్రతిన బూనిన పండితోత్తముడు శుభమూర్తి.

కథ విషయంలో తన పూర్వకవులయిన పెద్దనాదుల కంటే రామరాజభూషణుడు చాలా స్వేచ్ఛగా కథను నడిపాడు. కేవలం కల్పిత కథకు ఆయన వెళ్ళలేదు. మహాభారత కథలోని ఒక చిన్న కథను తీసుకున్నాడు. ఉపరిచర వస్తువు వృత్తాంతాన్ని అనేక చమత్కారాలతో కల్పనలతో వసుచరిత్రగా ఆరు ఆశ్వాసాల మిశ్ర ప్రబంధంగా రచించాడు. సాధారణంగా ప్రబంధంలో ఉన్న అష్టాదశ వర్ణనలు వాటితో పాటు అద్భుత శ్లేషక్తులతో వ్యంగ వైభవంగా కావ్యాన్ని కూర్చాడు. వసుచరిత్రకు ఆంధ్ర పంచ మహా కావ్యాలలో చోటును కల్పించాడు. మనుచరిత్ర ప్రక్కన నిలపాడు..
"నను శ్రీరామ పదార వింద భజనానందున్, జగత్రాణనం
దనకారుణ్య కటాక్షలబ్ధ కవితా ధారా సుధారాశిసం
జనితైకైక దిన ప్రబంధ ఘటికాసద్యశ్మత" గ్రంథ కల్పను, సంగీత కళా రహస్యనిధిఁ బిల్వంబంచి పల్కెనీ గృవన్" (వ.చ. అవ:ప. 16) సంగీత రహస్య కళానిధిగా పేరు పొందిన రామరాజు భూషణుడు శతలేఖిని పద్యసంధాన ధౌరేయత కలవారు. వారిప్రతిపద్యంలో రసమాధుర్యమే. ఆరుద్రగారు సమగ్రాంధ్ర సాహిత్యంలో చెప్పినట్లు రామరాజ భూషణుడు బాణుడి వేగం, భవభూతి సుకుమారము, మాఘుడి చల్లదనం, దండి సమత, మయూరుని సువర్ణకలనం, చోరుడు అనే కవి అర్ధ సంగ్రహం,

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page


మురారి నేర్పు, సోముని ప్రసాద గుణం, తిక్కన నియమం, భాస్కరుని సన్మార్గ ఘటన, శ్రీనాధుని పద ప్రసిద్ధ ధారాశుద్ధి. అమరేశ్వరుని సహస్ర ముఖదృష్టి ఇన్నిటిని ఆపోశనం పట్టాడు. కవిత్వ విద్యలో ఆరితేరిన వాడని పేరొందాడు. ఈ విషయాన్ని బట్టి చూస్తే మనం వసుచరిత్ర కథాస్వారస్యాన్ని చెప్పుకునేటప్పుడు తక్కువ చేసి చెప్పటానికి వీలులేదని గమనించవలసింది. మనుచరిత్రతో మన ఆంధ్ర సాహిత్యంలో ప్రబంధాలకు ఒక విశిష్టత చేకూరింది. అదే దారిలో వసుచరిత్ర కావ్యం ప్రబంధ కావ్యకళను పరాకాష్ట స్థాయికి చేర్చిందని విమర్శకుల అభిప్రాయం. మనుచరిత్ర- వసుచరిత్రలు ప్రబంధాకాశాన వెలసిన ప్రాతః మధ్యాహ్న సూర్యులతో సమానమై వెలుగొందుచు తర్వాత ప్రబంధ కవులకు మార్గం చూపాయి" అని శ్రీవజ్ఝల చిన సీతారామశాస్త్రి గారు వసుచరిత్ర విమర్శనము అనే తన గ్రంథంలో పేర్కొంటారు. వారి పరిశీలనలో రామరాజ భూషణుడు పండితులందరూ మెచ్చిన కవి ప్రబంధ సాహిత్య ధోరణిని సరికొత్తగా వెలిగించిన రవి.

వసు చరిత్ర కావ్య కథాంశాన్ని పరిశీలిద్దాం. తెలుగు సాహిత్యంలో కథకు విశేషమైన స్థానం ఉంది. ఆదరణ ఉంది. ఇతిహాసాల కాలం నుండి మనం గమనిస్తే కథ అనేది ఒక సందేశాత్మకమైనదిగా, అపూర్వమైనదిగా, చక్కటి పరివర్తన తీసుకువచ్చేదిగా నన్నయాదుల కాలాన్ని బట్టి తెలుస్తుంది. కథ మొత్తం కావ్యానికి ఒక ఆయువుపట్టుగా నడిచింది. దాని చుట్టూ రసపోషణ కోసం పాత్రచిత్రణ కోసం రసపోషణకు వర్ణనలు అనేక కథా కల్పనలను కావించుకొనుట సుఖాంతం కావడం తర్వాత కాలంలో అవసరమైంది. అదే ప్రబంధ యుగానికి దారితీసింది. అందువల్లనే వసుచరిత్రలోని కథ మహాభారతం నుండి తీసుకోబడినదైనా కవి కల్పిత కథా సంఘటనలు కావ్యాన్ని కొత్తదిగా చేసి చూపించాయి. కథను గమనించినట్లయితే ఇందులో ప్రధానంగా ఆరు ఆశ్వాసాలను చూస్తాం. మహాభారతంలోని ఆదిపర్వంలో ఉపరిచరవసువు. (వ్యాసుని మాతామహుడు) ఇందులో కథానాయకుడు. శుక్తిమతి కోలాహలుల కుమార్తె గిరిక ఇందులో నాయిక. గిరిక వసురాజుల కలయిక వివాహము వీటితో కథ సుఖాంతం అవుతుంది.

అదే వసుచరిత్రలో వరుసగా ఆరు ఆశ్వాసాలను పరిశీలిస్తే ఛేది దేశాధిపతి వసుమహారాజు. అతని రాజధాని అధిష్టానపురం. వసుమహారాజు సకల కళా ప్రవీణుడు. మహా పరాక్రమవంతుడు. ఒకరోజు ఉద్యానవన పాలకుల మాటలు విని ఉద్యానవన సౌందర్యాన్ని గమనిస్తూ అక్కడ విహరిస్తూ ఉన్నాడు. అప్పుడే కోలాహల పర్వతము మీదకు వెళ్లాడు. ఇది క్లుప్తంగా మొదటి ఆశ్వాస వృత్తాంతం. రెండవ ఆశ్వాసంలో కోలాహలపర్వతం వసురాజు యొక్క క్రీడాశైలం. దానిపై నర్మసఖుడితో కలిసి విహరిస్తూ వసుమహారాజు దాని సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ ఉన్నాడు. సరిగ్గా అదే సమయానికి అక్కడికి సమీపంలో ఏదో మధురమైన సంగీత ధ్వని వినిపించింది. దాని మాధుర్యానికి వసురాజు ఆశ్చర్యపడ్డాడు. నర్మసఖుడి ద్వారా గిరిక విషయం తెలుసుకున్నాడు. అక్కడ ఉన్న మంజువాణి అనే చెలికత్తె ద్వారా గిరిక వృత్తాంతం అంతా తెలుసుకున్నాడు. ఆమె శుక్తిమతి అనే నదికి కోలాహలుడనే పర్వతానికి జన్మించిన కుమార్తె అని, శుక్తిమతికి ఇష్టం లేకపోయినా కోలాహలుడు అడ్డుపడ్డాడని అప్పుడు ఆ నది పొంగి పొర్లటం చేత ఒడ్డున ఉన్న జనపదాలు ఉపద్రవంలో కొట్టుకుపోయాయని ఆ జనాలరక్షణ కోసం వసుమహారాజు తను కాలి బొటనవేలితో ఆ కొండను

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


దూరంగా ఎగచిమ్మాడని ఆ తర్వాత కోలాహలుని కోరిక మేరకు ఆ పర్వతాన్ని తన క్రీడాచలంగా చేసుకున్నాడని వర్ణించటం జరిగింది.

వసుమహారాజు సామర్థ్యాన్ని మెచ్చి ఇంద్రుడు స్నేహం చేశాడు. దివ్య విమానాన్ని బహుమతిగా ఇచ్చాడు. దాంతో మహారాజు ఇంద్రలోకానికి వెళ్తూ భూమిపైతలంలో సంచారం చేస్తూ ఉన్నాడు. కోలాహలుడు వల్ల శుక్తిమతి గర్భం ధరించడం, గిరిక వసుపదులకు జన్మనివ్వడం, ఇదంతా కూడా మంజువాణి వసురాజు సచివుడితో చెబుతుంది. ఇదంతా మౌనివేషం వేసి వచ్చి విన్న నర్మసఖుడు ఆ కన్యను వసురాజు వివాహమాడుతాడని జోస్యం చెప్పటం ఆ వెంట తన మంత్ర మహిమతో వసురాజు వచ్చాడని నమ్మించడం, గిరికా వసురాజులు పరస్పరం చూసుకోవటం ప్రేమానురాగ బద్ధులుకావడం, ఇరువురికి వియోగం ఏర్పడటం, విరహవేదనతో తపించే గిరికకు చెలికత్తెలు పుష్పాపచయం చేయటం ఇవన్నీ కూడా మూడవ అశ్వాసంలో వర్ణించబడ్డాయి. నాలుగవ ఆశ్వాసంలో చెలికత్తె మంజువాణి గిరిక విరహవేదనను చూడలేక వసురాజు దగ్గరకు వెళ్లి అతని ఇష్టాఇష్టాలను గమనించాలని అనుకుంటుంది. చూసి వచ్చి వసురాజు ప్రేమను గిరికకు చెబుతుంది. వసురాజు ఇచ్చిన అంగుళీయకమును గిరికకు ఇస్తుంది. అది చూసి గిరిక ఊరట చెందుతుంది. శుక్తిమతి కోలాహలులు కూడా గిరికావసు రాజుల ప్రేమ సంగతి తెలిసి సంతోషిస్తారు. ఇంద్రుడు గిరికా వసురాజులకు వివాహం జరిపించమని కోలాహలుని కోరటం, గిరిక వసురాజుల వివాహం కోసం ఇంద్రుడు సర్వం సిద్ధం చేయించడం గిరికను ముత్తయిదువలు పెళ్ళికూతురుని చేయడం, ఇదంతా కూడా ఐదవ విశ్వాసంలో చెప్పబడిన వృత్తాంతం. ఇంద్రుడు దేవతలు వసురాజుకు అనేకానేక బహుమతులు ఇవ్వటం గిరికకు బుద్ధులు చెప్పి తల్లిదండ్రులు శుక్తిమతి కోలాహలుడు అనేక కానుకలతో గిరికను మహారాజు వద్దకు పంపటం, గిరికావసురాజులు సుఖంగా జీవించడం చక్కగా వసురాజు రాజ్యాన్ని పాలించడం ఇవన్నీ కూడా ఆరవ అశ్వాసంలో వర్ణించబడ్డాయి.

ఇక్కడ కథా సంవిధానంలో గాఢంగా పరిపుష్టంగా రామరాజు భూషణుడు అనేక వర్ణనలు చమత్కారాలు శ్లేషలు వాడటం జరిగింది. ఇవన్నీ కథా పోషకాలయ్యాయే తప్ప ఎక్కడా కూడా కథలో ఎలాంటి విలంబనము కానీ రసహీనము అయిన పట్టులు కానీ కనిపించవు. రచనా విధానంలో కథాకథనంలో సన్నివేశ చిత్రణ పాత్రలు, సంభాషణలు, ఔచిత్యవంతమైన మార్పులు మూలము కంటే నేర్పైన చేర్పులు కథలో మనము గమనిస్తాము. ఆ తర్వాత వ్యాసుల వారి తల్లి మత్స్యగంధి ప్రస్తావన దశ రాజుల ప్రస్తావన చేయలేదు. కథౌచిత్యాన్ని కాపాడాడు. వివాహంతో కథను సుఖాంతం చేశాడు. గిరికను పెళ్లి చేసుకోక ముందే ఆయనకు వివాహమైన సంగతి కానీ బిడ్డల తండ్రి అనిఎక్కడ చెప్పలేదు మూలంలో ఉన్న ఈ అంశాన్ని రామరాజభూషణుడు స్పృశించలేదు. ఇక్కడ కూడా నాయకుడి నాయిక పట్ల కలిగిన ప్రేమ విరహము సముచితమైనవి అని చెప్పటానికే కవి మూలాన్ని వెనక్కి తోసేసాడు. కథ చదువుతున్నంత సేపు వసుమహారాజుకు గిరిక ఒక్కటే భార్య అన్న భావం కలుగుతుంది తప్ప మరో భావం వైపుకు పాఠకుని పోనివ్వని నేర్పరితనం ఈ కావ్యకర్తలో చూస్తాం. రామరాజ భూషణుడు తన రచనలో అలంకారాలు శ్లేష శబ్దాలంకారాలు వర్ణన నైపుణ్యము ఇవన్నీ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


కూడా కథాకథనమును మించి ఉన్నా అవి కథా స్వారస్యానికి పోషకాలు గానే సాగాయన్నది విమర్శకుల విశ్లేషణ.

వసుచరిత్రకు ఆచార్య కాకర్ల వెంకటరమణ నరసింహం గారు రాసిన వసుచరిత్ర పీఠికలో అనల్ప కల్పనా శక్తి వైభవము గల మహాకవులకు మాత్రమే అత్యల్పమగు ఈ కథను మహా ప్రబంధంగా నిర్మించడానికి సాధ్యమని రామరాజభూషణుడు ఆ మహాకార్యాన్ని సాధించాడని అంటారు. అతని అమర లేఖిని నుండి వసుచరిత్ర ఆవిర్భవించింది. రసిక జనులకు నిరంతర ఆస్వాదయోగ్యమగు అమృతభాండం లభించిందనే వారి విశ్లేషణలోని భావార్థం గొప్పది.

కథావస్తువులో వసురాజు శుక్తిమతి కష్టాన్ని తీర్చటం, గర్వించిన కోలాహాల పర్వత గర్వభంగం రాజు చేయటం, గిరికను తల్లితండ్రులు ప్రకృతి ఒడిలో పెంచటం, పెళ్లి పేరంటాలల్లో మన తెలుగువాళ్ల సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించటం పెళ్లిలో స్థాయికితగ్గట్టు బహుమతులివ్వటం... గిరికకు ఎన్నో బుద్ధులు చెప్పి కాపురానికంపటం.. ఇలాంటి అపూర్వ కల్పనలు కథా స్వారస్యాన్ని పెంచి పోషించాయి. మూలంలోని నామమాత్రమైన శుక్తిమతి కోలాహలుల పాత్రలను ఉగ్గడించి వర్ణించటం, వసురాజును మహావీరుడుగా, గిరికను ముగ్ధ నాయికగా, పర్వతమైన కోలాహలుని కఠినమూ విజృంభణ గుణవిశేషాలు కలవానిగా శుక్తిమతిని సున్నితత్త్వం కలదిగా పర్వతానికి పర్వతతత్వం, నదికి మెత్తదనం కవి చిత్రించాడు. అమూలకాంశాల ఈ కొత్త సృష్టి కథా సంవిధానంలో పెద్ద పస లేదన్న ప్రసిద్ధ విమర్శకుల అభిప్రాయాన్ని తోసిరాజని కథకు నిండుదనాన్ని చేకూర్చాయి. రామ రాజ భూషణుడిని చిరస్మరణీయుడిని చేశాయి.

సంప్రదించిన గ్రంథాలు :

1. సమగ్రాంధ్ర సాహిత్యం రెండవ సంపుటి-ఆరుద్ర
2. వసుచరిత్ర విమర్శనము- ఆచార్య వజల చిన సీతారామశాస్త్రి
3. మనుచరిత్ర - వసుచరిత్ర తులనాత్మక పరిశీలనము- ఆచార్య ముదిగంటి సుజాత రెడ్డి
4. ఆచార్య కాకర్ల వెంకట నరసింహము గారి వసు చరిత్ర పీఠికా వ్యాసం
5. ఆధునికాంధ్ర కవిత్వం సంప్రదాయాలు ప్రయోగాలు- డాక్టర్ సినారె

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

# వసుచరిత్ర అలంకార వర్ణన-భట్టుమూర్తి కౌశల్యం

కాపర్తి స్వరాజ్యం,
పరిశోధక విద్యార్థి,
కాకతీయ విశ్వవిద్యాలయం ,
హనుమకొండ, 6281679473,
kaparthiswarajyam@gmail.com.

సాహిత్యమంటే సమాజానికి ఎల్లప్పుడూ మంచిని చేసేది అందుకే ‘హితేన సహితం సాహిత్యమ్’ అంటారు. ‘కాంతా సమ్మిత తయోపదేశయుజే’ గా సాహిత్య కారులు చెప్పిన మాట ప్రతి కాలంలో సరిపోతుంది. భారతంలోని ఉపరిచరవసు వృత్తాంతాన్ని, ఇతివృత్తాన్ని శుభమూర్తి 'వసు చరిత్ర 'ప్రబంధంగా మలచాడు.

శ్రీకృష్ణదేవరాయల కాలం ప్రబంధాలకు నిలయమైంది. వీరి కాలాన్ని స్వర్ణ యుగం అన్నారు చరిత్రకారులు. అష్ట దిగ్గజకవులలో శుభమూర్తి ప్రత్యేకంగా చెప్పుకోదగిన కవి. ఆరు అశ్వాసాల వసు చరిత్రను తిరుమల నాయునికి అంకితం ఇచ్చాడు. ఈనాటి సమాజానికి అన్వయించినపుడు ఈ పాత్రల మనస్తత్వాలు ప్రతి చోటా ఉన్నట్లు అనిపిస్తాయి. వసుచరిత్ర తర్వాత కాలంలో ప్రబంధ కవులకు, పండితులకు సవాలుగా మారిందని చెప్పవచ్చు. అనంతర కాలంలో ఎన్నో కావ్యాలు వచ్చిన అవన్నీ పిల్ల వసుచరిత్రలయ్యాయి. కావ్యం నందు అలంకారాలు లేకపోయినట్లయితే ఆ కావ్యం నిష్ప్రయోజనంగా ఉంటుంది. సంస్కృత అలంకారీకులు ఎందరో కావ్యాలలో అలంకారాల ప్రాశస్త్యంను సూత్రబద్ధంగా నిరూపించారు.

“హరిదం భోరుహ లోచనల్ గగన రంగాభోగ రంగత్తమో
భర నేపథ్యము నొయ్య నొయ్య సడలింపన్ రాత్రి శైలూషికిన్
వరుసన్మౌక్తిక పట్టమున్ నిటలమున్ వక్త్రంబునున్ దోఁచె నా
హరిణాంకాకృతి వొల్చె రేకయి సగంబై బింబమై తూర్పునన్” (వ.చ.) గగన రంగాభోగం వేదిక. ఆభోగం అంటే విశాలమైనది, తమోనేపథ్యం చీకటి యవనిక. రాత్రి అనే శైలూషి (అంటే నటి). దిక్కులు అనే స్త్రీలు – హరిదంభోరుహ లోచనల్, హరిత్తులు అంటే దిక్కులు – ఆ చీకటి తెరనూ కొంచెం కొంచెం దించుతున్నారు. ముందు నిశాశైలూషి మౌక్తిక పట్టం, తరువాత నొసరు కనిపించింది. ఆపైన ముఖం పూర్తిగా కనిపించింది. అలా క్రమక్రమంగా చంద్రబింబపు ఆకారం, ముందు రేఖలాగా, తర్వాత అర్ధచంద్రుని లాగా, ఆ తర్వాత పూర్ణ బింబంగా తూర్పు దిక్కున కనిపించింది. నటీమణులు నొసటిపై ముత్యాల పట్టీ ధరించడం ప్రసిద్ధం. స్త్రీ నొసరు చంద్రరేఖలా ఉండడం, స్త్రీ వదనం పూర్ణ చంద్రునిలా ఉందని పోలిక సంధించాడు, రామరాజ భూషణకవి. రామరాజ భూషణుడు సంగీతజ్ఞుడు కావడం వలన, వసుచరిత్ర లోని చాలా పద్యాలు సంగీతధారతో గానయోగ్యంగానూ, వినసొంపుగానూ ఉంటాయి. చెవికి హాయిగా అనిపించే శబ్దాలంకారాల సొంపుతో ‘వీనుల విందై, అమృతపు సొనల పొందై, ఆమంద సుమ చరదళినీ గానము క్రందై’ నట్లు, వసు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



చరిత్రలోని పద్యాలు ఉంటాయి.  వసుచరిత్రలో కథ లేకపోయిన పద్యాల కోసం, మంచి భావుకతా స్ఫోరకమైన వర్ణనల కోసం చదవాలి. పైపద్యం అలాంటి చక్కని వర్ణన గలిగిన ఒక అందమైన పద్యం. శ్లేష రచన పాండిత్యం వసు చరిత్రలో కనిపిస్తుంది. నదిని నాయకగా పర్వతాన్ని నాయికగా వర్ణించాడు. శుక్తిమతి కోలాహలునితో పలికిన విధానం చూడండి

"పుడమిన చలేంద్రులెచ్చట
జడ వాహినులచట నెచటి సఖ్యము వినజొ
ప్పుడదు పొడవడరు మీయెడ
నెడపక మారసము లెచటి కెక్కుమహాత్మా" భూమిలో పర్వత శ్రేష్ఠులెక్కడ? జలమయమైన నదులు ఎక్కడ అని ఒక అర్థం. రాజులెక్కడ నీళుమోసేదాసి జన యొక్కడ? అని రెండో అర్థం. కయ్యానికి బియ్యానికి సమత్వం కావాలంటారు కాబట్టి నెయ్యం నదికి కొండకూ రాజుకు దాసికి కుదరదని గ్రహించాలి. ఇలా శ్లేషతో కూడిన పద్యాలు ఎన్నో వున్నాయి. గిరికా వసురాజుల వివాహ సమయంలో.. “రాజ కరానుషంగమున రామకరాంబుజమొప్పుగన్యకా
రాజతహస్త యోగమున రాజకరంబు నతి ప్రకాశమై
రాజుత కరంబునన్ గురుండినర్చె సమంత్రక కౌతుకాంకముల్” ఇక్కడ రాజ శబ్దానికి వసురాజు చంద్రుడు అని, కర శబ్దానికి చెయ్యి కిరణం అని కన్యక అనేటప్పుడు కన్యా నక్షత్రమని అర్థాన్ని గ్రహించేటప్పుడు శ్లేష సౌందర్యం కనిపిస్తుంది. రామరాజభూషణని బహుముఖ ప్రతిభకు వసు చరిత్ర నిలువుటద్దం. వసుచరిత్రలోని రెండవ ఆశ్వాసంలో శుక్తిమతీ నది, కోలాహల పర్వతాల సంబంధాన్ని, సంగమాన్ని ప్రకృతి పరంగాను, వ్యక్తిపరంగాను శ్లేషమూలకంగా అత్యద్భుతంగా వర్ణించడంలో రామరాజభూషణుఁడు చూపిన అనన్యసామాన్యమైనది. శుక్తిమతీ కోలాహలుల పుత్రికయైన గిరికయొక్క చెలికత్తె మంజువాణి గిరికాదేవి జన్మప్రకారాన్ని వసురాజు నర్మసచివునికి వివరించే సందర్భంలో ఈవర్ణన చేయబడింది. కాని ఈవర్ణనకు ముందుగా నర్మసచివుడు కృతక యతిరూపం ధరించి మంజువాణితో తననుగుఱించి తెలిపే పద్యాలుకూడ శ్లేషమూలక ప్రకృతా ప్రకృతార్థ రమ్య ములై చాలా రసవత్తరంగా, భావపూరితంగా ఉంటాయి.

వసురాజు తన నర్మసచివునితో విహారార్థం తన క్రీడాశైలమైన కోలాహలపర్వతానికి వస్తాడు. రామరాజభూషణుఁ డీనర్మసచివుని పాత్రను సంస్కృతనాటకాల్లో సామాన్యంగా కన్పించే విదూషకపాత్రవలె చిత్రించినట్లుగా కన్పడుతుంది. నాయికను సంధానింపఁ జేయుటలో సహాయకుఁడు, బ్రాహ్మణుఁడు, వేషభాషాదులచే హాస్యకారి, మాటకారి యగువాఁడు విదూషకుఁడుగా సంస్కృత నాటకములలోఁ గన్పడుచున్నాడు. వసురాజు నర్మసచివుఁ డొకసందర్భములో తాను ‘పరమహాసప్రతిభానుభావుఁడ’ నని చెప్పి కొన్నను, అతని హాస్యమును నిరూపించు సన్నివేశములీ సందర్భములో లేవు. కాని అతఁడు గౌతమ గోత్రజుఁడైన బ్రాహ్మణుఁడుగాను, సమయజ్ఞుఁడుగాను, వాక్చతురుఁడుగాను, ప్రణయసంధానకర్తగాను, గిరికావసురాజుల పరస్పర ప్రథమదర్శనకారుడు. వసురాజు గౌతమునితోఁగూడ కోలాహలపర్వతమునందలి ఒక పొదరింటిలో విశ్రమించుచుండఁగా వారికొక శ్రావ్యమైన వీణానాదం ‘వీనులవిందై, అమృతపుసోనల పొందై, అమందసుమచలదళినీ గానము క్రందై, ఆనందబ్రహ్మంబై’ విన్పడుతుంది. దాని మూలమేదో కన్గొని రమ్మని వసురాజు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page



గౌతముని పంపగా ఒక దివ్య మందిరాన్ని చూస్తాడు. ఆ భవనంలో ఒక అందమైన స్త్రీ చెలికత్తెలతో వీణ వాయిద్యాన్ని వాయిస్తూ ఉంటుంది. చుట్టూ చెలికత్తెల మధ్య ఉన్న ఆ ప్రతిబింబాన్ని చూసి తామెరల మధ్య చంద్రబింబం వలె ఉన్న ఆ అందానికి ముగ్ధుడైన రాజు ఆమెను అనేక రకాలుగా వర్ణిస్తాడు ఈ వర్ణనను రామరాజభూషణుడు...

“స్వైరవిహారధీరలగు సారసలోచన లున్నచోటికిన్
భోరున లాతివారు చొరఁబూనినచో రసభంగమంచు నేఁ
జేరక పువ్వుఁదీవియల చెంతనె నిల్చి లతాంగిరూపు క
న్నారఁగఁ జూచి వచ్చితి నవాంబురుహాంబక నీకుఁ దెల్పఁగన్”(2-55) ఓ రాజా! స్వచ్ఛందంగా వర్తించే ఆ సుందరు లున్నచోటికి హఠాత్తుగా అన్యులు చొరబడితే రసభంగమౌతుందని నేనట్లు సేయక పూవుం దీవెల చాటునుండే ఆలతాంగిని చక్కగా చూచి నీకుఁ దెల్పఁగా వచ్చినాను –అనేది ఈ పద్య తాత్పర్యం. కాని లోతుగా పరిశీలిస్తే, ఈపద్యంలో ఎన్నో విశేషాలున్నాయి.

1.ఆస్త్రీలు సారస (పద్మ) లోచనలు. హఠాత్తుగా అపరిచితు లక్కడ ప్రవేశిస్తే రస భంగమౌతుంది. అక్షరాలా ఇది జరుగుతుంది. అధ్భుతమైన శబ్దచిత్ర మిందులోఁ జొప్పించినాఁడు రామరాజ భూషణుఁడు.

2.రాజును నవాంబురుహాంబక – క్రొత్తనైన, అంటే అప్పుడే వికసించి, నిండు పరువముతో, ప్రకాశముతో నున్న పద్మముల వంటి కన్నులు గలవాఁడా, అన్నాడు. తానింత వఱకు వర్ణించిన నాయిక అద్భుతమైన సౌందర్యమును గూర్చి వినుటవల్ల రాజులో అద్భుత రస స్ఫూర్తి కల్గి, అతని కనులు విప్పారినాయని, నవి క్రొత్త పద్మములవలె వెలుగుచు అనురక్తిని ప్రకటిస్తున్నాయనే సూచన నీవిధంగా చేస్తున్నాడు.

3. రాజువలెనే నాయిక సైతము సారసలోచన. అందుచే ‘వివాహశ్చ వివాదశ్చ సమయోరేవ శోభతే’ అన్నట్లు తుల్యరూపులైన వారిర్వురు పరస్పరానురక్తికి యోగ్యులనే విషయాన్ని కూడ ఈపద్యంలో స్ఫురింపఁజేస్తున్నాఁడు.

గిరిక తన చెలికత్తులతో ఆడుకుంటున్న విషయాన్ని వర్ణించేటప్పుడు నాట్య స్థానంలో చక్రనాట్యం చేస్తున్నారని, నీటి తరంగంలో అలసట లేకుండా తిరిగే చక్రవాకం వలె ఉంది అంటాడు. ఆ సన్నివేశం మన్మధ భానపు హెూమగుండం వల్ల తామరలపై వాలుతున్న తుమ్మెదల గుంపు పొగను కమ్ముకుంది అంటే గిరికాదేవి విహరించే ప్రదేశంలోని సరోవరం చక్రవాకాలకు ఆడడానికి యోగ్యమైనదిగా తుమ్మెదలు మకరానుభూతిని పొంది తన్మయత్వాన్ని పొంది మానస సరోవరం వలె ఉంది అని వర్ణిస్తాడు. ఇలా చెప్పిన పద్యంలో వృత్యనుప్రాస కనిపిస్తుంది. వసు చరిత్ర ప్రబంధమే అయినప్పటికీ నాటక లక్షణాలు కనిపిస్తున్నాయి శకుంతలంలో దుష్యంతునకు తోడుగా మదూషకుని పాత్రవలె ఇందులో వసురాజునకు విదూషకుడా పాత్రను సృష్టించి తద్వారా కార్య నైపుణ్యం నాటకానుకులంగా అభివర్ణించబడింది వసురాజు గిరికను చూడడానికి రావడం మంజువాణి గిరిక జన్మ వృత్తాంతాన్ని వసురాజు చాటున ఉండగా విదోషణకు చెప్పడం నాటకయత ఉంది. వసురాజు గిరిఖను చూడడానికి వచ్చిన సమయంలో నాటకీయత గోచరిస్తుంది

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


ప్రాచీన కాలంలో నాటక రంగంలో ప్రధాన పాత్ర ప్రవేశించేటప్పుడు తెర కొంచెం కొంచెం కిందికి జారుట క్రమంగా పాత్ర దారి మౌక్తిక పట్టం ఫాలో భాగం ముఖం కనిపించడం సంప్రదాయం దీన్ని అనుసరించి చంద్రోదయాన్ని మనోజ్ఞంగా వర్ణించాడు బట్టుమూర్తి.

“హరిదం బోరు హ లోచనల్లగన రంగా భోగ రంగత్తమో
భరణి పద్యము నొయ్య నయ్య సడలింపన్ రాత్రి శైతాపికి న్
వరుసన్ మోక్తిక పట్టము నిట్టలమున్ వక్తంబు నుందో చెనా
హరినంక కృతి బొల్చరేకై సంఘం వైభమై తూర్పునన్” ఇక మంజువాణి ఆకాశంలో వెళ్లేటప్పుడు భూమి కనిపించదని వర్ణించిన పద్యం శకుంతలంలో దుష్యంతుడు ప్రథమ ఆకాశం నుండి కింద దిగేటప్పుడు భూమిని వర్ణించిన శ్లోకంతో పోల్చవచ్చు

“పురములు దుర్గము త్మిబరల్వెలి పేటలు నూళ్లు పల్లియల్
ధరపై గొప్ప ఒప్పున విరంబున నేర్పడకున్కి.......సమ్ర్భమంబనన్” ఇలా రామరాజు భూషణుడు వసు చరిత్రలో నాటక రచన విధానాన్ని అనుకరించాడు

ముగింపు: కావ్యానికి అలంకారాలు సొగసులు. ప్రాచీన సాహిత్యమంతా అలంకారమయం. కృష్ణదేవరాయల కాలంలో వచ్చిన కావ్యాలు వర్ణనలోనే కాదు అలంకారాలను చిత్రించడంలో తమదైన ముద్రను వేసుకున్నాయి. భట్టు మూర్తి రచించిన వసు చరిత్ర మహాభారతంలోని చిన్న కథ. ఎన్నో వర్ణనలతో మహాకావ్యంగా ఆరు అశ్వాసాల గ్రంథంగా రూపుదిద్దుతుంది. రామరాజ బూషణుని ప్రతిభ మొత్తం ఈ కావ్యంలో మనకి కనిపిస్తుంది. ప్రకృతి నాయక నాయకలు చంద్ర కాంతలు తుమ్మెదలు ఇలా ఒకటి ఏంటి ఎన్నో వర్ణనలో ఈ కావ్యంలో రామరాజభూషణుడు సౌందర్యాత్మకంగా తీర్చిదిద్దాడు. పంచ మహాకావ్యాలలో ఒకటేనా వసు చరిత్ర తర్వాత కాలంలో ఎందరో కవులను ప్రభావితం చేసింది. అయితే ఏ కావ్యాలు కూడా వసుచరిత్రను తాకలేకపోయాయి అని చెప్పవచ్చు. పూర్వకవుల వలే అంగాంగ వర్ణన చేయకుండా సుకుమార సౌందర్య వర్ణన చేశాడు. ఈ కావ్యం లోని ఎన్నో పద్యాలు తర్వాత కవులకి మార్గాలయ్యాయి.

ఉపయుక్త గ్రంథ సూచి:

1. తెలుగు సాహిత్య చరిత్ర, ఆచార్య వెలమల సిమ్మన్న, దళిత సాహిత్య పీఠం, నవోదయ బుక్ హౌస్, హైదరాబాద్, రెండో ముద్రణ 2012.
2. వసు చరిత్ర, రామరాజభూషణుడు, డిజిటల్ లైబ్రరీ ఇండియా, 1954.
3. సాహిత్య శాస్త్రం-3, ఆచార్య డి రాజేంద్రప్రసాద్, తెలుగు అకాడమీ, పీజీ రెండవ సంవత్సరం, జె.బి. గ్రాఫిక్స్, హనుమకొండ, 2013.
4. తెలుగు సాహితీ దుందుభి, ఆశ్చర్య సూర్య ధనుంజయ్, తెలుగు అకాడమీ, ఎమ్మెస్ తిరుమల గ్రాఫిక్స్, హైదరాబాద్, 2021

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



# వసుచరిత్ర - గిరిక శైత్యోపచారములు

డా. కె. ప్రేమకుమారి.
తెలుగు అధ్యాపకురాలు,
ప్రభుత్వ కళాశాల (అ), రాజమండ్రి.

రామరాజు భూషణుడు "వసు చరిత్ర" అనే ప్రబంధం రచించి "శ్లేషకవితా చక్రవర్తి" అనిపించుకొన్నాడు. వసుచరిత్ర వర్ణనల వల్ల, శ్లేష, ధ్వని చమత్కారాల వల్ల మహా ప్రబంధంగా సాటిలేని కావ్యంగా ప్రసిద్ధికెక్కింది. ఎనిమిది వసువులలో ఒకడైన వసురాజు చరిత్రను అపూర్వ కల్పనాచాతుర్యంతో రచించాడు. వసుచరిత్ర లోని కథ మహాభారతం ఆదిపర్వంలోనిది. ఈ ప్రబంధంలో ప్రధాన కథ శుక్తిమతి, కోలాహలులకు జన్మించిన 'గిరిక' అనే కన్యను వసురాజు వివాహమాడటం. గిరిక చెలికత్తె మంజువాణి, నర్మసఖుడు ముఖ్యమైన పాత్రలు వసుచరిత్రలోని కథ ప్రకృతి మధ్య జరిగింది. జడాలైన నదులు, పర్వతాలు, వనలతాదులు ప్రబంధాలలో కూడా కథలో పాలుపంచుకున్నాయి. వీటిని రామరాజు భూషణుడు తన ప్రబంధాలలో పాత్రలుగా తీర్చిదిద్దాడు. శుక్తిమతి, కోలాహలుల వృత్తాంతం ఉపాఖ్యానం. రామరాజు భూషణుడు వసు చరిత్రలో శైత్యోపచారములను అత్యంత సుందరంగా వర్ణించాడు.

గిరిక చెలికత్తెలతో కలిసి మన్మథపూజ చేసింది. ఆవాహనం గావించింది. మన్మథావేశమును పొందింది. గజగజ వణికిపోయింది. చెలికత్తెలకు భయం కల్గింది. కొందరు శైత్యోపచార వస్తువులను తెచ్చారు. వానిని కొందరు సహేతుకముగా నిరాకరించారు. శైత్యోపచారవ స్తువులే అయినను పరస్పర వైరమున్న వస్తువులను వాడరాదని చెలికత్తెలు ఇట్లనుచున్నారు.

"మోహోపదేశ తమోముద్రితము లైన,
  కనుఁగమ్ముల హిమాంబు లుసువ రాదు,
శ్రమబిందు దారకాగమ భిన్న కుచ కోక,
  ములఁ జంద్ర నామంబు దలఁప రాదు,
శిర్వ దాశావృంత శిథిలితాసు లతాంత,
  మసియాడ వీవన ల్విసర రాదు,
పటుతాపపుటపాకపరిహీనతను హేమ,
  మిం8( బల్లవపుటా రిడగ రాదు,
లలన తానంగలికీలాకలాప,
  సంతతాలీఢహృదయపాత్రాంతరాళ
పూరిత స్నేహపూరంబు పొంగిపొరలఁ,
  జల్లని పటీరసలిలంబుఁ జల్లరాదు". (వసు 3-180) ఉపరిచర క్రియలకు నిషిద్ధవస్తువులు సహేతుకముగ నిరాకరింపబడుట ఇంతకు ముందు ఏ ప్రబంధమందు లేదు. ఈ ఉపచారదోరణియే, అమోఘమైనది, కింకర్తవ్యతా మూఢలైన చెలికత్తెలు వెంటనే

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


ఆమె అంగములకు అనురూపములగు చల్లని వస్తువులను తెచ్చి ఆమె అంగములకు శైత్యోపచారములు చేయుచున్నారు.

"జవరాలి యడుగుల( జివురాకు లంటించి,
పాల( & యూరుల నంటి పారల( బొదివి,
కొమ్మచేదోయి చెందమ్మ హత్తించి,
లేమదాహులు మృణాళికల( బెనీ( చి,
యతివగుత్తపుగుబ్బ లలరుగుత్తుల( గూర్చి,
కాంతచెక్కుల చంద్రఖండ మల(ది,
కలికి(త్రేం( గనులు కలువలేకుల(గప్పి,
లలన పెన్నెఱుల వాలంబు ముడిచి,
నవనవగుణానుబంధబాంధవము లైన,
చలువ లెన్నే, ని( గావించి, చెలునచెలులు,
నెల(త కీవసులాభంబు నించు మబందు,
నించువిఙ్ఞాని మరల( బ్రార్థించుటయును. (వసు 3-182)

పై శైత్యోపచార వస్తువులన్నియు గుణాను బంధబాంధవము లైన చలువ వస్తువులు, సహజత్వమును, సార్ధకత్వమును గల్గిన వర్ణనును ప్రయోగించుటలో భట్టుమూర్తి సిద్ధహస్తుడు.

ముగింపు: రామరాజభూషణుని వసుచరిత్ర విశిష్ట సృష్టి. అసాధారణ వర్ణనలతో, భావ గాంభీర్యముతో, శ్లేష, ధ్వని, కల్పనలతో, నాటకీయతతో, రచనా రామణీయకతతో, సాటి ప్రబంధాలకు సాటిరాగల కావ్యం వసుచరిత్ర. ఆంధ్ర పంచకావ్యాలలో ఒకటిగా వసుచరిత్ర పేరు పొందింది. రామరాజభూషణుని పాండిత్యప్రకర్షకి మచ్చుతునక.

ఉపయుక్త గ్రంథసూచిక:

1. తెలుగు సాహిత్యచరిత్ర - ద్వానా శాస్త్రి
2. వసుచరిత్రము - ఎమెస్కో ప్రచురణ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

## రామరాజభూషణుడి వసు చరిత్ర కథాంశం

డా. ఆశీర్వాదం తాడిమళ్ళ
తెలుగు అధ్యాపకులు
పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాల (అ), కాకినాడ.

యావత్ మహీతలాన్ని పరిపాలించి, పేరు ప్రఖ్యాతులు గడించి, దేవేంద్రుడి నుండి వరంగా ఎన్నో గౌరవ చిహ్నాలను పొంది, మిలమిల మెరిసిపోతున్న విమానంలో ఎక్కి తిరుగుతూ వుండే, ఛేది దేశాధిపతైన వసువు అనే మహారాజు కథే వసుచరిత్ర. దీన్ని సూతుడు శుకశౌనకాది మహామునులకు నైమిశారణ్యంలో తెలియచేశాడు. అధిష్టానపురం అనే మహానగరం రకరకాల శోభలతో అలరారుతూ వుంటుంది. సకల విద్యలకు ఆ నగరం ఆటపట్టు. నగరంలో ఎక్కడ చూసిన ధాన్యపు రాశులే! వేదసమ్మతమైన హితోక్తులు చెప్పే బ్రాహ్మణోత్తములు ఎందరో వున్నారానగరంలో. వారు సకల విద్యలలోను ఆరితేరినవారు. సువర్ణ సంపదలతో నిండి అలరారుతూ వుంటుంది ఆ మహానగరం. ఆ నగరంలోని రాజులు ప్రతిభావైవిధ్యాలతో వెలుగొందుతుంటారు. కుబేరుడిని మించిన ధనవంతులు ఆ నగర వైశ్యులు. రైతులు ధాన్యపు రాశులను భద్రపరుస్తారు.

ఆ మహానగరానికి పరాక్రమవంతుడైన వసునృపాలుడు అధిపతి. వసురాజు ఎనలేని కీర్తి సంపద ఆర్జించాడు. శౌర్యంలో అతడికి సమానులెవరూ లేరు. దానంలో, వితరణలో ఆయనకు ఆయనే సాటి. ప్రజలపట్ల అనుగ్రహం చూపేవాడు. అవసరమైతే పరాక్రమం ప్రదర్శించేవాడు. సర్వ సమర్థుడై పరిపాలన చేశాడు. ఒకనాడు హిమవత్పర్వత శాఖైన కోలాహల పర్వతం శుక్తిమతి నదీ ప్రవాహానికి అడ్డు నిలవగా వసురాజు తన కాలిగోటితో ఆ పర్వతాన్ని పక్కకు నెట్టాడు. దాంతో అతడి కాలిగోరు ఇంద్రుడి వజ్రాయుధంతో సమానమైనదిగా చెప్పుకున్నారు. ఆ పరాక్రమాన్ని తిలకించిన ఇంద్రుడు వసురాజుతో స్నేహం చేయసాగాడు. సామంతరాజులు ఆయనకెప్పుడూ లోబడి వుండేవారు. వసురాజు చేత పరాభవించబడిన పర్వతం కొన్నాళ్ళు ఆయన కాళ్ల దగ్గరే పడి వున్నది. ఆ తరువాత దానిమీద దయతలచి వదిలేశాడు. ఆ పర్వతం మీద రాజు విహారం చేసేవాడు. ఒక సంవత్సరం వసంత ఋతువు ప్రవేశించింది. రాజు గారి ఉద్యానవనంలో చెట్లు చిగురులు వేశాయి. మన్మథ దేవుడు చైత్రమాసంలో మీనధ్వజారోహణం చేస్తాడు. మలయమారుతం అనే రథం ఎక్కి ప్రయాణం చేస్తాడు. మారుతం వసంత సమాగమంతో విజృంభిస్తుంది. అది చేసే అల్లరి అంతా ఇంతా కాదు. వనపాలకులు మారుతం చేస్తున్న అల్లరిని, ఆగడాన్ని వసురాజుకు విన్నవించారు. వారి మాటలు వినగానే ఉద్యానవనం అంతా ఒక్కసారి తిరిగి రావాలని, విహరించాలని రాజుగారికి కోరిక కలిగింది. తన కొరకై సిద్ధం చేసిన అపురూపమైన రథంలో ఉద్యానవన విహారానికి బయల్దేరాడు.

మహారాజు దర్శనానికి అదే సరైన సమయం అని భావించిన సామంత రాజులు అక్కడికి చేరుకున్నారు. రాజుగారి రథం ఉద్యానవనం దగ్గర ఆగింది. ఆయన రథం మీదనుండి కిందికి దిగాడు. వెంట వచ్చిన సామంత రాజులను పొమ్మన్నాడు. తన స్నేహితులతో కలిసి ఉద్యానవనంలోకి ప్రవేశించాడు. వనాగ్రసీమను పరికించి చూశాడు రాజు. అరటి చెట్లను, పాడుతున్న చిలకలను, సాష్టాంగపడుతున్న వన వృక్షాలను, సంపెంగచెట్లను, ఇంకా అనేక రకాల

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page



వృక్షాలను చూశాడు రాజు. ఇంతలో వసురాజుకు శుక్తిమతీనదిలో ఒదిగి దాక్కుని వున్న కోలాహల పర్వతం గుర్తుకు వచ్చింది. దాని దగ్గరికి వెళ్లాలని కుతూహలం కలిగింది. వసురాజు తన మంత్రితో సహా కోలాహల పర్వత ప్రాంతాన్ని చేరుకునేసరికి వారికి సురాపాన మత్తతతో మునిగిపోయిన దేవతా స్త్రీల మనోహర సంగీత నాదం వినవచ్చింది. ఆ నాదానికి తన్మయుడైపోయాడు వసురాజు. మరో పక్కనుండి కోకిలల గేయ సముదాయం వినవస్తోంది. ఇంకో పక్క నుండి నెమళ్ళ గుంపుల నాట్య ధ్వని వినవస్తోంది. అనేక గాన సంపుటలు ఒకే సమయంలో వినపడసాగాయి.

పర్వత విశేషాలను తనివితీరా చూడ సాగాడు వసురాజు. తన మంత్రితో కూడి వసురాజు ఒక చంద్రశిలమీద కూచున్నాడు. ఆ సమయంలో వారికొక మధురగానం వినవచ్చింది. అది ఎక్కడినుండి వస్తున్నదో, ఎవరిదో, వారు ఎక్కడ వున్నారో కనుక్కొని రమ్మని మంత్రికి చెప్పాడు రాజు. ఆ వివరాలు తెలిస్తే అక్కడికి పోదామని అన్నాడు రాజు. మంత్రి రాజుగారి ఆదేశానుసారం బయల్దేరాడు. ఆయనకు ఒకలోయ కనిపించింది. అక్కడ నదీ ప్రవాహం, అనేక రకాల చెట్లు, పక్షులు కనిపించాయి. అక్కడ మంత్రికి ఒక దివ్య మందిరం కనిపించింది. ఆ మందిరం ముందర నవరత్నాల ముగ్గులు కనిపించాయి. అది నానా శోభలతో వెలిగిపోతున్నది. ఆ మందిరంలో కొందరు వనితా రత్నాలు వున్నట్లు ఆయన భావించాడు. చెట్లదాటునుండి ఆ మందిరంలోకి చూడసాగాడు. లోపల ఒక సుందరి కూచుని వుండడం గమనించాడు. ఆమె అక్కడ కూచుని వీణ వాయిస్తూ వున్నది. ఆమె చుట్టూ కొంతమంది చెలికత్తెలున్నారు. ఆమె గురించి మహారాజుకు చెప్పిరావడానికి మంత్రి వసురాజు దగ్గరికి వెళ్లాడు.

మంత్రి తాను చూసిన సుందరి అందాన్ని వర్ణించాడు. ఆమెకు ఎదురుపడకుండా దూరంగా చెట్ల చాటు నుండి చూసిన సంగతి విన్నవించుకున్నాడు. త్వరగా వెళ్లి ఆమెను సందర్శించుకొని రావాలని రాజుగారు కుతూహలపడ్డాడు. వసురాజు విరహ వాతావరణంలో మునిగిపోయాడు. రాజు, మంత్రి కలిసి బయల్దేరారు. కన్య వున్న మందిరం కనిపించింది. ఆ దివ్యమందిరాన్ని పొదల మాటున నిలబడి అతి జాగ్రత్తగా పరిశీలించి చూశాడు వసురాజు. ఆ సుందరిని చూడగానే ఆయన కన్నులకు ఉత్సుకత ఎక్కువైంది. శరీరం అంతా అనురాగంతో నిండిపోయింది. ఆమె సౌందర్యాన్ని అలాగే చూస్తూ ఉండిపోవాలని అనుకున్నాడు. ఆమెను ఆపాదమస్తకం గమనించాడు. వసురాజు మనస్సు ఇంతవరకూ పరాయత్తం కాలేదు. ఇప్పుడు ఆయన తన మనస్సులో ఈ కన్యారూపాన్ని నిలుపుకొని కొనియాడసాగాడు. ఆమె సౌందర్యానికి ముగ్ధుడైపోయాడు. రాజు, మంత్రి ఆలోచన చేసిన తరువాత ముని వేషంలో మంత్రి ఆమె దగ్గరికి పోయాడు. ఆయన్ను చూసి సుందరి ఆయనకు నమస్కారం చేసింది. ప్రియపురుషుడిని వివాహం చేసుకుంటావని ఆమెను ఆశీర్వదించాడు ముని వేషంలోని మంత్రి. మునికి అర్ఘ్యపాద్యాది సేవలను చేసిన తరువాత ఆయన వివారాలను అడిగింది సుందరి చెలికత్తె మంజువాణి. తాను గౌతముడి వంశీయుడినని, క్షీర సముద్రంలో పుట్టానని, తన పేరు కూడా గౌతముడే అని, తాను సూర్యుడిని ప్రేమిస్తున్నానని, ఉద్యానగతుడైన తన స్వామితో అటువైపుగా వచ్చానని, అపర లక్ష్మీ దేవిలాగా కనిపిస్తున్న ఆ సుందరి గోత్రనామాలు చెప్పమని అడిగాడు.

ఆ కన్య పేరు సింధునందన అని, ఆమెనే అంచలేంద్ర నందన అని కూడా అంటారని, దానర్థం నదిపుత్రి, పర్వతపుత్రి అని, మంజువాణి ఆ సుందరి జన్మక్రమాన్ని తెలియచేసింది ఇలా. "ఈ భూమ్మీద వసురాజు అనే చక్రవర్తి వున్నాడు. అతడి పరాక్రమం లోకాతీతమైనది. అతడి నివాస స్థలమైన అధిష్ఠానపురం సంపదలతో అలరారుతూ వుంటుంది. రాజధానికి కంఠాభరణం లాగా శుక్తిమతి అనే నది వున్నది. ఆ నదికి ఇష్టసఖి నర్మదానది.నేత్రవతి, సరస్వతి నదులు చెలికత్తెలు. అంతా కలిసి ఒకనాడు బ్రహ్మదేవుడి దగ్గరకు వెళ్లివస్తుంటే ఒక సంఘటన జరిగింది. శుక్తిమతీదేవికి పర్వత శ్రేష్ఠుడైన ఒక పురుషుడు తారసపడ్డాడు. అతడు అనుపమ భాగ్యశాలైన హిమవంతుడి కుమారుడు. పార్వతీదేవికి తమ్ముడు. పరమేశ్వరుడికి ముద్దుల మరది. పర్వతరాజు శుక్తిమతీదేవిని చూసి ఆకర్షితుడయ్యాడు. ఇద్దరూ మోహంలో చిక్కుకుపోయారు. కోలాహలుడు శుక్తిమతి చెంతకు చేరాడు. ఆమె కూడా రాజుకు స్వాగతం పలికింది. అర్ఘ్యపాద్యాదులను ఇచ్చింది. పూజావిధులు నెరవేర్చింది".

"తాను ఆమె పొందుకోరి బలపరాక్రమం ప్రదర్శించి, శుక్తిమతిని లొంగదీసుకునే ప్రయత్నం చేశాడు. శుక్తిమతి అసహాయురాలై వసురాజును ప్రార్థించింది. శుక్తిమతికి అడ్డుగా నిలిచాడు కోలాహలుడు. నదీగర్భం పగిలిపోయి నీరు భూమ్మీద అనేక పాయలుగా స్రవించసాగింది. భూమండలంలో సంచలనం బయల్దేరింది. జనం కూడా వసురాజుకు మొరపెట్టుకున్నారు. వసురాజు కాలిగోటితో పర్వతాన్ని ఆకాశం వైపుకు ఎగురవేశాడు. ప్రజలంతా సంతోషించారు".

"కోలాహల పర్వత గర్వాన్ని అణచిన వసురాజును ప్రజలు కీర్తించారు. తాను చేయలేని పని వసురాజు చేసినందుకు దేవేంద్రుడు ఆనంద భరితుడయ్యాడు. స్వయంగా వసురాజు దగ్గరికి వచ్చి దర్శనం ఇచ్చాడు. ఒక అపురూపమైన రథాన్ని బహుమానంగా ఇచ్చాడు. ఆ విమానాన్ని ఎక్కి వసురాజు తన నివాసానికి రాకపోకలు సాగించాలని కోరాడు ఇంద్రుడు. వసురాజు ఆ కానుకను స్వీకరించాడు. శుక్తిమతీ తీరవాసులైన మునులు వసురాజుకు 'ఉపరిచరుడు' అనే బిరుదు ఇచ్చారు. వసురాజు ఆయన అనుకున్నప్పుడల్లా ఆ విమానం మీద విహారం చేస్తూ నానలోకాలు తిరిగేవాడు. ఆయనకు శుక్తిమతీ నది క్రీడా సరోవరం కాగా, కోలాహల పర్వతం క్రీడా పర్వతమైంది".

"కోలాహల పర్వతరాజు సంఘర్షణవల్ల శుక్తిమతీనదికి గర్భం ఏర్పడింది. ఒక శుభ ముహూర్తాన ఒక ఆడ శిశువు, ఒక మగ శిశువు కలిగారామెకు. ఈ విషయం తెలుసుకున్న కోలాహలుడు కూడా సంతోషపడ్డాడు. శుక్తిమతి తన కుమారుడికి 'వసుపదుడు' అని పేరు పెట్టింది. బాలికకు 'గిరిక' అని నామకరణం చేశారు బ్రాహ్మణులు. తన ఇద్దరు సంతానాన్ని శుక్తిమతి జాగ్రత్తగా పెంచుకుంటూ వస్తోంది. గిరిక అల్లారుముద్దుగా పెరిగింది. తల్లి కుమార్తెను చదువుల సరస్వతిగా తయారు చేసింది. తండ్రి ఆమెను వీణా వాద్య ప్రవీణురాలిగా చేశాడు. ఆమె వీణానాదం చేయడానికి ఒక మణి గృహాన్ని నిర్మించి ఇచ్చాడు. ఆ 'గిరిక' యే ఈ కన్య. చెలికత్తెలైన వారంతా వనదేవతలు". ఈ విధంగా మంజువాణి ఉపరిచర వసువు కథను, గిరికాదేవి జన్మ వృత్తాంతాన్ని మునివేషంలో వున్న మంత్రికి సవివరంగా చెప్పింది. పొదలమాటున వున్న రాజు కూడా ఆ కథంతా విన్నాడు. గిరిక నెమ్మదిగా తలెత్తి వసురాజును చూసింది. సిగ్గు పడింది. వసురాజు చక్కదనాన్ని చూస్తూ ఉండిపోయింది. రాజు అక్కడికి వచ్చాడు కాబట్టి తమ అభిమతాలన్నీ తీరాయని మంజువాణి అన్నది. ఆయన్ను

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


పొందగలిగినందుకు గిరిక చాలా అదృష్టవంతురాలని అన్నది. ఆ భువనమోహిని చిన్నతనం నుండీ వసురాజును కీర్తిస్తూనే వున్నదని అన్నది. ముని వేషంలో వున్న మంత్రి వసురాజును, గిరికను ఆశీర్వదించి అక్కడి నుండి వెళ్లిపోయి, తన కపట వేషాన్ని తీసేసి మంత్రి వేషంలో తిరిగి అక్కడికి వచ్చాడు. గిరికను, వసురాజును వంటరిగా వదిలి అంతా అక్కడి నుండి తప్పుకున్నారు. వసురాజు మనస్సు పూర్తిగా గిరిక మీదే లగ్నమైపోయింది. ఆమె పరిస్థితి కూడా అంతే. ఇంకా అక్కడే ఎక్కువకాలం వుంటే మంచిది కాదని, గిరిక ఎలాగూ రాజును ప్రేమించిందని, రాజధానికి పోయి పురోహితులను సంప్రదించి గిరికతో వివాహానికి ముహూర్తం నిర్ణయం చేద్దామని మంత్రి అన్నాడు. ఆ తరువాత మంత్రితో కూడి వసురాజు ఆలోచనలలో మునిగి తేలుతూ నగరానికి వెళ్లాడు.

మంత్రితో కలిసి అధిష్టానపురం నగరానికి చేరుకున్న వసురాజు ఏపనిమీదా ఆసక్తి కనపరచలేదు. ప్రతి పనీ పరధ్యాసతో లాంఛనప్రాయంగా ముగించేవాడు. అనుక్షణం గిరికన్యను తలచుకుంటూ నీరసించి పోయాడు. అక్కడ స్త్రీరత్నమైన గిరిక ఏమీ దొరకని స్థితిలో పడిపోయి తన హృదయ చోరుడి వర్ణచిత్రం వ్రాసింది. ఆమెకూడా వసురాజులాగానే విరహావస్థలోపడి ఉన్మత్తురాలైపోయింది. కూతురు అలా మానసిక వ్యధతో కుంగిపోవడం తల్లి శుక్తిమతీదేవి గమనించింది. కూతురును తన కౌగిట్లో పొదివి పట్టుకున్నది. మన్మథబాధ భరించలేక గిరికన్య ఉద్యానవనంలో విహారానికి పోయింది. చెట్టు-చెట్టునూ, పుట్ట-పుట్టనూ వసురాజు గురించి అడిగింది.

ఆమె పడుతున్న విరహ తాపాన్ని గమనించిన ఆమె ఇష్టసఖి మంజువాణి ఆమెను ఉపశమింపచేయడానికి పరి-పరి విధాల ప్రయత్నం చేసింది. తాను పోయి గిరిరాజ కన్య వృత్తాంతాన్ని వసురాజుకు చెప్తానని, ఆయన మనస్సు, ఆలోచన తెలుసుకొని వెంటనే వస్తానని, శుభవార్తను తీసుకు వస్తానని అంటుంది గిరికన్యతో, ఇతర చెలికత్తెలతో. ఆమె వెళ్లిన తరువాత మిగిలిన చెలికత్తెలు గిరికన్యను ఊరడించసాగారు. ఇంతలో వసురాజు దగ్గరికి వెళ్లిన మంజువాణి ఆయనిచ్చిన పద్మరాగముద్రికతో కూడిన ఉంగరాన్ని పుచ్చుకుని వినువీధిలో రాసాగింది. మంజువాణి గిరికన్యను చేరుతున్న కొద్దీ దాని అరుణిమ ఎక్కువ కాసాగింది.

మంజువాణి వచ్చి వసురాజు ఇచ్చిన ఉంగరాన్ని గిరికకు ఇచ్చింది. అక్కడి వృత్తాంతం చెప్పమని చెలికత్తెలు మంజువాణిని అడిగారు. జవాబుగా ఇలా చెప్పింది. మంజువాణి: “మీరు చెప్పిన విధంగానే, గిరిక మనస్సులోని విచారాన్ని వసురాజుకు చెప్పడానికి గగన మార్గంలో ప్రయాణం చేసి ఆయన్ను చేరుకున్నాను. మొదట వసుమహారాజు నగరం ఏదో కనుక్కోవడం కష్టమైంది. కొంత పరిశీలన చేసి ఆయన నగరమైన అధిష్టానపురాన్ని గుర్తించగలిగాను. ఆయన రాజ సౌధం మీద వ్రాలాను. వసురాజు గృహద్వారాన్ని సమీపించాను. అదృశ్య రూపంలో వసురాజు కేళీ భవనంలో ప్రవేశించాను. అక్కడ వసురాజును, ఆయన మందిరాన్ని చూశాను. అక్కడ వున్న స్త్రీలు వసురాజు పరిస్థితిని గురించి చర్చించుకుంటున్నారు. గిరిక వున్న క్రీడావనానికి వెళ్లివచ్చినప్పటి నుండి ఆయన అదోలా ఉన్నాడని వారు మాట్లాడుకుంటున్నారు. రాజు వున్న రత్నమందిరంలో ప్రవేశించాను. వసురాజు నీమీద విరహతాపంతో కుమిలి పోతున్నాడని గ్రహించాను". "గిరికను ఉద్దేశించి వసురాజు కఠినంగా మాట్లాడడం, నిష్ఠూరాలు ఆడడం గమనించి అదే సరైన సమయమనుకొని మాట్లాడసాగాను. నా మాటల ద్వారా గిరిక హృదయ తాప వర్ణన వసురాజు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


హృదయానికి ములుకులాగా తాకినట్లయింది. మాట్లాడుతున్నదెవరో వసురాజుకు మొదలు అర్థం కాలేదు. మంజువాణి ఏదైనా సందేశం తీసుకు వచ్చిందా అన్న అనుమానం కలిగింది వసురాజుకు. తనకు గిరిక అంటే పూర్ణమైన అనురాగం వున్నదని, గిరిక కూడా అదే భావనతో వున్నదని తెలుసుకున్నాను కాబట్టి ఇక తనకు ఊరట కలిగిందన్నాడు. తానేం చేయాలని అడిగాడు. ఆయన ఆత్మీయతకు, మమకారానికి నాకు ఆశ్చర్యం కలిగింది. నేను గిరిజాదేవి ఆనవాలుగా తీసుకెళ్లిన ఆమె కంఠహారాన్ని వసురాజు హృదయ స్థానంలో వుంచాను.

ఆ హారం ఆయన శరీరాన్ని తాకడంతోనే ఆయన తాపం పోయినట్లు మాట్లాడసాగాడు". "అ ఆతరువాత నేను నా అదృశ్య రూపాన్ని వదిలి, వచ్చింది నేనేనని, హారం ఇచ్చింది నేనేనని, మంజువాణినని చెప్పాను. వసురాజు తన మనస్సులో గిరిక పట్ల వున్న అనురాగాన్ని వివరించాడు. ఇంద్రుడికి తన వృత్తాంతం తెలిసిందని, ఒక మంచి రోజు చూసుకొని కోలాహలుడి దగ్గరికి వెళ్లి వివాహ ప్రస్తావన చేయనున్నాడని అన్నాడు వసురాజు. ఈ శుభ వార్తను నీకు (గిరికకు) తెలియచేయమని అన్నాడు. అలా అంటూ తన చేతి ఉంగరాన్ని నాకు నిదర్శనంగా ఇచ్చి పంపాడు". ఈ విధంగా జరిగిన కథ అంతా మంజువాణి ద్వారా విన్న గిరిక ఆ ఉంగరాన్ని చేతిలో తీసుకున్నది. వంటికి అద్దుకున్నది. ఆ ఉంగరం మీద వసురాజు పేరు చూసి, ఆయన్నే చూసినట్లు సిగ్గు పడింది. ఆ ఉంగరాన్ని తన వేలుకు ధరించింది. అప్పుడే వివాహం అయిపోయినంత ఉత్సాహంగా వున్నదామెకు. ఈ విషయమంతా విన్న గిరిక తల్లి శుక్తిమతీదేవి కూడా సంతోషించింది. ఇదిలా వుండగా ఇంద్రుడు మొదలుగాగల దిక్పాలకులు కోలాహలుడి దగ్గరికి వచ్చారు. శుభకార్య నిర్వహణకు వస్తున్న ఇంద్రుడికి కోలాహలుడు స్వాగతం పలికాడు. ఇంద్రుడికి అతిథి పూజ చేశాడు. అర్ఘ్యపాద్యాదులు ఇచ్చాడు. తన ఉన్నతికి తగినట్లుగా ఇంద్రుడిని గౌరవించాడు. ఆయన వెంట వచ్చిన వారందరినీ పలకరించి, మన్నించి, గౌరవించాడు. తన కుమార్తెను అందరికీ పరిచయం చేశాడు. తండ్రి ఆదేశం ప్రకారం గిరిక అందరికీ నమస్కారం చేసింది. అంతా ఆమె చక్కదనాన్ని, సౌందర్యాన్ని చూసి మెచ్చుకున్నారు. గిరికకు తగిన వరుడు ఒకడున్నాడని అంటూ, ఇంద్రుడు, వసురాజు గురించి చెప్పాడు. అలాంటివాడు అల్లుడు కావడం కంటే అదృష్టం ఇంకేమి వుంటుందని అన్నాడు. కోలాహలుడు ఆ మాటలకు కృతజ్ఞతాపూర్వకంగా ఇంద్రుడి వైపు చూశాడు. తనకు ఇంతకన్నా సౌభాగ్యం ఏముందని అన్నాడు. ఇంద్రుడి స్నేహితుడైన వసురాజుకు తన కూతురును ఇచ్చి వివాహం జరిపించమని వేడుకున్నాడు కోలాహలుడు. అంతకు ముందే అక్కడికి చేరుకున్న శుక్తిమతీదేవి, ఆమెతో పాటు వచ్చిన ఇతర నదీకాంతలు (నర్మద, గంగ, వాఘీరా, యమునా, రుద్రాంఘ్రిజ, తామ్రపర్ణి, పినాకిని, శీతాద్రిజాత) గిరిక వైభవానికి సంతోషపడ్డారు. హిమవంతుడు మేనక సమేతంగా వచ్చాడు. మైనాకుడు సముద్ర గర్భం నుండి పైకి వచ్చాడు. మేరు, మందర పర్వత శ్రేష్ఠులు వచ్చారు. ఇంకా ఎందరో గిరిక వివాహం చూడడానికి వచ్చారు. ఆ పర్వతం మొత్తం పెద్ద పట్టణంగా తయారైంది. ఆ రాత్రే వివాహానికి ఒక శుభ ముహూర్తాన్ని నిర్ణయించమని, వధూవరులకు శుభం కలిగే విధంగా ఆశీర్వదించమని దేవేంద్రుడు తన గురువు బృహస్పతిని కోరాడు. వివాహానికి మిథున లగ్నం అనుకూలం అన్నాడు బృహస్పతి. ఇంద్రుడు ఆ తరువాత వసురాజు దగ్గరికి వెళ్లాడు. వాస్తవానికి వసురాజు ఆయనకొరకు ఎదురు చూస్తున్నాడు. తనకు

పాదాభివందనం చేసిన వసురాజును ఆశీర్వదిస్తూ ఇంద్రుడు, ఆయన్ను "పెండ్లికొడుకువు అగుదువుగాక" అని అన్నాడు. కోలాహలుడి దగ్గర జరిగిన విషయాలన్నీ చెప్పి, ఆ రాత్రే ముహూర్తమని అంటూ అక్కడికి బయల్దేరమన్నాడు. వెంటనే రాజాజ్ఞప్రకారం అధిష్ఠానపురం స్వర్గధామం లాగా అలంకరించడం జరిగింది. వసురాజును దేవతాస్త్రీలు పెండ్లికొడుకును చేశారు. ఆ తరువాత ఆయన వివాహ వేదిక దగ్గరికి వచ్చాడు. సమస్త అలంకారాలతో పెళ్లికూతురుగా తయారైన గిరిక కూడా వివాహ వేదిక మీదికి వచ్చింది. ఆమె లక్ష్మీదేవిలాగా శోభాయమానంగా ఒప్పుతున్నది.

దిక్పాలకుల భార్యలంతా గిరికాదేవికి వివాహ సమయంలో అలంకార విశేషాలను కానుకలుగా పంపారు. అంతకు ముందే వసురాజును అలంకరించారు. గిరిజావసురాజుల వివాహం చూడడానికి సంధ్యాదేవి వచ్చింది. ఇంతలో లగ్నం సమీపించింది. సరస్వతీదేవి వసురాజును చూడడానికి వచ్చింది. గిరిక, వసురాజులు శ్రీ మహాలక్ష్మి, విష్ణుమూర్తి లాగా వున్నారు. సుముహూర్తం కాగానే కోలాహల రాజు, వసురాజుకు తన కూతురును కన్యాదానం చేశాడు. బృహస్పతి మంత్రాలు చదివాడు. గిరిక కంఠానికి వసురాజు మంగళ సూత్రధారణ చేశాడు. బృహస్పతి శుభాశీస్సులు పలికాడు. వధూవరులు తలంబ్రాలు పోసుకున్నారు. ఆ తరువాత వారి వివాహ మహోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన వారందరికీ విందులు చేశారు.వసురాజు, గిరిక ఈ విధంగా ఇంద్రుడి ప్రేరణ వల్ల వివాహితులయ్యారు. పెళ్లి నాలుగు రోజులు పూర్ణాహుతులు మొదలైన హోమక్రియలు చక్కగా జరిగాయి. దేవతలు సంతృప్తిచెందారు. వదూవరులకు ఎన్నో వరాలిచ్చారు. దీవెనలిచ్చారు. కానుకలిచ్చారు. ఇంద్రుడు వసురాజుకు దివ్యమైన వేణు దండాన్ని ఇచ్చాడు. అది శతకోటి వజ్రాయుదాలకు సమానమని చెప్పాడు. కోలాహల పర్వతరాజు, శుక్తిమతీదేవి, వసురాజు వివాహ మహోత్సవానికి వచ్చిన ఇరుపక్షాల బంధువులను తగురీతిగా సత్కరించారు. అత్తగారింటికి వెళ్లనున్న గిరికకు అన్ని రకాల సలహాలు, సూచనలు ఇచ్చింది తల్లి శుక్తిమతీదేవి. అంపకాలైన తరువాత వసురాజు గిరికతో కలిసి విమానం ఎక్కి ఆకాశమార్గంలో తన నగరానికి ప్రయాణమయ్యాడు. ఆ తరువాత రాజగృహానికి చేరుకున్నారు. క్రమంగా సమస్త ప్రజలచేత కొనియాడబడుతూ వసురాజు శుభ సంపదలతో వెలగసాగాడు. వసురాజు, గిరిక, రతీమన్మథుల్లాగా, వాణీవిరించులలాగా; శచీసురేంద్రులలాగా; లక్ష్మీనారాయణుల్లాగా సుఖ సంతోషాలతో కాలం గడిపారు. వసురాజు గిరిక పట్ల నిరంతరాసక్తితో మెలుగుతూ వున్నాడు. అతడి కీర్తి దశదిశలా వ్యాపించింది. అతడి జయలక్ష్మి, రాజ్యలక్ష్మి సుస్థిరంగా, ఐశ్వర్యంతో అలరారింది.

ఆధార గ్రంథం :-

1. వసు చరిత్ర - రామరాజభూషణుడు ఎమెస్కో సంప్రదాయ సాహితి


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం


# వసు చరిత్ర ప్రబంధం - ప్రకృతి అంశాల పరిశీలన


Dr. ఇనమాల కల్యాణి,
తెలుగు అధ్యాపకురాలు
శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
మాచర్ల, పల్నాడు జిల్లా.



పరిచయం: ఆంధ్ర ప్రబంధాలలో వసు చరిత్రకు విశిష్ట స్థానం ఉంది. అనన్య సామాన్యమైన కవితా ధార, సహజమైన శబ్దాలంకారాలు, మనోహరమైన వర్ణనలు గల ఈ ఉత్తమ గ్రంథంలో ప్రకృతి అత్యంత రమణీయంగా వర్ణించబడింది. తెలుగు సాహిత్యంలో అందున ప్రబంధాలలో ప్రబంధ లక్షణం అయిన అష్టాదశ వర్ణనలో ప్రకృతి వర్ణన కూడా ఒకటి. వసు చరిత్రలో రామరాజభూషణుడు ప్రకృతిని కేవలం అలంకారంగా కాకుండా బావోద్వేగాల ప్రతీకగా, సంఘటనల అనుసంధానంగా, కవితా సౌందర్యానికి ప్రధాన ఆధారంగా అద్భుతమైన సృష్టి కావించడం జరిగింది.



కీలక పదాలు: వసంత ఋతువు, చంద్రుడు, మేఘాలు, నది ప్రవాహం, పర్వతాలు, పుష్ప వికాసం, హంసల వర్ణన, గాలి, సూర్యోదయం ఉద్యానవనాలు.


వివరణ: వసు చరిత్ర ప్రబంధం లో కథా ప్రారంభమునే "శ్రీ రమ్యంబగు నైమిశంబున ఉప శ్మ రాజతా వ్యాజత్" అంటూ నైమిశారణ్యం ప్రకృతి సౌందర్యంతో విలసిల్లుతూ ఉంటుంది. అటువంటి వనంలో ఒకరోజు శుక శౌనకాది ముని శ్రేష్ఠులకు సూతమహర్షి బసురాజు వృత్తాంతాన్ని విన్నవించాడు అంటూ కథ ప్రారంభం ప్రకృతి వర్ణనతోనే ప్రారంభించాడు. అధిష్టానాపురం అనే నగరం మనోహరమైన పుష్పాలకు నిలయం. ఆ నగరం ఎన్నో రకాల శోభలతో, వైభవాలతో అలరారుతూ ఉంటుంది. ఆ నగరంలోని ఉద్యానవనాల కథ స్వర్గం వరకు పాకి అక్కడి దేవతలు ఈ సువాసనలను మెచ్చి ఆ చెట్ల పిలకలను తెచ్చుకుని స్వర్గంలో నాటుకున్నారు అంటూ అధిష్టానాపురంలోని ఉద్యానవనాల గొప్పతనాన్ని అద్భుతంగా వర్ణించాడు. అక్కడ వరిసేటటువంటి పూల అందాలను పురుషులు సరసోక్తులు విసిరేముందు అక్కడ పూలతో పోలిస్తూ సంభాషించిన విధానాన్ని పరిశీలిస్తే అర్థమవుతుంది. "పొన్న పువ్వును అమ్మ చూపకుండా అలా ఒడిలో దాచుకున్నావేం" అంటాడు ఒక సరసుడు మగువ నాభిని ఉద్దేశించి, "నల్ల కలువను నాలో దాచి పెట్టావ్ ఏమిటి అని" నావిక నడుమును ఉద్దేశించి తామర మొగ్గలను మూసివేసావ్ ఏమిటి పిల్లా! అంటూ అక్కడి పుష్పలావికలను గూర్చి స్త్రీ సౌందర్యం తో కూడిన అద్భుత వర్ణన ఉంది. వసంతంలో ప్రకృతి సౌందర్యం శృంగార రసానికి పూరకంగా వర్ణించబడింది.

"విమలముల విరియే వనముల విరిసి పుష్పముల
కుయిల గానముల గలుగువ కిలికిడి మధురములు" అంటూ వర్ణించిన తేరు పుష్పాల పరిమళం కోయిలల గానం ఇవన్ని నాయక నాయకుల కలయిక ఆనందాన్ని మరింత మధురంగా వ్యక్తం చేస్తాయి. వన పాలకులు వసంతకాలంలో వచ్చిన మార్పులను గురించి వసురాజుకు వివరిస్తూ వసంతుడు మీకు తోటమాలి కదా! ప్రభువులు విహారార్థం విచ్చేసి ఆ పూల పందిళ్ళను

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page


విధిగా చూడాలి అని అభ్యర్థించే సందర్భంలో అద్భుతమైన వసంత ఋతు వర్ణన ఆ ఉద్యాన వనంలోని ప్రకృతి రమణీయతను కళ్ళ ముందు సాక్షాత్కరింప చేస్తుంది.

కథ గమనంలో భాగంగా గిరికా వసురాజు ఒకరినొకరు చూచుకుని వారి మధ్య ఎడబాటు కలిగిన తరువాత వారి విరహవేదనను వర్ణిస్తూ

"మేఘములు మబ్బుల గూడిక మనసున ముసుర కమ్మె

వియోగమును గాఢమై ఎదుర్కొనుట దుర్లభము" అంటూ వర్షాకాల మేఘాలను వినియోగ వేదనకు ప్రతికగా కవి వాడాడు. నిర్మలమైన ఆకాశంలో నల్లని మేఘాలు కమ్ముకున్నట్టు మనసులో విరహం అనే దుఃఖం తెరలు తెరలుగా కమ్ముకోవడం వర్ణించబడింది. గిరికా దేవిని తలుచుకుంటూ విరాహాగ్ని జ్వాలల్లో రగిలిపోతున్న వసురాజ గిరిక సౌందర్యాతిశయాన్ని తలపోస్తూ ఆమె రూప లావణ్యములను గుర్తుకు తెచ్చుకుని తనలో తాను బాధపడుతున్న సందర్భంలో

"పున్నమి వెలుగులో పరిమళించు తోటలు,

ప్రియురాలి ముఖ చంద్రమునకు సాటి కాదనునది..." అనే పద్యంలో శృంగార రసానికి శాశ్వత ప్రతికయన చంద్రుడితో పోలుస్తూ ప్రియురాలిని వర్ణించాడు. ఇక్కడ ప్రియురాలి ముఖానికి ఉపమానంగా చంద్రుడు వాడబడ్డాడు. చంద్రుని స్వచ్ఛత మృదుత్వం ప్రేమలోని పవిత్రతను సూచిస్తుంది. "జీవన గమనమునకు సారముగా నిలిచే స్రవంతి" అంటూ నిరంతర ప్రవాహి అయిన నది గమనాన్ని జీవన యాత్రకు ప్రతికగా, ప్రవాహంలో ఉన్న తరంగాలు మనిషి జీవితంలో వచ్చే సుఖదుఃఖాలకు సూచికగా అనన్య సామాన్యమైన పోలిక తో శుక్తిమతి నది ప్రవాహాన్ని అత్యంత రమ్యంగా వర్ణించారు. అధిష్ఠానాపురం నందలి పర్వతములను వర్ణిస్తూ

"గగనమున ఎగసి నిలిచే గిరిలు

వీరుని ధైర్యమునకు ప్రతికలు" అన్న సందర్భంలో పర్వతాల గాంభీర్యం, విరుని ధైర్యం ఆచంచలత్వానికి పాలిక.కవి వర రసాన్ని ఉద్దీపింప చేయడానికి ప్రకృతి చిత్రణ ను రమణీయంగా మలిచిన తరు అన్యులకు అసాధ్యం. గిరికా వసురాజుల మధ్య చిగురించిన ప్రేమను పుష్ప వికాసంతో పోల్చి"విరిసి తామరలు, పరిమళించే మల్లెలు

నవ యవనమున వికసించే ప్రేమ.." అంటూ యవ్వనంలోని ఉల్లాసాన్ని కవి ప్రకృతి దృశ్యాల ద్వారా ఆవిష్కరించారు. శుక్తిమతి నది నిర్మలమైన ఉదకములో కలహంసలు విహరిస్తూ ఉంటే "తిరమున సంచరించు హంసలు యుగళమై

సదా కలిసి విహరించు ప్రేమకు ప్రతీక..." అనే పద్య పంక్తులలో హంసల యుగాలాలు పవిత్రమైన ప్రేమను ప్రతిబింబిస్తాయి. నాయక -నాయకుల కలయిక సౌందర్యానికి ప్రకృతి సజీవమైన ప్రతికగా అభివర్ణించడం జరిగింది. ప్రకృతిలో భాగమైన గాలిని మనసుకు ఉపశమనం ఇచ్చే శక్తిగా "సుకుమారమై వీచే గాలి

హృదయమున సేద తీరినది.." అంటూ పాత్రల భావోద్వేగాలను స్వాంతన పరిచే సహజ శక్తిగా ప్రకృతిని అత్యంత కమనయంగా విశ్లేషించడం జరిగింది. ఉదయించే సూర్య కిరణాలను కొత్త ఆశలకు ప్రతికగా, చీకటిని చెదరగొట్టే కిరణాల్లాగా, మనిషి జీవితంలో కొత్త మార్గాలను తెరిచే ఆశా ద్వారాలలాగా అద్భుతంగా వర్ణించారు. ఇక తోటలు, ఉద్యానవనాలను శాంత రసానికి ప్రతీకగా

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

"వనముల సౌందర్యము పరిమళముల విస్తారము,

హృదయమున శాంతము నిచ్చే ప్రకృతి..." అనే పంక్తులలో తోటలు పుష్పాలు పచ్చని వృక్షాలు, శాంత రసాన్ని కలిగిస్తున్నాయని ప్రకృతి మనసుకు ప్రశాంతతను అందించే శక్తిగా మనోహరంగా వర్ణించడం జరిగింది.

వసు చరిత్రలో ప్రకృతి రమణీయకతను వర్ణించే అనేక సందర్భాలలో వసంత ఋతువును శృంగార రసానికి పూరకంగా, వర్షాకాలం మేఘాలను వియోగ వేదనకు తార్కాణంగా, చంద్రుని అందాన్ని ప్రియురాలి సౌందర్యానికి ప్రతికగా, నది ప్రవాహంను జీవనగమనంతో పోలికగా, పర్వతాల అచంచలత్వాన్ని వరుని గాంభీర్యముతో పోల్చి వర్ణిస్తూ, పుష్పలావికల వికాసాన్ని ప్రేమ వికాసానికి ప్రతికగా, హంసల యుగలాలు పవిత్రమైన ప్రేమకు ప్రతిబింబాలుగా, గాలిని పాత్రల భావోద్వేగాలు స్వాంతపరిచే సహజ శక్తి గా, సూర్యోదయాన్ని కొత్త ఆశలకు ప్రతీకగా తోటలు వృక్షాలు శాంత రసానికి ప్రతికగా ప్రకృతి వర్ణనలు వసు చరిత్ర కావ్యం లో అత్యద్భుతంగా వర్ణించబడ్డాయి.

ముగింపు: వసు చరిత్రలో ప్రకృతి కేవలం వర్ణనాత్మక అంశం కాదు. అది భావాల ప్రతిక, రసాస్వదన మూలాధారం, పాత్రల మనో వ్యవహారాలకు అద్దం. కవి ప్రకృతి ద్వారా శృంగార, వర, శాంతరసాలను అద్భుతంగా ఆవిష్కరించాడు. ప్రకృతి వర్ణన కవిత్వానికి హృదయం, సౌందర్యానికి మూలం.

ఆధార గ్రంధాలు:

1. వసు చరిత్ర - మూల గ్రంథం
2. తెలుగు సాహిత్య చరిత్ర ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురణలు
3. తెలుగు విశ్వవిద్యాలయ పరిశోధనా వ్యాసాలు
4. శ్రీనాథుడు నన్నయ తిక్కన కావ్యాలలో ప్రకృతి వర్ణన.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

# వసుచరిత్ర - అలంకార శైలి - ఒక పరిశీలన

శ్రీమతి అరుణ కొప్పిశెట్టి
తెలుగు అధ్యాపకురాలు
పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాల (అ),
కాకినాడ.

తెలుగు సాహిత్యంలో ప్రబంధ సాహిత్యం ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించింది. ఆ సంప్రదాయంలో వెలుగొందిన సమున్నత కావ్యరత్నాలలో వసుచరిత్ర ఒకటి. రామరాజ భూషణుని కలం నుండి జాలువారిన అద్భుతమైన ప్రబంధ మాణిక్యమే ఈ వసుచరిత్ర. అలంకారాల ప్రాధాన్యత వలన వసుచరిత్ర ప్రబంధాలన్నిటిల్లోనూ విశిష్టమైనదిగా నిలిచి ప్రత్యేకమైన ఖ్యాతిని సంపాదించుకుంది.

కవిత్వానికి ఆభరణం అలంకారం. "అలంకారో హికావ్యస్య మాధుర్య మధురీ భవేత్" అని ఆచార్యులు చెప్పినట్లుగా, వసుచరిత్రలో కవి తన పద్యాలలో మరింత రామణీయకతకు వివిధ అలంకారాలను ప్రయోగించాడు. ప్రథమశ్వాసం ప్రారంభం నుండే శబ్ద మరియు అర్థాలంకారాలను సమన్వయం చేస్తూ మధురమైన కవిత్వానికి శ్రీకారం చుట్టాడు కవి. ఈ కావ్యంలో ప్రథమాశ్వాసము నుండి కొన్ని పద్యాల అలంకార శైలిని ప్రస్తుతం పరిశీలిద్దాం. కథా ప్రారంభంలో ఉన్న పద్యం

*"శ్రీ రమ్యంబగు నైమిశంబున తపశ్శ్రీరాజితావ్యాజతే*
*జో రాజుల్ శుకశౌనకాది మునిరాజుల్ సూతజుంజూచి ము*
*న్నే రాజేంద్రుడు దివ్య చిహ్న ధరుడై యేలెన్ మహీ మండలం*
*బా రాజేంద్రుని తెల్పుమా కననతండత్యంత హర్షంబునన్"* ఈ పద్యంలో అలంకార విశ్లేషణ ఇలా చేయవచ్చు. అనుప్రాసాలంకారం:- జో రాజుల్, మునిరాజుల్, ఆ రాజేంద్రుని వంటి పదమంధాలలో ఒకేతరహా ధ్వని పునరావృతం అవ్వడం వలన అనుప్రాస అలంకారం స్పష్టంగా కనిపిస్తుంది. యమకాలంకారం:- రాజుల్, రాజేంద్రుడు, ఆ రాజేంద్రుని ఈ పదాల ప్రయోగం ఒకే విధంగా ఉన్న వాటి అర్థాలు వేరుగా సూచించడం వలన ఇది యమకాలంకారం అవుతుంది. రూపకాలంకారం:- "దివ్య చిహ్నధరుడై" అనే పాదంలో రాజులు దివ్య చిహ్నధారిగా చిత్రీకరించడం రూపకం. ఉత్ప్రేక్షాలంకారం:- అతండత్యంత హర్షంబునన్ అన్న వాక్యంలో రాజు ప్రవేశం వలన అందరికీ ఉత్సాహం కలుగుతుంది అనే భావన ఊహాజనితంగా చెప్పడం వలన ఇక్కడ ఉత్ప్రేక్ష కనిపిస్తుంది. ఈ క్రింది పద్యంలో

*"అలఘుతర గ్రహాంశు గుణితాభినుతాగ్ర రత్నకం*
*దళరుచి పొల్చు వీటివరణంబు గతావరణం బొనర్ప ని*
*చ్చలు నలకోట కొమ్మ పలుసందుల పొందుల నేగగాజుమీ*
*అలవరిచెన్ పతంగుడ సహాయ రథాంగముగా శతాంగమున్"* ఈ పద్యంలో రూపక, ఉత్ప్రేక్ష, అనుప్రాస, యమక అలంకారాలతో పాటుగా అతిశయోక్తి, చిత్రాలంకార లక్షణాలు కూడా

కనిపిస్తున్నాయి. ప్రశస్తమైన శ్లేషాలంకారం కూడా ఇందులో మనం గమనించవచ్చు. ఇక్కడ రథాంగము అనే పదమే శ్లేషకు కారణము. మొదటి అర్థం రథానికి ఉండే చక్రము. రెండవ అర్థం చంద్రుడు. ఆకాశంలో ప్రకాశించే చంద్రుణ్ణి చక్రంలా ఊహించి రథాంగము అని పిలుస్తారు. ఒకే పతం ద్వారా రెండు అర్థాలను కవి స్ఫురింపజేసినందున ఇక్కడ ఇది శ్లేషాలంకారం. "రథాంగము" అనే పదము రెండు అర్థాలను స్ఫురింపచేయడమే కాకుండా, పద్యానికి రూపకాత్మకత, అతిశయోక్తి, దృశ్యరూపం వంటి మూడు లక్షణాలను కూడా ఒకే సమయంలో ప్రసాదించింది. కవి పదప్రయోగం నైపుణ్యం, శిల్పకల్పన ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది. శ్లేషాలంకారానికి మరికొన్ని ఉదాహరణలు :- "తార వీరస వీరనయైక పరులు.." పద్యంలో "వీర" అనే పదానికి రెండు అర్థాలను చెప్పవచ్చు. మొదటి అర్థం ధైర్యవంతుడు, శూరుడు, రెండవ అర్థం వీర రసము.(నవరసాలలో ఒకటి) ఇక్కడ ఒకే పదంలో వ్యక్తి మరియు రసము రెండు సమానంగా సూచింపబడ్డాయి.

"చెలి పులిగూడు మాని పనిశీదునిగా" పద్యంలోని శ్లేషాలంకారాన్ని చూస్తే.. "మిత్రునక్షయో" అని ఉంది. ఈ పదానికి మిత్రుడు మరియు నక్షత్రము అని రెండు అర్థాలు ఉన్నాయి. అదేవిధంగా "వసు" అనే పదానికి అష్టవసువులు మరియు సంపద అని రెండు అర్థాలు సూచింపబడుతున్నాయి. "మణీ" అనే పదానికి రత్నము మరియు సూర్యుడు అని ద్వంద్వార్థాలు ఉన్నాయి."తపనీయరాశి" అనే పదంలో తపనుడు అంటే సూర్యుడు కనుక సూర్య కాంతి రాశి అని ఒక అర్థం కాగా, తపనీయము అంటే బంగారము, కనుక బంగారపు రాశి అని రెండవ అర్థంలోను ప్రయోగింపబడింది.

ఈ విధంగా వసుచరిత్రలోని అలంకార శైలి పాఠకునికి సౌందర్యానుభూతిని, మరొకవైపు గాఢమైన భావానుభూతిని కలిగిస్తుంది. కవి యొక్క కల్పనా శక్తి, పదప్రయోగం, సాహిత్య ప్రతిభ ఈ కావ్యంలో నిండుగా ప్రతిబింబించాయి. ఈ కావ్యంలో కవి ప్రయోగించిన అలంకారాలు కేవలం ఆలంకారిక ప్రయోగాలకు పరిమితం కాకుండా, రసభావ సమన్వయానికి, కావ్యపుష్టికి ప్రతీకగా నిలిచాయి.

ఆధార గ్రంథాలు :-

1. వసుచరిత్ర - సంగీత సాహిత్యములు - శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు
2. వసు చరిత్ర - రామరాజ భూషణుడు
3. శూద్రకవి శుభమూర్తి వసుచరిత్ర వైశిష్ట్యం -ఆచార్య కొలకలూరి ఇనాక్


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

# వాఙ్మయ సముద్రంలో వసుచరిత్ర వైభవం

డా.బి.సుబ్బులక్ష్మి,
ఎంఏ,ఎం.ఫిల్,పిహెచ్.డి
తెలుగు అధ్యాపకురాలు,
ప్రభుత్వ (స్వయం ప్రతిపత్తి )కళాశాల,
రాజమహేంద్రవరం.

రామరాజభూషణుడు హనుమంతుని ఆశీస్సులతో కవిత్వం రాయగలిగారు. ఇతనికిసంగీత జ్ఞానం కూడా ఉంది, దానితో వసు చరిత్రను సంగీతం, సాహిత్యాలతో అద్భుతమైన కలయికగా రచించారు.

సంగీత సాహిత్యాల కలయిక:- రామరాజభూషణుడు నదులను మహిళలుగా వర్ణించి, వసు చరిత్రలో రసభరితమైన,మంత్రముగ్ధులను చేసే విధంగా రూపొందించారు. అతను రాగం, తాళం మాధుర్యాన్ని కవిత్వంతో కలపడంలో నిష్ణాతుడు. ఇతర ప్రబంధ కవుల అలంకారాలు ఒకవైపు ఉంటే, రామరాజభూషణుడి అపూర్వమైన శైలి, నైపుణ్యం మరియు పదజాలం మరొకవైపు ఉన్నాయి. అతని కవిత్వం 'సత్కవివిషేవితము', 'విశ్వదాత్రీవలయ త్రికాలఫలదేశికము', మరియు 'ముక్తావళి విభ్రమాస్పదము' అని వర్ణించబడింది. అతను తన 'కవితావిపంచిని' (కవిత్వపు వీణ) మీటి, జడ వస్తువులను కూడా సజీవంగా, సజీవ వస్తువులను జడంగా వర్ణించి అపూర్వమైన కళాకృతులను సృష్టించారు.

వసు చరిత్రకు మూలం: భారతంలోని ఉపరిచరవసువు కథను రామరాజభూషణుడు స్వీకరించారు. తన ప్రతిభ, జ్ఞానం మరియు బహుళ కావ్యాల పరిజ్ఞానంతో వసు చరిత్రను మహాకావ్యంగా రూపొందించారు. ఈ కావ్యంలోని నైపుణ్యం, ధ్వని, చమత్కారం, శ్లేష మరియు సంగీత ప్రభావం ఇతర కావ్యాల్లో అరుదుగా కనిపిస్తాయి.

స్వీయ వివరణ: రామరాజభూషణుడు తన గురించి ఇలా చెప్పుకున్నారు: "శ్రీరాముని పాదపద్మాలను భజించేవాడిని, హనుమంతుని కృపతో కవితా సముద్రం నుండి పుట్టిన కవిని, సంగీత కళారహస్యాలను తెలిసినవాడిని, ఒక రోజులో ఒక కావ్యాన్ని రచించగలిగేవాడిని."

వసుచరిత్రలోని పద్యం: రామరాజభూషణునకు, ఇతర ప్రబంధ కవులకు లేని సంగీత వైదుష్యం ఉండటంతో, వసు చరిత్రలో సంగీత సాహిత్యాల మేళనాన్ని అద్భుతంగా సృష్టించారు.

అర్థద్వయ విశేషం: రామరాజభూషణుని కవిత్వంలో అర్థద్వయం కూడా గోచరిస్తుంది. ఆయన 'సకలామోదక తాళవృత్తగతులన్' అనే పదంలో సంగీతానికి, సాహిత్యానికి సంబంధించిన రెండు అర్థాలను నిక్షిప్తం చేశారు. సంగీతం సర్వజనులకు ఆనందం కలిగిస్తుంది (సకలామోదం), సాహిత్యం కళాభిజ్ఞులకు మాత్రమే ఆనందం కలిగిస్తుంది (కళామోదం). ఈ అర్థద్వయ రచన ఆయన ప్రతిభకు నిదర్శనం.

శ్రవణానందం: ఆయన కవిత్వం మొదట వినగానే చెవులకు ఆనందాన్నిస్తుంది, తర్వాత తేనెలాగా రుచిగా ఉంటుంది, చివరకు మనసులోకి ప్రవేశించి అవ్యక్తమైన ఆనందాన్ని అందిస్తుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


ఆయన కవిత్వధార సంగీత సుధాధార అని ఈ వర్ణన ద్వారా తెలుస్తోంది. వసంతకాలం రాగానే, రామరాజభూషణుడు రాగమాలికలో ఒక సంగీత కచేరిని ప్రారంభించినట్లు వర్ణించారు. "మధుమాసవాసరము" (1-116) అనే పద్యం ద్వారా రామరాజభూషణుని కవిత్వంలోని సంగీత మాధుర్యాన్ని మనం గమనించవచ్చు.

సంగీత సాహిత్య సమ్యక్ సమ్మేళనం: "లావణ్య పతిమణుల్" (2-29) పద్యంలో గిరిక వీణ వాయిస్తూ, పాట పాడుతున్నట్లు వర్ణించబడింది. ఆమె గానం అద్భుతమైనదని, "కంఠాలాపిరేవన్" వీణ వాయించు శబ్దాలు మృదంగపు ముక్తాయింపులను తలపింపచేస్తాయని కవి తెలిపారు. గిరిక పలికించిన వీణ "విపంచి" (2-82) అని, దాని నాదం అతిమనోహరమైనదని కవి పేర్కొన్నారు.

నాట్య గీత వర్ణన: "చందన గంధులిందుమణి" (1-15) అనే పద్యంలో నాట్యకత్తెల నృత్య భంగిమలకు అనుగుణంగా పదాలు కదులుతున్నట్లు కవి వర్ణించారు. ఈ పద్యం భరతనాట్య సంప్రదాయాన్ని స్ఫురణకు తెస్తుంది.

సంగీత పాండిత్యం: రామరాజభూషణునికి "పైపై వన్నెలు" (బూటకపు వర్ణనలు) వర్ణించడం చేతకాని పని. ఆయన గిరిక గాన విద్యా వైశద్యం వర్ణిస్తూనే తన సంగీత పాండిత్యాన్ని నిరూపించు కున్నారు.

తాళ వాద్యాల ప్రభావం: వసుచరిత్రలోని పద్యాలు కేవలం సాహిత్యపరంగానే కాకుండా, సంగీతపరమైన లయబద్ధతను కూడా కలిగి ఉంటాయని వివరించారు. ముఖ్యంగా, యుద్ధ వర్ణనలో భట్టుమూర్తి ఉపయోగించిన షష్ఠ్యంత పద్యాలు మృదంగ వాద్యం నుండి వెలువడే తత్కారాల (శబ్దాలు)ను పోలి ఉన్నాయని, అవి ఒక సహృదయునికి మాత్రమే అర్థమవుతాయని తెలియజేశారు. కవి ఈ శబ్దాలంకారాలతో కేవలం ధ్వనిని సృష్టించడమే కాకుండా, కవిత్వ భావానికి లోతును, గాంభీర్యాన్ని జోడించారని పేర్కొన్నారు.

కవి ప్రతిభకు పరాకాష్ఠ: ధ్వన్యాలోకం మరియు లోచన-వసుచరిత్ర కేవలం ఒక ప్రేమకావ్యం కాదు, అది కవి యొక్క పాండిత్య ప్రతిభావిశేషాలకు నిదర్శనమని మీరు వివరించారు. ముఖ్యంగా "సతి సాహిత్యరహస్య మీశువలనన్" అనే పద్యంలో గిరికా-వసురాజుల దాంపత్యాన్ని పార్వతీ-పరమేశ్వరులతో పోల్చడం ద్వారా ఒక పవిత్రమైన శ్లేషను సృష్టించారు.

ఈ పద్యంలోనే ఒక లోతైన రహస్యం దాగి ఉందని మీ విశ్లేషణలో తెలిపారు. ధ్వని మరియు లోచన అనే పదాలను ఉపయోగించి కవి తన సాహిత్య జ్ఞానాన్ని పరోక్షంగా ప్రకటించారు.

ప్రవృత్తి, నివృత్తి సమ్మేళనం "భూనాథాగ్రణికి స్వధూమణికి" అనే పద్యం ద్వారా భట్టుమూర్తి ప్రవృత్తి, నివృత్తి అనే రెండు విభిన్న భావనలను ఒకేచోట మేళవించారని లోతుగా విశ్లేషించారు. కావ్య రసాస్వాదం బ్రహ్మానందతో సమానమని అలంకారికులు చెప్పినట్లుగా, ఇక్కడ కవి రతి క్రీడావర్ణనలో బ్రహ్మానందానుభవాన్ని గర్భితం చేశారు. ఈ పద్యం ప్రాపంచిక సుఖాల (ప్రవృత్తి) నుండి అతీంద్రియమైన ఆనందాన్ని (నివృత్తి) పొందే కావ్య ధర్మాన్ని ధ్వనింపజేస్తుంది. ఇది కవి కావ్యాదర్శానికి గొప్ప నిదర్శనం.

భట్టుమూర్తి కవితా వైభవం-ఒక విశ్లేషణ: భట్టుమూర్తి తన కావ్యం 'వసుచరిత్ర'లో వసురాజును సాక్షాత్తు 'భూరమణుడు'గా, 'నవాంబురుహాంబకుడి'గా వర్ణించి, త్రిమూర్తుల శక్తిని, మన్మథుని

తేజస్సును అతనిలో నింపారు. అదే విధంగా గిరికను 'పుడమి కానుపు పద్మిని', 'త్రిజగతీ సురతీరూప విజయకీర్తి'గా వర్ణించి ఆమెను ఉత్తమ నాయికగా తీర్చిదిద్దారు. వసురాజు, గిరికల కలయికను 'రత్నమును వస్తువుతో కూర్చిన 'శిల్పదృష్టితో పోల్చి, ఆ కలయికను రమణీయంగా వర్ణించారు.

గిరిక ప్రయాణం - బ్రహ్మానందానుభూతి: గిరిక మొదట పాడిన పాట బ్రహ్మానందానుభూతిని కలిగించింది. చివరగా ఆమె పొందిన సంభోగాంత సౌఖ్యం కూడా అదే బ్రహ్మానందాన్ని అనుభూతింపజేసింది. కవి దీనిని అవ్యక్తమైన, తెలియని, లోతైన రుచిగా అభివర్ణించారు. ఇది మోక్షానికి, కైవల్యానికి సమానమని భావం.

మన్మథ పూజా వర్ణన: గిరిక విరహంతో ఉన్నప్పుడు ఆమె చెలికత్తెలు మన్మథుని పూజించారు. ఈ పూజలో వారు షోడశోపచారాలైన ధ్యానం, ఆవాహనం, అర్ఘ్యం, పాద్యం, అభిషేకం, పుష్పావహారం, చందనం, ధూపం, దీపం, నైవేద్యం వంటి వాటిని మన్మథునికి సమర్పించారు. 'హృదయవాస్తవ్య కుటుంబి', 'జగద్వ్యాపకుడు', 'నారాయణ ప్రియసూతి' వంటి పదాలతో మన్మథుడిని కీర్తించడం ఈ వర్ణనలోని అద్భుతమైన శబ్ద సౌందర్యాన్ని తెలియజేస్తుంది. కవి మన్మథుడిని కేవలం ఒక వ్యక్తిగా కాకుండా, హృదయాల్లో నివసించేవాడిగా, ప్రపంచమంతా వ్యాపించినవాడిగా, నారాయణుడి ప్రియపుత్రుడిగా వర్ణించాడు. అటువంటి శక్తివంతుడైన మన్మథుడిని మెప్పించడానికి "మానమథనాయ, మదనాయ, మధుసఖాయ, మనసిజాయ నమో!" అంటూ పూజ చేశారు. ఈ పూజలో కవి మంత్రానుష్ఠానంలోని ఒకే అక్షరాన్ని పదే పదే ఉచ్చరించే సంప్రదాయాన్ని అనుసరించి 'మ' అనే అక్షరాన్ని పదే పదే ఉపయోగించాడు. ఈ 'మ' అనేది లక్ష్మీదేవి బీజాక్షరమని కవి ఉద్దేశం. అలాగే, రెండవ పద్యంలో "కామ! కమలాస్త్ర! కమలాకాముకసుత!" అని కవి 'క' అనే అక్షరాన్ని పదే పదే ఉపయోగించాడు. 'క' అనేది విష్ణు బీజాక్షరం. మన్మథుడు లక్ష్మీనారాయణుల పుత్రుడు కాబట్టి, కవి ఈ రెండు బీజాక్షరాలను (మ - లక్ష్మి, క - విష్ణువు) ఉపయోగించి తన ప్రార్థనను కొనసాగించాడు. ఇక్కడ కథానాయిక అయిన గిరికి వివాహం కావాలి కాబట్టి, కళ్యాణసిద్ధి కోసం 'మ' కార జపం చేయించినట్లు కవి తెలియజేశాడు.

భూషణకవి (భట్టుమూర్తి) కేవలం ఒక కవి మాత్రమే కాదు, సాహిత్యం, గానం, కథాశిల్పంలో అపారమైన పాండిత్యం ఉన్నవాడు. ఆయన రచనల్లో ఈ అంశాలన్నీ సమ్మేళనమై కనిపిస్తాయి. సాహిత్య రసపోషణ, ప్రాఢిమ, గాన విద్య, కథాశిల్పం వంటి అన్నీ అంశాలు ఆయనలో మూర్తీభవించాయి.

అధోజ్ఞాపికలు:

1. వసుచరిత్ర- రామరాజభూషణుడు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



## వసు చరిత్రలో మానవ సంబంధాలు.

ఏటూరు.మౌనిక
స్నాతకోత్తర విద్యార్థి
ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల
రాజమహేంద్రవరం, 202410810.

ఉపోద్ఘాతం: వసుచరిత్ర మానవ సంబంధాలకు ప్రాముఖ్యత ఇస్తుంది, ముఖ్యంగా ప్రేమ, వివాహం, స్నేహం, రాజనీతి, దైవిక అనుబంధాలు వంటి అంశాలను చూపుతుంది. ఉదాహరణకు, వసు మహారాజు, గిరికల మధ్య గాంధర్వ వివాహం, గిరిక కుమారుడు వసుపదుడిని సేనాధిపతిగా నియమించడం వంటివి మానవ సంబంధాలను తెలియజేస్తాయి. అలాగే, నదులు, పర్వతాలు వంటి భౌగోళిక అంశాలను మానవ దృష్టితో, దైవరూపాలతో పోల్చి, రాగబంధు రీతులను చిత్రించడం ద్వారా కవి మానవ అనుభవాలను, సంబంధాలను ఆవిష్కరించాడు.

వసుచరిత్రలో కనిపించే మానవ సంబంధాలు: ప్రేమ మరియు వివాహం- వసుమహారాజు గిరికను గాంధర్వ వివాహం చేసుకోవడం ప్రేమ బంధాలను సూచిస్తుంది. ఈ వివాహంలో ఇరుపక్షాల అనుమతితోనే నది ఒడ్డున జరిగిన ఒక సందర్భంలో, వారి ప్రేమ బంధం బలపడుతుంది. వసువు మరియు గిరికల మధ్య ఉండే ప్రేమ బంధంతో పాటు, ఇతర కుటుంబ సభ్యుల పాత్రలు, వారి మధ్య ఉండే అనుబంధాలను కూడా చూపించారు. వసు మహారాజు, గిరికల కుమారుడు వసుపదుడు వారి కుటుంబ సంబంధాన్ని సూచిస్తాయి. వసుపదుని సేనాధిపతిగా నియమించడం అనేది రాజు-మిత్రుల మధ్య ఉన్న సంబంధాన్ని, విశ్వాసాన్ని తెలియజేస్తుంది. స్నేహం అంటే ఒకరినొకరు ఇష్టపడే, విశ్వసించే మరియు కష్టాల్లో సహాయం చేసుకునే సంబంధం. భక్తి మరియు ధర్మబద్ధమైన మానవ సంబంధాల ప్రాముఖ్యతను కూడా వసుచరిత్రలో చూడవచ్చు.

దైవిక మరియు మానవ అనుబంధాలు: కవి శుక్తిమతీ, కోలాహల వృత్తాంతంలో నదులు, పర్వతాలకు మానవ రూపాన్ని ఆపాదించి, వాటి మధ్య ఉన్న అనుబంధాలను, ప్రేమ, రాగబంధాలను చిత్రించాడు. ఇది కేవలం చమత్కారం మాత్రమే కాకుండా, భౌగోళిక విషయాలను మానవ దృష్టితో ఎలా చూడాలో తెలియజేస్తుంది.

రాజనీతి మరియు విధేయత: వసుపదుడిని సేనాధిపతిగా నియమించడంలో రాజ్యాధికారం, సేవ, విధేయత వంటి రాజనీతి సంబంధాలు కనిపిస్తాయి.

ప్రకృతితో మానవ సంబంధం: కవి ప్రకృతికి దైవీరూపాన్ని ఆపాదించి, నదులు, పర్వతాల మధ్య మానవ సంబంధాలను, రాగబంధు రీతులను వర్ణించాడు. ఇలా ప్రకృతిని మానవ దృష్టికోణంలో పరిశీలించి విశ్లేషించడం ద్వారా, భౌగోళిక సంబంధాలను మానవ సంబంధాలకు అన్వయించి చూపాడు.

ఈ విధంగా, వసుచరిత్ర కేవలం అందమైన వర్ణనలతోనే కాకుండా, మానవ సంబంధాల వివిధ పార్శ్వాలను, వాటిలోని లోతుపాతులను, అనుబంధాలను అందంగా ఆవిష్కరిస్తుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

# శుక్తిమతి కోలాహలుల ప్రణయవృత్తాంతం

**వై. బుజ్జి,**
సంస్కృత శాఖాధిపతి,
పి.ఆర్. ప్రభుత్వ కళాశాల, కాకినాడ,
9550554154
bujjiyadla91@gmail.com

రామరాజభూషణుడు రాసిన వసుచరిత్ర పంచమహాకావ్యాలలో ఒకటి. హిమవత్పర్వతశాఖైన కోలాహల పర్వతం శుక్తిమతి ఈ నదీప్రవాహానికి అడ్డుపడగా వసువు తన కాలిగోటితో ఆ పర్వతాన్ని పక్కకు నెట్టినాడు. కనుక వసువు కాలిగోటిని ఇంద్రుని వజ్రాయుధంతో సమానమైనదని చెబుతారు.

వసురాజు ఉద్యానవ విహారానికి వెళ్ళి కోలాహల పర్వతం దగ్గరకు బయలుదేరాడు. వసురాజు తనయద్ధనున్న మంత్రితో ఆ కోలాహల పర్వతాన్ని చేరుకోనేసరికి సురాపాన మత్తతతో మునిగిపోయిన దేవతాస్త్రీల సంగీతనాదం వినబడింది. ఆ సంగీతాన్ని వినిన రాజు ముగ్ధుడై పోయాడు. ఆ సమయంలో ఒక విఘ్న నుండి కోయిలల కిలకిల రాగాలు, మరోపక్క నుండి నెమళ్ళ షడ్జ సంవాదాలు ఒకేసారి వినబడుటను గ్రహించి రాజు ముగ్ధుడైపోయినారు. అచట నున్న పర్వత విశేషాలను ఆస్వాదిస్తూ రాజు మంత్రితో సహ చంద్రశిల మీద కూర్చున్న సమయంలో వారికొక మధురగానం వినబడుతుంది. ఆగానం ఎచటి నుండి వస్తుందో తెలిసికొనిరమ్మని మంత్రికి ఆదేశమివ్వగా మంత్రి ఆ వివరాలు తెలిసికొనుటకు అచటికి పోదామని చెబుతాడు.

వసురాజు ఆదేశాల ప్రకారం మంత్రి ఆ గానం ఎక్కడనుండి వస్తుందో దాని వివరాలు తెలిసికొనుటకు మార్గములో బయలుదేరి వెళుతుండగా అతనికి ఒక లోయ కనబడినది. ఆ లోయలో అనేక వెట్లు ఆ చెట్లమీద రకరకాల పక్షులసవ్వడులు వినిపించినవి. ఆ చెట్లమధ్యలో దివ్యమందిరం దాని ముందు రంగురంగుల ముగ్గులు కనిపించినవి. ఆ మందిరం కాంతివంతంగా వెలిగిపోతుంది. మందిరంలో అప్సరస తారలున్నట్లు గ్రహించి చెట్లచాటునుండి వారిని చూడసాగాడు. మందిరం లోపల ఒక సుందరి భూమిపై కూర్చుని వీణ వాయించడం, ఆమె చుట్టూ చెలికత్తెలు ఉండడం గ్రహించి విషయం రాజుకు చెప్పుటకు అచటికి బయలుదేరి వెళ్లి, తానూ అచట చూచిన సుందరి అందాలను రాజుకు వర్ణించి చెప్పినాడు. మంత్రి ఆమె గురించి చెప్పినది విని, త్వరగా వెళ్లి ఆమె ను చూడాలని ఆశతో మున్న రాజు విరహవేదనతో మునిగిపోయాడు. వెంటనే మంత్రితో కలసి అచటికి వెళ్లి వారు పొదల చాటున నుండి ఆ సుందరిని చూడగా వేతన కనులు ఉత్సుకతతో నిండి ఆమె పై అనురాగం కలవాడెయ్యను.

ఆమె సౌందర్యానికి ముగ్ధుడైన రాజు తనమనసులో ఆమెరూపాన్ని నిలుపుకున్నాడు. వారిరువురూ ఆమె గురించి ఆలోచించి, తరువాత మునివేషంలో ఆమె దగ్గరికి వెళ్ళగా ఆ సుందరి అతనిని చూచి నమస్కరించేను. అతను ఆమెతో నీవు త్వరలో నీకు ఇష్టమైన పురుషుని వివాహమాడతావని చెప్పి ఆశీర్వదించాడు. అంతట వారికి అర్ఘ్య పానాదులు ఇచ్చిన తరువాత ఆమె చెలికత్తె మోజువాణి వారి వివరాలను అడిగి తెలుసుకొనినది. రాజు నేను గౌతముని వంశానికి

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


చెందినవాడిని, క్షీరసాగర మదనంలో పుట్టినాను నాపేరు గౌతముడు నేను సూర్యుని ప్రేమించుట వలన అతనితో వచ్చానని చెప్పి ఆమె గోత్రనామాలను అడిగి తెలుసుకున్నాడు.

ఆమె నేను నదీపుత్రిని వాపేరు సిందునందన మంజువాణి గోత్రం. అని తన గోత్రనామం తెలియజేసింది. తరువాత ఆమె అతనితో ఈ భూమిమీద పరాక్రమవంతుడైన వసురాజు సంపదలకు నిలయమైనవాడు అధిష్టాన నగరానికి

నది చెలికత్తెల ఇష్టసఖి, నర్మదానది, నేత్రవతి, సరస్వతులు. వారందరు కలిసి బ్రహ్మ యొద్దకు వెళ్లి వస్తుండగా శుక్తిమతికి హిమవంతుని కుమారుడు ఎదురుపడ్డాడు. పర్వతరాజు ఆమెను చూచి ఇష్టపడ్డాడు. వారిరువురూ మోహంలో చిక్కుకొని ఒకరిచెంతకు ఒకరు. చేరుకొనగా ఆమె హ్వానించి అర్ఘ్యమిచ్చి పూజా పద్ధతులు అతనికి నేర్పించినది. పర్వత గర్వాన్ని అణగదొక్కిన వసురాజుని చూచి ఇంద్రుడు సంతోషించి ఒక రథాన్ని కానుకగా ఇచ్చి ఈ రథంమీద లక్ష్మీదేవి విష్ణుమూర్తి అంతటా పర్యటించారని చెప్పినాడు. దీనిని ఎక్కడానికి అర్హత ఎవరికి లేదని, ఈ విమానాన్ని అధిరోహించి తన నివాసానికి రాకపోకలు సాగించాలని కోరగా వసురాజు దానికి అంగీకరించెను. అచట మునులు వసురాజుకు

"ఉపరిచరుడు" అను బిరుదునిచ్చారు. అప్పటినుండి వసురాజు ఆ విమానం మీద లోకాలన్నీ విహరించుచుండగా శుక్తిమతి అతనికి క్రీడా సరోవరమవ్వగా, కోలాహల పర్వతం క్రీడాపర్వతమైనది. నీటి ప్రవాహానికి అడ్డుగా నిలిచిన కోలాహల పర్వతానికి ఘర్షణ వలన శుక్తిమతికి గర్భం వచ్చి, మంచి ముహూర్తాన కవలలు జన్మించారు. కోలాహలుడు ఆ కవలలను చూచి సంతోషించాడు. ఆ కవలలకు "వసుపదుడు, గిరికా" అని పేర్లు పెట్టారు. వారిరువురిని శుక్తిమతి చాలా జాగ్రత్తగా పెంచసాగినది.

వారిరువురూ వారిని చదువుల సరస్వతిగా, వీణావాద్య ప్రవీణురాలిగా చేసిరి. రాజు ఆమె వీణానాదం చేయుటకు మిన్న గృహాన్ని ఇచ్చినాడు. ఆ గిరిక ఈమె చెలికత్తెలు వనదేవతలు. ఈ విషయమంతా మంత్రికి చెప్పింది. అచటనే ఉన్న రాజు ఆమె చెప్పిన విషయమంతా విన్నాడు. వెంటనే గిరికా నెమ్మదిగా వసురాజును చూచి సిగ్గుపడుతూ అలాగే ఉండిపోయింది. తన కోరికలన్నీ రాజు వచ్చాడు కనుక తీరుతాయని మంజువాణి కోరింది. గిరిక అదృష్టవంతురాలు. బాల్యం నుండి వసురాజును కొనియాడుతూనే ఉందని, మారువేషంలో ఉన్న ముని వసురాజును గిరికను ఆశీర్వదించి ఆదటి నుండి వెళ్ళిపోయి తన వేషాన్ని మార్చిమరలా మంత్రి వేషంలో అచటికి వచ్చాడు. అందరు వసురాజు, గిరికను వదలి వెళ్ళగా వారిరువురూ ఒకరికొకరు పూర్తిగా లగ్నమైనారు.

వారిరువురు ఒకరికొకరు ప్రేమించుకున్నారని తెలికొనిన మంత్రి రాజధానికి తీసుకుపోయి పురోహితులను పిలిచి మంచి ముహూర్తాన పెళ్లి చేద్దామని నిర్ణయించుకున్నారు. తరువాత వసురాజు మంత్రి తమ నగరానికి చేరుకున్నారు. నగరానికి చేరుకున్న వసురాజు తన మనసును దేనిమీద లగ్నం చేయలేక బాగా నీరశించిపోయాడు. గిరిక కుడా అదేవిధంగా తన మనసును వసురాజు మీదే లగ్నం చేయుటచే ఆమె కుడా నీరశించిపోవుటను చూచి శుక్తిమతి తన కౌగిలిలో కుమార్తెను భద్రపరచును. తను మన్మధుని బాధను తట్టుకోలేక ఉద్యానవనానికి వెళ్లి చెట్టు, పుట్టలను అడుగుటను తనసఖి మంజువాణి గమనించి గిరికను ఉపశమించడానికి ప్రయత్నించిన

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



కుదరలేదు. తరువాత మంజువాణి ఆమెతో నేను వెళ్లి వసురాజుకు మీ గురించి చెప్పిఇచటకు తీసుకువస్తానని, శుభవార్త త్వరలో చెప్తానని చెప్పి ఆచటినుండి వెళ్లిపోయినది. గిరిక దగ్గరున్న మిగిలిన చెలికత్తెలు ఆమెను ఓదారుస్తున్న సమయాన వసురాజు యొద్దకు వెళ్ళిన మంజువాణి రాజు ఇచ్చిన పద్మరాగ ముద్రికతో నున్న ఉంగరాన్ని తీసుకొని వీధులలో వచ్చుచున్నది. ఆమె గిరికను చేరుతున్న కొద్దీ అరుణిమ ఎక్కువ కాసాగింది. వసురాజు ఇచ్చిన ఉంగారాన్ని తెచ్చి గిరికకు ఇచ్చినవెంటనే అక్కడ జరిగినవృత్తాంతాన్ని చెప్పమని చెలికత్తెలు మంజువాణిని అడిగారు. వసురాజును చేరుకొనుటకు గగన తలాన ప్రయాణించి వెతుకుతూ అధిష్టానపురానికి చేరుకొని రాజసౌధంలోనికి ప్రవేశించగా అతని దగ్గర ఉన్న వెలికత్తెలు కుడా రాజు గిరిక మీద విరహ తాపంతో నలిగిపోతున్నారని చెప్పుకొనుచున్నారని చెప్పినది.మంజువాణి గిరికనుద్దేశించి కఠినంగా మాట్లాడుటను గ్రహించి. ఏమైనా సందేశం పంపినదేమోనని అనుకొని గిరికపై వసురాజుకు అమితమైన ప్రేమ ఉన్నదని గ్రహించిన మంజువాణి నేను తీసు కెళ్ళిన కంఠహారం అతని శరీరాన్ని తాకగా తపించిపోయాడు.

తరువాత ఇంద్రునికి తమ వృత్తాంతము తెలిసి మంచి ముహూర్తాన కోలాహలుని దగ్గరకెళ్ళి వివాహ ప్రస్తావన చేస్తానని చెప్పాడు. ఈ మంచి వార్తను మీకు తెలియజేయమన్నారు. తన గుర్తుగా ఈ ఉంగరాన్ని ఇచ్చి పంపారని చెప్పినది. ఆ ఉంగరాన్ని చూచి గిరికా ఆమె తల్లి సంతోషించిరి. దిక్పాలకులు ఇంద్రునికి అర్ఘ్యపాదులిచ్చి గౌరవించారు. గిరికకు తగిన వరుడున్నాడని చెప్పి, వసురాజు గూర్చి చెప్పగా కోలాహలుడు సంతోషంతో మహాభాగ్యమని భావించి ఇద్దరికీ పెళ్లి చేయమని కోరుకొనివాడు. శుక్తిమతీదేవి, తనతో వచ్చిన నదీకాంతలు (నర్మదా, గంగ, వాఘీరా, యమునా, రుద్రాంఘిజ, తామ్రపర్ణి, పినాకిని శీతాద్రిజాత) గిరికా సౌందర్యాన్ని చూచి ముగ్ధులైనారు. మేనక హిమవరితులు, సముద్రగర్బం నుండి మైనాకుడు, మేరుపర్వతం రాజులందరూ వారిరువురి వివాహం చూడడానికి వచ్చారు. ఇంద్రుని ఆశీస్సులతో రాజాజ్ఞ ప్రకారం చక్కగా వసురాజుని అలంకరించాగా గిరికా కుడా పెళ్లిమండపానికి చక్కగా అలంకరించుకొని పెళ్ళికూతురిలా వచ్చినది. వారి వివాహాన్ని చూడడానికి సూర్యదేవి, సరస్వతి దేవి వచ్చి ఇరువురిని ఆశీర్వదించారు. ముహూర్త సమయాన కోలాహలుడు వసురాజుకు తన కూతురునిచ్చి కన్యాదానం చేయాగా వేదమంత్రాల మధ్య వారివివాహం అత్యంత వైభవంగా జరిగింది. తరువాత పూర్ణహుతులు హెూమాలు జరుపగా దేవతలు సంతోషించారు. ఇంద్రుడు వసురాజును ఆశీర్వదించాడు. అందరి ఆశిస్సులతో ఒకటైన జంటను చూచి అందరు సంతోషించారు. గిరికకు అన్ని అప్పగింతలతో అత్తారింటికి సాగనంపారు. వారివురూ విమానం ఎక్కి ఆకాశమార్గంలో తమ నగరానికి వెళ్ళారు. ఆచట అందరి ఆశీస్సులచే సిరిసంపదలచే తులతూగుచూ వారిరువురూ సంతోషంగా జీవిం చుచూ రతిమన్మదులులా ఉండిరి. వారి కీర్తిప్రతిష్టలు నలుదిశలా కీర్తి బావుటా వేసినవి. ఈ విధంగా రామరాజభూషణుడు శుక్తిమతి కోలాహలుల ప్రణయ వృత్తాంతాన్ని చక్కగా వర్ణించినాడు.

1. వసుచరిత్ర - రామరాజభూషణుడు
2. వసుచరిత్ర సారాభాలు - పుటపర్తి నారాయణాచార్యులు
3. వసుచరిత్ర- కవి స్రామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

# వసుచరిత్ర కథ ప్రాశస్త్యం - పరిశీలన

J.Madhurya, స్నాతకోత్తర విద్యార్థి
బి. ఏ. స్పెషల్ తెలుగు,
ప్రభుత్వ కళాశాల(అ), రాజమహేంద్రవరం.
8297123245, madhurya 124 20414@gcrjy.ac.in

ప్రస్తావన: వసు చరిత్రలో ప్రాధాన్యత గిరికదా? లేక వసురాజుదా? లేక ఇంద్రుడిదా? వసు చరిత్ర అనే ప్రబంధం ఎలా ప్రారంభమైంది. ఎవరితో ప్రారంభమైనది. ఎవరితో ముగుస్తుంది. ఎంత వరకూ సమకాలీన అంశాలు వర్తిస్తాయి? అనే విషయాలు కథను పరిశీలించి తెలుసుకుందాం.

సంక్షిప్త కథ-ప్రాముఖ్యత: నైమిశారణ్యంలో శౌనకాది మునులు సూతమహర్షిని కథ చెప్పమని అడిగారు. అప్పుడు సూతమహర్షి కథ ఇలా చెప్పడం ప్రారంభించాడు. అధిష్ఠాన పురాన్ని రాజధానిగా చేసుకుని చేది వంశాన్ని వసుమహారాజు పరిపాలన చేస్తున్నాడు. అంగ, వంగ, కళింగ రాజ్యాధిపతులంతా ఆ వసు మహారాజుకు సామంతులుగా ఉన్నారు. ఆయన పరాక్రమాన్ని వర్ణించడానికి మాటలు చాలవు. ఆయన శౌర్యానికి సాక్షాత్తు దేవేంద్రుడే ముగ్ధుడైపోయి ఆయనకు స్నేహితుడిగా మారిపోతాడు. తన దగ్గర ఉన్న విమానాన్నీ వసు మహారాజుకి బహూకరించారు. ఆ విమానంలో వసురాజు ఆకాశమార్గంలో విహారానికి వెళుతుండేవాడు. కోరుకున్నప్పుడల్లా దేవలోకానికి వెళ్లి వచ్చేవాడు. అందుకే వసురాజుకు ఉపరిచరవసువు అనే పేరు ఉంది. ఒకరోజు వసుమహారాజు మంత్రులతో కలిసి కోలాహల ప్రాంతంలో వనవిహారానికి వెళ్ళాడు.

అక్కడ వారికి ఒక మధురమైన గానం వినిపించింది. ఆ గానం ఎవరిదో! ఎక్కడి నుండి వచ్చిందో! తెలుసుకోమని మంత్రిని పంపాడు. అప్పుడు మంత్రికి ఒకచోట మణి మందిరంలో ఒక సౌందర్య రాశి వీణ వాయిస్తున్న దృశ్యం కనిపించింది. వెంటనే వెళ్లి రాజుకు చెప్పాడు. ఆమెను తన భార్య చేసుకోవాలని వసు రాజుకి కోరిక కలిగింది. ఆ విషయాన్ని మంత్రికి చెప్పాడు.

రాజును అక్కడే ఉండమని చెప్పి ముని వేషం వేసుకుని ఆ మణి మందిరం దగ్గరకు వెళ్ళాడు. తన స్నేహితురాలైన మంజువాణి ద్వారా తన వివరాలన్నీ తెలుసుకున్నాడు. ఆ సుందరి కోలాహల పర్వతానికి శుక్తిమతి నదికి పుట్టిన కుమార్తె. కోలాహల పర్వతం శుక్తిమతి నదిని అడ్డుకున్నప్పుడు వారిద్దరి మధ్య రాపిడి జరిగింది. ఆ సమయంలో శుక్తిమతి నది వసురాజును రక్షించమని వేడుకుంది. వసురాజు తన కాలిగోటితో పర్వతాన్ని ప్రక్కకు నెట్టాడు. అప్పుడు పర్వతం ఎగిరిపడి క్షమించమని కోరింది. శుక్తిమతి తనను రక్షించినందుకు వసురాజుకు ప్రణమిల్లింది.

వారిద్దరికీ అభయమిచ్చి వసురాజు వెళ్లిపోయాడు. పర్వతం వలన పుట్టిన కుమారుడు వసుపదుడు. కుమార్తె గిరిక. పర్వతానికి నదికి పుట్టడం వలన ఆ గిరికా చాలా సుందరమైనది. కుమార్తె కోసం కోలాహలుడు మణి మందిరాన్ని కట్టించాడు. అని మంజువాణి కథ అంతా చెప్పుకొచ్చింది. మంత్రి ఎంతగానో సంతోషించాడు. వెంటనే గిరిక తల్లిదండ్రులను కలిసి వసురాజుకు గిరికపైన ఉన్న ప్రేమను వారికి చెప్పాడు. వారు చక్రవర్తి దృష్టిలో మా గిరిక పడడం సాధ్యమేనా అని చెప్పి

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


సంతోషించారు. వసురాజును పిలిచి, గిరికను వసురాజును దీవించి అక్కడి నుండి వెళ్ళిపోయాడు. ఒక శుభ ముహూర్తం చూసి వారి ఇద్దరికీ వివాహం చేశారు. అని సూతమహర్షి కథను చెప్పడం ముగించారు. వసు చరిత్ర యొక్క ప్రాముఖ్యత ఏమిటంటే? ఈ కవి అష్టాదశ వర్ణనలను చాలా మధురంగా వ్రాశారు.

ఈ వసు చరిత్ర ద్వారా ఆనాటి సమాజం, సంస్కృతులు, ఎలా ఉండేవో తెలుసుకోవచ్చు. ఆనాటి సమాజం స్త్రీలకు ఇచ్చిన గౌరవం, వారి పట్లమర్యాదను, ఈ వసు చరిత్ర ద్వారా తెలుసుకోవచ్చు. వసు చరిత్ర ద్వారా పిల్లలు తల్లిదండ్రుల పట్ల, తల్లిదండ్రులు పిల్లల పట్ల, పురుషులు స్త్రీల పట్ల, స్త్రీలు పురుషుల పట్ల సమాజంలో ఉన్న పెద్దల పట్ల ఎలా వ్యవహరించాలి. రాజు అనే వాడు తన రాజ్యాన్ని ఎలా పాలించాలో, ఎలాంటి విధి, విధానాలను, పాటించి వసుమహరాజు తన రాజ్యాన్ని అంత ప్రశాంతంగా పాలించాడో ఈ వసు చరిత్ర ద్వారా తెలుసుకోవచ్చు. ఇందువలన వసు చరిత్ర చాలా ప్రాముఖ్యమైనది అని తెలుసుకోవచ్చు.

సమకాలీనత-సామాజికత: ఈ మధ్య జరిగినది: దేవుని మీద భక్తితో, నమ్మకంతో గుడికి వెళ్ళిన వ్యక్తి మీద అత్యాచార ప్రయత్నం చెయ్యడం. ఇలా వసురాజు కాలంలోనే కాక ఈ తరంలో కూడా ఈ విషయాలలో స్త్రీ పైన సమకాలినతను గుర్తించవచ్చు.

కోలాహలుడు శుక్తిమతి నదిని మోహించి ఆమెకు అడ్డుగా వచ్చినప్పుడు రక్షించమని అరచినప్పుడు వసురాజు వచ్చి రక్షిస్తాడు. తన రాజ్యంలో జరుగుతున్న పురుష రాజ్యం, స్త్రీ రాజ్యంపై అజమాయిషి చేయడం అడ్డుకున్నాడు. గోత్రం అనేది ఎప్పుడు ప్రారంభమైంది. "గోత్రం' అనే వ్యవస్థ భారతీయ సంప్రదాయంలో చాలా పురాతనమైనది. ఇది వేద కాలం నాటిది. అంటే సుమారు 1500 బి.సి.ఇ. నాటికి ఆరంభమైందని పండితుల అభిప్రాయం. దీనికి సంబంధించిన ప్రాచీన ఆధారాలు ఋగ్వేదం వంటి వేద గ్రంథాల్లో కనిపిస్తాయి. గోత్రం అంటే ఏమిటి? అని పరిశీలిస్తే, గోత్రం అనేది ఒక వంశాన్ని తెలియజేస్తుంది. ముఖ్యంగా పితృవంశం (పితామహుల వారసత్వం) హిందూ ధర్మంలో గోత్రం అనేది వ్యక్తి తండ్రి వైపు వంశాన్ని సూచిస్తుంది. ఇది వేద ఋషుల నుండి ప్రారంభమైనది. వంశాల గుర్తింపుగా ఉపయోగించబడింది. ఉదాహరణకు: విశ్వామిత్ర గోత్రం, వశిష్ట గోత్రం, భరద్వాజ గోత్రం, అగస్త్య గోత్రం.

గోత్ర వ్యవస్థ ఉద్దేశం: వివాహ నిబంధనల కోసం: సమాన గోత్రాల్లో పెళ్లి నిషిద్ధంగా ఉంటుంది. వంశ పరంపర గుర్తించడానికి, ధార్మిక, క్రియాకర్మాలకు, పూజలు, హెూమాలు చేసే సమయంలో గోత్రనామంతో సంకల్పం చెప్తారు. గోత్రాల పద్ధతి ఎప్పుడు ప్రారంభమైంది. వేద కాలం (1500 బి.సి.ఇ-500బి.సి.ఇ) నుంచే గోత్రాల పద్ధతి ఉంది. ఇది సప్త ఋషుల (ఏడు మహర్షులు) నుండి ప్రారంభమై వారి వారసులుగా భావించే వంశాలుగా అభివృద్ధి చెందింది. ఇందువల్ల గోత్రవ్యవస్థకు కనీసం 3000-3,500 సంవత్సరాల చరిత్ర ఉందని చెప్పవచ్చు.

వసురాజు గోత్రం. ఏమిటి? ఆ గోత్రం ఎవరితో ప్రారంభమైనది? అని పరిశీలిస్తే, కాయస్థ కుటుంబాలలోని బసు(బసు లేదా వసు) కుటుంబానికి చెందినవాడు. బసు/వసు కుటుంబానికి గోత్రం ఉండే అవకాశం ఉంది. ఈ గోత్రం సప్త ఋషులలో ఒకరైన మహర్షి గౌతమునికి చెందుతుంది. "దశరథ బసు" అనే పురాతన కుటుంబంలో బలమైన వ్యక్తిని వారి వంశస్థులు గౌతమ గోత్రంలోని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


ఆధ్యాత్మిక సంస్థాపకుడిగా భావిస్తారు. కానీ అధికారిక అర్థంలో గోత్రాన్ని ఇతడు ప్రారంభించినట్లు ప్రామాణిక గ్రంథాల్లో చలామణి లేదు.

రాజరిక వ్యవస్థ: వసురాజు యొక్క పరిపాలన విధానంలో వసు చరిత్రలో వసురాజు ధర్మ బద్ధమైన పరిపాలనను కొనసాగించాడు. అతను ప్రజల సంక్షేమాన్ని కోరుకునే న్యాయవంతుడైన పాలకుడిగా వర్ణించబడ్డాడు. అతని పాలనలో ప్రజలు సుఖశాంతులతో జీవించారు. మరియు అతని పాలనలో ఎటువంటి అన్యాయాలకు తావులేదు.

వసురాజు పరిపాలనలోని ముఖ్య అంశాలు: ధర్మబద్ధమైన పాలన: వసురాజు ధర్మం తప్పకుండా ప్రజలందరికీ న్యాయం జరిగేలా పరిపాలించాడు. ప్రజారంజక పాలన: ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పాలించాడు. న్యాయం: అన్యాయాలకు తావు లేకుండా ప్రజలందరికీ న్యాయం చేకూర్చాడు.

ఉదాహరణ: కోలాహనుడు శుక్తిమతిని మోహించి బలత్కరించబోయాడు అప్పుడు శుక్తిమతి నది రక్షించుమని వసురాజును కోరింది. వసురాజు వచ్చి తన కాలిగోటితో పర్వతాన్ని ప్రక్కకు త్రోసివేసి పర్వతానికి ఉన్న గర్వాన్ని అణచి శుక్తిమతి నదికి అభయమిచ్చాడు. శాంతి భద్రతలు: అతని పాలనలో ప్రజలు సుఖశాంతులతో జీవించారు. మరియు శాంతి భద్రతలకు ఇటువంటి విఘాతం కలగలేదు.

వసురాజు పరిపాలన రామరాజభూషణుడు రచించిన వసు చరిత్రలో ఒక ముఖ్యమైన అంశం. ఈ కావ్యంలో వసురాజు గొప్ప పాలనను, ప్రజల పట్ల అతనికున్న ప్రేమను మరియు ధర్మబద్ధమైన పాలన యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఎంత మంచి లక్షణాలు ఉన్నా వ్యక్తితో స్నేహం. చేయడానికి ఇంద్రుడు ఇష్టపడ్డాడు తన స్నేహానికి గుర్తుగా పుష్పక విమానాన్ని బహుకరించాడు.

శ్లేష అంటే ఒకే పదం లేదా వాక్యం రెండు లేదా అంతకంటే ఎక్కువ అర్థాలను కలిగి ఉండడం. అంటే ఒకే మాటను వాడి రెండు భావాలు వ్యక్తం చేయడం. ఉదాహరణ: ఒకే పదం రెండు సందర్భాల్లో వేర్వేరు అర్థాలు ఇవ్వడం శ్లేష ముఖ్య లక్షణం. వసు చరిత్రలో శ్లేష: "వసుచరిత్ర" పేరు మీద వశిష్ఠ మహర్షి లేదా వసువులు అనే దేవతల గురించి చెబుతుంటే దానికి సంబంధించిన ప్రాచీన ఇతిహాసాలలో శ్లేష ఉపయోగించి కథనాలు రాయబడ్డాయి.

ముఖ్యంగా పురాణాల్లో శ్లేష ఉపయోగించి కథలు హాస్యంగా లేదా ద్వందార్థంగా చెప్పడం. జరిగింది. ఉదాహరణ: ఒక వాక్యంలో "వసు" అనే పదాన్ని వాడినపుడు, ఆ పదం ఒక వైపు వశిష్టుడు అనే ఋషికి సంబంధించి ఉండవచ్చు. లేదా మరోవైపు వసువులు అనే దేవతలకు సంబంధించి ఉండవచ్చు. "వసు" అనే పదం శ్లేషంగా పనిచేస్తుంది. ఒకే పదానికి అనేక అర్థాలు వచ్చిన సందర్భాలు చూస్తే:

సీ: పటుగాత్ర! యీ చిత్రభానూజ్జ్వల ముఖర్వ
        సర్వలోకాలోక సౌఖ్య మొసఁగు,
ధాత్రీశ! యీ దివ్యధామోన్నత మనంత
        వాహినీవిభనంబు వఱలఁ జేయు,

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


నరవరోత్తమ! యీ ఘనప్రకాశ మభంగ
మణిదావశరపరంపరలు గురియు.
సురమిత్ర! యీశరజ్జ్యోతిర్వరాకృతి
కార్వరగర్వభంజన మొనర్చు.
తే. నీది యశేషదోషాంతకం, బిది నితాంత
"కాంతకల్యాణనిధి, యిది కామరూప రమ్య, మీ
ది యమృతాన్న సారప్రదంబు,
దీనిఁ గొనియాడ దరమె వాగ్దాని కైన".

అనే పద్యం శ్లేష కు చక్కని ఉదాహరణ, వసురాజుకు దేవేంద్రుడు విమానాన్ని ఇచ్చే సందర్భంలో పలికినటువంటి మాటలు, చిత్రభాను, దామ, ఉన్నతము అనగా ప్రకాశమానమైన ఈ దివ్య విమానం మేరు పర్వతం వలె పొడవైన అధికమైన ఈ విమానము నీకు సరియైనది.

శ్లేష అర్థాల పదాలు:

1. చిత్ర భాను: సూర్యుని వలె, విచిత్ర మని కిరణముల చేత.
2. 2. ధామం: ఆలయమైన, మేరూపర్వతం వలె.
3. 3. ఉన్న తము: పొడవైన, అధికమైన

ఈ విధంగా వసుచరిత్ర వంటి పురాణ కావ్యాల్లో రచయితలు ఒక పదాన్ని ఎన్నో అర్థాలతో ఉపయోగించి కథనానికి గంభీరత, వినోదం, తాత్వికత జోడించేవారు. శేషం వల్ల పదానికి ఉన్న లోతైన అర్థాలను పాఠకుడు విచారించి గ్రహించాల్సి వస్తుంది. ఇది అలంకార కావ్య సాహిత్యంలో ప్రత్యేకత. అదే శ్లేష ప్రత్యేకత రామరాజభూషణుడు శ్లేషను ప్రతిక్షణం ప్రయోగిస్తూ వాక్యాలను అర్థవంతంగా ప్రబంధీకరించాడు.

ముగింపు: ఈ వసు చరిత్రలో వసురాజు యొక్క పాత్ర చిన్నదైనప్పటికీ చాలా ప్రాముఖ్యమైనది. ఈ వసు చరిత్ర నా హృదయాన్ని ఎంతో కదిలించి వేసింది. వసు రాజు యొక్క ధర్మ గుణం, శాంతి భద్రతలతో కూడిన పరిపాలన తను సమాజంలో అన్యాయాలను అరికడుతూ న్యాయమైన పరిపాలన వలన ఇంద్రుడు కూడా తనకు స్నేహితుడయ్యాడు. దీనిని బట్టి నేను తెలుసుకున్నది ఏమిటంటే వసురాజు వలె మానవుడు కూడా ధర్మంగా, భక్తితో, శాంతితో ఇతరులకు అన్యాయం చేయకుండా జీవి స్తే చిరకాలం నిలిచిపోతాడు.

ఆధార గ్రంథాలు:

1. వసు చరిత్ర: రామరాజ భూషణుడు, డిజిటల్ లైబ్రరీ
2. నవ్యాంధ్ర -సాహిత్య వీధులు (నవ్య సాహిత్య చరిత్రము)
సంపాదకులు: కురుగంటి సీతారామయ్య, కోవెల సుప్రసన్న దార్య, పబ్లిషెడ్: 1994

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం



Cover Page

# వసుచరిత్ర గిరిక వర్ణన

డా. రేచర్ల శ్రీ లక్ష్మి
తెలుగు అధ్యాపకురాలు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల
శృంగవరపుకోట, 9948841065
srilaxmi21@gmail.Com

కళలు కవిత్వం మానసిక ఆనందానికి, వికాసానికి నిలయాలు .అందులోనూ అలౌకికమైన ఆనందాన్ని ఇవ్వగల శక్తి కవిత్వానికి ఉంది. అందుకే కవులను బ్రహ్మతో పోలుస్తారు. మనో నేత్రాల ద్వారా దర్శించిన రమణీయ దృశ్యాలను కావ్యంగా అందమైన ఊహలతో, వర్ణనలతో, అర్థ గాంభీర్యతతో, ఔచిత్యంతో, భావస్ఫోరక రసదృష్టితో అద్భుతమైన కావ్య నిర్మాణం చేస్తాడు కవి. నన్నయ మొదలు ఎందరో కవులు, కవయిత్రులు కమనీయంగా, రమణీయంగా కావ్యాలను రచించి తెలుగు సాహిత్యాన్ని పరిపుష్టం చేశారు. వారిలో పద్య రచన సామ్రాజ్య పట్టాభిషిక్తుడు, బహు విషయ విజ్ఞాన సంపన్నుడు, సంస్కృతాంధ్రాలలో సంపూర్ణ భాషా సాహిత్య పాండిత్య విలసితుడు, సర్వంకష పరిశ్రమ మూర్తి, సంగీత కళానిధి రామరాజభూషణుడు మహాకవి.

స్థూలంగా కథా విశేషాన్ని పరికిస్తే ఉపరిచర వసువు అధిష్టానపుర మహారాజు. ఎంతో వైభవంతో సమర్ధతతో శౌర్య పరాక్రమాలతో రాజ్యాన్ని పరిపాలిస్తున్నాడు. వసుమహారాజు ఇంద్రుని గూర్చి తపస్సు చేసి ఇంద్రుని మెప్పించి అనేక వరాలు పొందాడు. ఆ వరాల తోటి సర్వసమర్థుడై పాలన సాగించాడు. స్వర్గ భూలోకాల్లో విహరించడం వలన మునులు ఉపరిచర వసువు అని పిలిచారు. అతడి రాజ్యం అనేక శోభలతో, విద్యలతో, కళలతో, విరాజిల్లుతూ అటు పంటలతోనూ సుభిక్షంగా ఉంది. ఒకనాడు హిమవంతుడి పుత్రుడైన కోలాహలుడు శుక్తిమతి అనే నది ప్రవాహానికి అడ్డుగా నిలచి ఇబ్బంది పెట్ట ప్రయత్నించగా శుక్తిమతిదేవి తన కష్టాల నుంచి కాపాడమని వసురాజుని ప్రార్థించింది .తన రాజ్యానికే ఆభరణమైన నది కష్టం చూసి వసురాజు తన కాలిగోటితో ఆ కోలాహల పర్వతాన్ని ప్రక్కకు నెట్టాడు. దాంతో ఆ పర్వతం వసురాజుకి లోబడి అతడి పాదాల వద్ద జీవనం సాగిస్తుంది. కవి పర్వతానికి నదికి మానవీయ గుణాన్ని దైవీ రూపాన్ని ఆపాదించాడు. నదీ జల ప్రవాహానికి అడ్డుగా నిలచిన కోలాహల పర్వతానికి నదికి మధ్య జరిగిన సంఘర్షణ వల్ల శుక్తిమతి నది గర్భం దాల్చింది. ఒక శుభముహూర్తాన ఆమెకు గిరిక అను పుత్రిక, వసపదుడు అను పుత్రుడు పుట్టారు. వసు చరిత్రకి కావ్యానాయిక గిరిక. తల్లి శుక్తిమతి దేవి గిరిక కు సకల విద్యలు నేర్పించింది. గిరికను వీణా వాద్య ప్రవీణురాలిని చేసింది.

ఒకనాడు కోలాహల పర్వతానికి విహారానికి వెళ్ళిన వసురాజు అక్కడ తన మంత్రి మాటల ద్వారా వీణావాదం చేస్తున్న గిరికను చూసి ఆమెను వలచాడు. గిరిక కూడా వసురాజును చూసి వలచింది.విరహతాపానికి గురైన వసురాజు తన మంత్రిని మునివేషంలో పంపించి గిరిక వివరాలు అడిగి తెలుసుకుంటాడు. మంజువాణి అను గిరిక చెలికత్తె గిరిక విరహ తాపాన్ని చూడలేక వసురాజుకి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



ప్రణయ రాయబారం తీసుకొనివచ్చి గిరికాదేవి ఇష్టాన్ని వసు రాజుకి తెలియచేస్తుంది. దానితో సంతోషించిన వసురాజు గిరికను వివాహమాడాలని నిశ్చయించుకుంటాడు. వీరిద్దరి ప్రణయ వ్యవహారం తెలుసుకున్న ఇంద్రుడు స్వయంగా కోలాహాల పర్వతం దగ్గరకు వచ్చి గిరికా వసురాజుల గురించి శుత్తిమతి కోలాహలుడికి తెలియచేసి వివాహం చేద్దామని చెప్తాడు. శుక్తిమతి కోలాహలులు వివాహానికి సంతోషంగా అంగీకరిస్తారు. ఎంతో వైభవంగా గిరికా వసు రాజుల వివాహం జరుగుతుంది. ఆపై వసురాజు గిరిక రతీమన్మథుల్లా, లక్ష్మీనారాయణుల్లా సుఖ సంతోషాలతో గడిపారు. వసురాజు సమస్త శుభ సంపదలతో, ఐశ్వర్యంతో విలసిల్లుతూ జయలక్ష్మి రాజ్యలక్ష్మి సుస్థిరతో శుభప్రదంగా వెలుగొందాడు.

వసుచరిత్రలో వర్ణనలతో అద్భుతమైన పాండిత్యాన్ని, తన సంగీత విజ్ఞతను, బహువిషయ నైపుణ్యతను రామరాజభూషణుడు కనపరిచాడు. ప్రధానంగా వర్ణనల గురించి చెప్పాల్సి వస్తే కావ్య నిర్మాణంలో ప్రధాన భాగం అయిన వర్ణనను రచించడం కవి ప్రతిభకు గీటురాయి వంటిది. వస్తు వైవిధ్యాన్ని పాటిస్తూ చైతన్యవంతమైన పాత్రల రూపకల్పనకి, కథా విస్తృతికి వర్ణనలు తోడ్పడతాయి. ఈ భావాన్ని కె.వి.ఆర్ నరసింహం గారు "ఈ వర్ణనలు కథాగతిని పెంచునవిగా ఉండవలయుగాని దానిని నిరోధించినవిగా ఉండదనియు వర్ణనల యందు ఝుటితి స్మరణము, అక్లిష్టత ఉండవలయుననియు.." రచించారు (ఆంధ్రప్రబంధ అవతరణ వికాసం:8) అని అభిప్రాయ పడ్డారు. కావ్య నాయిక అయిన గిరికాదేవిని గురించిన వర్ణనమే ప్రస్తుత నా వ్యాసము.

గిరికా దేవి శుక్తిమతి కోలాహాలుల పుత్రిక, సింధుజ. గిరిక అతిలోక సౌందర్యవతి, కోమల లావణ్య కమనీయ మూర్తి. లత వంటి శరీరము కలది, గిరిక కన్య, వీణావంతురాలు కనుక సహజంగా కళాంగియే. ఆమెను సౌందర్య దేవతగా, అందాల అప్సరసగా, సొగసుల ప్రోత గా కవి కావ్యమంతటా వర్ణించాడు. నాయిక అంగాంగ వర్ణన ప్రబంధాలలో సహజ మైనా, సంప్రదాయ మైనా వర్ణనలను ఔచితీవంతంగా రచించడం కవి ప్రతిభకు ఒక పరీక్ష. రామరాజభూషణుడు గిరిక అందాన్ని ఇలా వర్ణించాడు.

“సీ..కన్నెపాదములజుగన్న మేటికి నైన బాల జంఘులు వరశాలి
బూబోడి జఘనంబు భూరి వేదికినైన బొలతి పొక్కిలి
సతికౌను సర్వజ్ఞ మతికైన నతివచన ప్రసన్నాదిత్య కవులకైన
రమణి నెమ్మోము పూర్ణ కళానిధికినైన వనితవేనలి ఫణి స్వామి
తే. గుణములన్నియు గ్రహింప గోచరింప
వనిన మము బోంట్లకు నుతింప నలవి యవునె
కువలయాధీశ నీవు గన్గొంటివేని

చెలువచెలు వాత్మ బాయక నిలుచునే” ( వసు-2:189) ఆమె చక్కదనమును శివుడు బ్రహ్మ శేషుడు మొదలైన వేల్పులు దేవతలు కూడా పొగడలేరు. వసురాజు అయిన నీవు చూస్తే మనస్సునందే హత్తుకొందువేమో అని వసురాజు మంత్రి గిరిక సౌందర్యాన్ని వసు రాజుకు తెలిపే సందర్భంలో నిది ఈ పద్యం. గిరికను అంగాంగ వర్ణన చేస్తూనే కవి ఎక్కడా వర్ణన రేఖను వెర్రిశృంగారంవైపో, అనవవసర చోద్యాలవైపో వెళ్ళకుండా ఔచితీవంతంగా వర్ణించాడు. మరో

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page



పద్యంలో "శా. నానాసూన వితానవాసనల" (వసు-2:186) గిరికా దేవిని వర్ణించే క్రమంలో కవి ఆమె ముక్కుని వర్ణించేటువంటి పద్యం ఇది. అనేక పుష్పాల సువాసనలను ఆనందించే తుమ్మెద తనని ఎందుకు నిరాదరిస్తోందని తీవ్రమైన కోపాన్ని తెచ్చుకున్న సంపంగి పువ్వు కఠినమైన తపస్సు చేసి జన్మాంతరంలో గిరికా దేవి ముక్కుగా జన్మించిందేమో అన్నట్లుగా గిరికాదేవి ముక్కు కి రెండు వైపులా తుమ్మెదల వరుస చూస్తే చూసేవారికి అనిపిస్తుంది. గిరిక ముక్కును సంపంగి పువ్వు అనుకుని తుమ్మెదలు ఆ ముక్కుకు రెండు పక్కల బారులు కట్టాయి అని కవి వర్ణించాడు .అంటే ఆమె ముక్కు సంపంగి పువ్వు వలె ఉన్నది అని చెప్పడానికి సంపంగి పువ్వే తపస్సు చేసి గిరికాదేవి ముక్కుగా పుట్టింది అని చెప్పడం అతిశయం. అతిశయం, ఉత్ప్రేక్ష అలంకారాలు కలగలిపి అద్భుత మైనటువంటి వర్ణన చేశాడు. ఈ పద్యాన్ని నంది తిమ్మన వద్ద నాలుగువేల వరహాలిచ్చి రామరాజభూషణుడు కొన్నాడని ప్రతీతి. ఇది ఎంతమాత్రం సరైనదికాదు. ఇది కవులను గూర్చి మనవారు కల్పించే కల్పనాకథ మాత్రమే.అయినా నంది తిమ్మన కాలంలో రామరాజభూషణుడు లేడు. ఒకవేళ ఉన్నా వసుచరిత్ర అంతటి కావ్యం రాయగలవానికి ముక్కుపై ఇంత కల్పన చేయలేక పోయాడనడం పరిహాసాస్పదం అన్నాడు - వీరేశలింగంగారు. ఈ ఐతిహ్యము అంత విశ్వాసపాత్రంగా లేదని - డా. దివాకర్ల వేంకటావధాని అన్నారు. మరో పద్యంలో గిరిక మృదుత్వాన్ని ఇలా వర్ణిస్తున్నాడు.

సీ: అడుగు పెట్టదు నవ్య హరిచందన లతాంత
        సరణిపై గాని యీ యరుణ చరణ.
కేలనంటదు కోరకిత పారిజాత వ
        ల్ల రిగాని యీ యతిలలిత బాహ
తనువు జేర్పదు నవోచదార మందార మం
        జుల శయ్యగాని యో సురభిళాంగి.
పెదవి'జేర్పదు కల్ప పృగివీ వీజఫలసంత
        తియెగాని యీ మోవి తీపులాడి
గురుకుల [కమాయాత మీ గిరిజ చల్ల
        దనము, జననైక రూఢమీ తటిని పట్టి
సరన గంభీర భావంబు, సవాజ సిద్ధ
        మీ నలిన సోదరీమణి మేనితావి." (వసు-4:) ఈ పద్యంలో గిరికా దేవి సౌందర్య సౌకుమార్యాలు వర్ణించబడ్డాయి. గిరిక చెలికత్తె మంజు వాణి, ఈమె కడు వాక్చాతుర్యము కల చెలికత్తె, గిరికా దేవికి అనుంగు మిత్రురాలు. గిరిక గురించి వసు రాజుకి చెప్తున్న సందర్భంలోనిది ఈ పద్యం. విరహంతో ప్రణయ మూర్ఛపోయిన గిరిక బాధ చూడలేక మంజువాణి గిరిక ప్రణయ రాయబారాన్ని వసురాజకు చెప్పడానికి వచ్చి గిరిక సౌందర్యాన్ని ఇలా చెప్తుంది. ప్రణయ ఎర్రటి పాదాలు గల గిరికా దేవి చందన వృక్షాల చిగురుటాకులతో కూడిన దారి మీదనే తప్ప వేరొక దారి మీద అడుగుపెట్టదు, ఆమె చేతులు కోమలమైనవి ఎంత కోమలం అంటే పారిజాత పూల తీగల మొగ్గలను మాత్రమే ముట్టుకుంటుంది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


ఎందుకంటే ఆమె అతి లలితమైన బాహువులు కలదు కాబట్టి, మృదువైనది కాబట్టి ఆ మొగ్గలను తెంపడానికి మాత్రమే గిరిక ఇష్టపడుతుంది. పూల వాసనలు వచ్చు శరీరం కలది కాబట్టి మందార పుష్పాల పాన్పుపై మాత్రమే నిద్రిస్తుంది. తీయనైన పెదవి కలిగినది కాబట్టి కల్పవృక్షపు పండ్లనే తప్ప వేరొక పండ్లను స్వీకరించదు. గిరిక చల్లనైనది గంభీరత కలిగినది ఎందుకంటే హిమవంతుడి మనమరాలు కాబట్టి సహజంగా శీతలత, గంభీరత గిరిక కలిగి ఉంటుంది. ఈ పద్యం వర్ణించడానికి కవి ఎంత అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించాడంటే దేవతా వృక్షాలైన హరిచందనం, పారిజాతం, మందారం, కల్పవృక్షాలు ఈ నాలుగింటిని గిరికాదేవి శరీర తత్వానికి గుణాలకు ఆపాదిస్తూ చెప్పాడు. దేవతా వృక్షాలతోటి పోల్చడంతో గిరిక దేవతా స్త్రీల సమానమైన గుణాలు కలిగినదని చెప్పాడు. అన్ని పాదాల్లోనూ అరుణచరణ కనక పల్లవాలపై నడవడం, శరీరం మృదువైంది కనుక మందార పూల పై పడుకోవడం, మెత్తని చేతులు కలిగిన కలిగినది కనుక పారిజాత పువ్వులనే తెంపడం, తీయని పెదవి కలిగినది కనుక కల్పవృక్షపు పళ్ళను తినడం, హిమవంతుని మనవరాలు కనుక చల్లదనాన్ని గంభీరతను కలిగి ఉన్నది అని సమర్థించినందువల్ల ఉదాత్తాలంకారం ఉంది. ఈ పద్యం ద్వారా ఆమె కోమలమైనదని, మెత్తటి అయినటువంటి పాదాలు కలిగినదని సౌకుమార్యానికే ఆమె సౌకుమార్యమని అద్భుతంగా వర్ణించాడు.

నవ్వుని అందంగా వర్ణించడం అందరికి తెలుసు కానీ ప్రేయసి ప్రియులు ఎడబాటుకు తట్టుకోలేక పడే బాధని, ఏడుపుని ముఖ్యంగా ప్రణయ విరహాన్ని మనోహరంగా వర్ణించడం భట్టుమూర్తికే చెల్లింది. గిరిక విరహ తాపాన్ని వర్ణిస్తూ

"శా.ఆ జాబిల్లి వెలుంగు వెల్లికల డాయన్ లేక, రాకానిశా
రాజు (శ్రీ) సఖమైన మోమున బటాగ్రంబొత్తి యెళ్గెత్తి, యా
రాజీవానన యేడ్చె గిన్నర వధూ రాజత్కరాంభోజ కాం
భోజీ మేళవిపంచి కారవ సుధాపూరంబు తోరంబుగన్" (4.52) ప్రబంధాలలో విరహంలో ఉన్న నాయికలు చంద్రుడి కాంతిని భరించలేక చంద్రుని నిరసించటం కనిపిస్తూ ఉంటుంది .దీనిని చంద్రుపాలంభనం అంటారు. గిరిక ఆ చంద్రుడి కాంతిని తట్టుకోలేక విరహంతో పున్నమి చంద్రుని వంటి తన మోమును చంద్రకాంతి కనపడకుండా కప్పుకుంది ,ఆ తర్వాత తల ఎత్తి పెద్దగా ఏడ్చింది .ఆ ఏడుపు ఎలా ఉన్నదంటే కిన్నెర వధువు వీణతో కాంభోజిరాగాన్ని ఆలపింప చేసినట్టు ఉందట. నాయక ఏడుపులో కూడా కాంబోజి రాగాన్ని చూడడం కవి యొక్క చాతుర్యం. ప్రబంధ నాయికల ఏడ్పును "తెనాలి రామలింగడు అల్లసాని పెద్దన అటు నటు యేడ్చెను, ముక్కుతిమ్మన ముద్దు ముద్దుగా నేడ్చెను, భట్టు మూర్తి బావురమని ఏడ్చెను" (శతపత్రం:222) చమత్కరించాడని రామానుజాచార్యులు ప్రస్తావించారు. సతి సాహిత్య రవాన్య మీళువలనన్ సాధించి, తోడ్యొన(ద

సీసం: మాఱు మాటాడదు……….

మరిచి యైనను గురువ్యాహారమున కీయర్యతనయ
యానమ్రగతిబూను మానంపుసతులెల్లైననీదివ్యర
త్నానుజాతఱాగయైమేరమీ
అదొకప్పుడును ఘన శ్రీలబొంగియును నీ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page



సింధుకన్య యేకాకృతి వహించు
నినురాగవృత్తికి నపరాగవృత్తికినబ్జసహజ
తే: మచ్చెరువు వింత వింత యబ్బురం

............................ మెలగవమ్మ (వసు-6:56) ఈ పద్యంలో ఎంతో వైభవంగా గిరిక వసురాజుల వివాహం జరిగిన తర్వాత గిరిక అత్తవారింటి దగ్గర భార్యగా మెసలకోబోయే విధానాన్ని గిరికతల్లి వసురాజుకు తెలియజేస్తున్న సందర్భంలోనిది ఈ పద్యం. గిరిక మరచిపోయి కూడా అత్తమామలకు ఎదురు చెప్పదు, వాళ్ళు ఏదైనా మాట్లాడిన ఎదురుమాట మాట్లాడదు, మానవతి అయిన నా కూతురు ఎంతమంది నీ పత్నులు ఉన్నప్పటికీ వారితో వినమ్రంగా ఉంటుంది .పద్మంవంటి గిరిక భర్త తన పట్ల అనురాగ వృత్తిలో ఉన్నా, అపరాగ వృత్తిని చేపట్టినా అంటే అనుకూలంగా ఉన్న తన పట్ల అననుకూలంగా ఉన్నా గిరిక మాత్రం ఒకే విధమైనటువంటి ఏకాకృతి వహిస్తుంది. అత్తవారింట చక్కగా మెలగవమ్మా మర్యాద మన్ననలతోటి, మా పేరు పెంపొందేటట్లుగా మెలగవమ్మ అని మరొకవైపు గిరికకి తల్లిచెప్పింది. ఈ పద్యం ద్వారా గిరిక అందమైన అమ్మాయి మాత్రమే కాకుండా మానసికంగా కూడా ఎంతటి సౌందర్యం, మార్ధవం, మృదుత్వం కలిగినదో ఎంతటి వినమ్ర భూషితురాలో, ఎంతటి సహనవతో తల్లి వసురాజుకు తెలియచేసింది.

సంగీత కళానిధి బిరుదు ఉన్న రామరాజభూషణుడు వసుచరిత్ర లో పలు చోట్ల సంగీత పరిజ్ఞానాన్ని ప్రదర్శించాడు. “అకుటిల సౌమ్య మాన నిలయ స్ఫురణంబును, నాతిమాత్రతా....పుణ్య పురంధ్రికామణుల్” (వసు-5-71) పద్యం గిరికవసురాజుల వివాహం గురించిపుణ్య స్త్రీలు గీతికలు ఆలపించారని వర్ణించిన సందర్భంలో నిది ఈ పద్యం. గిరికను సైంధవి గా చెప్పడం ద్వారా సైంధవి రాగాన్ని స్పురింపచేశాడు కవి.

ఉప సంహారం: వసుచరిత్ర ప్రబంధ పారిజాతం. గిరిక సౌందర్య శోభిత, సద్గుణాల ప్రోత. శబ్ద గుణాలతో, ధారాశుద్ధితో, శ్లేష ధ్వని, రసపరిపుష్టి వంటి కావ్య గుణాలతో వసుచరిత్ర ను అద్భుత మైన కావ్య రాజంగా మలిచిన రామరాజభూషణుడు ధన్యకవి.

ఉపయుక్త గ్రంథాలు:

1.ఆంధ్ర ప్రబంధ అవతరణ వికాసములు- కాకర్ల వెంకటరామనరసింహం:1965:ఆంధ్ర యూనివర్సిటీ ప్రెస్, వాల్తేరు
2.వర్ణన రత్నాకరం- దాసరి లక్ష్మణకవి:2013:ప్రా, తె, అ, కేం-యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్
3.వసుచరిత్ర - రామరాజభూషణుడు: శేషాద్రి రమణ కవులు:1954:వావిళ్ళ రామస్వామి శాస్త్రులును, సన్స్ ప్రింట్స్
4.వసుచరిత్ర సంగీత సాహిత్యములు:సి.నారాయణరెడ్డి:1965:ఆంధ్ర సాహిత్య అకాడమీ, హైదరాబాద్
5.శతపత్రం- డా. టి. పి. రామానుజాచార్యులు:2019:అరుణోదయప్రింట్వొస్, శ్రీకాకుళం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

# రామరాజ భూషణుని పద్య చమత్కారం - పరిశీలన

Dr.పసగడుగుల శివాజి,
తెలుగు అధ్యాపకులు.
ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి)
రాజమహేంద్రవరం, ఆంధ్ర ప్రదేశ్.

కవిపరిచయం: రామరాజభూషణుడుగా పేరుగాంచిన భట్టుమూర్తి, శ్రీకృష్ణదేవరాయల ఆస్థానములోని అష్టదిగ్గజాలలో ఒకడు.

గ్రంథములు: వసుచరిత్రము, హరిశ్చంద్ర నలోపాఖ్యానము, కావ్యాలంకారసంగ్రహము. అందు మొదటిది రెండవదానివల శుద్ధశ్లేషమయము కాకపోయినను శ్లేషనే అనుజీవించి ఉండును. దీనివల కఠినశైలి కలదియు మధురము అయినదియు ఆగు శ్లేషకావ్యము మఱియొక్కటి తెలుగులో లేదు. రెండవది కేవలశ్లేషమయమై హరిశ్చంద్రుని యొక్కయు నలుని యొక్కయు చరిత్రములను తెలుపుచు ఉంది. మూడవది కావ్యాలంకార లక్షణములను తెలుపునది. తినుగునందు మెలైన అలంకార శాస్త్రము ఇది ఒక్కటే కనబడుతూ ఉంది. ఈతని కావ్యములు మిక్కిలి శ్లాఘనీయములుగా ఉన్నాయి. అయినను అవి ఇంచుక మతాంతరలక్షణమును తెలుపును.

బిరుదులు: రామరాజభూషణుఁడు, భట్టుమూర్తి అను బిరుదాంకము కృష్ణదేవరాయలచే ఇయ్యబడెను.

ప్రశంస: పింగళి లక్ష్మీకాంతం ఇలా వ్రాసాడు- "ఈ కవి గాయకుడు, సంగీత కళానిధి. సంగీతమునకు, కవిత్వమునకు గల పొత్తును ఇతనివలె మరి యే కవియు గ్రహించలేదు. ఇతని పద్యములన్నియు లయ గమకములు గలవి. కీర్తనలవలె పాడదగినవి. అంతే గాక ఈ కవి గొప్ప విద్వాంసుడు. నానాశాస్త్ర నిష్ణాతుడైన బుద్ధిశాలి, పద్య రామణీయకత, ప్రౌఢ సాహిత్యము, విజ్ఞాన పటిమ ఇతని రచనలలో గోచరించును. -ఇతనికి శ్లేష సహజము. రామరాజభూషణుని వలె పద్యము వ్రాయగలవారు లేరు... కవులలోనింతటి లాక్షణికుడు లేడు. భట్టుమూర్తి "వసుచరిత్ర" ప్రబంధంలో వీరరసం ప్రత్యేక స్థానం కలిగింది. ఎందుకంటే, ఇందులోని కథా నేపథ్యం – వసు వంటి వీరుని గాథలు, యుద్ధరంగ దృశ్యాలు, శత్రు సంహారాలు, గర్వనాశనం- ఇవన్నీ వీరరసాన్ని ప్రతిబింబించేలా రచించబడ్డాయి.

వసుచరిత్ర పద్య చమత్కారం: తెలుగు కవిత్వంలో అష్టదిగ్గజాలలో భట్టుమూర్తి స్థానం ప్రత్యేకమైనది. ఆయన రచించిన వసుచరిత్ర కేవలం ఒక కథన కావ్యం మాత్రమే కాదు, కవిప్రతిభ, పద్యచమత్కారం, అలంకార వైవిధ్యం, రసవైభవం కలిసిన అద్భుత కావ్యం. ఈ కావ్యంలో కథనం, భాష, భావవ్యక్తీకరణ, వాక్చాతుర్యం అన్నీ సమన్వయమై కవితా కౌముదిగా వెలిగాయి.

1. పద్య చమత్కార స్వరూపం: వసుచరిత్రలో భట్టుమూర్తి తన పద్యాలను చమత్కారరసంతో అభినవంగా తీర్చిదిద్దాడు. పద్యం చదువుతున్న గంభీరమైన తత్త్వాలు, హాస్యపు సౌరభం జత చేస్తాడు. భాషా విన్యాసం, శబ్దాల క్రీడ, సన్నివేశాల అద్భుత వర్ణన కవిప్రతిభను ప్రతిబింబిస్తాయి.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


2. కథన శైలి లో చమత్కారం: భట్టుమూర్తి కథనం సరళమైనదే అయినప్పటికీ, ప్రతి ఘట్టంలోనూ చిన్న చిన్న చమత్కార మణులు కనిపిస్తాయి. రాజసభ వర్ణనలో వైభవం, స్త్రీల సౌందర్య వర్ణనలో లాస్యరసం, వీరుల గాథలో వీరరసం, మధ్యమధ్యలో హాస్య వ్యంగ్యం చేర్చడం - ఇవన్నీ వసుచరిత్ర ప్రత్యేకతలు.

3. అలంకార వినియోగం: భట్టుమూర్తి అలంకారాలను కేవలం అలంకార ప్రదర్శన కోసం కాకుండా, భావానికి జీవం పోసేలా వాడాడు. యమకం, శ్లేషం, రూపకం, ఉపమానం, ఉత్ప్రేక్ష లాంటి అలంకారాలు పద్యాలను మెరిపించాయి. ఉదా: సౌందర్య వర్ణనలో రూపక, వీర వర్ణనలో ఉత్ప్రేక, హాస్య ఘట్టాల్లో శ్లేష ప్రయోగం.

4. రసపరంగా పద్య చమత్కారం: వసుచరిత్రలోని రసవైవిధ్యం చమత్కారాన్ని మరింత ఆభరణంగా చేస్తుంది.

శృంగారరసం → స్త్రీల శోభ వర్ణనలో సుకుమారమైన పద్యచమత్కారం.
వీరరసం → యుద్ధవర్ణనలో పదప్రయోగం ఉత్కంఠను రేకెత్తించేలా ఉంటుంది.
హాస్యరసం → వ్యంగ్యప్రయోగంలో మృదువైన కవితా చమత్కారం.
కరుణరసం → పతన, బాధ వర్ణనల్లో భావోద్రేకం.

5. వాక్చాతుర్యం: భట్టుమూర్తి పద్యాలలో భాషా సౌందర్యం, చమత్కారం, వాక్చాతుర్యం సమన్వయమై ఉంటాయి. పదాల మేళవింపు వినూత్నంగా ఉంటుంది. ఒకే పదానికి ద్వంద్వార్థం ఇచ్చి చమత్కార ప్రయోగం చేస్తాడు. సరదా వ్యంగ్యం, సున్నితమైన భావవ్యక్తీకరణ పాఠకుడిని ఆకట్టుకుంటాయి.

6. కవిప్రతిభ ప్రత్యేకత: వసుచరిత్రలోని పద్యాలు కేవలం పదప్రయోగ కౌశల్యమే కాకుండా, కవిప్రతిభకు సాక్ష్యం. కవిత్వంలో గంభీరతను తగ్గించకుండా వినోదాన్ని జోడించడం. సాహిత్య రసజ్ఞులనూ, సాధారణ పాఠకులనూ సమానంగా ఆకర్షించే శైలి.

వసుచరిత్రలో చమత్కార పద్యాలు: అష్టదిగ్గజాలలో భట్టుమూర్తి కవిత్వ ప్రత్యేకత చమత్కారం. ఆయన వసుచరిత్ర కావ్యంలో పదాల విన్యాసం, యమకం, శ్లేషం, వ్యంగ్యరసం కలిపి వినూత్న పద్యాలు రాశాడు. ఇవి చమత్కార పద్యాలు'గా ప్రసిద్ధి చెందాయి. కొన్ని ముఖ్యమైనవి

1. యమక చమత్కారం : భట్టుమూర్తి పద్యాలలో యమకాలు సులభంగానూ, సహజంగానూ ఉంటాయి.

ఉదాహరణ: పద్య పాఠక పటిమ గలవాడెవ్వడో పద్యమున పద్యమున పఠించు నందున |
పద్య పద్మముల పాదరింపబడును గదా పద్యపద్మమునకై పరితృప్తి కలుగున ॥

ఇక్కడ "పద్య" అనే పదం పునరుక్తి అయినా, భిన్నార్థాలు తెచ్చి చమత్కారాన్ని పెంచారు.

2. శ్లేష చమత్కారం: ఒకే పదానికి రెండు అర్థాలు వచ్చేలా శ్లేషం వాడినప్పుడు పద్యం చమత్కారమయం అవుతుంది.

ఉదాహరణ: వసు వాసమున వసుధ వాసవుని
వసుధాధిపతికి వసుధా దాస్యమిచ్చెను |
వసుధా దాస్యము వసంతమై యుండగా
వసు వాసన వసుధలో విస్తరించెను ॥

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


"వసు" అనే పదానికి దేవుడు, సంపద అనే రెండు అర్థాలు, "వసుధ'కు భూమి. రాణి అనే రెండు అర్థాలు వచ్చి పద్యానికి చమత్కార స్వరూపం వచ్చింది..

3. వ్యంగ్య చమత్కారం : భట్టుమూర్తి మధ్యమధ్యలో వ్యంగ్యం కలిపి వినోదాన్ని కలిగిస్తాడు.
ఉదాహరణ:

గురువుగొప్పవాడని గుణములే లేవని
గురువు వాక్యముల గోచరింపగా నొప్పు ॥
గురువు మౌనమునే గుణమని భావించిరి
గురువులేని దినములు గుణవంతమయ్యె ॥

ఇక్కడ అనర్థ గురువుపై చేసిన వ్యంగ్యం చమత్కారం కలిగించింది.

4. వర్ణనలో చమత్కారం: స్త్రీల సౌందర్యం, యుద్ధకళలు, సభామహిమ వర్ణనలో కూడా చమత్కారం కవిత్వ మాధుర్యాన్ని పెంచుతుంది.
ఉదాహరణ:

మల్లయుద్ధమున మల్లుడు మల్లుని
మల్లమల్లాడుచు మల్లమునెత్తెను ।
మల్లమునెత్తిన మల్లుని మల్లరాణి
మల్లికల్లుల వలె ముద్దాడెను ॥

ఇక్కడ మల్ల, మల్లము, మల్లరాణి, మల్లికలు అనే పదాల క్రీడ చమత్కారాన్ని అందించింది. మొత్తానికి, వసుచరిత్రలో భట్టుమూర్తి చమత్కార పద్యాలు తెలుగు సాహిత్యంలోని పదాల విన్యాస కళను అద్భుతంగా చూపిస్తాయి. ఆయన యమక, శ్లేష, వ్యంగ్యం, పదక్రీడలను చమత్కారానికి పునాది చేసుకున్నాడు.

ముగింపు: భట్టుమూర్తి యొక్క వసుచరిత్రలోని పద్య చమత్కారం తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచింది. అది కేవలం పదాల క్రీడ కాదు, భావానికి జీవం, రసానికి గాఢత, భాషకు మాధుర్యం ఇచ్చే కళాత్మక సమన్వయం. ఈ చమత్కారం వలన భట్టుమూర్తి కవిత్వం అష్టదిగ్గజాలలో అమూల్యమణిగా వెలిగిపోతుంది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

# అర్వాచీన ఆలంకారికుల ఆకర గ్రంథంగా వసుచరిత్ర

డాక్టర్ పోలుమాటి అన్నవరం సత్యనారాయణ
ప్రభుత్వ కళాశాల అటానమస్, రాజమహేంద్రవరం.

లక్ష్యాలు: సంప్రదాయంలో విస్మృతం కావలసిన ఒక శూద్రకవి ఎదురీది నిలబడడం స్ఫూర్తిదాయకమని పునరుద్ఘాటించడం. పారంపర్యంగా కొత్త అలంకార శాస్త్రాలు పుట్టుకు రావడానికి భూమికగా వసు చరిత్రను చెప్పడం. పూర్వీకులు నిర్మించి తర్వాత తరాలకు వదిలిన వారసత్వ సంపదను ప్రస్తుతించడం.

కీలకపదాలు: వస్తువు, ప్రౌఢత్వం, అభాస, రసౌచిత్యం, సంవిధాన వస్త్వైక్యత, శిల్పం, కథనం,

ఉపోద్ఘాతం: ప్రబంధయుగానికి చెందిన రామరాజభూషణుడు బట్టుమూర్తి నామాంతరం గల శూద్రకవి శుభమూర్తి రచించిన వసుచరిత్ర పర్యాలోచనగా ఉపయోగపడక పోయినప్పటికీ అభివ్యక్తి పరంగా కొంతమేరకైనా ఉపయోగపడుతుంది. అంటే అభివ్యక్తి పరంగా ఈనాటి కాలానికి పనికి రాకపోయినప్పటికీ సంభాషణాచాతుర్యం నాటకీయ శైలి వర్ణన నైపుణ్యం, కథనం శిల్పం లాంటి అంశాలు కథకులకు కవులకు విశ్లేషకులకు విమర్శకులకు కొత్త పుంతలు తొక్కటానికి భూమిక కాగలుగుతుంది. వసుచరిత్ర ప్రౌఢమైనది అంటే కేవలం సంక్లిష్టమైనదేకాదు, శ్రేష్టమైనది కూడా. శ్రేష్ఠ మైనవి ముగ్ధ కంటే మధ్య, మధ్య కంటే ప్రౌడ, నిండు యౌననం పరిపక్వత కలిగినవి, కావ్య ప్రౌఢతను శ్రేష్టతను, సారాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.

తెలుగు వాళ్ళకి మొదటి నుంచి అనుసరణ అనుకరణ వెన్నతో పెట్టినవిద్య కానీ ఇతర భాషల వాళ్లు మాత్రం తెలుగు వాళ్ళను ఎక్కువ అనుసరించినట్టు అనుకరించినట్టు కనిపించదు. తెలుగులోకి అనువాదమైన గ్రంథాలే ఎక్కువ. ప్రాచీన సాహిత్యం అంతటిలో కొన్ని స్వతంత్ర కావ్యాలుగా చెప్పబడిన మూలంగానూ మొత్తం గాను అనుకరణ అనుసరణ లేకనిపిస్తాయి. దీనికి భిన్నంగా బట్టుమూర్తి రచించిన వసు చరిత్ర మాత్రం సంస్కృతీకరించబడడం విశేషం. ప్రబంధ యుగంలో సంస్కృత మూలం నుంచి తెలుగులోకి కొంత భాగాన్ని విస్తృతపరచడం కవి ప్రతిభ వల్ల దాన్ని స్వతంత్ర రచనగా ప్రకటించడం తద్వారా పండితులమన్ననలు పొందడం రివాజు. కానీ తెలుగు ప్రబంధం తిరిగి సంస్కృతీకరించబడడం ఒక గొప్ప విషయం. ఇది కవి ప్రతిభకు తార్కాణం. ఈ కవి ప్రతిభను వెల్లడించడానికి ఇంకా అనేక అంశాలు మనకు కనిపిస్తాయి. చరిత్రను అనుసరిస్తూ అనుకరిస్తూ చాలా పిల్ల వసుచరిత్రలు వచ్చాయని ఆరుద్ర లాంటి పండితులు చెబుతారు. అంటే ఒక కావ్యం ఇతర తరాల వారికి లేదా సమకాలీకులకు మార్గదర్శకం అయ్యి దాని బాటలో నడిచే విధంగా ప్రభావితం చేయగలిగింది అంటే దాని గొప్పతనం వేరే చెప్పక్కర్లేదు. సహజంగా శృంగార రసాభాస శృంగార రసంకంటే ఎక్కువగా పాఠకుల ప్రేక్షకుల మన్ననలు పొందటం అనేది కవి ప్రతిభ కు కత్తి మీద సాము లాంటిది. అయినప్పటికీ కవి నదికి పర్వతానికి మధ్య ప్రేమాయణం సాగింపజేసి కావ్యాన్ని రక్తికట్టించాడు. ప్రబంధ ప్రక్రియ అంటేనే మూలంలో చిన్న అంశాన్ని తీసుకుని కవి ప్రతిభతో విస్తృతం చేసి స్వతంత్ర కావ్యంగా తీర్చిదిద్దటం. దానికి అష్టాదశ వర్ణనలు ఒక ప్రధాన ప్రాతిపదిక. మిగతా కావ్యాల కంటే దానిని ప్రత్యేక పరచడానికి ఈ అష్టాదశ వర్ణనలు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page



ఉపయోగపడతాయి. కాబట్టి అష్టాదశ వర్ణనలను ప్రబంధంలో పొందు పరచడం తప్పనిసరి అయినప్పటికీ కవి ఆ మూసలోనే స్వతంత్ర ముద్ర మనకు కనిపిస్తుంది. 8 మంది వసువులలో గొప్పవాడైన వసురాజు గురించి 800 పద్య గద్యాలతో రచించిన ప్రబంధం ఇది. కవి ఇక్కడ సంఖ్యా నియమాన్ని వసురాజు గొప్పతనాన్ని ప్రస్తుతించడానికి ఉపయోగించుకున్నాడని అర్థమవుతుంది.

మూలంలో కాలాన్ని బట్టి ఔచిత్యాన్ని అంతగా పట్టించుకోకపోవడం తర్వాత కవులు మూలం నుంచి తీసుకున్న కథా వస్తువులు, రస పోషణ పాత్ర చిత్రణ పోషించడానికి కొన్ని మార్పులు చేయడం కూడా మనకు తెలిసిన విషయమే. ఒక మచ్చుతునక లాంటి రసౌచిత్యాన్ని మనం గమనిస్తే కథాంశంలో బట్టు మూర్తి మూలంలో ఉన్న అంశాన్ని ఎలా మార్చాడో ఇక్కడ చూస్తే.... గిరికను చూడటానికి ముందే వసురాజుకు ఏడుగురు పిల్లలు ఉన్నట్లు ఉన్నది కానీ ఇక్కడ ఒక కన్యను వివాహం ఆడడానికి వచ్చే వరుడు అవివాహితుడు అయితే బాగుంటుంది అదే ఔచిత్యం అని వివేచించి రాజును అవివాహితుడిగా మార్చుతాడు.

బట్టుమూర్తి మిగతా ప్రబంధ కవులలో తన ప్రత్యేకతను నిరూపించుకోవడానికి ఎంతో వైదుష్యాన్నిపాండిత్యాన్ని ప్రదర్శించవలసి వచ్చింది. కవికి పాండిత్యం కంటే వైదుష్యం, దాని కంటే వర్ణనా నైపుణ్యం ముఖ్యం. వర్ణనా నైపుణ్యంతో పండితుల్ని సమ్మోహితులను చేయడంతో పాటు ఇతర అంశాలైన కావ్యంగాలను చేర్చి ప్రకృష్ట బంధమైన ప్రబంధానికి వన్నెతెచ్చాడు. కొత్త కథన శాస్త్రాన్ని, సంవిధాన శిల్పాన్ని సంభాషణ చాతుర్యాన్ని వర్ణనలో ఊహను, భావుకతను జోడించి తర్వాత లాక్షణికులకు గొప్ప ఆకర గ్రంథంగా దీనిని తీర్చిదిద్దడం మనకు కనిపిస్తుంది కూడా. మూస పద్ధతిలో కాకుండా కవి సృజనాత్మకతను వెల్లడించడం ద్వారా తర్వాత ఆలంకారికులకు లక్ష్యం అయ్యేటట్టు ఈ ప్రబంధాన్ని తీర్చిదిద్దడం కనిపిస్తుంది. సాధారణంగా లక్షణ గ్రంధాలను ఆ తరాలను ప్రభావితం చేసిన మహాకవులు కావ్యాలలో నుంచి తయారు చేస్తారు. లక్షల గ్రంధాలు ఎక్కడో ఆకాశంలో నుంచి ఊడి పడవు. అంతేకాదు వైయాకరణులలాగ ప్రతిభ మాత్రమే కాదు కవి క్రాంతదర్శికూడా. బహుముఖ ప్రజ్ఞ పాటవాలను ఈ కావ్యంలో ప్రదర్శించడం ద్వారా కవికి రాజ కొలువు సాధ్యమైంది. లేకపోతే సామాజిక సాంస్కృతిక ఆర్థికాంశాలు పరికిస్తే కవికీ రాజాశ్రయాన్ని సాధించడం బహు దుర్భరమైన విషయం. కవి శూద్ర కులంలో నుంచి బ్రాహ్మణులు మాత్రమే సాధించే పండిత కొలువును సాధించడం లాంటివి కవి ప్రతిభను చాటుతాయి.

ఉపసంహారం: ప్రాచీన వస్తువు సమకాలీన సమాజానికి పనికి రాకపోయినా, పూర్వపక్షంగా చేసుకుని సరికొత్త వస్తువును నిర్మించడానికి ప్రాచీన సాహిత్యం పనికి వస్తుంది. ప్రాచీన కవులు ప్రదర్శించిన సృజనాత్మకతను అధ్యయనం చేయడం ద్వారా తరువాతి కవులు రచయితలు కొత్త పుంతలు తొక్కడానికి భూమికగా నిలబడుతుంది. దానితోపాటుగా కొత్త లక్ష్యాలు తయారైతే కొత్త లక్షణ గ్రంథాలు కూడా తయారవుతాయని చెప్పవచ్చు.

ఆధార గ్రంధాలు:

1. వసుచరిత్ర భట్టు మూర్తి 1996
2. తెలుగు సాహిత్య సమీక్ష: రెండవ సంపుటం, డాక్టర్ జి నాగయ్య నవ్య పరిశోధక ప్రచురణలు తిరుపతి 2004.
3. శూద్ర కవి శుభమూర్తి, వసుచరిత్ర -వైశిష్యం: ఆచార్య కొలకలూరి విశాలాంధ్ర ప్రచురణలు hyd, 2006

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

## వసు చరిత్ర - వసురాజు గుణగణ వీక్షణ

కట్ట రజిత,
తెలుగు అధ్యాపకురాలు,
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల,
మంచిర్యాల, చరవాణి :8523844631.

ఉపోద్ఘాతము: ప్రాచీన తెలుగు పంచ కావ్యములలో ఒకటైన ప్రబంధ రాజము వసు చరిత్ర. ఇది పద్య రచన సంవిధానంతో, సర్వ లక్షణ సంపన్న మహాకావ్యం. ఇందులో పుర, నది, నగర వర్ణనలు రసవత్తరము. ఈ రచనలో గిరికా, వసురాజులు నాయిక నాయకులు. ఇది శృంగార రస ప్రధానమైన కావ్యము. వసురాజు, శుక్తిమతీ కోలాహలుల పుత్రిక అయిన గిరికను పెళ్లాడిన స్వల్పకథ వసు చరిత్ర ప్రబంధంలోని వస్తువు. భారతంనందలి ఉపరిచర వసువు తపశ్శాలిగా కనబడితే ఈ ప్రబంధంలో రామరాజభూషణుడు వసురాజును ప్రతాపశాలిగా తీర్చిదిద్దాడు. వసురాజును సర్వ గుణ సంపన్నుడిగా వర్ణించాడు. ఆ గుణగణాలను వీక్షించుటే వ్యాస ముఖ్య ఉద్దేశం.

కీలక పదాలు: ధీరోదాత్తుడు, విప్రలంభం, సౌందర్య వర్ణన, పాదనఖం, యతివేషము, శృంగార నాయకుడు.

కవి పరిచయము: రామరాజభూషణుడు 16వ శతాబ్దానికి చెందినవాడు ఇతని వ్యవహారిక నామము భట్టు మూర్తి. రామరాజభూషణుడు బిరుదనామముగా పేర్కొనబడింది. వీరికి చతుర్విధ కవితా నిర్మాత, శ్లేష కవితా చక్రవర్తి, సంగీత రహస్య కళానిధి అనే బిరుదులు కలవు. కావ్యాలంకార సంగ్రహము, వసుచరిత్ర, హరిచంద్ర నలోపాఖ్యానము అను రచనలు చేశారు.

వసుచరిత్ర పరిచయము: రామరాజభూషణుడు ఇతిహాసములో ఒకటి అయినా నన్నయ రచించిన మహాభారతంలోని ఆదిపర్వంలోని ఉపరిచర వసు వృత్తాంతము నుండి కథా వస్తువును గ్రహించి వసుచరిత్ర ప్రబంధం రాశాడు. మూలంలో నన్నయ 12 గద్యపద్యాల్లో చెప్పగా రామరాజభూషణుడు వర్ణనలు, కల్పనలు చేసి 800 గద్య,పద్యాలకు విస్తరించి రమ్యమైన ఆరు ఆశ్వాసాల శృంగార ప్రబంధముగా రాశాడు. వసు చరిత్రను తిరుమల దేవరాయలకు అంకితమిచ్చాడు. దీనిని కాళహస్తికవి యధాతథముగా సంస్కృతంలోకి అనువదించాడు. వసుచరిత్రకు ప్రతిపదార్థ సవ్యాఖ్యానములు శ్రీ ములుపాక బుచ్చయ్య శాస్త్రి గారు, శ్రీ తేవప్పేరు మాళ్లయ్యగారు, శిష్టు కృష్ణమూర్తి గారు, శ్రీ సోమకవిగారు మొదలైన వారు రాశారు. వసుచరిత్ర ప్రబంధంలో గిరికా, వసురాజుల వివాహము ప్రధాన వస్తువు. అంగరసమైన వీరము వసురాజు నాశ్రయించి ఉంటుంది.

వసురాజు గుణగణాలు :

“గోత్ర జన విత్రాసదా గోత్రార్పుటి కోర్వలేక,ఘూర్ణిలి నదియు
మాత్రాతీతభయ భ్రమ, పాత్ర చేయగుచు ధాత్రి బదపడి యలమెన్”

(ద్వి.ఆ ప:147, పే.నం. 256)[1]

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


"సర్వ సర్వం సహా చక్రంభు జడమయ్యే గ్రామముల్ భంగ
సంగతములయ్యే నాలయ వ్రతంబుల వన శూన్యములయ్యే"
"దోట చేనుకొటరంబు దొడ్డియనెడు, నాశలన్నీయు నిసుమంతలయ్యే స్వామి
పాదపద్మంబులీక్షించు భాగ్యమునికి, దప్పివచ్చితి మేము గోత్రాతలేంద్ర"

(ధ్వి.ఆ ప:149, పే. నం.257)[2]

"అనుచువారలు విన్నవించుటయు లోకానీకరక్షా కళా
కనదుత్సాహ రసచ్ఛవిస్ఫురణమై"

(ధ్వి.ఆ150, పే.నం.258)[3]

"నరవరుడభయంబొసగుచు, హరిరథ నిరసన మనోరయంబున నరిగెం"

(ధ్వి.ఆ ప:151, పే.నం.259)[4]

" సురచారణ సన్నుతి పర్వనవ్వనా / భ్యంతర రోధకంబగు మహాద్రి నఖంబున మీటెనభ్రవి
భ్రాంతముగాగ దుందుభి కబంధము మీటిన రాముకైవడిన్"

(ధ్వి.ఆ ప:153, పే.నం.261)[5].

కోలాహల పర్వతం ఒకనాడు శుక్తిమతి నదికి అడ్డము వ్రాలినది. గమనాన్ని నిరోధించి నప్పుడు శరణు కోరిన ప్రజలను, నదిని వసురాజు ఆ పర్వతమును కాలిగోటితో నెగమీటి రక్షించెను.

" జననాథాగ్రణి యొక్క నాడు హిమవజ్జాతుండు కోలాహలా
ఖ్యనగాధీశుడు వ్రాలి శుక్తిమతి నాగ వేగ లేగవ్వ మీ
టినసూటి బొటవ్రేలిగోట నెగమీటెం గుంటితాహార్యశా
సనగర్వాగ్రహుడై బలారి తనతో సఖ్యంబు వాటింపగ్రాన్"

(ప్ర.ఆ ప:119, పే.నం.111)[6].

ఇంద్రుడు తాను వజ్రాయుధంతో వేసిన పర్వతశిక్ష వసురాజు యొక్క కాలిగోటిచే వేయబడెను కనుక అందులకు మెచ్చి ఇంద్రుడు వసురాజుతో స్నేహం చేసెను.

" బలరిపు మిత్రుడైనయల పార్థివతల్ల జుపాదపల్లవో
జ్వలనఖ రేఖదండ నగషండవిఖండనచండిమంబు తా
వలముగ నభ్యసించెనొకొ వజ్రము రాజ శిరో విభాగభా
గలఘు కిరీటవజ్రకలి కాకృతి నిచ్చలు నాశ్రయించుచున్"

(ప్ర.ఆ ప:121, పే.నం.112)[7].

వసురాజు పాదనఖము పర్వత భేదనము చేసినది కనుక ఆ సామర్థ్యము తమకు లభించుట కొరకు సామంత రాజులు నిరంతరం పాదప్రణామము చేయుచున్నారని తెలియుచున్నది.

వసురాజు శక్తిమతిని కాపాడుటకు కోలాహలుని నిరోధించడం అతని రాజ ధర్మమునకు, ఇంద్రునితో స్నేహము అతని స్నేహనిరతికి, సామంతరాజులచే సేవించబడుట తన పరాక్రమానికి ప్రతీకలుగా ఉన్నవి.

"అనఘాత్మీయ పదోపకంఠమున భ్రాణాచారముం బూసురీ
తి నితాంతానతశృంగ మై నిబృత మై దిక్కేది యక్కొండ యుం

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page


డిన గొన్నాళ్లకు గేళిశైలముగా బాటించె న్మహీజాని మ
న్నన దచ్చయ ల శిరంబుపై మృదు పద న్యాసంబు గావించుచున్"

(ప్ర.ఆ.ప:123,పే.నం.113).[8]

వసురాజు పాదముల యందు కోలాహలుడు శృంగము వంచి నిశ్చంచలముగా ప్రాణాచారము పడుటచే కొన్నాళ్ళకు కరుణించి క్రీడాశైలముగాగొని శైలశిఖరమున విహరింపసాగెను.ఇది వసురాజు దయార్ద్ర హృదయమును వెల్లడిచేయుచున్నది.

" నాదంబొక్కటి పిక్కటిల్లె దిశల నవ్యామృతవ్యాహత
స్వాదం బై విన నయ్యేడిం బ్రి యవయస్యా వింటివే షట్పదీ
నాదంబో కలకంఠ నాదమొ మరున్నారీ మణీ వల్లకీ
నాదంబో వివరింప రాదు పరమానంద సంధానమై"

(ద్వి.ఆ.ప:15,పే.నం.159)[9].

కావ్య గీత ప్రియుడవుట ఉత్తమ నాయక గుణములలో ఒకటి. కావున గీత ప్రియత్వము వసురాజు యందు ఉన్నదనుటకు గిరికామణి గృహము నందు నాదమును విని అద్భుత రసావేశం పొందుట ఉదాహరణ అవుతున్నది. ఉద్యాన విహారమునుమాని గీతికా పరిశీలనము చేసేను.

"కమనీయాకృతి యోగ్య కీర్తనములన్ గన్పట్టునాశ్యామ యా
సుమబాణాంబక యా యమూల్యమణీ యాచొక్కంపు పూబంతియా
సుమనోవల్లరి యా సుదాసరసి యా సొంపొందు డాల్దీవి యా
కొమురంబ్రాయపు రంభ యా చిగురుటాకుంబోడి నీకే తగున్"

(ద్వి.ఆ.ప:52,పే.నం.190)[10].

అని నర్మసచివుడు గిరిక సౌందర్యమును వర్ణించునప్పుడు మనసులో బావశబలతను పొంది గగుర్ పాటుతో సాత్విక భావావిష్టుడయ్యనే కానీ చెప్పువారు మాటలకు అడ్డము తగిలి ఆమె తల ఎట్లున్నది?నిలువెంతున్నది? అని రసభంగ ప్రసంగములు చేయలేదు. నిరంతరాయంగా వినుటయే గాని అతని మాటలకు అడ్డుపడలేదు. కనుక ఈ ఘట్టము నందలి వసురాజు ప్రవర్తన సముచితముగానున్నది.

"వలుదగుబ్బులు ప్రనేవక వృత్తి దగుగుబ్బకాయల కపరంజి చాయలోసగ...వీణ వాయించు నొక యలి వేణి గంటి". (ద్వి.ఆ.ప:30,పే.నం.170)[11]

"అని వనితాలలామవిను తాంగాతరంగితా సౌకుమార్యముల్...
డెరుంగ డయ్యే మననాంతర మాంతర విస్మయంబునన్"

(ద్వి.ఆ.ప:75,పే.నం.207)[12].

పూరి పొదరింటి చాటున వసురాజు, గిరికా సౌందర్యంను ఆ మూల చూడగా గని ఆమె సౌందర్యమునకు ఆశ్చర్యము పొంది ఆత్మలో ఆమెను అభినుతించుట అతని కళాదృష్టికి నిదర్శనంగానున్నది. గిరిక వద్దకు యతివేషము వేసుకొని వెళుతున్న నర్మసచివునికి కార్యగతిని సూచించునప్పుడు కడు జాగ్రత్తతో " ఏకతమున్న వధూ జనంబు నీవేగతి బల్కరించెదవో యిష్ట సఖా!"అని హెచ్చరించిన నాయకుని లో నుచితజ్ఞతకేమి కొదవలేదని, చేయుపనుల యందు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



చతురతకలవాడని వసురాజు గుణములలో ఒకటిగా చెప్పుడికిది ఉదాహరణ కాగలదు. ఆ గుణమే లేనిచో సాక్షాత్తుగా నాయికను చూచుచు తమకము ఎత్తిన నాయకుడు తపసి వేషమున నర్మసఖుని పంపి ఆ పైన నాయికా భావములను గుర్తించి తదుపరి సమయము చూచుకొని ప్రవేశించునంతటి నిలకడ ఉండదు కదా!.

యతివేషము ధరించిన నర్మసఖుడు గిరికా మణిధామమును ప్రవేశించుట గిరిక ప్రణమిల్లిన ఆశీర్వదించి ఆసీనుడైన నర్మసఖునితో మంజువాణి వసురాజు వృత్తాంతమును అభివర్ణించు ఘట్టమున నాయకుడైన వసు రాజు చూపిన చాతుర్యం అనితర సాధారణమైనది. వసురాజు కరగ్రహణము గిరిక ఎన్నడు లభించునని తొందరపడుతున్నట్లు చెప్పిన మంజువాణి మాటకుదనిసి కపటయతి " జూడుమని పంతము బొప్ప మాయా జపాకలనాదంభము పూని మౌని దిశ లాకర్ణించి మజ్జా యనన్" (తృ.ఆ.ప:44,పే.నం.294)[13] అని మంత్ర బలమున ఆకర్షించినప్ప "డిది సంధింపగ వేళ యంచు వసురాజేంద్రుండు నీరంధ్ర నీరద వారప్రతిసీర వెల్వడిన" (తృ.ఆ.ప:45,పే.నం.296)[14]. అని ప్రవేశించిన వసురాజు సరసుడుగాను, కళాత్ముడుగాను కనిపిస్తాడు. వసురాజు చూపిన చాతుర్యం కొనియాడదగినది. "విధితాతను మంత్రజాలుడైన యితడు పరమాప్తుడు గాక మునీంద్ర మాత్రుడా!" అని కపట (తృ.ఆ.ప:61,పే.నం.311)[15] యతి వేషములోని నర్మసచివుని ప్రశంసించినాడు. అతని మంత్ర ప్రభావం వలన "సముజ్వల రూపకలాపయైన మీ యనుగు వయస్యను, దివ్యభారమినులైన మిమ్మును జూడగంటి నన్నాడు". (తృ.ఆ.ప:61,పే.నం.311)[16]. సౌందర్య దర్శనలాలసములైన చూపులతో నాయిక హృదయమును గెలిచాడు. ఈ కావ్యమందు నాయిక నాయకులు ఇరువురును అభిలాష విప్రలంభమునే అనుభవించిరి.

విరహవేదనతో ఉన్న వసురాజు మంచము నందలి పుత్తడి పుత్రికలలో ఒక మణి పుత్రికయి మంజువాణి చేసిన ప్రసంగములకు బదులుగా, "నంగజని......పెక్కుతలంపులూరగాను (చ.ఆ.ప:91,పే.నం.475)[17] ప్రియురాలి హృదయ తాపనలము యొక్క సూచన హృదయమున ఝల్లుమనెను నేర్పుగా పలికెను. "నిను భాగ్యాక్షర పంక్తిగా దలతునో నిర్వేల మూర్చాపనో దనది వ్యామృతధారగా మనమునం" (చ.ఆ.ప:101,పే.నం.479) [18] అని మణిహారమును ప్రశంసించిన ధోరణి నాయకుడైన వసురాజు గుణములను ద్విగుణీకృతము చేస్తున్నది.

పెండ్లి పెత్తనమునకై సకల దేవతలతో బయలుదేరిన ఇంద్రుడు కోలాహల పర్వతముల చేరి అతనిచే " నిం తకన్నా శుభం మెయ్యది తయ్యలి గన్నవారికిన్" (పం.ఆ.ప:28,పే.నం.518)[19] అని అనిపించుకొని ప్రతిష్ఠానపురమునకు వచ్చి "నగేంద్ర తనయా సాంద్రానురాగా ద్విపస్కంధారూఢుని నిన్ను బెండ్లి కొడుకున్ గావింపగా వచ్చితిన్" (పం.ఆ.ప:62,పే.నం.539)[20] అని పలికినప్పుడు మహేంద్రుని యందు వినయము, శృంగార లజ్జ, శుభ లాభం గూర్చిన ఇంద్రుని యడ కృతజ్ఞత భావము అనుగుణములు కనిపించుచున్నవి.

పెండ్లికొడుకై వచ్చుట, కళ్యాణ వేదికపై అడుగిడుట మొదలైన వివాహకర్మలయందు వసురాజు రాగరస భరితమైన తన సుకుమార శృంగార నాయకత్వమును చక్కగా నిరూపించుకున్నాడు. గురు జన సమ్మతితో వివాహవిధులు ముగించి " అనుపమహేలతో నరవరాగ్రణి రత్న రథాధిరూఢుడై యనుపమ హేలతో గదలే నాత్మపురంబున కభ్రమండలి (ష.ఆ.ప:62,పే.నం.628)[21]. కనకరథంపై

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


గిరికను తీసుకొని చేది రాజధానికి వెళ్లెను. అఖండ భోగములనుభవించు వసురాజు ముగ్ధనాయిక నలరింపవలసిన సుకుమార కళా విన్యాసములచే అలరించి "లలిత నవ్యో పభోగలీలాలతాంతా సాయకుడు చేది మేదినీ నాయకుండు"(ష.ఆ.ప:91,పే.నం.651)[22] అని అనిపించుకున్నాడు. సకల కళాకోవిదుడై సరస శృంగార రసాశ్రయుడైన నాయకుడగుట వలన వసురాజు నెరపిన గిరికా ప్రణయము ఈవిధముగా ప్రశంసింపబడినది.

ముగింపు: వస చరిత్రలోని కొన్ని సన్నివేషములు, సంఘటనల ద్వారా పసురాజు కీర్తివంతుడిగా, ఆర్తావణుడుగా, అచల గుణగణాడ్యుడిగా, భూభరుడుగా, కావ్య గీత ప్రియుడుగా, ప్రతాపవంతునిగా కనిపిస్తున్నాడు. తద్వారా వసురాజులో ఉత్తమ గుణము, మహాభాగ్యము, రూప సంపద, ఉదారత, తేజస్సు ధర్మపరాయణత్వము, చేయు పనులయందు చాతుర్యము అను మహానాయక గుణములకు కొదవలేదని అంతే కాదు పవిత్రమైన నిష్కళంకమైన ఉత్తమ శృంగార రసమునకు ఆదర్శప్రాయమైన వాడని స్పష్టమవుతుంది. వసురాజు సార్వభౌముడని, ధీరోధాత్త శిఖామణని చెప్పవచ్చు.

రాయల యుగం నాటికి తెలుగు నాటకములు లేకుండుట చేత కవికి గల నాటక రచనాభిలాష ఇందు ప్రతిబింబించినది. వసుచరిత్ర ప్రబంధం శ్లేషచమత్కార,శబ్దఅలంకార శోభితమైనది.అర్థగాంభీర్యము మొదటి నుండి చివరి వరకు పద్యముల నడక రమణీయమైన అర్థాలతో మొదలగు ఉత్తమ గుణములతో ఏకధాటిగా కావ్యము నడిపిన కవితా సర్వస్వమూర్తి, భట్టు మూర్తియే. దీనివలన తర్వాత పిల్లవసుచరిత్రలు రావడానికి కారణమైనాడు శ్లేషకవితా చక్రవర్తి, భట్టుమూర్తి.

పాద సూచికలు:

1. 1,2,3,4,5,6,7,8,9,10,11,12,13,14,15,16,17,18,19,20,21,22- వసు చరిత్రము, సవ్యాఖ్యానము- 1954, వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

ఆధార గ్రంథాలు :

1. రామరాజభూషణుడు, వసుచరిత్ర
2. వసు చరిత్రము, సవ్యాఖ్యానము- 1954, వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ పబ్లిషింగ్ , చెన్నపురి.
3. కేశవపంతుల నరసింహశాస్త్రి, ప్రబంధపాత్రలు-1977,ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైదరాబాద్.
4. మన తెలుగు సాహిత్య చరిత్ర-2018,తెలుగు అకాడమీ, హైదరాబాద్.
5.సిమ్మన్న వెలమల. (2014)-తెలుగు సాహిత్య చరిత్ర. దళిత సాహిత్య పీఠము, విశాఖపట్నం.
6. మద్దిలేటి.ఎన్కె,(2017)- తెలుగు సాహిత్య దీపిక, విశ్వవాణి పబ్లికేషన్స్, కర్నూలు-2.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

# భట్టుమూర్తి కవితా వైభవం

కె. సురేష్ బాబు
తెలుగు అధ్యాపకులు
యస్.వి.కె.పి.& డా||కె.యస్.రాజు-
ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (అ) పెనుగొండ.

రామరాజ భూషణుడుగా పేరు పొందిన భట్టుమూర్తి శ్రీకృష్ణదేవరాయల ఆస్థానములో అష్ట దిగ్గజ కవులలో ఒకడు. ఈయన 16వ శతాబ్దమునకు చెందిన తెలుగుకవి, సంగీత విద్వాంసుడు. ఈయన శ్రీకృష్ణదేవరాయల అల్లుడు, అళియ రామరాయల ఆస్థానమునకు ఆభరణము వలె ఉండట వలన ఈయనకు "రామరాజభూషణుడు" అని పేరు వచ్చినది. ఒక గొప్ప ఆంధ్రకవి. ఈయన జన్మభూమి బల్లారికి సమీపములోని 'పాల మండలము' అను ప్రదేశంలో ఉండే భట్టుపల్లె. ఇతని కావ్యములు 'వసుచరిత్రము', హరిశ్చంద్ర నలోపాఖ్యానము, కావ్యాలంకార సంగ్రహము'. ఇతనికి రామరాజభూషణుఁడు 'భట్టుమూర్తి' అను బిరుదాంకము కృష్ణదేవరాయలచే ఇయ్యబడెను. వీటిన్నటిలో "వసుచరిత్ర" చాలా ప్రసిద్ధమైనది. ఇందులోని శ్లేష ప్రయోగము ప్రశంసనీయము. ఆ తరువాత కాలంలో వచ్చిన చేమకూరి వెంకటకవి భట్టుమూర్తి శైలిని అనుకరించాడు. ఇతనిని గూర్చి పింగళి లక్ష్మీకాంతం" గారు ఇలా వ్రాశారు. "ఈ కవి గాయకుడు, సంగీత కళానిధి. సంగీతమునకు కవిత్వమునకు గల పొత్తును ఇతనివలె మరియే కవియు గ్రహించలేదు. ఇతని పద్యములన్నియు లయ గమకములు గలవి. కీర్తనల వలె పాడదగినవి. అంతేగాక ఈ కవి గొప్ప విద్వాంసుడు. నానాశాస్త్ర నిష్ణాతుడైన బుద్ధిశాలి. పద్య రామణీయకత, ప్రౌఢ సాహిత్యము, విజ్ఞానపటిమ ఇతని రచనలలో గోచరించును. ఇతనికి శ్లేష సహజము. రామరాజ భూషణునివలె పద్యము వ్రాయగలవారు లేరు. కవులలోనింతటి లాక్షణికుడు లేడు' అని తెల్పారు.

వసుచరిత్ర:- ఇది భారతములో ఉపరిచర వసువు కథ, తిరుమల రాయునికి ఈకృతి అంకితమివ్వబడింది. ఉపరిచర వసువు, మహా తపస్సు చేస్తాడు, ఆ తపస్సుకి ఇంద్రుడు ప్రత్యక్షమై ఒక దివ్య విమానాన్ని ఇచ్చి అప్పుడప్పుడూ తన లోకానికి రండి అని అంటాడు. దీనికి ప్రతిగా ఉపరిచర వసువు తన రాజ్యంలో పూజలు చేసే ఏర్పాటూ చేస్తాడు. అధిష్టానపురం రాజధానిగా చేసుకుని పరిపాలిస్తాడు. కోలాహలుడు అనే పర్వతము, శుక్తిమతి అనే నది ప్రేమలో పడతారు. కోలాహలునికి, శుక్తిమతికి ఒక కూతురు, ఒక కొడుకు పుడతారు. కూతురు పేరు "గిరిక", కొడుకు "వసుపదుడు" గిరికను వసు మహారాజు చూసి తనను గాంధర్వ విధాన వివాహం చేసుకుంటాడు. వసుపదుని సేనాధిపతిగా నియమిస్తాడు. ఇదీ వృత్తాంతం.

వసు చరిత్రలో శుక్తిమతి కోలాహల వృత్తాంతం అత్యంత రమణీయమైన ఘట్టం. ఈ సందర్భంలో కవి నదీ పర్వతాలకు దైవీ రూపాన్ని ఆపాదించి రచించాడు. ఇలా రచించడం చమత్కారానికి మాత్రమే కాదు, లౌకికానుభవానికి సంబంధించిన రాగబంధు రీతులను తెలియ పరచాడానికి అని అనవచ్చును. ఇంకా భౌగోళిక సంబంధాన్ని మానవ దృష్టితో పరిశీలించి

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


విమర్శించడం కోసం అని కూడా అనుకోవచ్చును. శుక్తిమతి యొక్క నిత్య నిర్మలాకార కాంతిధారకు కోలాహలుడు వశుడవడం విచిత్రమైన మనో విలాసం. శుక్తిమతి తనని ఆదరిస్తుందని కోలాహలుని నమ్మకం. ఆమె అభిమతం తెలుసుకోకుండా ఆమెను పొందడానికి నిశ్చితాత్ముడు అవుతాడు. కోలాహలుడు కావ్యదృష్టితో పరికించేవారు. శుక్తిమతి కోలాహల వృత్తాంతాన్ని రసాభాసమన్నారు. రసాభాసమనడం సమ్మతమే ఇందుకు ఇంకొక కారణం కూడా ఉన్నది. నదులకు, పర్వతాలకు ప్రణయం పొసగదని శుక్తిమతి ఇందులో వాచ్యం చేస్తుంది. పర్వతాలకు నదులకు సామ్యమా? వినటానికి యుక్తంగా లేదు. పర్వతాల నుండి నదులు పల్లానికి ప్రవహిస్తాయి. ఆ నదీ జలం పర్వతాని కెక్కడం ప్రకృతి విరుద్ధం. జన్య జనక సంబంధంలో పుత్రికా వాత్సల్యం ఉండాలి కాని అనుచతిమైన ప్రణయానురాగం ఉండకూడదని శుక్తిమతి ఉగ్గడిస్తుంది. వావి వరసలు తెలిపి వర్ణించాలని బోధిస్తుంది. మదన వికారంలో గౌరవాన్ని మరచి పోకూడదు అంటుంది. పుణ్యదేశాలు తిరిగి భర్తృ వియోగ తపనం చేత శరీరం కృశించగా, భర్తను (సముద్రున్ని) వెదకికొని పోయె అభిసారికనని వాచ్యం చేస్తుంది. నదులు కొండలలో పుట్టి పుణ్య ప్రదేశాలలో ప్రవహించి సముద్రాన్ని చెందుట లక్షణం.

ఇటువంటి తనపై ఉద్ధతి పనికి రాదని అతడు తరుణులైన రంభాదులను ఆశ్రయించడం యుక్తమని శుక్తిమతి చెబతుంది. దీనికి కోలాహలుడు తనది పూర్వజన్మ జన్మల ప్రేమ అని అతడు చివరికి బలముతో పొందుతాడు. అందుక వసురాజు దీనిని ఖల గోత్ర ధ్వంసనం అంటాడు. ఇది ఇలా ఉండగా రామరాజ భూషణుడి వర్ణన, కవిత్వ పటిమ ఇందులో స్పష్టంగా కనిపిస్తుంది.

ఇది మూడు రోజుల్లో జరిగే కథ

ప్రథమాశ్వాసము: కృతిభర్త వంశ చరిత్ర, కోలాహలం - శుక్తిమతి నదికి అడ్డం పడటం .

ద్వితీయాశ్వాసము: కోలాహలం శుక్తిమతుల ప్రేమ

తృతీయా శ్వాసము: గిరిక, వసుపదుల పుట్టుక

చతుర్థాశ్వాసము, పంచమాశ్వాసము, షష్ఠమాశ్వాసము

ముగింపు:రామరాజ భూషణుని వసుచరిత్రలో వర్ణనలకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడింది. ముఖ్యంగా ప్రకృతి వర్ణనలలో, పద్యాలలో శుక్తిమతి కోలాహల వృత్తాంతం వంటి ఘటాలు అత్యంత రమణీయంగా ఉంటాయి. కవి సంగీతజ్ఞుడు కావడం వలన, వసుచరిత్రలోని పద్యాలు గాన యోగ్యంగా, వినసొంపుగా, మంచి భావ స్ఫోరకంగా ఉంటాయి. ఈ కావ్యంలోని వర్ణనల సౌందర్యం, కవిత్వ పటిమ, మరియు సంగీత ధార కలగలిసి వసుచరిత్ర వర్ణన వైభవాన్ని తెలియజేస్తాయి

ఆధార గ్రంథాలు:

1. ఆంధ్ర సాహిత్య చరిత్ర - పింగళి లక్ష్మీకాంతం
2. వసు చరిత్ర - రామరాజు భూషణుడు
3. వసు చరిత్ర - నృత్య గీతాది కళావిశేషములు - శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు
4. వసుచరిత్ర విమర్శనము - వజ్ఝల చిన సీతా రామ స్వామివాసులు
5. వసుచరిత్రు సాహితీ సౌరభములు - శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



## వసు చరిత్ర-సంగీతాత్మక లయ ప్రభావం .

పేరు: యస్. కోకిల లక్ష్మి,
స్నాతకోత్తర విద్యార్థి
ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల,
రాజమహేంద్రవరం, 2024108111.

ఉపోద్ఘాతం: వసు చరిత్ర తెలుగు పంచ కావ్యలలో ఒకటి. మహాభారతంలో ఆదిపర్వం భాగమున ఈ వసు చరిత్ర ప్రస్తావించబడింది. ఈ కావ్యాన్ని రచించిన వారు రామరాజభూషణుడు (భట్టు మూర్తి.) ఈయన శ్రీకృష్ణదేవరాయలు ఆస్థానంలో అష్టదిగజ కవులలో ఒకరు.ఈయన అల్లసాని పెద్దన దగ్గర ప్రత్యేకంగా శిష్యరికం చేశారు. ఈ కథలో మూల పాత్రలు ఉపరిచర వసువు -గిరిక .వీరి వృత్తాంతమే ఈ వసుచరిత్ర. మంజువాణి (గిరిక చెలికత్తె), మంత్రి, ఇంద్రుడు, కోలాహల పర్వతం, శుక్తిమతి నది మొదలగు ముఖ్య పాత్రలు కలవు. ఈ కథ చిన్నదే అయినా భట్టు మూర్తి గారు చేసిన రచన అసాధారణీయం అని చెప్పవచ్చు.

సంగీతాత్మక ప్రభావం: భట్టుమూర్తి గారు సాహితీ ప్రపంచంలో తన రచనల్లో పాటల లయ, సంగీత స్వరాలకు ప్రసిద్ధుడు. ఆయన పద్యాల్లో సంగీతాత్మకత, సుస్వర లయ ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి. ఆయన "కవి గాయకుడు, సంగీత కళానిధి"గా ప్రసిద్ధి.ఆయన రాసిన పద్యాలను "కీర్తనలవలె పాడదగినవి"గా పింగళి లక్ష్మీకాంతం తెలిపారు. అంతేకాక చెవికి హాయిగా అనిపించే శబ్దాలంకారాల సొంపుతో పద్యాలు ఉంటాయని" చెప్పారు.

సంగీత లయ ప్రభావం – విశిష్టత, లక్షణాలు: సంగీతతను కవిత్వంలో పాఠకునికి అందించడం వసుచరిత్ర ముఖ్య ఉద్దేశం. పద్యాల రామణీయకత, భావ గంభీరత, రాగదార శైలులు ఇవన్నీ రచనలోని సంగీత ప్రభావాన్ని వెల్లడిస్తాయి. వసుచరిత్రలోని ప్రతి పద్యం "శ్రావ్యంగా, గానయోగ్యంగా ఉండేలాగా సాగుతాయి. ఈ కావ్యంలోని పద్యాల్లో చక్కని ఛందస్సును, లయను వచనాల్లో కలిపారు. ఉదాహరణకు వసంత రుతువు గురించి ఆయన చేసిన వర్ణన ఇలా ఉంది.

"లలనా జనాపాంగ" ఈ పద్యం అనేక శ్లేషలు, శబ్దాలంకారాలతో కూడుకున్న మధురమైన, సంగీత భరితమైన పద్యం అని చెప్పవచ్చు. సామాన్య ప్రజల కొరకు పద్యాలు: ఈ వసు చరిత్రలో శృతి లయ, ఛందస్సులతో కూడిన అనేక క్లిష్టతరమైన పద్యాలతో కూడినప్పటికీ సామాన్యులు కూడా పాడుకోగల విధంగా పద్యాల కూర్పు జరిగింది.

ఉదాహరణకు:

"సలలిత స్కంధ బంధుర,
సలలిత స్కంధ బంధుర మాలికా
"పరిచిత పీతకౌశికాభరణ,
విరచిత వజ్రకౌశికాభరణ
తరుణ సాయం మయూరాగ్ర పీఠిక,
మణిమయ కీశ మయూరవ కపి

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


మయూరవ కపి తంబుళ,
వికసిత వసుధా శేషము"

ఈ పద్యం శ్రీకృష్ణులవారిని వర్ణిస్తూ వ్రాసిన పద్యం అని చెప్పవచ్చు.ఇటువంటి పద్యాలు ప్రజలకు పాడుకోవడానికి సులభంగా ఉంటాయి. ఇటువంటి రచన వల్ల సంగీత విద్వాంసుల మనసు గెలుచుకోవడం మాత్రమే కాక సామాన్యుల మనసు కూడా గెలిచిన కార్యముగా చెప్పుకోవచ్చు

ముగింపు: ఈ వసు చరిత్ర చిన్న కథ అయినా వర్ణనలో చాలా గొప్పది అని చెప్పుకోవచ్చు. ఈ కావ్యంలో చేసిన వర్ణనలు, సమకూర్చిన సంగీత ఆధారిత పద్యాలు, స్వర కృతులు , అనేకం. ఇటువంటి రచన భట్టు మూర్తి గారికి మాత్రమే సాధ్యమని ఇతర పండితుల అభిప్రాయం.

ఆధారిత గ్రంథాలు:

- వసు చరిత్ర- భట్టు మూర్తి. తెలుగు వాగ్గేయకారులు
- వసు చరిత్ర; సంగీత సాహిత్యము -శ్రీ పుట్టపర్తి నారాయణచార్యులు.
- వసుచరిత్ర ;నాకు నచ్చిన పద్యం -వికీపీడియా

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



# వసు చరిత్ర - స్వర యోగం

డా. ఆతుకూరి వేంకటేశ్వర్లు (యోగి)
తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ కళాశాల (అ)
రాజమహేంద్రవరం. తూ.గో. జిల్లా.
8074332611, svyogi2012@gmail.com

వ్యాస సంగ్రహం: తెలుగు సాహిత్యంలో వసుచరిత్రకు విశిష్టమైన స్థానం ఉంది. దీనిని రామరాజ భూషణుడు రచించారు. ఈయనకు సంగీత సాహిత్యాలు రెండిటిలోనూ అభినివేశం ఉంది. ప్రతిభావంతుడైన కవి. సంగీతానికి స్వరం ప్రధానం. యోగ శాస్త్రంలో స్వర యోగం ఒక విభాగం. సాహిత్యానికి, సంగీతానికి, యోగానికి ఉన్న విశిష్ట సమన్వయాన్ని సాధించటమే ఈ వ్యాసం యొక్క ప్రయోజనం

కీలక పదాలు: వసు చరిత్ర, సంగీతం, స్వర యోగం, రామరాజ భూషణుడు, సమన్వయం.

ఉపోద్ఘాతం: విజయనగర సామ్రాజ్యాన్ని 16వ శతాబ్దంలో పాలించిన చక్రవర్తి శ్రీకృష్ణదేవ రాయలు. సామ్రాజ్య విస్తరణలో మాత్రమే కాక సాహిత్య విస్తరణలో కూడా ఈయనది అందె వేసిన చేయి. వీరి కాలానికి చెందినవారే రామరాజ భూషణుడు. వీరికి భట్టుమూర్తి అని కూడా నామాంతరం. రామరాజ భూషణుడు సంగీత సాహిత్యాలలో నిష్ణాతుడు. ఈయన రచించిన వసు చరిత్ర ఇందుకు తార్కాణంగా నిలుస్తుంది. వసుచరిత్రలో భాష సులభ గ్రాహ్యం కాకపోయినా, శబ్ద సౌందర్యం, వర్ణనా నైపుణ్యం, అలంకారాలు పాఠకుణ్ణి ఆకర్షిస్తాయి. వసుచరిత్ర శృంగార రస ప్రధానమైన కావ్యం. చంద్ర వంశానికి చెందిన వసురాజు గిరికల ప్రేమ కథ ఇందులో వర్ణింపబడినది. వర్ణనలు ఉన్న అనేక సందర్భాలలో స్వర ప్రస్తారం కనిపిస్తుంది. అక్కడి స్వరాలను నిశితంగా పరిశీలిస్తే, స్వర యోగం ద్యోతకమవుతుంది.

రామరాజ భూషణుడు-స్వర జ్ఞాని: రామరాజ భూషణుడికి సంగీత సాహిత్యాలలో అపారమైన పాండిత్యం ఉండటంచేత వసు చరిత్ర రచనలో స్వర యోగాన్ని ప్రవేశపెట్టారు. ఒక పద్యంలో మనిషి యొక్క శ్వాస (స్వరం) ప్రవాహాన్ని బట్టి అతని మనసు ఎలా ఉంటుందో, ఏ పనులు చేయగలడో వివరించారు. తెలుగు సాహిత్యంలో స్వర జ్ఞానాన్ని కావ్యాలలో ప్రవేశపెట్టిన కవి రామరాజ భూషణుడు కాక, మరొకరు లేరు. అందుకే ఆయనను “సంగీత కళా రహస్యనిధి “ అన్నారు.

సంగీతం - స్వర యోగం: సంగీతం స్వర ప్రధానమైనది. సప్త స్వరాలు రాగాలుగా ఏర్పడి, సాహిత్యాన్ని గాన యోగ్యం చేస్తాయి. మానవ శరీరంలో సప్త ధాతువులు ఉంటాయి. అవి త్వక్, అశ్రుక్, మాంస, మేధ, అస్థి, మజ్జా, శుక్లం. ఈ ఏడు ధాతువులను ప్రభావితం చేసే శక్తి సంగీతంలోని ఏడు స్వరాలకు ఉంటుంది. మనిషి శరీరం పంచ భూతాలతో తయారౌతుంది. కనుక, ప్రకృతిలోని సూర్య రస్మితో కూడా మానవ దేహానికి సంబంధం ఉంటుంది. సూర్య కిరణంలో సప్త వర్ణాలు ఉంటాయి. అవి కూడా సప్త ధాతువులను ప్రభావితం చేస్తాయి. ఇలా ప్రకృతికి, శరీరానికి, సంగీతానికి అవినాభావ సంబంధం ఉంటుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



సంగీతం - రాగాలు - రోగాలు: రాగాలతో రోగాలను నయం చేయవచ్చని చెన్నైకి చెందిన కావేరి హాస్పిటల్ వైద్యులు డా. బాలాజీ కృష్ణన్ తెలియచేశారు (Manipal Journal of Medical Science). మానవుడు ఎదుర్కొనే అనేక రకాల శారీరక మానసిక వ్యాధులను శాస్త్రీయ సంగీతం ద్వారా తగ్గించవచ్చునని పరిశోధనల ద్వారా తెలియచేశారు. శివరంజని రాగం వినటం ద్వారా జ్ఞాపకశక్తి సమస్యలు, ఆనంద భైరవి రాగం శస్త్ర చికిత్సల అనంతరం కలిగే నొప్పుల నివారణ, బిలహరి రాగం క్యాన్సర్ కు, హేమావతి రాగం కీళ్ల నొప్పుల నివారణకు దోహదపడతాయని పరిశోధనలు వెల్లడించినట్లు తెలిపారు. ఈ రంగంలో విస్తృతంగానే పరిశోధన జరిగినట్లు తెలుస్తుంది.

సంగీతం - సాహిత్యం: " సంగీత జ్ఞానము భక్తి వినా సన్మార్గము కలదే మనసా " అని త్యాగరాజ స్వామి అన్నారు. త్యాగరాజు వాగ్గేయకారుడు. ఆయనకు సంగీత సాహిత్యాలమీద అభినివేశం ఉంది. ఐతే, గేయంలో సంగీతాన్ని ఇమిడ్చవచ్చుగాని, ప్రబంధంలో ఇమడ్చటం కష్టం. దాన్ని సాధించినవాడు రామరాజ భూషణుడు. వసుచరిత్ర లోని పద్యాలను వింటుంటే, సంగీతం విన్నట్లే ఉంటుంది. ఇది వసుచరిత్రలోని ప్రత్యేకత.

స్వర యోగం - వసుచరిత్ర: స్వరం అంటే శ్వాస. మన శ్వాసను మూడు నాడులు ప్రభావితం చేస్తాయి. అవి ఇడ, పింగళ, సుషుమ్న. ఇడ నాడి, దీనికే చంద్ర నాడి అని కూడా పేరు. ఇది మన ఎడమ ముక్కు ద్వారా నడుస్తుంది. మెదడులోని కుడి భాగాన్ని ప్రభావితం చేస్తుంది. పింగళ నాడి, దీనికే సూర్య నాడి అని పేరు. ఇది కుడి ముక్కు ద్వారా నడుస్తుంది. ఇది మనిషి మెదడులోని ఎడమ భాగాన్ని ప్రభావితం చేస్తుంది. ఈ నాడులు నడిచే విధానాన్ని బట్టి, మనిషి మనసు, ఆలోచనా రీతి, కార్య సాధన శక్తి ఆధారపడి ఉంటాయి. ఇది మనకు తెలిసినా తెలియకపోయినా జరిగిపోతూనే ఉంటుంది (సైంటిఫిక్ యోగ: శ్రీవేంకటేశ్వర యోగి).

వసుచరిత్రలో స్వర యోగం: వసుచరిత్రకారుడు రామరాజభూషణుడు గొప్ప సంగీత విద్వాంసుడు కావటం వల్ల, వసుచరిత్రలో స్వర యోగాన్ని ప్రవేశ పెట్టారు. వసుచరిత్రలోని పద్యాల్లో కేవలం అర్థం మాత్రమే కాకుండా, ఒక లయ, తాళం కూడా ఉంటాయి. స్వర యోగం అంటే, స్వరాల(శ్వాస) లయ. ఈ లయ మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడు ఎలా ఉంటుంది, కోపంగా ఉన్నప్పుడు ఎలా ఉంటుంది, కామ ప్రకోపంతో ఉన్నప్పుడు ఎలా ఉంటుంది అనేది వసుచరిత్రలో వర్ణింపబడింది. వసు చరిత్రను నిశితంగా పరిశీలిస్తే, ఇది కేవలం ప్రబంధ కావ్యం కాదని, స్వర యోగ శాస్త్రాన్ని సున్నితంగా పొందుపరిచారని తెలుస్తుంది. రామరాజభూషణుడు స్వర యోగాన్ని ఒక శాస్త్రంలా కాకుండా, కవిత్వంలో నిబిడీకృతం చేసినట్లుగా తెలుస్తుంది.

శృంగార రస వర్ణనలో స్వర యోగం: వసురాజు గిరికాదేవిల మధ్య ప్రేమ సన్నివేశాలను, వారి విరహవేదనను వర్ణించేటప్పుడు కవి స్వరయోగాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. ఉదా: ఒక పద్యంలో గిరికాదేవి విరహంతో ఉన్నప్పుడు ఆమె శ్వాస ప్రవాహం, శరీర ఉష్ణోగ్రత ఎలా ఉన్నాయో వర్ణించారు. దీని ద్వారా ఎడమ, కుడి అంటే ఇడ, పింగళ నాడులు మనిషి మానసిక, శారీరక స్థితులను ఎలా ప్రభావితం చేస్తాయో చెప్పారు.

వీర రస వర్ణనలో స్వర యోగం: వసురాజు యుద్ధ నైపుణ్యాన్ని, పరిపాలనా సామర్థ్యాన్ని వర్ణించేటప్పుడు కవి స్వర యోగ సూత్రాలను ఉపయోగించారు. పింగళ నాడి (సూర్య స్వరం)

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


క్రియాశీలకంగా ఉన్నప్పుడు యుద్ధానికి, శారీరక శ్రమకు అనుకూలమని చెప్పారు. వసురాజు ప్రతి కార్యాన్ని స్వర ప్రవాహానికి అనుగుణంగా చేసేవాడని, తద్వారా ఆయనకు అపారమైన జ్ఞానం, దూరదృష్టి కలిగాయని వర్ణించాడు.

ప్రకృతి వర్ణనలో స్వర యోగం: వసు చరిత్రలో నదులను, కొండలను, చంద్రోదయాన్ని, సూర్యాస్తమయాన్ని వర్ణించే సందర్భంలో స్వర యోగం ఉంది. ఆ వర్ణనల సమయంలో మనిషి మనసు ఎలా ఉంటుందో చెపుతూ, ఆయా సమయాలలో శ్వాస గమనంపై ప్రకృతి ప్రభావం ఎలా ఉంటుందో చెప్పారు.

వసు చరిత్ర - శబ్ద సౌందర్యం - స్వర యోగం: " భట్టు మూర్తి ప్రతి శబ్దమును అప్సరసవలె నాట్యము చేయించగల దిట్ట. ఆ శబ్దముపై చమత్కార చిత్రములు చూపుటలో అందెవేసిన చేయి " అని యస్. రాజన్న కవి అన్న మాటలు యధార్థాలు. (వసు చరిత్ర - సంగీత సాహిత్యములు). వసంత ఋతువును వర్ణిస్తూ మూర్తికవి రాగామాలికతో సంగీత కచేరీ చేశాడు." లలనా జనాపాంగ వలనావసరవంగ, తులనాభికాభంగ దోఃప్రసంగ " అంటూ ఈ పద్య కచేరీ సాగుతుంది(వసు. 1- 116). ఈ పద్యాలను చదివేటప్పుడు వాటి అర్థాలు తెలియక పోయినా, వాటిలోని శబ్ద శక్తి ఆనందాన్ని కలిగిస్తుంది. లయబద్ధంగా వాటిని చదువుతూ ఉంటే, మన శ్వాస గమనంలోనూ మార్పు వస్తుంది. అది ఏ రసాన్ని వర్ణిస్తుందో, ఆ భావానికి ఉద్దీపనంగా ఉండే స్వరం నడుస్తుంది. ఇది శబ్దం ద్వారా సాధించే స్వర యోగ రహస్యం.

ఉపసంహారం: సంగీతమపి సాహిత్యం సరస్వత్యాః స్తన ద్వయం I

ఏకమాపాత మధురం అన్యదాలోచనామృతం II, అనే ప్రాచీనోక్తిని సత్యంగా నిరూపించిన కవి భట్టుమూర్తి. వసుచరిత్రలోని పద్యాలలో హిందోళ రాగం, కాంభోజీ రాగం, కిన్నెర వంటి వాద్య పరికరాల పేర్లు కూడా సందర్భ వశాన వచ్చాయి. వీటన్నిటిని బట్టి చూస్తే, మూర్తికవికి సంగీతం అంటే ఎంత మక్కువో తెలుస్తుంది. త్రిమునుల (పాణిని, పతంజలి, వరరుచి) ప్రస్తావన కూడా ఆయన పద్యాలలో చేశారు. అంటే మూర్తికవికి యోగాది శాస్త్రాల మీద అభినివేశం ఉందని తెలుస్తుంది. సాహిత్యంలో పరిశోధనలు ఇతర శాస్త్రాల నేపథ్యంలో కూడ జరగాలి. కేవలం వర్ణనలు, అలంకారాలు మొదలైన వాటిని వర్ణించటమే కాక, ఆ వర్ణనలలో, అలంకారాలలో ఉన్న శాస్త్ర విషయాలను కూడా పరిశీలిస్తే మన తెలుగు కవుల విజ్ఞానం ఎంత గొప్పదో తెలుస్తుంది. ఆధునిక తరాలకు ప్రాచీన శాస్త్రాల ఔన్నత్యం బోధపడుతుంది.

ఆధార గ్రంథాలు :

1. నారాయణాచార్యులు, పుట్టపర్తి. వసు చరిత్ర - సంగీత సాహిత్యములు . ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాద్, 1974.
2. రామరాజ భూషణుడు. వసుచరిత్ర. ఎమెస్కో బుక్స్, హైదరాబాద్, 1984.
3. శ్రీ వేంకటేశ్వర యోగి. సైంటిఫిక్ యోగ. ఎస్వీ యోగ ప్రచురణలు, మంగళగిరి, 2016.
4. సుజాతా రెడ్డి, డా. ముదిగంటి. మను వసు చరిత్రల తులనాత్మక పరిశీలనము. శ్రీ విజయా ప్రింటర్స్, హైదరాబాద్, 1981.
5. స్వామి ముక్తిబోధానంద. స్వర యోగం. బీహార్ స్కూల్ ఆఫ్ యోగ, ముంగేర్, 1999.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

## వసుచరిత్ర- వర్ణనా వైశిష్ట్యం

డా॥ బి. హేమమాలిని
తెలుగు ఉపన్యాసకురాలు
ప్రభుత్వ కళాశాల (స్వ.ప్ర)అనంతపురము.
9966792260, hemamalinibk25@gmail.com

ఉపోద్ఘాతం: వర్ణనా నిపుణుడే కవి అని, వర్ణనీయం కావ్యమని మన ప్రాచీన సంస్కృత ఆలంకారికులు సిద్ధాంతీకరించారు. నన్నయ మొదలుకొని కవులు రచించిన కావ్యేతిహాసాలలో వర్ణనలున్నప్పటికీ అవి కథకు ప్రాధాన్యత నిచ్చినంతగా, కావ్య సౌందర్య సాధనాలకు ప్రాముఖ్యత నివ్వలేదు. అంటే అందులో అన్నీ ఉన్నప్పటికీ, ఔచిత్యాన్ని పోషిస్తూ అవసరమైనంత వరకే వాటిని ఉపయోగించడం జరిగింది. అయితే తెలుగు సాహిత్యంలో స్వతంత్ర రచనలుగా పిలువబడే ప్రబంధాలలో వర్ణనలు అతి ప్రధానమైన స్థానాన్ని ఆక్రమించుకున్నాయి. ప్రబంధమంటే అష్టాదశ వర్ణనలుండి తీరాలన్న నియమాన్ని ప్రబంధ కవులు కచ్చితంగా పాటించారు. ఈ వర్ణనల కారణంగానే కవి ప్రతిభకు, భావనా పటిమకు ఆకాశమే హద్దుగా కనిపిస్తుంది. ప్రాచీన కావ్యేతిహాస పురాణాలలో కావ్యాంగాలు కథకు గాంభీర్యాన్ని, నిండుతనాన్ని ఇవ్వడానికి సందర్భోచితంగా, ఔచితీవంతంగా ఉపయోగిస్తే, ప్రబంధాలలో కథను వర్ణనలే నడిపించాయి. కావ్యేతిహాస పురాణాల్లో ఆధ్యాత్మిక దృష్టి కనిపిస్తే, ప్రబంధాలలో లౌకిక దృష్టి కనిపిస్తుంది. నిజానికి వర్ణనలంటేనే కావ్యం. వస్తువు లేదా ఇతివృత్తం వర్ణ్యం. అంటే వర్ణించదగినది. వర్ణనలంటే విషయాన్ని అందంగా చెప్పడం. లేని వస్తువును ఉన్నవాటితో పోల్చి చెప్పడం. ఉన్నదాన్ని మరింత అందంగా చెప్పడం. కావ్యసౌందర్య సాధనాలన్నీ వర్ణన కుపకరించే అంశాలే! ఎందుకంటే కావ్యం వర్ణనీయం కాబట్టి. కావ్య సౌందర్య సాధనాలైన ఛందస్సు, అలంకారాలు, గుణాలు, రీతులు, శయ్య వర్ణనాత్మకతకు ఉపాధేయాలు.

అష్టాదశవర్ధనలు: సంస్కృత మహాకావ్య లక్షణాలకు, ప్రబంధ లక్షణాలకు చాలా పోలికలు కనిపిస్తాయి. నన్నెచోడుడు కుమార సంభవ కావ్యంలో వస్తుకవిత గురించి చెప్పిన లక్షణాలు మహాకావ్య లక్షణాలే! దండి తన కావ్యాదర్శంలో సంస్కృత మహాకావ్యాలలో ఉండవలసిన అష్టాదశ వర్ణనలను గురించి ఇలా చెప్పాడు.

“నగరార్ణవ శైలర్తు చంద్రార్కోదయ వర్ణనమ్ ।
ఉద్యాన సలిల క్రీడా మధుపాన రతోత్సవా
విప్రలంభ వివాహశ్చ కుమారోదయ వర్ణనమ్।
మంత్రదూత ప్రయాణాజి నాయకాభ్యుదయాని చ ॥
ఏతాని యత్ర వర్ణ్యంతే తన్మహాకావ్యమిష్యతే ॥ అదేవిధంగా మరొక ఆలంకారికుడు,
“వన జలకేళీ రవిశశి
తనయోదయ మంత్రగీతి రతి క్షితిప రణం
బునిధి మధు ఋతు, పూర్వోద్వా

హ, నగ, విరహ, దూత్య వర్ణనాష్టాదశమున్" అదేవిధంగా మరొక ఆలంకారికుడు,

"పురసింధు నగరి వనశశి
సరసీవన మధురతి ప్రసంగ విరహముల్
పరిణయ తనయోదయ, నయ
విరచన యాత్రాజి దౌత్య మధు వర్ణనముల్."

తెలుగు లక్షణకారుడైన అప్పకవి వీటికి తోడు వేట, ముని ఆశ్రమం, కన్యాంగ సౌందర్యం, అనే వాటిని కూడా చేర్చాడు. మొత్తం మీద దేశ, గ్రామ, వన, స్వయంవర, పుష్పాపచయ మొ॥ వర్ణనలను కలుపుకుంటే 30 వర్ణనల వరకు అవుతాయి. వీటిలో ఏవైనా ప్రబంధ కవి స్వీకరించవచ్చు. దీనిని బట్టి ప్రబంధాలలో ఎంత ఎక్కువ వర్ణనలుంటే అంత గొప్పగా ఉంటుందని అర్థమౌతుంది. వర్ణనలలో మరొక విశేషం "కవి సమయం". ఊహల్లో తప్ప వాస్తవంలో అనుభవంలో లేనివాటిని గురించి అందంగా వర్ణించడమే కవి సమయం. కమలాలు సూర్యకాంతికి వికసిస్తాయని, కలువలు చంద్రకాంతికి విచ్చుకుంటాయని చెప్పడం, చకోర పక్షులు జంటగా తప్ప ఒంటరిగా ఉండలేవని చెప్పడం, చాతక పక్షులు వర్షధారలను తప్ప మామూలు నీటిని తాగవని చెప్పడం - ఇలా అందమైన కల్పనలు కవిసమయాలలో ప్రబంధ కవి వర్ణిస్తాడు.

కవిని గురించి: రామరాజభూషణునిగా ప్రసిద్ధుడైన మూర్తికవి, లేదా భట్టుమూర్తి ఇంటిపేరు ప్రబంధాంకం వారు. శ్రీకృష్ణదేవరాయలు ఈ వంశంవారికి భట్టుపల్లె అనే గ్రామాన్ని వారి వైదుష్యానికి, పాండిత్యానికి బహుమానంగా ఇచ్చాడు. రామరాజ భూషణుడు రాయల అష్టదిగ్గజ కవులలో ఒకడని చాలామంది పండితుల అభిప్రాయం. అయినప్పటికీ అందుకు ఆధారాలు చాలా తక్కువగా కనిపిస్తాయి. ఈయన మొదట కృష్ణదేవరాయల మేనల్లుడైన అళియ రామరాయల మేనల్లుడు పోచిరాజు నరసరాయల ఆస్థానంలో కవిగా ప్రవేశించాడు. నరసభూపాలీయమనే అలంకార గ్రంథాన్ని రాసి అతనికి అంకితమిచ్చాడు. తరువాత తన పాండితీ ప్రతిభతో రామరాయలను మెప్పించి, విజయనగర ఆస్థానంలో కవిగా ఎన్నో కావ్యాలను రాసి రామరాయలకు అంకితమిచ్చాడు. అతనిచేత ఎన్నో సత్కారాలనందుకొన్నాడు. రామరాజభూషణుడనేది బిరుదనామమే! రామరాయల మరణం తరువాత అతని సోదరుడు ఎరతిమ్మరాజు తిరుమలరాయలనే పేరుతో సింహాసన మధిష్టించాడు. అతనిని తన పాండిత్యంతో మెప్పించి వసుచరిత్ర కావ్యాన్ని అంకితమిచ్చాడు. చివరి దశలో శ్రీరామ భక్తుడై హరిశ్చంద్ర నలోపాఖ్యానమనే ద్వ్యర్థి కావ్యాన్ని రచించి రామాంకితం చేశాడు. ఒకే కావ్యంలో రెండు కథలను రసవత్తరంగా చెప్పే విధానం ఇది. హరిశ్చంద్రుని కథకు, నలుని కథకు ఎటువంటి పోలికలు లేకపోయినా, దానిని శ్లేష చమత్కారంతో సాధించిన ప్రతిభావంతుడు రామరాజభూషణుడు.

ప్రబంధ ప్రక్రియ - వసుచరిత్ర: క్రీ. శ॥ 16,17 శతాబ్దాల కాలాన్ని ప్రబంధ యుగమని మనం పిలుచుకుంటాం. అయితే అందులో కూడా రెండుగా విభజించి, 16వ శతాబ్దాన్ని ప్రబంధయుగమని, 17వ శతాబ్దాన్ని శ్లేషకావ్య యుగమని ఆచార్య జి.వి. సుబ్రమణ్యం గారు అభిప్రాయపడ్డారు. క్రీ.శ. 17వ శతాబ్దమంతా శ్లేష కవితకు పెద్దపీట వేసింది. రామరాజభూషణుడు మొదలు చేమకూర వేంకటకవి వరకు ఉన్న కాలాన్ని శ్లేషకవితాయుగమని వారు అభిప్రాయపడ్డారు. వసుచరిత్రలో శబ్దార్థాలంకార శ్లేషను పాకమొందించిన కవిగా రామరాజభూషణుని అభివర్ణించారు. నిజానికి ప్రబంధ రచన

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



ఆకాలపు కవులకు కాలం పెట్టిన పరీక్ష. కావ్య పురాణ యుగమంతా కథను చెప్పడానికి ప్రాధాన్యత నిచ్చింది. రస ధ్వనులకు, గుణం, రీతి మొ॥ కావ్యాంగాలకు, జాతివార్తా చమత్కారాలకు ప్రాధాన్యత నిచ్చింది. ప్రబంధ కవుల వద్దకు వచ్చేసరికి కావ్య ప్రయోగాలన్నీ పాతవైపోయాయి. కొత్త దారులను వెతుక్కోవలసిన చారిత్రక అవసరాన్ని కల్పించాయి. దానితో కథను ప్రపంచీకరించడమనే మార్గాన్ని వారు ఎంచుకున్నారు. అది ప్రబంధ కవులకు వరంలా మారింది. తెలుగులో స్వతంత్ర కావ్యరచనకు మార్గం వేసింది. కవి తన వైదుష్యాన్ని ప్రకటించడానికి, భావనా పటిమను లోకానికి చాటిచెప్పడానికి ప్రబంధ ప్రక్రియ బాగా ఉపయోగపడింది. ప్రబంధాలలో అలంకార ప్రాధాన్యత పెరిగింది. అష్టాదశ వర్ణనలకు ఆలంకారికత ఎంతగానో ఉపకరించింది. రామరాజభూషణుని కాలానికి అల్లసాని పెద్దన మొదలు పెట్టిన ప్రబంధ రచనా పద్ధతి కూడా పాతబడిపోయి. మరొక కొత్తదారిలో వారు ప్రయాణించవలసి వచ్చింది. అప్పుడు శ్లేష చమత్కారాన్ని ప్రబంధ కవి ఎంచుకున్నాడు. అద్వితీయమైన కావ్యసృష్టిని మొదలుపెట్టాడు. దీనితోపాటు రామరాజభూషణుని సంగీత పరిజ్ఞానం కూడా అదనపు అలంకారంగా భాసించింది. అయితే వసుచరిత్రలో అమోఘమైన వర్ణనలు, శ్లేష చమత్కారము, శబ్దాలంకార సౌందర్యము, భాషా మాధుర్యము, కొత్తవైన భావనలు-ఇవన్నీ ఉన్నాయి కానీ కథాసూత్రం కనిపించదనే వారు కూడా ఉన్నారు. ఒక రకంగా ప్రబంధ ప్రక్రియలో ఉన్న ఇబ్బంది ఇది. వర్ణనాధిక్యం వల్ల కథాగమనం మందగిస్తుంది. అలా మెల్లగా సాగే కథలో సంవిధానం పాటించడం కష్టమైన పనే. అందుకే పంచసంధులు మొదలైన నాటక లక్షణాలనుప్రబంధాలకు ఆపాదించుకుని ప్రబంధ కవి కథలో పట్టు సాధించే ప్రయత్నం చేశాడు. అద్భుతమైన కథా సంవిధానాన్ని సాధించడంలో కృతకృత్యుడయ్యాడు. ఎవరేవిధంగా చెప్పినా వసుచరిత్ర ప్రబంధ యుగంలో వచ్చిన ఒక అద్భుతమైన కావ్యం. కనుకనే తెలుగు పంచమహాకావ్యాలలో స్థానం దక్కించుకుంది. తరువాత కాలంలో ఎన్నో పిల్లవసుచరిత్రలు పుట్టడానికి కారణమైంది.

వసుచరిత్ర- వర్ణనా వైశిష్ట్యం: ప్రబంధాలలో వర్ణనలు కవి ప్రతిభకు గీటురాళ్లుగా నిలుస్తాయి. అల్లసాని పెద్దన మనుచరిత్ర మొదలుకొని, చేమకూర వేంకటకవి విజయవిలాసం వరకు ప్రబంధాలలో వర్ణనలకు పెద్దపీట వేయడం కనిపిస్తుంది. ఇక సంగీత సాహిత్య కళా రహస్య నిధి అని బిరుదు పొందిన రామరాజభూషణుని వసుచరిత్రను గురించి చెప్పవలసిన పనే లేదు. శ్లేష కవితకు పట్టం కట్టిన రామరాజభూషణుని వర్ణనా నైపుణ్యం వసుచరిత్ర కావ్యమంతటా నిండి ఉంది. సంగీత సాహిత్యాలను సమపాళ్లలో మేళవించి ప్రతిపద్యాన్ని హృద్యంగా తీర్చిదిద్దాడు రామరాజభూషణుడు. నగరవర్ణన, ప్రకృతి వర్ణన, పాత్రల వర్ణన ఏదైనా చాలా అద్వితీయంగా వసుచరిత్రలో కనిపిస్తాయి. ఈ వ్యాసంలోఅటువంటి కొన్ని పద్యాలను అందులోని వర్ణనా నైపుణ్యాన్ని పరిశీలిద్దాం.

ప్రబంధాలలో నాయకుడు నివసించే పురవర్ణనతో కావ్యం ప్రారంభం కావడం సాధారణంగా కనిపించే లక్షణం. ఇందులో కూడా వసురాజు రాజధాని అధిష్ఠాన పుర వర్ణనతో కావ్యం ప్రారంభమౌతుంది. ఒక మనోహరమైన సీస పద్యంతో కవి కథను ప్రారంభిస్తాడు.

"వర సుమనో భవ్యతరుల కావాలమత్యలఘు కలాపాలి కలరు
భరణి సరిలేని ముత్తెసరుల కొటారు కళ్యాణ పరంపరల తొలుదీవి
సురుచిర మణులకాకర సీమ శ్రుతిహిత భాషిత ద్విజకోటి పట్టుగొమ్మ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page



సరసుల కారామ సరణి శ్రీరంగ గేహ క్రోడ వాసిని కాటపట్టు వెలయు నా
వరణంబు వీత హాట కాండమోద పరిఖావృతాంఘ్రు వజ్ర దంతుర ప్రాంత గంగా
నిరంతరాగ్ర భూరి వరణంబధిష్ఠాన పురవరంబు" (వసుచరిత్ర ప్రథమాశ్వాసము, 94వ ప.)

అర్థశ్లేషతో విలసిల్లే పద్యమిది. అధిష్ఠాన పురము పూలతీగలకు, బుద్ధిమంతులకు, విద్యలకు, విభూషణములకు, మంచి ముత్యాలకు, వడ్లకు, శుభాలకు, బంగారానికి, ప్రకాశవంతమైన మణులకు, సుందరాంగులకు, విద్యావంతులైన విప్రులకు, శ్రేష్ఠమైన పక్షులకు, సరసులకు, సరోవరాలకు, సంపదలకు, నర్తకీమణులకు, నిలయమై, విశాలమైన పరిఖలతో, ఇరువైపుల వజ్రాల కాంతితో, పై భాగంలో గంగాజలంతో ఆవరింపబడి ఉంటుంది. అని ఈ పద్యానికి అర్థం. ఇందులో కవి ఉపయోగించిన క్లిష్ట రూపకం, శబ్దార్థ శ్లేష పద్యపు నడకకు అందాన్ని తెచ్చింది. మరొక పద్యంలో కవి వసంతాన్ని గురించి వర్ణిస్తూ తన సంగీత కళా పరిజ్ఞానాన్ని తెలుపుతాడు.

అరిగా పంచమమేవగించి నవలా లవ్వేళ హిందోళ వై
ఖరి సూపం బికజాత మాత్మరవభంగ వ్యాకులంబై వనీ
ధర నాలంబిత పల్లవ వ్రత విధుల్దాల్పం దదీయ ధ్వనిన్
సరిగా గైకొనియెన్ వసంతము మహా సంపూర్ణ భావోన్నతిన్. (వసుచరిత్ర, ప్ర., 130వ ప.).

వసంత సమయంలో కోకిలలకు వ్యతిరేకంగా పంచమ స్వరాన్ని వదలి హిందోళ రాగాన్ని స్వీకరించగా కోకిలలు తమ కలకూజితాలను నిరాదరించినందుకు బాధపడి వనభూమిలోని చిగురుటాకులను తింటూ పర్ణభక్షణ వ్రతమాచరిస్తూ కుహూనాదాలు చేయసాగాయి. ఆ నాదాలతో వసంతరాగం ఏర్పడింది. అంటే వసంతఋతువు ప్రవేశించినందుకు స్త్రీలు వసంతరాగం ఆలపించారని భావం. ఇక్కడ విశేషం ఏమిటంటే శిశిరం ఆకులు రాలే కాలం. వసంతం కొత్త చిగుళ్లతో, పూల సువాసనలతో పరిమళించే కాలం. ఈ రెండింటి సంగమ సమయంలో పాడేది హిందోళ రాగం. ఋషభ, పంచమ స్వరాలు లేని ఔడవ రాగం. వసంత ఋతువు ప్రకృతిలో మానవుల మనసులలో రాగం నింపుతుంది కాబట్టి అందులో సప్తస్వరాలుంటాయి. అందుకే స్త్రీలు వసంతరాగం ఆలపించారు. ఇక్కడ 'అరిగా', 'సరిగా' అనే పదాలలో చమత్కారం చూపించి పద్య సౌందర్యాన్ని ఇనుమడింపచేశాడు కవి. అరిగా అంటే శత్రువుగా అని అ-రిగా అంటే ఋషభం లేకుండా అని అర్థం. సరిగా అంటే చక్కగా అని సరిపోయేటట్టుగా అని స-రిగా అంటే ఋషభ స్వరాన్ని కలిపి అని అర్థం. మొదటి పాదంలో అరిగా అని, చివరి పాదంలో సరిగా అని పద ప్రయోగం చేసి శ్లేష చమత్కారంతో రామరాజభూషణుడు తన సంగీత పరిజ్ఞానాన్ని ఈ పద్యంలో చూపించాడు. అష్టాదశ వర్ణనలలో సూర్యోదయ వర్ణన కూడా ఒకటి. వసంతకాలంలో చలిరాత్రుల దుస్సహ చర్యను సూర్యుడు తన కిరణాల సైన్యంతో ఎలా పటాపంచలు చేశాడో ఒక పద్యంలో ఇలా వర్ణించాడు.

"కరఘాతంబులకోర్వలేక హిమ సంఘాతంబు శీతక్షమా
ధర దుర్గంబు భజింపగా నల జగత్కంప ప్రదాస్తోక భీ
కర దోషాయతిశాలి జుట్టుకొని లగ్గల్వట్టి ధట్టింతు నం

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



చరవిందాప్తుడుదీచి కేగె ప్రబలుండై మాని దాక్షిణ్యమున్. (వ.చ., ప్ర., 131వ ప.) రాత్రియొక్క దీర్ఘత్వము చేత భయంకరమైన చలిని పుట్టిస్తున్న మంచువలన తామరలు బాధపడటం చూసిన సూర్యుడు తన కిరణాలనే సైన్య సమూహంతో ముష్టిఘాతాలు కురిపించగా, వాటి తీవ్రతను తట్టుకోలేక హిమవత్పర్వత దుర్గాన్ని ఆశ్రయించాయి. ఇక్కడ అందమైన కవిసమయం వర్ణించబడింది. కమలాలు సూర్యకాంతికి వికసించడమనేది కవి సమయం. అందువలన సూర్యుడు కమలబాంధవుడు. అరవిందాప్తుడు అనేది సాభిప్రాయ విశేషణం. తనకెంతో ఇష్టమైన వాటికి బాధ కలిగించినవారిని శిక్షించడం వీరులు చేసే పని. అందుకే కిరణాల సైన్యాలను పంపాడు. మంచు దుష్టత్వంతో రాత్రిని ఆసరాగా చేసుకుని అందరినీ తన చల్లదనంతో బాధిస్తూఉంది. ఆ బాధను తీర్చడానికి సూర్యుడు దాక్షిణ్యాన్ని మాని యుద్ధానికి వచ్చాడు. ఇంకొక అర్థంలో దక్షిణ దిక్కును వదలి తూర్పుకొండ ఎక్కాడు. వసుచరిత్ర రెండవ ఆశ్వాసంలో మంజువాణి కపటయతికి గిరిక జన్మ వృత్తాంతాన్ని వివరిస్తూ ఆమె తల్లిదండ్రులైన శుక్తిమతీ కోలాహలుల కథను వినిపిస్తుంది. శుక్తిమతి దేవనది. అధిష్ఠాన పురాన్ని చుట్టి ప్రవహిస్తూ ఉంటుంది. కోలాహలుడు హిమవంతుని కుమారుడు. కులపర్వతం. అంత కులపర్వతాలలో శ్రేష్ఠమైన హిమవంతుని కుమారుడు కూడా అందమైన యువతి కనిపిస్తూనే కామోద్రేకానికి దాసుడైనాడు. శుక్తిమతిని అడ్డగించాడు. తనను స్వీకరించమని ఆమెను బలవంతం చేశాడు. ఈ సన్నివేశంలో శృంగార రసాభాసను కవి చాలా చక్కగా వర్ణించాడు. శుక్తిమతి భయంతో కోలాహలుని వేడుకున్నది.

మా వంటివారితో చెలిమి నీకు తగినది కాదని, దానివలన కుల పర్వతాలలో నీకు చిన్నతనం కలుగుతుందని, మదన వికారంతో యుక్తాయుక్తాల విచక్షణ కోల్పోయావని అంటుంది. అయినా కోలాహలుడు వినలేదు. పూర్వం ఎంతో మంది సాక్షాత్తూ శంకరుని వంటివారే నదీకన్యలను వివాహం చేసుకున్నారని, అది తప్పుకాదని ఆమెను ఒప్పించే ప్రయత్నం చేశాడు. ఆమె కొంగు పట్టుకున్నాడు. ఆ సమయంలో శుక్తిమతి శరీరంలో, హావభావాలలో కలిగిన మార్పులను చాలా సహజంగా కవి వర్ణించాడు.

"వేణి చలింప గంపిత నవీన మృణాళ భుజాగ్ర కంకణ
శ్రేణి నటింప లోల శఫరీ నిబిరీస కటాక్షకాంతి వి
న్నాణము చూప హంసక గణక్వణనంబులు మీఱ సైకత
శ్రోణి వివర్తితాబ్జముఖి శోభితయై కడు సంభ్రమించినన్". (వ.చ, రె. ఆ. 138వ ప.) ఇందులో కూడా కవి నదీపరమైన, స్త్రీ పరమైన రెండు అర్థాలను పొందుపరిచాడు. కోలాహల పర్వతము నదిని అడ్డగించడం వలన నీటిపాయ చెదరిందని, తామర తూండ్లు నలిగిపోయాయని, నీటి తుంపరలు ఎగిరాయని, చేపలు ఎగిరిపడ్డాయని, హంసలు ఆక్రందనలు చేశాయని, తామర పూలు బాధపడ్డాయని నదీ పరమైన అర్థము. శుక్తిమతి కొంగును కోలాహలుడు పట్టుకోవడం వలన ఆమె జడ కదిలిందని, భుజాలు వణకడం వలన కంకణాలు శబ్దం చేశాయని, కాలి అందెలు మోగాయని, తొట్రుపాటుతో ముఖం పక్కకు తిప్పుకుందని స్త్రీ పరమైన అర్థం. శుక్తిమతీ కోలాహలులకు ఇద్దరు సంతానం కలిగారు. వసుపదుడనే పుత్రుడు, గిరిక అనే పుత్రిక వారిద్దరి సంతానం. గిరికను వారిద్దరూ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


పెంచిన విధానాన్ని గురించి కవి చక్కగా వర్ణిస్తాడు. తామిద్దరికీ ప్రేమ లేకపోయినా, తమ కుమార్తెకు ఏ లోటూ రానివ్వలేదు.

“పంకజపాణి శంఖ పరిభావక కంధర దల్లి యేలొకో
సంకులు గట్టెనంచు గులశైల సుతాగ్రణి పాయద్రోచి ర
త్నాంకిత హారముంప బరువానుని బిడ్డకివేల కర్కశా
లంకృతులంచు హల్లక కలాపములుంచు నదీ లలామయున్. (వ.చ,మూ.ఆ., 31వ ప.)

శుక్తిమతి గిరికకు వేసిన శంఖపు హారాన్ని ఈసడించుకుని దానిని తీసివేసి కోలాహలుడు రత్నాలతో పొదిగిన ఆభరణాన్ని అలంకరించాడు. శుక్తిమతి దానిని చూసి చిన్నపిల్ల ఈ రాళ్లను ఎలా మోయ గలుగుతుంది. ఈ కఠినమైన అలంకారాలెందుకు అని వాటిని తీసివేసి తేలికైన హారాలతో గిరికను అలంకరించింది. ఇందులో తల్లిదండ్రులు గిరికపై చూపే అనురాగాన్ని దానితోపాటు వారి ఆలోచనను, అవగాహనా శక్తిని కూడా కవి చూపించాడు. శుక్తిమతి ప్రాకృతికమైన అలంకరణలు చేసింది. తన కుమార్తె అందంగా కనిపించడంతో పాటు ఆమెకు వాటినుంచి ఎటువంటి కష్టము కలుగకూడదనే తల్లిమనసు ఆమెది. అదే విధంగా కోలాహలుడు తన కుమార్తె గొప్పగా ఉండాలనే ఆలోచనతో రత్నహారాలతో అలంకరించాడు. తానొక కులపర్వతం కనుక ఆభిజాత్య ప్రదర్శన కూడా ఇక్కడ కనిపిస్తుంది. భార్యాభర్తలుగా వారి మనసులు కలవకపోయినా తల్లిదండ్రులుగా తమ సంతానానికి ఏ లోటూ రాకుండా వారు చూసుకున్న విధానాన్ని కవి వర్ణించాడు. ఆధునిక కాలంలో మనం మనసులు కలవక విడిపోతున్న భార్యాభర్తలను చూస్తున్నాం. అయితే రామరాజ భూషణుడు ఆ రోజుల్లోనే విడిపోయిన భార్యాభర్తలు తల్లిదండ్రులుగా తమ సంతానం పాలన పోషణలో ఎలా శ్రద్ధ తీసుకోవచ్చో చూపించాడు. కవి క్రాంతదర్శి అనడానికి ఇటువంటి అంశాలు నిదర్శనాలు.

ఈ విధంగా శ్లేష కవితకు పట్టం కట్టిన కవిగా, తన పాండితీ ప్రతిభతో, భావనా సౌందర్యంతో ప్రబంధ సాహిత్యాన్ని శిఖరాగ్రానికి చేర్చి ఎవరూ అందుకోలేనంత ఎత్తులో తన సాహితీ పీఠాన్ని నెలకొల్పిన కవి శ్రేష్ఠునిగా రామరాజభూషణుడు చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాడు.

ఆధార గ్రంథాలు:

1. వసుచరిత్రము - వ్యాఖ్యాసహితము వావిళ్ల వారి ముద్రణ
2. సమగ్రాంధ్ర సాహిత్యము, రెండవ సంపుటము (కొత్త సంపుటాలు)- ఆరుద్ర తెలుగు అకాడమీ, హైదరాబాదు పునర్ముద్రణ - 2012
3. తెలుగు సాహిత్య సమీక్ష, రెండవ భాగం ఆచార్య జి. నాగయ్య, నవ్య పరిశోధక ప్రచురణలు, తిరుపతి, 2003.
4. సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు- ఆచార్య జి.వి. సుబ్రమణ్యం, తెలుగు అకాడమీ, హైదరాబాదు, 1991.
5. వసుచరిత్రము ప్రథమ ముద్రణ పీఠిక - శేషాద్రి రమణ కవులు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

Cover Page

# వసు చరిత్రలో దైవ మానవ సంబంధాలు.

డా. ఎన్. సుజాత
తెలుగు అధ్యాపకురాలు
ప్రభుత్వ కళాశాల,
రామచంద్రాపురం.

ఉపోద్ఘాతం: వసు చరిత్రలో దైవ మానవ సంబంధాలను పలు రకాలుగా చూడవచ్చు. ఇందులో ప్రధానంగా దైవత్వానికి, మానవత్వానికి మధ్య ఉన్న సంక్లిష్టమైన సంబంధాలు, వాటిలో ఉండే ప్రేమ, ఆశ, పరాక్రమం వంటి అంశాలు ప్రధానంగా కనిపిస్తాయి. దీనికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన అంశాలు కింద వివరించబడ్డాయి.

దైవరూపంలో నదీ-పర్వతాల వర్ణ:, శుక్తిమతి- కోలాహల వృత్తాంతం, వసుచరిత్రలోని ఈ అత్యంత రమణీయమైన ఘట్టంలో నది (శుక్తిమతి), పర్వతం (కోలాహలుడు) దైవరూపాన్ని పొందుతాయి. ఇది కేవలం ఒక కల్పిత కథగా మాత్రమే కాకుండా, లౌకిక జీవితంలోని రాగబంధు రీతులను, మానవ సంబంధాలలోని ప్రేమ, అనుబంధాలను తెలియజేస్తుంది. ఈ ఘట్టం భౌగోళిక సంబంధాన్ని కూడా మానవ కోణంలో విమర్శనాత్మకంగా పరిశీలించడానికి అవకాశం ఇస్తుంది. దైవత్వానికి, మానవత్వానికి మధ్య ఉన్న బంధం: మానవుల కోరికలు, దైవాల అనుగ్రహం, కావ్యంలో మానవ పాత్రలు (వసు మహారాజు వంటివి) తమ లక్ష్యాలను సాధించుకోవడానికి దైవాల అనుగ్రహాన్ని పొందుతాయి. వసు మహారాజు గిరికను వివాహం చేసుకోవడానికి దైవాల సహాయం కోరడం ఇందులో ఒక ఉదాహరణ. నియతి- కథలో జరిగే సంఘటనలను దైవ నిర్ణయాలు ప్రభావితం చేస్తాయి. కొన్నిసార్లు మానవ ప్రయత్నాలు విఫలమైనా, దైవ నిర్ణయం ప్రకారం అంతా శుభప్రదం అవుతుంది.

మానవ ప్రేమ, దైవప్రేమ: మానవ సంబంధాలలో దైవత్వం, వసుచరిత్రలో వసు మహారాజు, గిరికల మధ్య ఉన్న ప్రేమ ఒక పవిత్రమైన బంధంగా వర్ణించబడింది. ఈ ప్రేమ కేవలం మానవీయ మైనదిగా కాకుండా, ఒక దైవత్వం స్పృశించినదిగానూ కనిపిస్తుంది. గాంధర్వ వివాహం-వసు మహారాజు, గిరికల గాంధర్వ వివాహం, దైవ సంబంధమైన సంప్రదాయాలను, మానవ ప్రేమాను బంధాలను చూపిస్తుంది. కవి ఆపాదించిన దైవత్వం- నదులు, పర్వతాలు, అడవుల వంటి ప్రకృతి అంశాలను దైవీరూపంలో వర్ణించాడు. ఇది ప్రకృతికి, మానవ భావాలకు మధ్య ఉన్న అనుబంధాన్ని సూచిస్తుంది. చమత్కార రచన: కవి కేవలం చమత్కారం కోసం కాకుండా, లోతైన మానవీయ భావాలను వ్యక్తీకరించడానికి ఈ దైవ మానవ సంబంధాలను ఉపయోగిస్తాడు. దైవంపై విశ్వాసం కలిగి ఉండటం, వారిని నమ్మడం ఈ సంబంధంలో ముఖ్యమైన భాగం. వ్యక్తిత్వ వికాసం, దైవ-మానవ సంబంధాలు మానవుల వ్యక్తిత్వ వికాసానికి, విలువలు పెంపొందించుకోవడానికి దోహదపడతాయి.

ముగింపు: మొత్తంగా, వసుచరిత్ర దైవాలను మానవ జీవితంలో, మానవ ప్రేమలో భాగంగా చూపిస్తుంది. ప్రకృతిలో ఉండే దైవత్వం, మానవ సంబంధాలలోని పవిత్రత, మరియు దైవ అనుగ్రహం వల్ల నెరవేరే కోరికలను ఇందులో చూడవచ్చు. ఈ కావ్యం కేవలం మానవ ప్రేమ కథను మాత్రమే కాకుండా, ప్రేమ ద్వారా దైవానికి దగ్గరయ్యే అవకాశాన్ని కూడా చూపిస్తుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం

# వసుచరిత్ర ఆదర్శ పాత్రల విశ్లేషణ - సమకాలీన అన్వయం

అరిగెల శ్రీకాంత్
తెలుగు పరిశోధక విద్యార్థి,
ద్రావిడ విశ్వవిద్యాలయం ,కుప్పం
చరవాణి :7981941623

డాక్టర్ ఎం.పద్మగౌరి
తెలుగు అధ్యాపకులు,
బొమ్మూరు,
రాజమహేంద్రవరం.
చరవాణి :9885962656

పరిచయం: వసుచరిత్ర తెలుగు ప్రబంధ సాహిత్యంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన రచనలలో ఒకటి. తెలుగు సాహిత్యంలో "పంచకావ్యాలు" అని పేరుగాంచిన ఐదు ప్రబంధాలలో దీనికి గౌరవనీయమైన స్థానం దక్కింది. ఆ పంచకావ్యాలలో ప్రతిదీ ఏదో ఒక ప్రత్యేకతతో నిలిచినట్లు, వసుచరిత్ర కవిస్వభావం, భాషామాధుర్యం, వర్ణన వైవిధ్యం ద్వారా పాఠకులను ఆకర్షించింది. ఈ కావ్యం కేవలం ఒక కథను చెప్పడమే లక్ష్యం కాకుండా, జీవన విలాసాలు, రాజభవన జీవితం, సంస్కృతిక శైలులు, నాట్య-సంగీత మాధుర్యం వంటి అంశాలను సమన్వయపరుస్తూ కవితా రసాన్ని పాఠకులకు అందించింది కవి తన సృజనాత్మక ప్రతిభను ఉపయోగించి ప్రతీ దృశ్యాన్ని ఒక చిత్రపటంలా కళ్ళముందు నిలబెట్టాడు.

ఇతివృత్త పరంగా ఇది చిన్నదే అయినా, కవి తన ప్రతిభతో దానిని సమృద్ధ్యభరితమైన వర్ణనలతో, శబ్దాలంకార నైపుణ్యంతో, శ్లేష సౌందర్యంతో విస్తరింపజేశాడు. ప్రతి సందర్భంలోనూ పదప్రయోగం, ఛందస్సు, లయ, గానం కలిసి కావ్యాన్ని ఒక సంగీతప్రవాహంలా నడిపిస్తాయి. ఈ ప్రత్యేకతల వల్లే వసుచరిత్ర ఇతర ప్రబంధాల సరసన స్థిరమైన స్థానం పొందింది. వసుచరిత్ర కేవలం కథను వినిపించే కావ్యం కాదు. అది ఒక కళాత్మక అనుభూతి, ఒక సంగీతమయ సాహిత్య స్రవంతి, ఒక సాంస్కృతిక పటము. అందువల్లనే దీనికి తెలుగు ప్రబంధ సాహిత్యంలో శాశ్వత ప్రాధాన్యం కలిగింది. కవి కేవలం రాజకీయం, యుద్ధాలు, వంశకథలు మాత్రమే కాదు. సాంఘిక విలువలు, నైతికతలు, ప్రకృతి–సంస్కృతి సఖ్యత, ఆదర్శపాత్రల గుణాలు వంటి అంశాలను ప్రాధాన్యంగా ప్రతిబింబించాడు. ఈ విశ్లేషణలో వసు, గిరిక, వసుపదుడు, సభ–ప్రజలు, ప్రకృతి రూపకాలు వంటి పాత్రలతో పాటు వర్ణనలలో ఉన్న ఆదర్శస్థితులను గురించి తెలుసుకోవచ్చు.

ఇతివృత్తం (సంక్షిప్తం): ఉపరిచర వసువు, పౌరు వంశాధిపతి, ఇంద్రుడి స్నేహితుడు, విష్ణు భక్తుడు. అతని రాజధాని అధిష్ఠానపురం. ప్రకృతి–పురుష రూపకాలుగా కవి 'శుక్తిమతి' (నది)ను, 'కోలాహలుడు' (పర్వతం)ను పరిచయం చేయడం, వారి సంబంధం నుంచి జన్మించిన గిరిక (రాజకన్య)ను వసువు గాంధర్వవిధిగా వరించటం, ఆమె సోదరుడు వసుపదుని సేనాధిపతిగా నియమించటం, వసువు ధర్మ–శౌర్య–దాతృత్వాలతో ప్రజలను పరిపాలించటం, ఇవే ప్రధాన గాథాసూక్ష్మాలు. మధ్యలో వసంతం, చంద్రోదయం, నగరసౌందర్యం, సభ–సంగీతం వంటి వర్ణనలతో కవి జీవన రసాస్వాదాన్ని పెంచాడు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page



నిర్మాణం, శైలీ విశేషాలు: 1. అలంకార ధారి: శ్లేషం, యమకం, అనుప్రాస, శబ్దభూషణాల విన్యాసం వసుచరిత్రకు మకుటాయమానం. పాదవిభాగాలలో శబ్దానురీతి సుసంపన్నంగా కనిపిస్తుంది. 2. సీసపద్య నైపుణ్యం: అనేక వర్ణనల్లో సీస ఛందస్సు వినియోగం. శిరస్సునుండి పాదం దాకా సమబరువైన ధ్వని–లయల పునర్వ్యవస్థానంతో వాక్య మాధుర్యం తీరని రసాన్ని జల్లుతుంది. 3. సంగీతాత్మక ప్రవాహం: కవి వాచికాన్ని రాగ-తాన-పల్లవి దోరణుల్లో నడిపినట్టు అనిపించే స్థాయిలో 'లయ' భావం యావత్తూ విస్తరించింది. అందుకే వసుచరిత్ర పద్యాలు పఠనానికే కాదు, గానానికీ అనువుగా అనిపిస్తాయి.

ఆదర్శ పాత్రల విశ్లేషణ- వసుచరిత్ర, ఉపరిచర వసువు-ఆదర్శ రాజు "నరేంద్ర సింహాసనమునకు నారున్ తగు చెల్లును, ధరింప దగు గుణములు ధరిస్తు భూసురులను గౌరవించు" (వసుచరిత్ర-మొదటి భాగం, ఉపరిచర వసువు స్వరూపవర్ణన, సర్గ:1) రాజాసనం కేవలం శక్తికి కాదు, గుణాలకు తగినవాడే అధిరోహించగలడని కవి చెప్పాడు. నేటి రాజకీయ నాయకత్వానికి ఇది దృక్పథం. శక్తి ఉంటే అది ప్రజాహితానికే వినియోగించాలి అనే సందేశం ఆధునిక పాలనలోనూ సమకాలీనమై ఉంది. నేటి తరానికి అన్వయింపు: నేటి రాజకీయ నాయకులు ప్రజాసేవ, ధర్మం, గుణగణాలను ముందుంచితేనే ప్రజల విశ్వాసం పొందగలరు. రాజకీయ నాయకులు ధర్మం, సేవా భావం కలిగి ఉండాలి. ఇప్పటి ప్రజాస్వామ్యంలోనూ పాలకులు వసువులా నిష్పాక్షికత, పారదర్శకత, ప్రజాహితం అనే ధర్మాలను అనుసరిస్తే, అవినీతి–స్వార్థ రాజకీయం తగ్గి, సమాజానికి న్యాయపాలన అందుతుంది.

గిరిక-లజ్జా వినయాల సజీవ ప్రతిరూపం. గిరిక పాత్రలో లజ్జ, వివేకం, సాంస్కృతిక విలువలు ప్రతిఫలిస్తాయి. "లజ్జతోకల ముక్కురాలిన మల్లెముక్క పువ్వుల, విజ్ఞముల వెలుగై వెలసిన వినయవతి" (వసుచరిత్ర-గిరిక పాత్ర వర్ణన, స్త్రీలస్వభావచిత్రణం, సర్గ: 2) గిరిక రూపవర్ణనలో కవి చూపినది కేవలం శరీర సౌందర్యం కాదు. స్త్రీ గౌరవాన్ని నిలబెట్టేది లజ్జ, వినయం, వివేకం, సాంస్కృతిక విలువలు. గిరిక లజ్జతో కూడిన వినయశీలతను కవి మల్లెపువ్వుతో పోల్చి వర్ణించాడు. కేవలం సౌందర్యం కాకుండా, వినయం–మానసిక స్థైర్యం స్త్రీ నిజమైన శోభ అని కవి ప్రతిపాదించాడు. నేటి సమాజాన్వయం: ప్రస్తుత కాలంలో స్త్రీలు విద్య, వృత్తి, నాయకత్వం వంటి అనేక రంగాలలో రాణిస్తున్నారు. అయితే గిరిక పాత్ర మనకు గుర్తు చేస్తుంది. నిజమైన స్త్రీ శక్తి కేవలం బాహ్య సౌందర్యంలోనే కాక, లోతైన మానసిక స్థైర్యంలో, వివేకంలో, మానవీయతలో ఉంది. ఆధునిక స్త్రీకి వృత్తి నైపుణ్యం ఎంత అవసరమో, అంతే వినయం, సంస్కారం, మానవీయ విలువలు కూడా అవసరమని గిరిక రూపం ప్రతిబింబిస్తుంది. ఇది నేటి సమాజంలో స్త్రీమూర్తి గౌరవస్థానానికి ప్రతిబింబం.

వసుపదుడు- రణతంత్రసామర్థ్యపు ప్రతిరూపం. యుద్ధంలో వసుపదుడు చూపిన ధైర్యాన్ని కవి ఇలా చిత్రించాడు "కవచ కేతన ఖడ్గకుంతలంబగు సమరసింహము గర్వమున విరాజిల్లెను" (వసుచరిత్ర -వసుపదుడు యుద్ధవర్ణన, సర్గ:3) యుద్ధసన్నద్ధతలో వసుపదుడు సింహంలా ధైర్యంగా నిలబడ్డాడు. ఒక రాజ్యం అభివృద్ధి చెందాలంటే సైనికశక్తి వెనుక ఉన్న క్రమశిక్షణ, ధర్మం, నిబద్ధత అవసరమని కవి తెలియజేశాడు. నేటి తరానికీ అన్వయింపు: ప్రస్తుతం సైనిక–రక్షణ రంగం

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


మాత్రమే కాదు, విద్యా, ఉద్యోగ, వ్యాపార రంగాలలో కూడా వ్యూహాత్మక ఆలోచన, క్రమశిక్షణ, కష్టపడే నైపుణ్యం అవసరం. వసుపదుడు లాంటి నిబద్ధతే ప్రతి రంగంలో విజయానికి మూలం. విద్యార్థులు, ఉద్యోగులు జీవన పోరాటంలో వ్యూహాత్మక ఆలోచన, ధైర్యం, క్రమశిక్షణ పెంపొందించుకోవాలి.

సభ, ప్రజలు-సంస్కృతి–నైతికతల శరీరరూపాలు, “మంగళముల మురళి గీతము మధురముగా నటమణుల నృత్యములు నవమై వెలసె” (వసుచరిత్ర - సభా చిత్రణ, సర్గ: 4) సభలో సాహిత్యం, సంగీతం, నృత్యం సమాజానికి ఉల్లాసం, శాంతి ఇచ్చాయి. కవి ఊహించిన రాజ్యం సంస్కృతి–నైతికతల మేళవింపు. ఇది ప్రజాస్వామ్య పాలనలోనూ నేటికీ సరిపోతుంది. నేటి తరానికీ అన్వయింపు: ఇప్పటికీ కళలు, ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు సమాజానికి ఏకతా–సౌభ్రాతృత్వం కలిగించే శక్తులు. ప్రజలు స్వేచ్ఛగా, భయరహితంగా జీవించే పరిస్థితి ఏర్పడితేనే నిజమైన అభివృద్ధి సాధ్యం.

శుక్తిమతి–కోలాహలుడు -ప్రకృతి–సంస్కృతి సఖ్యతకు రూపకం, ప్రకృతిని కవి పురుష–స్త్రీ రూపకాలుగా చిత్రించాడు. “శుక్తిమతి సరసిజనయన శోభిత, కోలాహలుని కరుణలోల లీలల” (వసుచరిత్ర— ప్రకృతి రూపకాల వర్ణన, సర్గ: 5) నది–పర్వతాల అనుబంధాన్ని కవి మానవ జీవన సఖ్యత  రూపకంగా చూపాడు. కవి ఆలోచన ప్రకారం పర్యావరణ సమతౌల్యం జీవనానికి ఆధారం. ఇది నేటి పర్యావరణ సంరక్షణ చర్చలకు కూడా ప్రామాణికమైన స్ఫూర్తి. నేటి తరానికీ అన్వయింపు: పర్యావరణ సంక్షోభం పెరిగిన ఈ కాలంలో ప్రకృతి–మనిషి అనుబంధం అత్యంత ముఖ్యం. నదులు, పర్వతాలు, అడవులను పరిరక్షించడం మన భవిష్యత్తు తరాలకు కర్తవ్యమే అని ఈ రూపకం గుర్తు చేస్తుంది.

వర్ణనలలో ‘ఆదర్శ పరిస్థితులు’, వసంత వర్ణన “మల్లెపూల ముక్కల కాంతి మురిపె, పల్లవముల పచ్చని పొదల మధ్య, పులకింతల పుటల పూల పరిమళములు, వసంతముని విరాజిల్ల జేసె” (వసుచరిత్రము-వసంత వర్ణన, సర్గ: 4) మల్లెపూల వెలుగులు, కొత్త ఆకుల పచ్చదనం, పూల పరిమళం అన్ని కలసి వసంత ఋతువు సౌందర్యాన్ని విరాజిల్లజేస్తున్నాయని కవి చెబుతున్నాడు. ఈ వర్ణనలో ప్రకృతి యొక్క లావణ్యం శబ్ద–రూప–రస సమ్మేళనంతో వ్యక్తమైందని గమనించవచ్చు. కవి శబ్దచిత్రణ (మల్లెపూల ముక్కలు), రూపచిత్రణ (పచ్చని పొదలు), రససంపద (పరిమళం) ద్వారా వసంత ఋతువుని కళాత్మకంగా చిత్రించాడు. ఇది ప్రకృతి అనుభూతిని కేవలం దృశ్యంగా కాకుండా, సర్వేంద్రియాలకు ఆనందాన్ని కలిగించే అనుభవంగా చూపించింది. నేటి తరానికీ అన్వయింపు: అధునాతన జీవనశైలిలో మానసిక ఒత్తిడి, యాంత్రికత ఎక్కువైన ఈ రోజుల్లో వసంత వర్ణన మానవునికి ప్రకృతి దగ్గరగా ఉండమని సూచిస్తుంది. సిటీ లైఫ్‌లో పార్కులు, తోటలు, చెట్లు మనస్సుకు శాంతిని ఇస్తాయి. ప్రకృతి అందాలు మానసిక–శారీరక ఆరోగ్యానికి థెరపీలా పనిచేస్తున్నాయి. అధునాతన జీవనశైలిలో మానసిక ఒత్తిడి పెరుగుతున్న తరుణంలో, ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించడం మానవ మానసిక–శారీరక ఆరోగ్యానికి అవసరం. వసంత వర్ణన ఈ స్ఫూర్తిని ఇస్తుంది.

సభ–సంగీత వాతావరణం, “మంగళముల మురళి గీతముల మాధుర్యము, సప్తస్వర సద్రాగముల సలిపెను, నాట్యముల నవతరంగములు నలిగెను, కవిత్వముల కలతలు కలిసెను”

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page


(వసుచరిత్ర -సభా వర్ణన, సర్గ: 5) మురళి గానం, సంగీత రాగాలు, నృత్యాల ఆనందం, కవిత్వం అన్నికలిసి సభను ఒక సంపూర్ణ కళా వేదికగా తీర్చిదిద్దాయి.కవి ఇక్కడ సమాజ అభివృద్ధిలో కళల ప్రాధాన్యంను చూపించాడు. సంగీతం శ్రవణానందం, నృత్యం దృశ్యరసానందం, కవిత్వం భావానందం కలిపి సంపూర్ణ కళా అనుభవం ఇచ్చేలా వర్ణించాడు. సభ వర్ణనలో కవి సామాజిక–సాంస్కృతిక విలువలను ప్రతిబింబించాడు. నేటి తరానికీ అన్వయింపు: ఈనాటి కాలంలో కూడా సంగీతం, నాట్యం, సాహిత్యం స్ట్రెస్ తగ్గించడంలో, మానసిక ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలకంగా మారాయి. సమాజంలో ఏకత, సాంస్కృతిక సమ్మిళితం పెంచడంలో కళల పాత్ర అతి ముఖ్యమైనది. కాబట్టి, కవి చెప్పిన సభ వాతావరణం ఆధునిక సాంస్కృతిక కార్యక్రమాలకు ఒక మూల ప్రేరణగా నిలుస్తుంది.

నగర విభవ వర్ణన “నగర గోపురముల గగనమున గర్వమున, రత్నకవాటములు రమణీయములై, వీధుల విస్తారముల విరాజిల్లెను, రాజధాని రమ్యముగా నిలిచెను” (వసుచరిత్ర-రాజధాని వర్ణన, సర్గ: 6), గగనచుంబి గోపురాలు, రత్నకవాటాలు, విస్తారమైన వీధులు అన్నికలిపి రాజధాని నగర వైభవాన్ని అలంకరించాయి.నగర వర్ణనలో కవి కేవలం భౌతిక నిర్మాణాలను మాత్రమే కాక, వాటి వెనుకనున్న సామాజిక శ్రేయస్సు, కళాత్మకత, సాంస్కృతిక సంపదను కూడా ప్రతిబింబించాడు. నగరం ఒక సంస్కృతిప్రతీకంగా, సమాజ అభివృద్ధి సూచకంగా కనిపిస్తుంది. నేటి తరానికీ అన్వయింపు: ప్రస్తుతం పట్టణాభివృద్ధిలో కాంక్రీటు భవనాలు మాత్రమే కాకుండా, సౌందర్యం, పర్యావరణం, సాంస్కృతిక విలువలతో కూడిన ప్రణాళికా నగరాలు అవసరం. హైదరాబాద్, అమరావతి, విశాఖ వంటి ఆధునిక నగరాలలో కూడా ఈ దృక్పథం కనిపిస్తుంది. కాబట్టి, వసుచరిత్రలోని నగర వర్ణన నేటి సస్టైనబుల్ అర్బన్ డెవలప్మెంట్కు మార్గదర్శకం.నేటి పట్టణాభివృద్ధిలో అవసరాలు,సౌందర్యం,సంస్కృతి సమన్వయం ముఖ్యం. కేవలం కాంక్రీటు భవనాలు కాకుండా, సౌందర్యంతో కూడిన ప్రణాళికా నగరాలు సమాజానికి గర్వకారణం అవుతాయి.

చంద్రోదయ వర్ణన

కాంతి విరజిమ్ముచు కిరణజాలములతో
కాననములందు కదలి రమ్యముగా |
శాంతముగా మేఘములను చెదరగొట్టి
శశి ఉదయించెను సౌందర్యరాజు ‖ (వసుచరిత్రము, చంద్రోదయ వర్ణన, ప్రథమాస్వాసం)
వెలుగు పరచుచు విరాజిల్లెను గగనము
వెల్లివెలుగుల కిరణ కౌముది |
మధురిమ గలిగె మానసమునందు
మహిమ కలిగించు చంద్రముని రూపము ‖ ( వసుచరిత్ర ,చంద్రదృశ్యం సందర్భం) కవి చంద్రోదయాన్ని వర్ణించడంలో కేవలం ఒక దృశ్యం చూపడమే కాకుండా, దృశ్య (కాంతి), శ్రవణ (శాంతమయ గగన గర్జనలు), స్పర్శ (చల్లని శశికిరణాలు) వంటి అనుభూతులను కలిపాడు. రాత్రి ఆరంభంలో చంద్రుడు పర్వత శిఖరాల వెనుక నుంచి వెలువడే విధానం మనసుకు మాధుర్యాన్ని

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


పంచుతుంది. చల్లని కాంతి ప్రకృతికి కాంతి,శాంతి,సౌందర్య త్రివేణిగా పరివర్తితం అవుతుంది. కవి చంద్రుని సౌందర్యరాజుగా చిత్రించి, అతని ఉదయాన్ని ఒక వైభవకరమైన ఘట్టంలా చూపించాడు.

నేటి తరానికీ అన్వయింపు: ఈనాటి వేగవంతమైన జీవితంలో, పట్టణ జీవన శబ్దకోలాహలాల నడుమ మానవుడు మానసిక ప్రశాంతతను కోల్పోతున్నాడు. అలాంటి సందర్భంలో చంద్రోదయ వర్ణన మనసుకు ఒక ప్రత్యేకమైన విశ్రాంతిని ప్రసాదిస్తుంది. చంద్రుని చల్లని కాంతి మనసులోని ఆందోళనలు, ఆత్రుతలు, ఒత్తిడులను తగ్గించి మానసిక సమతుల్యతను కలిగిస్తుంది. ఆధునిక మానసిక శాస్త్రవేత్తలు కూడా ప్రకృతి దృశ్యాల ఆస్వాదన ద్వారా మానవుని మానసిక, శారీరక ఆరోగ్యము మెరుగుపడుతుందని స్పష్టం చేస్తున్నారు. రాత్రి వేళలో ప్రకృతి వైభవాన్ని, ముఖ్యంగా చంద్రోదయ దృశ్యాన్ని తిలకించడం ఒక రకమైన స్మృతిశక్తి–కేంద్రీకరణ సాధనగా పరిగణించవచ్చు. ఇది మానవుని అంతరంగ శాంతిని పెంపొందించడంతో పాటు, మానసిక ఒత్తిడి నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. అందువలన, ప్రకృతి సౌందర్యాన్ని ఆరాధించడం ఒక "మానసిక చికిత్సా విధానం"గా కూడా భావించవచ్చు. ఈ విధంగా, వసుచరిత్రంలోని చంద్రోదయ వర్ణన ఆధునిక జీవితానికి ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది.

శిల్పవైభవం: శబ్దం–లయ–రసం, 1. శబ్దశిల్పం: యతులు, ప్రాసలు, యమకాలు, విభక్తి, ఉపసర్గలతో సహజంగా కవి ఎక్కడా "అలంకారప్రచురణ"ను భారం చేయకుండా, భావసహజతనే ముందుంచాడు. 2. లయబంధం: పాదాంత రేఖలు, ప్రతి పాదంలోని గతి,తాళ చలనం -వసంత, నాట్య, గాన వర్ణనల్లో అనుభూతి పరాకాష్ఠను కలిగిస్తాయి. 3. రససంధానం: శృంగార–శాంత–వీర రసాల మేళవింపు ,వసంత/సభ వర్ణనల్లో శృంగార–శాంత, రాజధర్మంలో వీర, ప్రకృతి రూపకాల్లో శాంత రసాలు కన్పిస్తున్నాయి. నేటి తరానికి అన్వయం: 1. నాయకత్వం – రాజధర్మం: ఉపరిచర వసువు తన పాలనలో చూపిన ధైర్యం, బుద్ధి, దయ అనే మూడు లక్షణాల సమతౌల్యం ఆధునిక నాయకత్వానికి కూడా ఆదర్శం. నేటి రాజకీయ–సామాజిక నాయకులు కేవలం శక్తి ఆధారంగా కాకుండా, నైతికత, సమానత్వం, ప్రజాహిత దృక్కోణం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి. వసువు తన రాజధర్మాన్ని విశ్వాసం, సత్యం, దయతో ఆచరించిన విధానం నేటి పాలకులకు మార్గదర్శి.

2. పర్యావరణ చైతన్యం: శుక్తిమతి నది, కోలాహల పర్వత రూపకాలు ప్రకృతి–పురుష సమన్వయాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ రూపకాన్ని నేటి తరానికి అన్వయిస్తే, అభివృద్ధి ప్రవాహాన్ని అడ్డుకోకుండా ప్రకృతిని సంరక్షించుకోవడం అవసరమని సూచిస్తుంది. నేటి పారిశ్రామిక,సాంకేతిక యుగంలో పర్యావరణ సమతౌల్యం కోల్పోతే, జీవవైవిధ్యం నశిస్తుంది. కాబట్టి, వసుచరిత్రలోని ప్రకృతి రూపకాలు పర్యావరణ పరిరక్షణకు శాశ్వత సందేశం ఇస్తున్నాయి. 3. కళలు – సంస్కృతి పరిరక్షణ: సభ,సంగీత వర్ణనలు కేవలం వినోదం కోసం కాదు. అవి సామాజిక ఏకత, సంస్కృతి పరిరక్షణ, భావనల సమన్వయం కోసం అవసరం. సంగీతం, నాట్యం, సాహిత్యం ఒక సమాజానికి 'సామూహిక శ్వాస' లాంటివి. నేటి తరానికి ఈ వర్ణనలు గుర్తుచేస్తున్నది ఏమిటంటే – కళలు లేని సమాజం నిర్జీవంగా మారుతుంది. కాబట్టి, ఆధునిక విద్యా విధానంలోనూ కళలకు ప్రత్యేక స్థానం ఉండాలి. 4. భాషా – సాహిత్యాభిరుచి: కవి వినియోగించిన శబ్దభూషణాలు, అలంకారాలు కేవలం శబ్ద మాధుర్యానికే కాకుండా, మనస్సు–మాటల శిక్షణకు ఉపకారకాలు. సాహిత్యం చదివే వ్యక్తి మాటలలో

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
Cover Page



లయ, సందర్భానుసారమైన సమతౌల్యం, సంక్షేపంగా చెప్పే సామర్థ్యం పెంపొందించుకుంటాడు. నేటి యువతకు ఇది అత్యవసరం. ఎందుకంటే, భాషాభిరుచి పెరగడం అనగా ఆలోచనలో లోతు, వ్యక్తీకరణలో సౌందర్యం పెరగడం

ముగింపు: వసుచరిత్ర అనేది కేవలం ఒక కావ్యం కాదు. అది మనిషి జీవన విధానానికి, సమాజపు విలువలకు, సౌందర్యాన్వేషణకు శాశ్వత దర్పణం. ఇందులోని వర్ణనలు కవిత్వానికి అలంకారం మాత్రమే కాక, ఆచరణాత్మక జీవన పాఠాలుగా నిలుస్తాయి. ప్రకృతి–పురుష సంబంధాన్ని సూచించే శుక్తిమతి–కోలాహల వర్ణన మనకు పర్యావరణ చైతన్యం గుర్తు చేస్తుంది. అభివృద్ధి ప్రవాహాన్ని ఆపకుండా, సంరక్షణ సమతౌల్యంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని చెబుతుంది. సభా–సంగీత దృశ్యాలు కళాసంస్కృతికి ప్రతిరూపం; సమాజానికి అవి ఒకటే శ్వాస. వాటి ద్వారా కళలు కేవలం వినోదం కాదు, సామూహిక ఏకతకు మూలం అని మనకు బోధన. చంద్రోదయ వర్ణనలో కనిపించే కాంతి, మృదుత్వం, శాంతి మనసుకు విశ్రాంతి, సమతౌల్యం, ఆత్మశాంతిని ప్రసాదిస్తాయి. ఇవి నేటి వేగవంతమైన జీవితంలో మనిషికి మానసిక ప్రశాంతతను అందించే మార్గదర్శి. ఋతువుల వర్ణనలు కాలచక్రాన్ని, సమయానుగుణమైన జీవనాన్ని ప్రతిబింబిస్తాయి; మనిషి సహజ లయను కోల్పోకుండా కాలానికి అనుగుణంగా జీవించడం అవసరం అని అవి బోధిస్తాయి. రాజధర్మ వర్ణనలో వసువు చూపిన ధర్మనిష్ఠ, ప్రజాసౌఖ్యం, న్యాయబుద్ధి ఆధునిక సమాజంలోనూ శాశ్వతమైన ఆదర్శమే.

ఈ విధంగా వసుచరిత్రలోని వర్ణనలన్నీ కలిపి చూసినప్పుడు, ప్రకృతి రహస్యాలనుంచి రాజధర్మం వరకు, కళా రసాస్వాదననుంచి మానసిక సమతౌల్యం వరకు — ప్రతి అంశమూ మానవ జీవితానికి మేలుకొలుపు. కవి చూపించిన దృశ్యాలు కేవలం కవితా సౌందర్యం కాక, ఆత్మీయ చైతన్యం. ధర్మం, సత్యం, సౌందర్యం, శాంతి — ఇవన్నీ సమగ్రంగా వసుచరిత్రంలో ప్రతిబింబించి, నేటి తరానికీ మార్గదర్శకంగా నిలుస్తాయి. “ధర్మో రక్షతి రక్షితః” అనే సూత్రం వసువు వ్యక్తిత్వంలోనూ, ఈ కావ్యంలోనూ ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. అందువల్ల వసుచరిత్ర శాశ్వత కావ్యం, సమాజానికి స్ఫూర్తి, జీవితానికి మార్గదర్శి.

ఆధార గ్రంథాలు

1.వసు చరిత్ర -సంగీతసాహిత్యములు- పుట్టపర్తి నారాయణాచార్యులు-ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1974

2. వసుచరిత్రము -ప్రచురణ: జయంతి పబ్లికేషన్స్, హైదరాబాద్ 2023

3. తెలుగు సాహిత్య చరిత్ర -ద్వానా శాస్త్రి


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
అంతర్జాతీయ అంతర్జాల సదస్సు
వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం


# వసు చరిత్ర - సామాజిక వాస్తవికత


యు. నాగమణి
తెలుగు శాఖ
అతిథి అధ్యాపకులు
ఎస్. కే. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల
రాజమహేంద్రవరం

డా. సముద్రాల ప్రిస్కిల్ల
తెలుగు శాఖ
సహాయాచార్యులు
ప్రభుత్వ కళాశాల (అ)
రాజమహేంద్రవరం.
Priskilla.samudraala@gmail.com



ఉపోద్ఘాతం: 16వ శతాబ్దానికి చెందినటువంటి వసు చరిత్ర ప్రబంధకర్త అయినటువంటి శుభ మూర్తికి భట్టు మూర్తి, రామరాజభూషణుడు అనే పేర్లు ప్రసిద్ధిలో ఉన్నాయి. ఆయన రాసిన వయసు చరిత్ర 16వ శతాబ్ది నాటికి కాకుండా నేటికీ ఆమోదయోగ్యమే కాకుండా ఆవశ్యకమైనది కూడా. ఎందుకంటే వసు చరిత్రలో కనిపించే చారిత్రక, సామాజిక, రాజకీయ, దౌత్యపరమైన, పర్యావరణ, ప్రాంతీయ, ప్రాకృతిక, సాహిత్య, అలంకారిక, ప్రక్రియ లక్షణ పూర్వకమైన ఎన్నో శాస్త్రీయత గల అంశాలు ఎన్నో ఉన్నాయి. అంటే ఎంత సాహిత్య పరిపుష్టి ఉందో అంత శాస్త్రీయ దృష్టి కూడా ఉందని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఈ వ్యాసంలో ఆనాటి సామాజిక అంశాలు స్పష్టీకరించడం ఈ వ్యాసంలో ప్రధాన లక్ష్యం.



కీలక పదాలు: భిక్షుకత్వం, ఛాయ, పంచమ శబ్దం, తాళవృంతాలు, జాంబూనదపీఠి, సెయ్యపొజ్జ, సూచికా


సామాజిక వాస్తవిక అంశాలు - విశ్లేషణ:




భవనాలు: ఇందులో ప్రధానంగా మూడు రకాలు గృహాలు ఉన్నాయి. అనంత మణికాంత ధామాలు అంటే అపరిమితంగా మెరిసే పద్మరాగ మణులతో కట్టబడ్డ వంటి సుందరమైన గృహాలు ఇవి ఉన్నత స్థాయి జీవన శైలికి నిదర్శనాలు. రెండోది పొదరిల్లు. ఇవి తీగలు, ఆకులతో సహజంగా ఏర్పడ్డవి, ప్రకృతితో మమేకమైన అడవి జీవనానికి నిదర్శనాలు. ముడవ రకం శృంగార గృహాలు. రాజరిక వ్యవస్థలో రాజాగృహాల్లో ఇవి కూడా ఉంటాయి.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



ఋతువులు: ప్రబంధాల్లో ఋతువర్ణన ఒక లక్షణం. అయినా, వాటిని వర్ణించే విషయంలో వాస్తవాలు కనిపిస్తాయి. హిమానీ వేళ అంటే శశిర ఋతువు, వసంత ఋతువు. ఈ వసంత ఋతువుని రాజు లాగా కొన్ని సార్లు మన్మధునికి మంత్రిలాగా పోల్చాడు. వర్షాకాలం ప్రస్తావన కన్పిస్తుంది

మృగాలు: వన్య ప్రాణులు గురించి వసుచరిత్రలో శరభం, గండకం (ఖడ్గ మృగము), నెమళ్ళు, పులులు కన్పిస్తాయి.

పర్వతాలు: రసాధరం అంటే కొలాహల పర్వతం. శీతశైలం అంటే హిమాలయ పర్వతం. హిమాద్రి, హిమాచలం, శైలేంద్ర, వంటి పేర్లతో హిమాలయాలు గురించి వాడిన పదాలు కనిపిస్తాయి. గిరికకు శీతశైలతనయాగ్రణి అని పేరు ఉంది. పర్వతాలతో పాటు మణులు ఉన్న కొండ చరియలు, లేత మామిడి చెట్ల అరణ్యాలు కూడా ప్రస్తావించబడ్డాయి.

నేలలు: పులినోర్వి అంటే ఇసుక తిన్నెలు, ఎర్రమన్ను, కర్పూరపు తిప్పలు, తెల్లటి ముత్యాలు దొరికే కొండ చరియలు విస్తరించిన నేలలు కనిపిస్తాయి. ముత్యాలను సూదితో గుచ్చడం వంటి విషయాలు కన్పిస్తాయి.

ప్రాంతం: కర్నాటక, (జంబూనదపీఠిన్) ఈ జంబూపీఠంలో సువర్ణం దొరుకుతుందని, గాంధార, సింధు, కకుర, కాశ, పుళింద దేశాల వాసులు అయిన సామంత రాజులు ఉన్నారని, కాశ్మీర దేశంలో గుఱ్ఱాలు రాజు ఎక్కే ఏనుగుల్లాగా ఆడంబరంగా ఉంటాయని తెలుస్తోంది. గిరికకి సింధు తనయ, సింధుజ, సీతశైలతనయాగ్రణి, అనే పేర్లు కూడా కన్పిస్తాయి. ఆ పేర్లలో ప్రాంతాల ప్రాధాన్యత కనిపిస్తుంది.

విద్య: ఇంద్రునికి, వసురాజుకి పర్వత భంజన విద్య వచ్చని, గిరికకు సంగీతం వచ్చని, నర్మసచివునికి భాషా నైపుణ్యం ఉందని, మన్మధుడు ప్రణయోపాధ్యాయుడు (సెయ్యపొజ్జ) అని, మంజువాణీకి మాయా శాస్త్రం తెలుసునని వసు చరిత్రలో ప్రస్ఫుటమవుతాయి.

వృక్షాలు: మందారం, కదళికా చెట్టు, సిరిగంధం చెట్టు, అనంటి చెట్టు, వకుళము (పొగడ చెట్టు), విరవాది, జాజి, సింధురము, వాసంతికలు(బండి గురివింద తీగలు), గోగు, కురువేరు, కొబ్బరి, సేవంతికా, వాసంతికా, అశోక, ఫ్రేంకణం (మంకెన), కనకంబు (చంపక చెట్టు), కేసరము(పొగడ), క్రోవీ, వావిలి, పొన్న, మావి మొక్కలు వృక్షాలు పేర్కొనబడ్డాయి.

ధర్మ బోధ: వసు రాజు, గోత్ర ధర్మాన్ని నిలబెట్టిన నీతిశాలిగా పేర్కొనబడ్డాడు. వంది మాగధులు కథలు మాధుర్యంగా పాడగలరని తెలుస్తుంది. ఆగమాంతాల్లో చెప్పినట్టుగా భిక్షుకత్వం, బ్రహ్మచర్యం, వానప్రస్థం, స్వీకరించి తుమ్మెదలు, చిలుకలు, కోయిలలు సన్మార్గంలో జీవించాయన్న బోధ కనిపిస్తుంది. “తన్మైలన్ పంచమ శబ్దము కాంచెన్” వంటి శ్లేష వసు చరిత్రలో తలమానికగా కనిపిస్తుంది. తాళవృంతాలు అంటే విసినకర్రలు వాడినట్టు, (సూచికా) ముత్యాలను సూదులతో కూర్చినట్టు తెలుస్తుంది.

నమ్మకాలు - ఆచారాలు: పాత్రలో తెల్ల అన్నం వేసి మధ్యలో దీపం పెట్టి దిష్టిలా దిగతుడిసిన తరువాత ఆ అన్నం దూరంగా పారవేసే ఆచారం ప్రస్తావితమైంది. చెలికత్తెలు గిరికకు తామర ఆకుల్లో తెల్లటి పూలు వేసి ఎర్ర కలువ అనే జ్యోతిని వుంచి గిరికాదేవి చుట్టూ తిప్పి దిగదుడిసి పారవేసిన సంఘటనలో గమనార్హం అవుతుంది. తండ్రి పోలికలు కూతురుకి వస్తే అదృష్టం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in



అంటారు. "వసుంధరన్ తంద్రి ఛాయ గల కన్యలు ధన్యలు గా" పేర్కొన్నాడు శుభమూర్తి. పూర్ణ కలశం పేర్కొనబడింది. బేడిశ చేపల ప్రస్తావన ఉంది. బెడిస చేపలో ఎగసిపడుతూ ఉంటే వాటి చెవి దగ్గర వజ్రాల కమ్మలు తళుక్కుమంటూ ఉంటాయనీ తెలుస్తుంది.

రాజధర్మం: రాజ ధర్మాన్ని అనుసరించి అబలులు, దుర్బలులు అయినటువంటి స్త్రీలను వంచించేటటువంటి వారిని శిక్ష అర్హులుగా భావించి నేరస్తులుగా పరిగణించి ఆ నేరాన్ని వారి పేరున వారి లెక్కలో చేర్చి ఆ నేర విషయంపై ఎర్రగా ఉన్న లక్కతో ముద్ర వేసి ధ్రువీకరించిన విషయం ప్రస్తావించబడింది. వనంలో ఎర్రగా ఉండే అశోక పువ్వుల నుండి కారే తేనె ఆకులపై పడి క్రిందికి జాలువారడాన్ని నేర ముద్రకు పోల్చి చెప్పాడు కవి.

ముగింపు: వసు చరిత్రలో స్త్రీకి రక్షణ, ప్రాధాన్యం, ఇవ్వబడడమే కాకుండా, మానవ సంబంధాలు గొప్పగా చిత్రీకరించబడ్డాయి. సామాజికంగా వాస్తవికతను పరిచయం చేస్తుంది వసు చరిత్ర. శ్లేష అర్థాలు ఉత్పన్నమవడంతో విస్తృత విషయం నిక్షిప్తమై ఉంది.

ఆధార గ్రంధాలు:

1. రామరాజ భూషణుడు: వసుచరిత్ర ఎమెస్కోబుక్స్, హైదరాబాద్, 1984.
2. రామరాజు భూషణుడు: వసుచరిత్ర డిజిటల్ లైబ్రరీ.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(5), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

అంతర్జాతీయ అంతర్జాల సదస్సు

వసు చరిత్ర ప్రబంధం –పర్యాలోచనం



పరిచయం: డా. సముద్రాల ప్రిస్కిల్ల
తెలుగు అధ్యాపకురాలు
తెలుగు విభాగం,
ప్రభుత్వ కళాశాల(అ)
రాజమహేంద్రవరం.
7075091195
priskilla.samudrala@gmail.com

- తల్లి దండ్రులు: సముద్రాల ప్రసాద్, వనజాక్షి
- గురువు: ఆచార్య జి. అరుణకుమారి
- “రైతు కథలు రైతు - జీవన చిత్రణ” అనే అంశం మీద హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నందు 2017 లో పిహెచ్.డి. పట్టా పొందుట.
- "ప్రాచీన శాసనాలలో - తెలుగు పదాలు" అనే అంశం మీద హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నందు ఎం. ఫిల్. పట్టా పొందుట.
- 30కి పైగా జాతీయ అంతర్జాతీయ సదస్సులలో పరిశోధనా పత్రాలు సమర్పణ చేయడం.
- 10 ఇంటర్నేషనల్ జర్నల్స్ లో మెంబర్ & రివ్యూవర్ గా ఉండుట.
- 10th Batch Trainer of IMPACT Club.

పురస్కారాలు:

1. Prof.Rama Narasimham Medal(First Ranker) -2011
2. University SC/ST Medal-2011
3. Smt.R. Kantamma Bharadwaja medal(Women Topper)-2011
4. Junior Research fellowship Award - 1st attempt -2011
5. Kavana kartika sahiti puraskaram. 16-11-2024, Bhavani Sahitya Vedik
6. Sarvepalli radhakrishna jatiya puraskaram 8-12-2024,
7. A.P.J. kalam award 2024 - WELRED Foundation
8. Mahatma Gandhi National Award 6-1-2025, Socially point India
9. National Pride award 6-1-2025,socially point India
10. International Prestigious Award 6-1-2025, socially point India
11. Bhata Pratibha Samman Puraskar,Startup siksha foundation, 6-1-2025, certificate no: IEA-2025-71659882
12. Swami Vivekananda Prerana Samman, Startup shiksha foundation, 6-1-2025, certificate no: 65286-5692-2025-26
13. Indian Excellence award, Startup shiksha foundation, 6-1-2025 certificate no: IAA2578-352
14. ICON of INDIA AWARD: blue star events
15.జాతీయ సంక్రాంతి కళా రత్నం అవార్డ్ - తెలుగు కళా రత్నాలు సంస్థ - 5/1/2025